1

కవిరాజ శ్రీ మహాకవి

మండపాక చిన జోగిరాజు విరచిత

శ్రీమదాంధ్ర మహాభారతము

అనుశాసనిక : అశ్వమేధ : ఆశ్రమవాస : మౌసల : మహాప్రస్థానిక : స్వర్గారోహణ పర్వములు



సప్తమ సంపుటము

కవిరాజ శ్రీ మహాకవి మండపాక చిన జోగిరాజు

విరచిత

శ్రీమదాంధ్ర మహాభారతము

అనుశాసనిక । అశ్వమేధ । ఆశ్రమవాస । మౌసల । మహాప్రస్థానిక । స్వర్గారోహణ పర్వములు



సప్తమ సంపుటము

శ్రీమదాంధ్ర మహాభారతము

అనుశాసనిక । అశ్వమేధ । ఆశ్రమవాస । మౌసల ।
మహాప్రస్థానిక । స్వర్గారోహణ పర్వములు

సప్తమ సంపుటము	:	సెప్టెంబర్ 2024
ప్రతులు	:	100
మూల్యం	:	రూ. 300

ISBN :

డి.టి.పి : యం. అచ్యుతాంబ

ప్రతులకు : మండపాక చిన జోగిరాజు

డోర్‌నెం. 3–33, గోపాలకృష్ణ అపార్ట్‌మెంట్స్,

కుకట్‌పల్లి, హైదరాబాద్ – 500072

సెల్ : 83746 31142 , 86885 53902

మెయిల్ : mcjraju@gmail.com

ముద్రణ :

విషయసూచిక

అనుశాసనిక పర్వ ప్రథమాశ్వాసము

అనుశాసనిక పర్వ – ద్వితీయాశ్వాసము

అనుశాసనిక పర్వ తృతీయాశ్వాసము

అనుశాసనిక పర్వ చతుర్థాశ్వాసము

అనుశాసనిక పర్వము పంచమాశ్వాసము

అశ్వమేధ పర్వ ప్రధమాశ్వాసము

అశ్వమేధ పర్వము ద్వితీయాశ్వాసము

అశ్వమేధ పర్వము తృతీయాశ్వాసము

మౌసల పర్వము ఏకాశ్వాసము

మహాప్రస్థాన పర్వము ఏకాశ్వాసము

స్వర్గారోహణ పర్వము ఏకాశ్వాసము

శ్రీ మదాంధ్ర మహాభారతము

అనుశాసనిక పర్వ – ప్రధమాశ్వాసము

శ్రీధవ సత్కారుణ్యుడ
మాధవ మహిమాభిరామ మహనీయగుణా!
బోధన పరతంత్ర కలన
సాధన సాయుజ్య ధామ సంభవ విభవా!

వ. దేవా! వైశంపాయనుడు జనమేజయున కనినట్లు నా దేవవ్రతుండు దివ్య జ్ఞాన భావనపరత్వ శక్తి సామర్థ్యంబుల దెల్పిన అనేకానేక ధర్మంబు లాకర్ణించి కొంతసావధానుండయినను అయ్యుధిష్ఠిరుండు తనదగు రాజ్యాభిజాత్య దోష సంకలిత ధర్మ మనస్కుం డగుట, యిందరి చావులకు కారణ భూత పశ్చాత్తాపనుం డగుట యెరింగిన భీష్ముండు ధర్మనందనునితో యిట్లను–

క. అనఘా! మున్నా కృష్ణుడు
తనుగా అర్జునుని కాత్మ తత్త్వము దెలిపిన్
అని కుద్యుక్తుగ జేయడె
మనుజుడు తా కర్తగాడు మరణము గూర్పన్

వ. నీవలన యింత పాపము సంభవించి యింత మారణ హోమము ప్రజ్వరిల్లినదని భావించ వలదు. ఎవరి కర్మానుగుణ్యముగ వారలు నిహతులగుట విధి కృతము. దీనికొక యితిహాసము దెల్పెద వినుమని–

గౌతమీ లుబ్ధక సర్ప మృత్యుకాల సంవాదము

క. సుతు దురగునిచే మృతుడవ
మతిమంతియ గౌతమాంగ్న మరిమరి యేడ్వన్
ధృతిమంతుడు లుబ్ధకు డొక
డతి కోపత పాము బట్టి అతివా యిదిగో

క. అణతుం జూడుము దీన్పొగ
రణ గింతును ద్రుంతు శిరము రహినొక వేట్కున్
ఫణి జాతులు క్రూరు లగుట
రణ భూమిని జావ మేలు రమణియ జెపుమా

క. అన నాతని కా సుదతియ
మనమేటికి దీనిజంప మానుము లుబ్ధా!
మును జేసిన పాప కలన
అని బుట్టుట జచ్చు టదియ అందరు పెద్దల్

వ. అదియునుం గాక, వినుము నా మాటని యా బ్రహ్మ కులాంగన–

క. నురగుని బరిమార్చ నయిన
తిరిగొచ్చునె నా సుతుండు తీరున గనుమీ
దురితము పోవుట తగదన
సరిసరి నీ మాటకేమి సర్పుని ద్రుంతున్

వ. మరియును లుబ్ధకుల సంజాతుడనైన నావంటి జనునకు–

క. విష జీవుల బరి మార్చుట
నిష నీరము దావు టదియ నియతమ వృత్తుల్
కుషి గూర్చుచు నుండు మదిన
ఝష కమఠ కురంగ మాంస చయములు దినుటన్

క. అనుటయు నా ధర్మవతియ
విను నా మాటనన హింస వెనుకొన నౌదే
అన విని యా సర్ప మపుడు
విను లుబ్ధక కరవనైతి విధి వశ నౌచున్

వ. ఇందు నా తప్పులేదు. పాముకాటు విధి కృతము. యీజీవి నా కాహారముకాదు. మనుజుల యందు నాకు కోప తాపములుగాని విముఖతయుగాని లేదు.దీనిం గరచుట విధి వైపరీత్యము. విధివశము కాదనగల వారెవరనుటయును–

క. విధి కృత ఖర్మం బనినను
వధియింపక మాన విడుతె పాముల కృపతో
వధియింపక విడుచు టదియ
అధమంబౌ పనియ కాదొ అనుటయు నంతన్

వ. ఆ బోయనితో భుజంగము యిట్లనియె.

క. బద్ధుడ జంపుము లుబ్ధా
బుద్ధిని జని యజ్ఞ విధుల బొందెదు బలిగా

సిద్ధత నున్నాపశువుగ
క్రుద్ధత వీడుము విదికృత కార్యము అగుతన్

క. అని పలుకగ మృత్యు వపుడు
చనుదెంచియు పాము తోడ సమయత కాలుం
డను వాని పనిగ నిను నే
పనిచితి నంతే దెలియుము పాపము తనదే

వ. చావునకు కాలము మృత్యువు కారకు లగుటది విధి కృతమగుటం భావింపక జగతి జనులు నీ నా ఖర్మములను అదియ పాపంబనుటన్ కాలుడు కల్పించుకొని వచ్చి యర్జుననామ లుబ్ధకు నాలోకించి మన మేవిధమున కారణము గాదు యీతని జావుకు అనుచున్.

క. మును తా జేసిన కర్మల
జను లందరు జావ పుట్ట జాగృతి పరతన్
అనుభవ యోగ్యము జగతిని
తనుగా తన ఖర్మ పరత ధన్యత వెలయన్

క. అన విని యా గౌతమ సతి
వినుడెల్లరు దైవ కృపయ విధికృత మింతే
అని వారల వాద ముడిపి
తన ఖర్మపు గతియ యింతె ధాతయు రాతన్

వ. అన నందరు నా బాము విడిచిచనుటయు వింటివికదా ధర్మనందనా. శోకం బుడుగుమనిన యాతనితో ధర్మనందనుడు వెండియు, గృహస్థ ధర్మమున జనుడు మృత్యు భయంబును వాపు కొననగునొ నవడొ యెరింగింపుమన, వినుమని శంతనకుమారుం డతనితో తొల్లి–

అగ్నిదేవుడు సుదర్శన యను కన్యను వివాహమాడుటను దెల్పుట

క. మను వంశ సంభవ నృపుడు
జననుత దుర్యోధనాఖ్య జన పరిపాలుం
డనుపమ సత్కీర్తి పరుడు
వనజాక్షియ నర్మద నది వనితా రూప్తన్

క. రమణీయ నద తటి తోపుల
మమ యని క్రీడింప గల్గె మన్మధు నెరయౌ

రమణీ లలామ యొకతె
అమలిన తేజో విలసన అప్సర శోభన్

వ. అంత వారా బిడ్డకు సుదర్శిని నామం బిడి గారాబంబుగ పెంచి పెద్దజేసి వినయ వివేక విద్యా బుద్ధులు గరపుచు గృహమేధ అగ్ని హోత్రమ్ముల పరిచర్య లొనరింపజేయ సంప్రీతిన్.

సీ. హోమాగ్ని పనులందు హొయలెంతొ రాజిల్ల
మోహంపు రాగాలు మొలకలెత్త
నేత్రాగ్ని విలసిల్ల నీలంపు చెలువమ్ము
పొంగారు తను శోభ పొసగ నెంతొ
చెలిమందహాసియై చెంగావి చీరల
చను బిగి పొంకమ్ము చాలవిరియ
త్రేతాగ్ని శోభల తేజరిల్లుచు నెంతెంతొ
ఆనంద ముప్పొంగ అలరు దాని

తే. పదియు నారేండ్ల ప్రాయంపు పద్మ నయన
మరులు గొల్పుచు కనులందు మసలు టదియ
ఆత్మ శోభలు గుది గూర్ప అగ్ని భట్ట
అంతరంగాన మోహమ్ము అంకురింప

వ. అంతరంగాన మోహాగ్ని అధికమౌగ–

తే. మనసిజుండౌచు నా యగ్ని మనుజ భాష
చెలియ చేకొన యొకనాడు సేమమరసి
మరులు గొల్పుచు నున్నావు మనసు దోచి
ధన్య వౌదువు కొనుము నాదాన వనగ

తే. అటులె రాదగు నాదైన అభిమతార్థ
పెద్దలున్నారు నుద్వాహ వేడ్క బరుప
మంచి యన్నది చేయగా యెంచి మనల
వేద మంత్రాది విధి గూర్ప విబుధ మెచ్చ

వ. అనుచు బల్క , అగ్ని భట్టారకుండా వసుధాధీశునికూతు వివాహంబాడ తనకీయనడుగ అగ్ర వర్ణునకు క్షత్రియ కూతు తానెట్లు ఉద్వాహమొనర జేతునన కోపించి ఆ నృప పుంగవు డొనరిం చునెడ హోమాగ్ను లెగయకుండ నుండజూచిన ఋత్విక్కులును నృపుడును కార్యగతుల విలో మంబు గూడెనొకోయని వగచి ప్రార్థించుచుండ హుతాశనుండు మనుజ రూపమ్మున వచ్చి ఆ

భూదేవులకు తనదు కోర్కె యెరిగించ వేదవిదులా నృపుని యొప్పించి సుదర్శనను అగ్నికిచ్చి వివాహము గావించునంతట యధావిధిగా హెూమాగ్నులు రగుల్కొని నృపుని యాగముసుప్ర యోజనం బగుటయును–

క. వారల కుదయించిన వా
డా రణ ధీరుడు సుదర్శనా నృప తేజుం
డారయ సామ్రాజ్య జనుల
భారకుడై యశము నొందె భద్రత గూర్చిన్

తే. ఆతనికో ఘను డుదయించె నతని కొక్క
ఆడమగయును గల్గిరి అన్న చెల్లి
అన్న ఘోరధుండా చెల్లి అఘవతియ
యుక్త వయసున నుద్వాహ సక్తయైన

తే. కూతు నుద్వాహముం జేయ నో ఘనుండు
వరునికై యేగె వెతుకనై వాడవాడ
ఎందరెందరొ రాజూడ యెంచు కొనక
సుదతి యా సుదర్శుని తోడ శుభము గోర

వ. సురర్శనుండు మృత్యు దేవత జయింతునని ప్రతిన జేసినాడ. అన వినియు–

తె. అటులె గావించె నాతండ్రి అభిమతార్ధ
సుందరాంగ సుదర్శకుం సుదతిచ్చి
వేడుకొప్పగ నుద్వాహ వేడ్కజరిపె
యెల్ల జనములు గొనియాడ నుల్లమలర

తే. అటుల నడుగిడెనా సాధ్వి అత్తయింట
మృత్యుదేవత గెల్వనౌ మగనితోడ
సత్యధర్మాల గార్హస్య సతియ తాను
పతియ మాటనె తలదాల్చి బరగ నౌచు

వ. కృతనిశ్చయాత్ములై యా సతిపతు లిర్వురుం పెద్దల యనుమతిం బడసి పుణ్య భాగీరధీ తీర విశ్వనాథ విశాలాక్షీ పావన క్షేత్రమైన కాశికా పట్టణమునకుంజని, పర్ణశాల గూర్చుకొని యుండ కొండొకనాడు సతితోడ నా పతి యిట్టు లనియె.

తే. దైవ సములంచు అతిధులం దలతునేను
అతిధి మర్యాద గాపాడు అతివ నీవు

ఆత్మ అనురాగ సతివౌదు అంబ కరుణ
యింట నున్నను లేకున్న యెపుడు గాని
తే. అతిథి కోర్కెలు చెల్లింప ఆత్మ నెరిగి
మసలు టెంతయు మర్యాద మాకు గాను
నిర్భయాత్మన చరియించు నియత బుద్ధి
ధర్మమౌ గాదె దెలియు సద్ధర్మచార్ణ
క. పతి యనురాగవు కా నగు
మతిమంతివి భర్త మాట మనసిజ నౌచున్
అతిధులు మర్యాద లొలయ
ధృతి గూర్పగ జాలు దీవు ధర్మోపేతా
వ. అని ఉన్నంతలో అతిథి అభ్యాగతుల నాదరణీయు లగుచు కాలము గడుపుచు సమిధ్కుశాది వంట కట్టియ పూ ఫల కందమూలాదులు గొనిరా అడవికిం జనిన యప్పుడొకనాడు.

సుదర్శనుని యింటికి ధర్మదేవత అతిథియై వచ్చుట

తే. అతిథి యొక్కడు రా నింటి క వ్వధూటి
అర్ఘ్యపాద్యాదు లిచ్చియు ఆదరంబ
స్నాన పానాది విధులెల్ల సాంత పరప
మన్మధావేశ పరుడౌచు మగువ కనియె
తే. ఇంత అందాల తరుణి నేనెందు జూడ
కామ శాస్త్రంబు చదివితో కలికి నీవు
ఇంటి కొచ్చిన అతిథిని యీప్సితార్ధ
మన్మధార్తిని తొలగించు మగువ కావె
వ. అనిన యా మాటలకు లజ్జించి వింత వింతగ జూచు నా విబుధ వరుతొ-
తే. గృహిణి నా తోడ నీవిట్లు కోరి పలుక
ధర్మ శాస్త్రాలు చదివిన ధర్మమూర్తి
వచ్చినట్టుల భావిస్తి, వలపు జూపి
నన్ను గోరుట న్యాయమా నయ విభాష
వ. అని అతిథి ఆదరణీయ ప్రకారము అభ్యర్థనీయ విషయ విజ్ఞాన వితరణాదు లుపన్యసించిన అతం డవ్వేమియు నొల్ల జనకుండుటయును-

క. పతి మాటలు మది నెంచుచు
అతి దూరము దరచి దరచి అభిమాన్వతియై
సతి ధర్మము కాదగుటయు
యతిచేత నత డతిథి కవనిక మరుగై

తే. ఉండునంతన అయ్యతి నుత్సు కెగయ
కాష్ట చయముల వాకిట కవల నునిచి,
సతిని బిల్చె సుదర్శనా సదయుడొచ్చి
మారు బల్కక మతి లేక మగువ యుండ

వ. ఆ సుదర్శనుండు యింటి లోపల జూచుచు యింతి బిల్వను బోనున్న అవనికా తెర మరుగు నుండి–

తే. అతిథి కాతిధ్య మివ్వయున్న దనెడు మాట
అతిథి ముఖమున విననాయె నగ్ని తనయ
తుష్టు నైతిని నీసతి నిష్ట కుడుప
నీదు కతమున మహనీయ నీలతాంగి

తే. అనవినా సుదర్శు డతిథి నతివ జూచి
ప్రీతి పాత్రుండ నైతినే ప్రియతముండ
అతిథి పూజన మానందమగుట నాదు
ఆత్మ సంతృప్తి నొందనా యతివ సేత

వ. అన విని యా అతిథి దేవుండు విన వెండియు, సుదర్శనుందు ఇది–

తే. సత్యమగుటయు నామన స్సాక్షిగాగ
పంచభూతా లన్నియు పరము గూడ
అనగ మ్రోగెను దుందుభుల్ ఆకశాన
పూలవానది గురిసె నీ భువి వెలుంగ

తే. అగ్ని తనయుని సన్నిధి కథితి వచ్చి
సంతసం బెస్గె ప్రీతితో సదయ హృదయ
నీదు చిత్తమ్ము భావమ్ము నిక్క మరయ
ధర్మ దేవత నతిధినై తలచి వస్తి

వ. నని నిజరూప దర్శనయై ధర్మదేవత అతనితో నీవు నీ భావమ్మున నిర్మలాత్మన నిశ్చలుండవు. అరిషడ్వర్గముతో గూడిన మృత్యువు జయించిన వాడవు. నీ సతియ మహాపవిత్రయ. మీరెప్పుడు

కోరిన అప్పుడు సశరీరులుగా నూర్ధ్వ లోకముల కేగ నగుదురని ధర్మదేవత అదృశ్యమగుటయు, అప్పుడు అఘవతి ధర్మదేవతయిచ్చిన వరంబున "ఓఘావతి"యను నదిగా సమస్థజనానీకమ్ముల పునీతుల జేయుచు సగపాల్గా భర్తృపచర్యల పాలు పంచుకొనుచుండెనని పల్కి వెండియు పాండవాగ్రజునితో భీష్ముండు దెలియదగు దీనధర్మమ్ము. అతిధిపూజన మహనీయ తాత్మదెలి యుటనుటయు మరియు బ్రాహ్మణత్వము యెట్టిదనిఅడుగుటయును.

ఇంద్ర మతంగ సంవాదమను యితిహాసము

క. విప్రకుల జాతి సంభవ
సుప్రద సంభాషణుండు సుందర రూపుం
డప్రతిహత బుద్ధి కుశలు
డప్రియు డగుటం దలవదు అవనీ జనికిన్

వ. ఎప్పుడును తనలోతాను ఆలోచించు కొనుచు తల్లిదండ్రులకు తోడుగా నుండువాడు తండ్రి పంపున జనుచు బీడు భూముల గరిక దినుచున్న గార్ధభ కొదమను చేతనున్న కర్రతో బాదుట యు, అది తన తల్లితో యీతడు తనను గొట్టెనని చెప్పుకొనుటయు నప్పుడా గార్ధభమ్ము తన కొదమతో యిట్లను.

క. చండాలుండగు నీతని
బండారము నాకు దెలియు భవితవ్యము నున్
పండిత జాతిని బుట్టిన
చండాలపు బుద్ధిపోక సద్గుణు డగునే

వ. అన విని ఆ మతంగుడు పూర్వ జన్మ కర్మ విశేషమ్మున తిర్యగ్జాతి భాషా విదుండగుట ఇది దూషణ భావమ్ము కాదు. సత్యమ్ముగా దోచు. మరియు నిరూపణాన్వితంబై దోచుచున్నదని ఆ గార్ధభమ్ము కడకుంజని నీ వట్లనుటకు కారణమేమి? అడుగుటయును విని–

క. మంగలికిని నిజ జననికి
సంగతి యగుటది యెరింగి స్వర్గాధిపుచేన్
ముంగలి జన్మల కైనను
భంగము లేకుండ విప్ర భావము నొందన్

వ. యెంతయుం వగచి, తన పోయెడు పనికింబోవక, తన జనకుని కడకుంజేరి సంగతి యెరిం గించి యతనితో శూద్ర బీజమ్మున బ్రాహ్మణియందు జనించిన చండాలుం డగుటకు సందియ ములేదని యెరింగి, గార్ధభి శాపజాతగా నోపునది యున్న తెరంగెరించి పల్కెనని సంతసించి

తపమ్మున అడవికిం జని బ్రాహ్మణ్యము సంపాదింతునని–

క. అధిక తపం బొనరించుత
అధిపతి యా యింద్రు డొచ్చి అడుగుము వరమున్
అధమాభిజాత్య పరుడ
బుధకుల సంభావ్య మాన భూసుర కులుడా

వ. అనినంతన ధరామరత్వము నిమ్మని యడుగుటయును.

క. అరిదియ ధరామరత్వము
తరమా అభిజాత్యపరకు తక్కువ పరతన్
చరితార్థుల భవ సారము
వరమది వేరొండు యిత్తు వత్సాయనుటన్

తే. జనుము మహనీయ నీవన జనియె నపుడు
తపము జేసియు సాధింతు ధర్మ నిష్ట
అని మతంగుం డధికనిష్ట అడవు లందు
నిద్రహారాలు మానియు నియత బుద్ధి

వ. ఏకపాదస్థుడై తపము జేయ నూరేండ్లు, యింద్రుండు మరల వచ్చి–

తే. వలదు తపమది చేయగా వలద నంగ
మాన వెంతయు వెఱ్ఱివన మాన్య బుద్ధి
పరమ దుర్లభ పదమ ది భావ్య మగునె
చండ ప్రచండ భావ్యమ్ము చెడుదు నీవు

వ. విను మివ్విధమున నూరు మడుంగు లెక్కుడు తపమొనరించినం చండాలుడు శూద్రుండగు. దీనికి పదినూరు రెట్లు తపంబున శూద్రుండు వైశ్యుండగు. దీనికి మరి పదినూరు రెట్లు తపమొనరించిన వైశ్యుడు క్షత్రియుండగు. దీనికి మరి నూరురెట్లు తపం బొనర్చిన పుణ్య ఫలంబున ఆ క్షత్రియుడు బ్రాహ్మణుడగు. దీనికి నూరురెట్లు తపః ఫలమ్మున సుబ్రహ్మణ్య ధరణీ సురత్వము సంప్రాప్తించు కావున అతి దుర్లభంబైన పనికి పూన్కొనక యొకవరంబు వేడుమిచ్చెదనన, మతంగు డూరకున్న ఆఖండలుం డరిగె.

క. అతడంగుష్టము నూతగ
అతినిష్ట తపము జేసి అవనికి గూలన్
అతిశాంతు డమర పతియు
బతిమాలియు శాంత పరచి వర మొకటిచ్చెన్

వ. దాని ప్రకారము ఆ మతంగుడు చంద్ర దేవుడన ప్రశస్తినొంది పూజలందుకొనుటయు విని అయ్యజాతశత్రుండు వేద వ్రతునితో బ్రాహ్మణ్యముం గొన అన్య జన్ములకు పొందం దగదే యనుటయు–

విశ్వామిత్రునకు బ్రాహ్మణ్యమ్ము కల్గిన విధము చెప్పుట

క. జహ్నుని కూతురు జాహ్నవి
జహ్నుని కులజుండు 'గాధి' జననుతు డౌచున్
మహ్నొలెను యింద్ర సఖుడు
వహ్నికి మెరుగౌచు వెల్గి వసుధాదీశా!

వ. ఆ గాధి తన కూతు సత్యవతిని భృగుకుల వరేణ్యుండైన ఋచీకుండను ముని కోరియడుగ నీ నొల్లక, నుంకువగా యేక సుడిగల వేయశ్వంబులు తే గలవానికి యిత్తునన, అమ్ముని కుల సంజాతుడు–

క. వరుణుని యారాధించిన
వరమది తా నిచ్చె వరుణ భార్గవు చెలిమిన్
తురగమ్ముల దెచ్చిచ్చియు
తరుణిం ముని బెండ్లి యాడె ధన్యత వెలయన్

వ. అంత నా 'గాధి' సుత సత్యవతి. గార్హస్థ సంవిదయై పతియా ముని కుమారునితో సంతానా పేక్ష వేడ్క పల్కుటయును అమ్మహా తపోముని మహత్త్వ మెరిగిన యా సత్యవతితల్లి (గాధిభార్య) తనకును నొక పుత్రుం డుదయించునట్లు నీ భర్తంప్రార్థింపుమని పల్కుటయును, ఆమె అట్లెకాక యని, తల్లి కోర్కెయుంమగనితో వినుప దయార్ద్ర హృదయుండై యమ్మౌని–

తే. సంతరింతును దొరువుల సద్భవార్థ
పుత్ర సంతానముల్ రెండు పొసగ నౌగ
ధాత గొల్చియు తపమున దయదలిర్ప
తెచ్చియిచ్చెను వేర్వేర దినగ నందు

వ. సత్యవతి యా రెండునుం దల్లికి జూపి, యిందు కుడిచిన నాకు బ్రహ్మణ్యుండును. అందు గుడిచిన నీకు రాజస తేజో విభవుండును కల్గుదురని, తన భర్త పల్కినట్లు చెప్పి యిచ్చి సుస్నా తయై వచ్చునంతన, తినగ నిచ్చునపుడా తల్లి సంతోషమున దొరువులు తారుమారగుటయును.

తే. నెలలు నాలుగు గడవనా నెలత జూచి
మౌనిపుంగవు భార్యతో మాన్య నీదు

గర్భమందున క్షాత్రవ్య కాంతిమంతు
క్రూర భావుండు పుట్టెడు కానవైతి

వ. అననా గాధి నందన యెంతయుం దురపిల్లుచు, కాంతు జూచి నాధా!

తే. అవదు తనయు డబ్రహ్మణ్యు డగుట తగదు
కౄర స్వభావ నుండగు సుతుం కోరలేను
శాంతి దాంతుని బ్రహ్మణ్యు సాదువాదు
కావు మునివరో నాకడ్పు కావు కరుణ

వ. అని ప్రాధేయపడ, పరిశుద్ధాంతఃకరణ కరుణా కలితుండు ఋచీకుండుతపః శక్తి ప్రభావమ్ము న నీ పుత్ర పౌత్రులు వరుసన బ్రహ్మ క్షాత్రవ్యులుగా నౌదురన నట్లు వారలే జమదగ్ని పరశురా ములగుటయుం, గాధిభార్య కడుపున దొరువు సంక్రమమున బుట్టిన గాధినందన విశ్వామిత్రుం డు నరనాధ తేజుండైనం, సద్బ్రణ్య సంస్థరణుండై విరాజిల్లుటయును.

వీతహవ్యుని వృత్తాంతము

వ. మరియు వీతహవ్యుండు భృగు మునీంద్రు కరుణా కటాక్ష వీక్ష ్ణభాషణమ్ముల మహాతపస్సం పన్నుండై బ్రాహ్మణుండైన వైనంబునుం బల్కుటయును .

దైవ పౌరుషముల తెరం గెరింగించుట

క. క్షేత్రము దైవత బీజము
ధాత్రిం సమ్మిశ్రమాన తాత్మ్యం బౌటన్
ధాత్రియ ఫలియించ నగును
ధాత్రీ పురుషార్థ యుక్తి తరతర వృద్ధిన్

క. క్షేత్రానుగుణ్య కర్మల
ధాత్రీ జల సూర్య తేజ తత్పర యుక్తిన్
క్షేత్రజ్ఞుడు భాసించును
పాత్రంబౌ వృక్ష జంతు పాటవ జాతిన్

వ. కర్మాతీతుడు పూరుష
నిర్మల తేజోవిలసన నియమాన్వర్త ్నన్
కర్మల కారణ భూతుడు
ధర్మోద్ధరణుండు సత్త ్వదాంతుం డరయన్

క కర్మయె జన్మకు కారణ
మర్మము నిర్ధారతంబు మానవు కగునే
నిర్మలమౌ క్షేత్ర జనిత
ధర్మాత్ముండైన తేజ ధాత్రీ జనముల్

క. కర్మకు లోనౌచు జనులు
నిర్మల నియమాను వర్త్న నెగడుచు జగతిన్
ధర్మా ధర్మపు తెరగుల
కర్మాన్భవ ఫలము లొంది ఘనతరు లగుటన్

వ. పురుషుడు కావింపని పనులకు దైవమెట్లు తోడ్పడ గలదు. పురుష కారతకు దైవము తోడైన సత్ఫలము చేకూరనగు. వానలేక ఎట్లు పంటలు పండవో, అట్లే దైవాను వర్తన తోడుకాని పను లందు ఫలము శూన్యము. దైవ సహకారము కానిపురుష ప్రయత్నము నిష్ఫలము. గాలిచే నెగ యు మంట వలె దైవానుకూల కార్యములు ప్రగతి నొందు. ఎరుగరె భగీరధ, ధృవ, ప్రహ్లాదుల దైవాను కూల గతియు. బలి, రావణ, హైహైయ్యయాది కలుషిత దైవ ప్రభావితాత్ముల దుర్గతు లన్ యెంత జేసి కొన్నవారి కంతియె దైవమిచ్చు గాన మరియు వినుము. యజ్ఞకర్త కన్న దాన ఫలంబును భవ్యదానత తద్వస్తు మహిమములును. మౌనమున పరిజ్ఞాన శక్తియు. అధికతప మ్మున అధిక భోగమును అహింసకు రూప బలైశ్వర్య సిద్ధియు. బ్రహ్మ చర్యమున కాయు వృద్ధి. ఉపవాసమునకు చిత్తశుద్ధియు సమకూరు. సత్యవ్రతునకు దైవ సాన్నిధ్య సుగతి నొంద నగునని పల్కుటయును మరియు–

ఆశ్రయము విడువ దగ దనుటను దెల్పుట

క. ఘన లుబ్ధకు విష కోలయ
వనమున బూజమ్ము దాక వాడియు మోడై
ఘనతరమౌ వట వృక్షము
అనికిం గూలుటకు నైన దగుటయు నంతన్

వ. ఆది నుండియు ఆ తరు కోటరము నందావాసియై సుఖమ్మున్న శుకరాజొకండు దానింవీడక యుండుటం మది నెంచుచు–

క. వాసవు డుదాత్త శుకమా
ఈ సరమోడైన తరువు నేమిట నుండన్

భాసుర ఫల భర వనమిది
వాసవ యోగ్యంబు పెక్కు వటములు నుండన్

వ. అనవిని యా శుక మాతనితో–

చ. అనయము చల్లనౌ వటము, హాయిగనుండుచు నింత కాలమున్
అనువిట కాదు లేదనుచు, ఆవలి కేగుట ధర్మమౌ పనా
వనమున పెక్కు లౌ వటము వందలు ఉన్నను వాస వోత్తమా!
తనువది చాలునంతకును తాత్మ్యత నొందుచు ఆదరింపవే

వ. అనవిని నన్నెరింగె పురాకృత పుణ్యవిశేషి కావునం, మేలొనర్చెద గాక యంచు మది. నీ పలుకుల మెచ్చితి పక్షిరాజమా! వరమొకటిత్తు వేడుకొను మన అమృతమానస యంచు మ్రొక్కి యుం ఆ శుకము–

చ. మునుపటి శోభ గూర్పనయి ముచ్చట దీర్పదె వృక్షరాజమున్
అనుపమ శక్తి మంతుడవు అందరి కాశ్రయ మీ వటం బవన్
అన విని దానిపై నతడు అమృత వర్షము గూర్ప నంతటన్
వనమది వెల్లి విర్యనయె వాసప యోగ్యత శోభితంబుగన్

వ. ఇట్లు యాశ్రయ సిద్ధిని శుభ స్థితులొందు నధిపయని దెల్పుటయును.

ఎట్టివారిని ఆదరించి విధులకు పాటించ వలయు నని యడుగుటయును

క. ప్రభు భక్తి వినయ వేత్తల
అభయంకర చతుర మతుల నాయను వారిన్
సభమన్నన లొంద నగుచు
శుభ గతు లొనరంగ నెగడు శోభన కరులన్

క. వేదవేత్తల బ్రాహ్మణ వేద విదుల
సాదు సంసేవనాసక్త సమత బుద్ధి
మేలు కోరెదు జగతికి మేలు కలుగ
నాదరింపుమ ద్విజజాతి నమిత భక్తి

భీష్ముడు ధర్మజునకు పరమ ధర్మంబు చెప్పుట

వ. మద్ర దేశాధిపతి శల్యుడు తొల్లి సౌత్యవతేయునకుం ప్రణమిల్లి పరమ ధర్మంబెరింగింపు మన నా పరమ దయామయుం డాతనితో దెల్పిన విధం బనువదింతు విను మనుచు–

తే. విష్ణు తెరుగుము మహనీయ విమల మతివి
ఆది దైవ మద్వైతముం డాత్మ మయుడు
వేద వేద్యుండ సబ్రహ్మ వేదవిదుడు
కృష్ణ పరమాత్మ కావనా కృష్ణ సభను

భీష్ముడు ధర్మజునకు గరుత్మంతుని చరిత్ర మెరింగించుట

వ. కశ్యప ప్రజాపతి భార్యలు కద్రువ, వినతలు సంతానము ల్గోరి, భర్తను ప్రార్థించుటయు వారలు కోరినట్లు కద్రువకు కల్గిన అండముల నుండి వివిధ నాగజాతు లుదయం బగుటయు వినతకు కల్గిన అండములు రెండునూ యెంతకు నవియకున్న యోర్వని ఆ తల్లి అందొక అండ మును చిదుమ. అందుండి అనూరు డూడిపడి, తన్నట్లు జేసిన తల్లిని శపియించుటయును మరియు నారెండవ అండము నందుద్భవించువాడు నీ శాపము నుడుపునని పల్కి సూర్య రధ సూతుపనిగా అరుణ లోకంబున జేరుటయును, కొండొకతరి ఆ కశ్యపు భార్యలు కద్రూవినతలు వాహ్యాళికై వెడలి అందొక శ్వేతాశ్వమును జూచి యబ్బుర పడుచు వినత అక్క కద్రువతో–

తే. జూడు మక్కా యిదెంతయుం చోద్య మలర
యించు కేనియు మచ్చున్న దెందులేక
దేవ ఉచ్చైశ్రముంబోలి తెలి దనాన
పాల వెల్లియ నా నోపు చాల నొప్పె

వ. అనిన యా కద్రువ–

తే. సవతి బుద్ధిన నిజమంచు సమ్మతింపక
తోక కుచ్చుల నలు పింత తోచ నవదె
సరస మాడుడె అక్కరో సత్య మనిన
కాయు పందెమ్ము వినత నా కనుల జూడు

తే. చూచి పల్కితి కాదయో చోద్య మలర
కాదు కాదందు నా మాట కనుల జూడ్క
పందె మందువ కాయునా పణము ముదియ
ఊడిగము సేత యోడినం ఒకరి కొకరు

తే. అనిన ఆ మాట కౌనంచు ఆత్మ కనలి
కద్దు వెంతయు యోచించి కలికి యిపుడు

భర్త సేవకు వేళాయె పడతి నాకు
వచ్చి చూతము రేప్కడ నిచ్చు గూర

వ. అనుచు సవతిని సాగనంపి యెట్టులైనను యీమెచే యూడిగము చేయించుకొననెంచి, తన దుసుతుల రావించి విషయము వివరించి, యెటులైనను ఆ తురగమున యందొక మచ్చ గూర్చి తల్లినిగాపాడుట తనయులకర్తవ్యముగా పల్కుటయును, అందుసుజనశీలురైన కొందరునాగులు–

తే. తలపు మాతృను తల్లి రోదయను గొనక
పాప కర్మకు బురికొల్ప భావ్య మగనె
యెవ్వరేనియు పల్కరే యెంచి చూడ
సత్యమగు మాట తురగమ్ము శ్వేతమగుట

వ. అనెడు మాటల కెంతయు ఆత్మ కినిసి, జనమేజయమౌని యొనర్చు సర్పయాగమున ఆహుతులై మడియునట్ల శాపంబిచ్చుటయును, శాపంబున కోర్వని నాగొకండు తల్లిమాట కియ్యకొని రాత్రికి రాత్రికింజని ఆ తురగ వాలమద్యమ్మున దూరుకొని యుండునని పల్కుటయును, ఆతల్లి సంతసించిన దగుటయు–

తే. రేప మేల్కొని యేగ జూలేగి పడగ
తోక నల్లార్ప తురగమ్ము తోక
నల్ల చారిక పోలికా నాగు గనుచు
దూర తీరమ్ము నుండియే తేర జూపి

వ. వినతచే, యూడిగము చేయించు కొనుచుండుటయును, ఇట్లు పెక్కు కాలమ్ముగడచినంతన, వినతకు గల్గిన యా రెండవ యండము నుండి గరుడుండు పుట్టి ఆకసమ్మున కెగురటయును, గరుడుడు నాగుల బరిమార్ప నెంచుటయును కద్రువ తనయుల రక్షణకు గాను అమృతమును దెచ్చిచ్చిన నీ తల్లి యూడిగ ముడిగింతు ననుటయు, గురుడు డింద్రుని జయింప శక్తి సంపన్నుడుగా తండ్రి అనుమతమ్మున గజకశ్చపముల నాహారముగాపొంది, యింద్రునిజయించి, అమృత కలశమును దెచ్చి నాగమాత కిచ్చి తల్లి యూడిగము నుడిగించుటయును ఇంద్రుని యాన దేవ దూతలు, గరుడుం డామె కిచ్చిపోయిన అమృత భాండమును కొని ఆమె జూచుచుండగనే ఆకసమ్ము నుండి దిగి వచ్చి యెగయ నేగుటయును–

హీనవర్ణునకు వైదిక మంత్రము లుపదేశించ రాదని పల్కుట

తే. హిమ నగాశ్రమ వాసులై యింత నెంతొ
అన్య మెరుగని తాపస అవని సురలు

ధర్మ చింతన పరులుండ తపము గోరి
శూద్ర జాతుడు వచ్చి దాసోహమంచు

తే. ధర్మ మంత్రోపదేశమ్ము దయను గూర్ప
ననుచు వేడంగ తగదంచు అతని కనిరి
వేడ్క జేయుము సుశ్రూష వేద విదకు
అదియె పరమార్థ మొందించు అధిక మౌచు

వ. అనగ నా చెంత చిన్న గుడిసె నిర్మించుకొని ఆ తపసుల కెల్ల వలయు సేవలజేయుచు నుండుటయును మగుట–

తే. తెలియ ముని పెద్ద పను లెల్ల తేట పడగ
తగని పనులవి మాన్పించి ధర్మ గతుల
పుణ్య కార్యంబు లొనరింప పొసగ నౌగ
సంతసం బొంది పచరించు సద్విధాన

తే. ప్రీతి పూర్వక సేవలం పేర్మినెంతొ
అమిత భక్తిని సేవించి ఆత్మ తృప్తి
ఆయు వెంతయు జెల్లనై యతడు జచ్చి
రాచ బిడ్డగ జన్మించె రహి వెలుంగ

వ. ఆ మౌనికుల పెద్దయు కాలగతి తనువు చాలించి, ఆ రాజు కొలువు నందలి పురోహితుని బిడ్డడై పుట్టుటయును, జనవరుండు తన తనయునకు రాజ్య పట్టమ్ము నా పురోహిత పట్టము నా పురోహిత సూనునకు గట్ట బెట్టి తన పురోహితునితో తపోవనంబుల కేగుటయును–

క. ఓరగ జూచెడు నవ్వుల
నారసి యా విప్రవరుడు అవ్విభు వరుతో
కారణ మేమ్మై యుండను
నేరమ యేమేని యున్న నేరను చెపుమా

వ. అనుటయు నవ్వు డజ్జనపతి దనకు ప్రాతస్మరణత్వము కలుగుటంజేసి పూర్వజన్మమ్ము దెలసి, అక్కాలమ్మున తన యనుష్ఠానమ్మున యేమేని విహితమ్ము లుపదేశించుట దేటపడం బల్కి రూద్ర విషయోపదేశమ్ముల పరము గతి దప్పి యిప్పాట రాజసేవా పురోహితాత్మకంబైన పుట్టువునం బుట్ట నైతి, గత స్ఫురణమ్ము గలవాడనగుట నవ్వుచుంటి, వేరు కారణమగు తప్పిదం బేమియు నీ వలన లేదు. మహా పురుషుండవు. మద్గురుండవు. ఆ దుష్కృతంబునకు ప్రాయశ్చిత్తముం చేసికొనుమని గో సహస్ర కనకరాశుల నొసంగిన నా భూసురుండు పురాకృత సుకృతుండగుట

నిర్మల హృదయుండై హీనకుల మంత్రోపదేశనాకలిత దుష్కృతముబాయ, పుణ్య నదీనద తీర్థ స్నాన పురాణ పురుష సందర్శన సేవనాది జపతప దాన ధర్మాదు లనేకమ్ములం జేసి, యజన యాగాది క్రతువు లొనర్చి, అన్నదానాదికము లొనర్చి పాపమ్ములం బాపి కొని మహా పథమ్ము నొందె. కావున అర్థదానంబు లొనర్చ నగుటయుం బల్కవిని, లక్ష్మీస్థానంబు లెవ్వియనియడుగు దేవవ్రతుండతనికి–

లక్ష్మీ నివాస స్థానముల బేర్కొనుట

చ. తులసిన గోవులందు మరి తూరుపు వెల్గుల చంద్ర కాంతులన్
తలగడ తూర్పుగా నునుచు దక్షిణ మోముగ నిద్ర గూర్చుటన్
మలయ గిరీంద్ర సంజనిత మారుతి సేవన మాచరించుటల్
కలుముల రాణి కింపగును కామిత మొప్పగ నెల్ల వేళలన్

తే. శుచియు శుభ్రత వెలయంగ శోభ దనరు
ముగ్గు వాకిళ్ల గృహలక్ష్మి మోద మలర
సత్య ధర్మార్థ పరతంత్ర సాదుజనుల
యింట వసియించు శ్రీలక్ష్మి యెలమి గూర్ప

వ. అని పలికి విను 'మలక్ష్మీ' స్థానము లివి యనుచు భీష్ముండు ధర్మరాజుతో యిట్లను.

తే. అతిథి మర్యాద లెరుగని అయ్యరింట
అధిక నిద్దుర దొరగొను అమ్మ కడకు
మంచి యన్నది తెలియని మనుజ దిశల
జనదు శ్రీలక్ష్మి క్రూరాత్ము ఛాయ లందు

వ. వింటివిగదా? బుద్ధిగతమ్ముగ జూచుకొమ్మన, ఆత్మ విదుండగుచు ధర్మనందనుండు వెండియు ఆతని మొగంబై యిట్లను, స్త్రీ పురుష సంగమంబున సంస్పర్శ సుఖం బెయ్యడ అతిశయంబగు డనియడుగ, దీని దెలియందగు యితిహాసము దెలియుమని–

భంగాశ్వుడను రాజు స్త్రీ యై కుమారులం ప్రభవించుట

క. వెనుకటి కల భంగాశ్వుం
డను నృపవరు డొకడు యింద్రు కనుచిత కరమౌ
మనమున పుత్రార్థి యగుచు
మొనసియు వడి జేసె యాగ మొక్కడు ఘనతన్

క. నూర్వురు బిడ్డల బడసెను

నుర్వీజను లెల్ల బొగడ నోహో యనగా
శర్వుని కరుణే యనుచుం
పూర్వీకులు మనము లందు పొంగులు వారన్

వ. ఎంతయు సంతసమున నుండి ఒకనాడు సముచిత పరివార జనములు వెంటరా వేటకై వనముల వెంబడిం అశ్వారూఢుడై యేగుటం గని నాకపతి వాని నొంటరి నాకృష్ణంజేసి యొక మడువున నీరు ద్రావజేయుటయును, మునిగి లేచునంతకు–

క. కనవిన మనసున వాసవ
తనదౌ ఘన యింద్రజాల దర్పత మహిమన్
జనవరు భంగాశ్వు నృపుడు
వనితగ తా మారు టెరిగి భరమై మదిలోన్

చ. ఎటులన బోదు నా పురము, నెవ్వరి నేమని పల్కరింపనౌ
విటులరు నాదు వెంబడిని, వీక్షణ జేయరొ రెప్పవాల్చకన్
కటకట గాదె యివ్విధము, కాంతగ మారితి వెట్టు లైతనన్
ఎటు వినజేతు మంత్రులకు, యేమని పల్కుదు మాయ కాదొకో

వ. అని యెంతయుం విచారించి, రహస్య గూఢచారుల కైనను యెరుక రాకుండునట్టుల యొక లేఖ వ్రాసి నగరు కై బోయెడు పల్లె వనితగా పురప్రవేశము గావించి ఆ లేఖను మంత్రివర్యుల కందునటులం జేయ దానింగని మహామంత్రి అతి నిగూఢమగు స్థలమ్మున ఆడదై యున్న ప్రభు వును గని విస్మయ విషాదముల్ ముప్పిరిగొన, సర్వ మెరింగించ, కుమారులకు రాజ్యపాలన గట్టండని, మంత్రివర్యులకు రాజ్యభార మప్పగించి–

క. తపసి కుటుంబముల వాడన
అపురూపత కలసి మెలగ అతివయ కానై
తపసుండొక్కని వలనం
అపురూపత కనియె నూర్వు రభిమత సుతులన్

క. వారల వీరల గలపియు
తారాగతి దీప్తిమంత తనయుల తోడన్
ఆ రమణీ రూప నృపుడు
యే రాయిడి లేక నుండ నెంతయు కినిసిన్

వ. వాసవుండు భంగాశ్వుం దలంచి–

క. మగతనము నాడు నూర్వర

మగనాలిగ మరియు నూరు మమయన గనుటన్

తగదిది యని దలచి మదిని

పగదీర్పగ భువికి దిగియు బ్రాహ్మణు డగుచున్

వ. భంగాశ్వు సుతుల కడకేగి, "అభిమతార్థ సిద్ధిగానగు" నంచు పలికి–

క. మగధీరా! రాచ జనిత

మగువది యాకన్న సుతుల మమ యని యొకటన్

వగవొందగ నగును తుదకు

నగు బాటగు పెర జనితుల నమ్మియు నుంటన్

వ. అని వారలకు మనసు విరచుటయును, మరియు తాపసవరు సంభవ బిడ్డలకడకేగి రహస్య భాషణమ్ముల–

క. తగునే యిది తాపస భవ

తగునా నృప జాతి మనుజ తాత్మసు లవుటన్

మృగయులు కారే అనిలో

అగపడుదురు భూసురాఖ్య కనుమత మతులన్

వ. అనుటయు నా తాపసీ, భూవరసంజాతులు వేరయి తమలోతాము కలహించుకొని నిహతు లగుటయును, గోలుగోలున నేడ్వ, వాసవు డామెను యోదార్ప వచ్చి, ఇది యంతయు నావలన కల్గినది. నీవు నా కసమ్మతు వగుచు, అనుచిత యాగమ్ము జేసితివన, భంగాశ్వుండు, సురపతికి మ్రొక్కి, మహనీయా! పుత్రుల గోరిజేస్తి నంతియేకాని నీకనుచిత వృత్తుడ నెంతమాత్రముకానన, ఆత్మ పెంపెక్క, నీ సుతులం డొక్కదెస యిత్తునన, తల్లికి పిల్లలన మమకార మెక్కుడు కానగుట వనితగ తా గన్న బిడ్డలనిమ్మన, సత్యము పల్కితివిగాన, యిరు దెస బిడ్డల నిచ్చుటయే కాదు, పురుషత్వమును గూడ కోరుకొన నిత్తునన, మహాత్మా ! నీ దయవలన నా బిడ్డ లందరును సుఖంబుండ, నేనిట్లనే వనిత గనుండ వేడుకొందునన, విస్మితుండై యింద్రుండు యిట్లడుగుటకు కారణంబేమి అని పల్కుటయును, భంగాశ్వు సుదతీయుడు, ముసిముసినగవుల స్త్రీ సహజమైన నునుసిగ్గు మోము దళుకొత్త నవ్వుచు నీకు తెలియదేమో అనను గాని–

క. సురతపు సుఖమది సుదతిగ

పురుషునిగా పొందు సుఖము పూచికకాదే

పరిపరిగా అవిరళ గతి

పురుషోద్ధతి సురత బొంద పొలతిగ నుందున్

వ. అన, అట్లునే సుఖియింప గలవని సురేంద్రుం డరుగుటం, దెల్పుటయు విని మహాత్మా! నీ తెల్పిన వన్నియు విని సంతుష్టుడ నైతిననుచు, యీ జనన మరణ చక్ర బంధము నుండి తొల గనగు ధర్మపథం బుపదేశింపవే యనుటయును–

క. విష్ణుడె మాయా ప్రకృతి
వైష్ణవ ధర్మంబు మేటి వైదికి కంటెన్
విష్ణువు జిష్ణువు కృష్ణులు
నిష్ణాతులు ముక్తి పథులు నిశ్చయ మగుటన్

సనత్సుజాతుండు నారదున కుపదేశించిన తత్త్వము

వ. వైష్ణవ విష్ణుని తత్త్వము, అధ్యాత్మన, అదిభూతన, అధిదైవత మన, లయకాల నిద్రా రతి అధ్యాత్మన ప్రభాతన కల్పన మధిభూతంబన, పరిరక్షణ మధిదైవతయుక్తి వేదాత్ముడు వేదమయు డు వేద్పరి రక్షకుడై ముప్విధ సృష్టి స్థితి లయ చర్యల యిరువది యైదు భావముల తత్త్వజ్ఞత వెలయు ననిన, సనత్సుజాతుండు నారదున కెరింగించెనని మరియు–

గరుత్మంతుడు మునులకు విష్ణుని మహిమమ్ములు జెప్పుట

చ. మమయన విష్ణు నాత్మనులు మారుతి తేజులు వేద వేద్యులున్
అమలిన భక్తి భావ, మునులాత్మ నివేదన మాచరింపనై
సమతల హేమ కూటగిరి సంగతు లుండగ వైనతేయుడా
సుమతుల గాంచబో నరిగి చూచియు మ్రొక్కిన వారలాతనిన్

వ. ఆదర పూర్వకముగా ఆశీర్వదించి–

క. భక్త శిఖామణి వైష్ణవ
సక్తన ఆకాశˇగమన సంస్థితి పాత్రా
ముక్తి సమాశ్రయ వర దను
రక్తన మునిజన రక్షణ కరుణా

వ. విష్ణు సమాశ్రయ అభిమాన పాత్రుండవు. నిభవోజ్వలుండవు. అమ్మహా విష్ణుని మహిమలు కని, విని, అనుభవైక వేద్యముగా గ్రహించిన సన్నిహితుండవు. మా వీనులవిందుగా వినుతింపవే యన–

తే. విష్ణు డాద్యు డనంతుడు వినుడ నంచు
నాకు దెలియు నంతగ దెల్పనగుదు మీకు

భక్తి గొల్చెదు విష్ణుని భక్తులార
దేవదేవుడు శ్రీహరి దీనరక్ష

తే. అంత మాత్రన దెలియునం దగునె హరిని
వింత వింతల మహిమాత్మ వినగ చెపుదు
ఆలకించిన పాపమ్ము హార తగును
అవగతమ్మగు పరమాత్ము డనగ నేమొ

తే. మూల మాత్మన పురుషుండు స్థూల జగతి
పుట్టి పెరుగుచు జచ్చుట పుడమియందు
నిర్విరామత వెలుగొందు నిర్వకార
సత్త్వదాంతుడు సర్వాత్మ శక్తి మయుడు

సీ. అసురాసు రమరేంద్రు అన్ని సేనల గూల్చ
విహగ రాజేంద్రయో వినత తనయ
అర్క సన్నిభ తేజుడ అనూరు తమ్ముడ
అనుజు శాపము బాప మమ్ముగావ
పవను మించిన జవన పక్షమ్ము లల్లార్చి
దివిజ లోకాలకుం దీప్తి యెగసి
అమరేంద్రు నిర్జించి అమృతము గొను వేళ
నిన్ను జూచిన వాడ యెన్న నగుదు

తే. అనుచు విష్ణుండు నను జీరి అగుము నాకు
ఖగము దిరు గాడ వాహనాకర్షు నౌదు
అన్ని లోకాలు దిరుగాడ అర్హు దీవు
భవ్య జన్ముడ గరుడ నా భక్త జనుడ

వ. అని అంతర్హితుం డగుటయు, గరుడుండు తన తండ్రి కశ్యపుని కడకు నేగియా వృత్తాంత మంతయుం దెల్ప, మహదానంద భరిత మానసుండయి ధన్యుండవని ఆశీర్వదించి యెంతఅను గ్రహనీయుండవు గాన నీకు సల్లాప సౌఖ్యంబు ప్రసాదించె. అతని ప్రసాదమ్మునకై మహానుభా వులెందరో యెన్నెన్ని తపంబు లాచరించి యుందురో, ఆ మహనీయ తేజోమయ శ్రీమహావిష్ణు ని కన్నారగాంచ నేనును నూరేండ్ల తపము గావించిన వాడ. మహా మహితాత్ముండైన ఆ దివ్య మహిమలు ఆతని సాంగత్యము సిద్ధించుట వలననె నీకే అవగతము కాగలవు. చెప్పుటకు నేనెం తవాడనన, తండ్రీ ఆమహనీయునికడకెట్లు చేరనగు. యెందుండునాతడన, ఆ నారాయణుండు

సర్వాంతర్యామి. నిస్సంగ తపోధనంబైన బదరికాశ్రమమునకేగు. మచట నీకాతని దర్శనము కాగలదన, నేనటకుం బోయి ఒకఆశ్రమ వాకిట నిల్చిలోనకుం జూడజూడ మహదానందమయ.

సీ. భవ్య తేజో మయ భాసన మహనీయు
శంఖ చక్ర గదాది శార్జ్ఞ ధరుని
దేదీప్త మానమౌ దివ్య కాంతియ నా సు
వర్ణ కిరీటు శ్రీవత్స లాంఛ్ను
నవరత్న శోభితా నవన మోద్దీపనా
కుండలంబుల కాంతిమందనుండు
పుండరీకాక్షు శ్రీవక్షు పద్మ పదను
పీతాంబరాభూష్ణ ప్రభల వెల్గు

తే. ముక్తి పథ గామి అవ్యక్త సక్త చిత్త
దివ్యమంగళ మూర్తి యుద్దీప్త కరుణ
అవ్యయానందు గోవిందు హరిముకుందు
కామితార్థత సేవనా కనుల పంట

వ. కనులు మిరిమిట్లు గొల్పనా అష్ట పద్మదళ పూభర పద్మాకరమ్మున పద్మాసనస్థుండు కానగుట ఆతని పాద పద్మమ్ములకు ప్రణమిల్లిన వాడనగుట, నువ్వుచు నావంక చూచి–

తే. రమ్ము రమ్మంచు నా వెంట రమ్మ ననుచు
దూకె మంటల మోహాగ్ని ద్యుతి వెలుంగ
శివ శివా యంచును నను జీరి శ్రీధరుండు
వెంట దూకియు వెదుకంగ వెనుకముందు

తే. ఎందు గానక మతిబోయి హే ముకుంద
ఆర్త రక్షక కావవే ఆప్త కరుణ
నన్ను బ్రోవు మమహనీయ సన్నుతాంగ
అనుచు వేడితి నంతనా అభవు డంత

తే. ముందుకేగుచు రారమ్ము యెందు కనక
భాసమాన్యత ప్రజ్వలా భాస్కరోజ్వ్ల
తేజ పుంజంబు జొచ్చినం దేవ దేవు
వెంట నేగను నాచూడ్కి వెడల నవక

తే. శరణు శరణంచు మనమునం శరణనంగ
లోచనా గతునౌచు నాలోచ్నగతుల
ఆత్మ మయువౌచు రాగదో అంతరాత్మ
భయము వీడుము మదిలోన భాసమాన
తే. అనుచు విననాయె చూతునా అంతలోన
కాంతి మయ శోభ లెగయునా ఘన కుటీర
బదరికా క్షేత్ర వనమందు భవ్య మునులు
భక్తి గొల్వను పూజింప బడెడు విష్ణు
తే. దేవ దేవుని జూడనా దేవు కెరగి
మ్రొక్కి తెంతయు పదపద్మ మోహనాంగు
తనివి దీరగ కను లందు తన్మతొంద
ననియె గరుడుండు మునులకు అంజలించి

గరుడునకు విష్ణువు ఆత్మతత్త్వ ముపదేశించుట

త. అప్పుడా దేవదేవుడు నన్నుపలాలింప
ఆత్మ తత్త్వంబు దెలుపవే యనుచు వేడ
తెలియ జెప్పుట కేముంది తెలియ నైన
ఆత్మ పరమాత్మ సర్వాత్మ ఆత్మ విదుడ
యెవ్వ రేరూపు మదినెంచి యెరుగ నైన
అన్ని విధముల తానౌచు అలరు వాడ
తే. సత్య సంధులు సద్ధర్మ సత్వ గుణులు
మంచి యెంచుచు మదిలోన మసలు వారు
కాంచ నౌదురు మదిలోన కనుల గూడ
ఆత్మ చింతన పరులైన ఆత్మ విదులు
తే. కార్య కారణ భావజ్ఞ కర్మ పరత
సృష్టి పరతెంచి పాలింతు పుష్టి దనర
భవ్య గుణ దీప్తి నిర్గుణ బ్రహ్మ విదులు
ముక్తి నొందరె పరమాత్మ రక్తి దనర

తే. సృష్టి అంతయు నేనౌదు సర్వ జగతి
అన్ని ప్రాణుల నేనుందు ఆత్మ నవుచు
అంటి యంటని తత్త్వజ్ఞ అభిమతార్థ
కర్మకారణ భోక్తవ్య కర్త క్రియల

వ. సాంఖ్య యోగులునా, మహితాత్మ తత్త్వమయులు, మూఢచిత్తులు, కామక్రోధాదికర్మజ్ఞ కామ్యధనులు, ఆస్తికత్త్వత దెలియని అజ్ఞాన జనులు దెలియనేరరు పరమార్థ తత్త్వ మెరుగ రెపుడు.

తే. మూఢ భక్తు లమాయకుల్ మోదితాత్మ
ప్రీతి నీతిజ్ఞ అవివేక లేతవయసు
అన్య మెరుగని పరిశుద్ధ ఆత్మమయులు
దాసదాసుండ నగుచు నా దరికి దీతు

తే. అనుచు వచియించె విష్ణుండు ఆత్మ తత్త్వ
మిదియు విన్నట్టి వారల కిహము పరము
కూరుటను నది సత్యమ్ము గూఢ యుక్తి
భక్తి భావన పరతనా భవ్య జనికి

అనునిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజుపౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయు ప్రణీతంబైన

-: శ్రీమదాంధ్ర మహాభారత అనుశాసనిక పర్వ ప్రథమాశ్వాసము :-

శ్రీ మదాంధ్ర మహాభారతము
అనుశాసనిక పర్వ – ద్వితీయాశ్వాసము

శ్రీ రమణీ మృదు సేవల
నీరజ దళ నేత్రయుగ్మ నిఖిలాండ పతీ
కారుణ్యాళుల భక్తుల
భారము నాదనెడు భక్త వరద ముకుందా!

అష్టావక్రు చరిత్ర

క. కలదొక డష్టావక్రుం
డిల, వలచిన భామ గొనగ యింతగ నెంతన్
వలచెను సుప్రభయు నతని
అల వారలు ఒకరి కొకరు హత్తిన మనసుల్

వ. అటులుండ నా అష్టావక్రుండు తానుగా సుప్రభ తండ్రి కడ కేగి తనతో ఆమె కుద్వాహము గూర్పుమని ప్రార్థింప–

క. అటులే గూర్చెద గాకని
పటుతర యోగ్యుండ వనుచు పలికియు వినుమా
కుటిలుడ కాకుండు టెరుగ
అటుగా ఆ యింద్ర దిక్కు కరిగియు రమ్మా!

వ. అయ్యది దేవ భామినులైన అప్సరాంగనలతో యింద్రుండు ఆడిపాడెడు పుణ్యభూమి. ఆదాప ల కుబేర హిమనగముల ఆ గిరితనయు గిరిజభవునికై అచంచలయై తపంబొనరించి పరిణియ మందినది. నీవును అట్లనే అచంచలుడవై వచ్చి వివాహము గొమ్మనుచు, జాగ్రత్త సుమీ యని హెచ్చరికగా పల్కి మరియు నిట్లనె.

క. అట నా హిమగిరి వనముల
పటు తరమౌ భామ యొకతు పలుకుల చిలుకై
మటు మాయల వల పన్నుచు
ఎటులైనను వంచన గొన నెంచును మదిలోన్

వ. పోయిరమ్మన–

సీ. తూర్పు దిక్కున కేగి తోరంపు తెలి నీట
తానమాడియు యింద్రు దరికి బోవ
ఆదరంబున జూచి ఆతిథ్య మిచ్చియు
యేమికారణ మొస్తి విచట కనుడు
ఊర్వశీ రంభల యద్ధృతి పోకడల్
యింద్ర తేజుడ మిమ్ము యెలమి మిగుల
జూడ వస్తిని చాల సుందరాంగుల శోభ
బ్రహ్మచారిని యొంటి బ్రాహ్మణుండ

తే. అభవు గొల్చియు హిమశైల మందు మునులు
భక్తి తత్పర యెంతనా ముక్తి దొరగ
ఆత్మ సంప్రీత మందనా అభవు కెరగి
యింటి వాడను కానౌగ నిటుల వస్తి

తే. సంతసంబున నెంతయుం సదయ అనుడు
జూడు మల్లదే ఆ దెస మృదుని నెలవు
హిమ గిరీంద్రము గనుమదే యీప్సితార్థ
తేట పడు నీదు తేజమ్ము దీటు దనము

తే. అనగ నా దెస జూచుచు నడుగు లేయ
శోభ శోభాయ మానమౌ శోభ లెగయు
దివ్య వన భూమి దేవతా తీర్థ ఝరుల
ఆట పాటల దేల్యాడు అలరు బోండ్లు

తే. విగత వస్త్రులు తెలి నీట వింత శోభ
పద్మ నయనలు పాలిండ్ల పరువ మెగయ
అంద చందాలు చిందనా అవని సురుడు
కనుల జూడను లేకను గమన ముడుగ

తే. వాని జూచియు పకపకా వనిత నగుచు
వలువ దాల్చియు గబగబా వద్దుకొచ్చి
రమ్ము రారమ్ము పురుష యో రతి విశేష
సరస సంభాషణా చర్య చతుర యనగ

తే. చేయి చేయి గలపనై చెలియ లంత
ముంద్కు రానైన వారలం ముదము జూచి
అవని జనితుడ భామరో నన్ను దాక
నయము కాదని దలపరో నవదె మదిని

వ. అనుటయు నా చెలులందరు ఒకరినొకరు తేరిపార జూచుకొనుచు యొదిగి వారగా నిలు
వంబడి–

తే. అతిథి వై వస్త్వి భూసురా అవదె మాకు
నిన్ను గొని పోవ మారాణి యున్న కడకు
తాక వలదంద్వు వనిత నీ తాకనవదె
వావి వరుసలు దలతువో వయసు నందు

వ. అనుచు దారి వెంబడి యేతేర నడచునపుడు–

తే. దేవతా వని తలమైన దివియ కాంత
నంద నందన యెందైన ననక గూడ
యెంత లెంతలొ తపియింత్రు యెద దలంప
కింతి కెడ యౌచు చరియింప నీవ యిటుల

వ. అనుచు చలువ రాసుతి మెత్న జలతారు కాంతి కంబళ్లు వెంబడి గడవ దెచ్చి చూప కనుల
ముందు–

తే. భవ్య హర్మ్యాల నడుమన దివ్య సౌధ
మీది నంతస్థు నందొక్క మెరుగు బోడి
తూగు టుయ్యాల తెరచాటు తోయ జాక్షి
కనుల పండువ జేయనా కన్య లంత

తే. అంత లంతల నిలువనా అంబుజాక్షి
స్వాగతించె నష్టావక్రు సమయ ఫక్కి
మీది మీదికి రానొగ మెల్ల మెల్ల
అనుచు వచియించి నా యింతి అతిథి రాక

తే. కెదురు వచ్చుచు కూర్చుండె యేక శయ్య
పట్టు పరుపుల పూసెజ్జ పరిమళింప
అతిథి వర్యుని పలికింప నవగ జేసి
యెంచి రతి రమ్య పానీయ రుచులు దినగ

అయ్యుత్పలోత్ఫుల్ల భాసిత అష్టావక్రుం బరీక్షించుట

వ. సముచిత సరస సంభాషణా చతుర యగుచు–

క. అతిథులై రారె మా యింటి కార్య జనులు
కామ్య హైధన వితరణ ఘను లనంగ
తనదు పరివారాంగనా తలిరు బోండ్ల
జూడనైతి విరతి సంయ బుగుప్స వౌచు

తే. అతివ దలపని పురుషుండు అవని గలడె
వెక్కసం బొంది తేలనో వెఱ్ఱి గావొ
చాల రైతిరె నా వార చైదు లంత
నాదు దరిజేర రారమ్మ నయము గూర

తే. అనగ లేచియు పోబోవ యతివ నతని
మంచి మాటల లాలించి మరులు గొల్ప
బిగియ గౌగిట గుదియించి బిస రుహాక్షి
అతిథి మర్యాద యిడయనా యనచునగగ

తే. అమ్మరో యాన మాయమ్మ వౌదు దలప
ఆత్మ గుదియించి నన్పరీక్షార్థ మిటుల
జేయ నగుబాటు కాదొకో చెపుమ నిజము
కావ నెంచిన జగదంబ కావనన్ను

వ. అటులకాకున్న వినుము. నే శ్రోత్రియుండ బ్రహ్మచారిని పరదారాసంగమము మహాపాపము. శూద్ర జాతుల గూడిన చెడును కులము. వధువు నెంచుకు వచ్చిన వాడనేను. నీ యొప్పిదమ్మది నా ముప్పగు. బ్రాహ్మణపత్ని వగుదేని పాతకమ్ము. వనితలు కామాతురులగుట విందుకాని వంశ హానికి దలచుట తగదు. తృప్తియన్నది లేకుంట దుర్నయము కాద! వివేకవంతురాలవు. విచారించనగుదుమదిని. అన్నవానితో ఆసక్తి దనర, పురుషోత్తమా!

తే. పురుష మధుపమ్ము బోవదే పూవు పూవ
పురుష జాతికి కీర్తియే పూవు బోంట్ల
జాతి పెంపెక్క సంగమాచర్య దలప
తప్పు కాదగు ధర్మమ్ము దలప వేల?

తే. అనుచితా వృత్తి దలపనా యాత్మ యందు
కార్య గతి గూడ పల్కనా కామ్య కలన
పురుష పుంగవ స్త్రీ గాదొ పూతచరిత
మానవాతీత మహిత నీ మహిమ నెంచ

తే. కరుణ జూడవు నా యింటి గడప దాటి
ఎట్లు పొమ్మందు నీ రాత్రి యింత నిశిని
పవ్వళింపవె నా సెజ్జ భయమదేల
నన్ను మెప్పించ సుఖివౌదు సన్నుతాంగ

వ. అనుచు నర్మగర్భముగా పల్కు పల్కు లెల్ల వినుచు వినక యాత్మగతమ్మున యీామె మోహాంత రాంగన. శాపవనితగా దోచుచున్నయది. కాకున్న యిట్లీ విధిని మాటాడ గడంగ నగునే నాకిది పరీక్ష గాక మరియేమి? బ్రహ్మ కులమున బుట్టి పతితుడ నగుటయా! యిది మద్వంశమునకే కాదు పురుష జాతికే కళంకము. హరిశ్చంద్రుడు నలుడు రాముడు మున్నగు వారలు జన్మించిన పుణ్య భూమియేనా యిది? అని విశాల హృదయుండై స్థంభీభూతుడగుట, రేయి గడచిప్రభాతం బగుటయును. ఆత్మమయి యైనట్టి ఆవెలంది, అష్టావక్రునకు కాలోచిత అభ్యంగనా కృత్యంబులు దేర్పం జేసి అనుజ్ఞ వడసి మృదు పల్లవిత పాణిని తలయొత్తి దౌత వస్త్రంబుల ధరియింప జేసి అమృతోపమాన మృష్టాన్న పానీయ సంభాషణా సంతర్పణముల సంతుష్టాంతరంగునిం జేసి బ్రహ్మచారి భూసురోత్తమా!

క. నీవంటి సద్గుణోన్నతు
భావించియు నుంటి పెండ్లి భూసుర వరుతో
మావీటి కొచ్చి నాడవు
పావనుడా పెండ్లి గొనుము పరికించి మదిన్

వ. అనుటయు నాతడు చాలా చాలా పరికించి, నేను వధువు నెంచుకు వచ్చినాడ. యీామె సురాంగన. దివ్యాంతరంగ. యీామెకును నాకు హస్తిమశ కాంతరము గోచరించు. సమాన వియ్యం సమాన కయ్యం అని పెద్దల మాట. వధువు నడిగి మాట వినిచి వచ్చిన వాడను. ఆడి దప్పుట పాడికాదు. బ్రాహ్మణ బుద్ధికి అని పరికించి మదిని –

తే. కన్య కాదిది తలి దండ్రి కలసి యడుగ
ప్రౌఢ జవ్వని చిద్రూప భాసమాన
బాల ప్రాయము నాయది వయసు పిన్న
తగదు నుద్వాహ మెంచనా తగదు యీామె

వ. ఐనను స్త్రీ జనంబు లిట్లు స్వతంత్రించి మాటాడు టనునది ధర్మసమ్మతమగునే. ఆడది బాల్యమున తండ్రిచాటుది. ప్రాయాన మగనిఅండదండల నుండనగు. వార్ధక్యమున బిడ్డలఆదరమున సుఖింపవలె ననుట వేదవిహిత ధర్మంబని పల్కుటయును, అంతనాచిద్రూప విలసనాశక్తిమాత–

తే. సంతసించియు చిద్రూష్టి సద్భవుండ
నిన్ను పరికింప బంపెనా నియతబుద్ధి
మెచ్చ వైతివి పరిణయం బిచ్చ గింపు
నీవు గోరిన సుప్రభా నీతిమతిని

వ. అని దీవెన లిచ్చి నాతని నిజపురంబున కేగనంపుటయును, ఆమెం బెండ్లి చేయించుకొని అష్టావక్రుం డెంతయు సుఖంబుండుటయును దెల్పవిని ధర్మనందనుండు తాతా! మునులవలన శూద్ర స్త్రీల యందు ప్రభవించిన వారలకు బ్రహ్మ ఋషిత్వము గల్గుటది యెరింగింపవే యని అడుగుటయును.

క. నాలుగు జాతుల వనితల
నేలంగా భూసుర కగు నియమన బుద్ధిన్
ఏలం క్షత్రియ పురుషుకు
వీలగు తన క్రింది కులపు వెలదుల గొనగాన్

క. కోరందగు ఆ కోమటి
వారలను మరి శూద్ర జాతి వనితల నెందున్
కోరం దగదది శూద్రుడు
తీరదు తన జాతి తప్ప తెలియుమ పెండ్లిన్

వ. ఇది మనుధర్మ విధివిధాన వైవాహిక శాస్త్ర నిర్ధారితము. క్రమ విధానము. అటులగాక క్రమ విధానముల పెండిండ్ల–

తే. క్రమము దప్పిన చెడు జాతి గతము మరచి
జాతి చెడనైన చేటగు జగతి జనికి
బుద్ధిహీనత అల్పాయు వృద్ధిపరత
జాడ్యపడ నౌచు జగతికే చాలముప్పు

వ. తల్లి యేజాతి వనితయో. పిల్ల తజ్జాతి దనగబరగు. నిది జన సామాన్య సమ్మతము. విశేషించి మునిసత్తమ ఉత్తమ తపోధన విద్యాధిక బుద్ధిప్రదిత ప్రభావముల జేసి తదీయ బీజసంజాతులే యోని జనితులైనను బ్రాహ్మణు లనంబరగుదురు. క్షాత్ర తపోబల సంపన్నులు ధర్మవిరుద్ధముగాని క్రమగతి తాము పొందిన నిజ బీజ సంతానమునకు తమ కులజులునై భాసిల్ల గలరు.

అట్లు కాక అక్రమ సంకర సంజాతులు అధమ జాతి యనంబరగు. మరియు వినుము. అయో నిజులును, పశుపక్షి యోనిజాతులు నైనసద్విజులును తపోధన రాజులుగా నగుట కననగుగాదె. కావున మునివరుల నృపవరుల వలన కల్గిన జన్మంబు లెల్లను బీజప్రధానములై ప్రసిద్ధి నొందు టది దెలియనగు. వశిష్టుడు, ఋష్యశృంగుడు, శుక యోగీంద్రుడు అగస్త్యుండును, దాసరాజు తనూభవుండైన కృష్ణ ద్వైపాయనుండును మరియు ద్రోణ కృపాదులును అగ్నికుండమున బుట్టిన ద్రుపద రాజ సంతానములు ద్రుష్టద్యుమ్న ద్రౌపదియు యెంత లెంతటి మహిమాన్వయులో యెరుంగవే. ఇవ్విషయమున లోకసామాన్య మాటను మనువాక్య మాలింపులే.

క. నది నద పుట్టవు గతములు
మది నూహల జేయ నవదు మానవ మాత్రుల్
అదియును ముని జన నృప వర
సదయుల జననంబు లెరుగ సాధ్యం బగునే

భీష్ముడు ధర్మనందనుకు దాన పాత్ర భూతుల తెరగు వివరించుట

క. సద్విజుడు దాన పాత్రుడు
విద్వజ్జన పూజనీయ విఖ్యా త్వరతన్
సద్వృత్తి సలింగ డయిన
అద్వైతుం డయిన గూడ అంతియె చాలున్

తే. శ్రద్ధ వాల్లభ్య దానమ్ము శుద్ధ మగునే
దురిత దుర్ణయ మొరయదే తుదల కనగ
శుద్ధ భావను లందీయ శుభము గూరు
బుద్ధి తలపోత నెంచ్నగు భూసురుండు

వ. దైవ పిత్రు కార్యములపట్ల విప్రుల నతి పరీక్షించ దగునా యని బ్రశ్నింప, నవదు దైవతముల పిత్రు కార్యముల పట్లన–

క. ఎంచ దగు విప్రుల నుచితా
కుంచిత మతి కాక యుంట గుణయుతు కాగా
మంచిని యెంచెడు మనసున
అంచితుడౌ బ్రహ్మజాతు లర్హత కొలదిన్

వ. అపాత్ర అబ్రహ్మణ్యుల కిడు దానముల వలన పదియేండ్ల కాలము నరకానుభూతు లగుట అనునది మనుస్మృతి. పరిశుద్ధాత్మనులై గంగయందు మునిగినవారు పాప విముక్తు లగుదురు.

గర్వోన్నతి నెంచి మునిగిన పయోరాశింబడనైన మట్టిముద్ద చంద మగుదురు. దాన పాత్ర విష యమున చదువు కంటె శీలశ్రద్ధలు శ్రేష్టములు.

క. ఘన విద్యాదన పరతం
మనసొప్పక యితరు దూరు మనుజుం డకటా
జనియించును రాక్షసుడై
తను దానుగ గొప్ప దలచు ధర్మేతరతన్

వ. అనవిని యా ధర్మనందనుడు వెండియు దానార్థమ్ముల కెట్టి సద్గుణ సంపన్నులు గావలయు దెల్పుమన.

క. సద్ధర్ములు శుద్ధాత్మన
నిర్ధను కా నీతిమంత నియతోద్ధతురల్
కృద్ధత యెరుగని వారలు
నిర్ధారిత వేద విదులు నిర్గుణ బాపల్

వ. మరియును సత్యసంధులును, అక్రోధనులును, శాంతి దాంతగుణ వంతులును,పరమార్థ పారీణులును, తపస్వాధ్యాయనులు, సంతృప్త గుణవంతులును, సర్వ భూత హితవర్తనులును, దానార్థముల విశేషజ్ఞులు ననవిని దేవపితృపూజన కాల విధివిధానమ్ములు దెల్పుమనుటయును-

క. దిన పూర్వార్ధన దైవత
ఘన పూజలు చేయు టదియ మంచిది అనుచున్
అనుసరణీయము పైతృక
దినోత్ర కాలమున మరియు తీర్థము లందున్

వ. అని మరియు వినుమని-

క. తను మనము లశుచి పొందిన
అనుసరణీయమ్ము గాదు ఆరాధింపన్
జనులకు శుచియైన పిదప
పనిగొనుటది పిత్తృకార్య వహ్నిలు బరుపన్

క. క్లీబుల కుష్టుల క్లేశుల
నీబమ్మది లేని జడుల నీచపు జనులన్
రాబని లేద్విలువ నడుగ
రాబందుల కంటె హీన రాక్షస సమమౌ

వ. ఎట్టి వారలకు దాన ధర్మములు చేయనగు నని అడుగుటయును.

క. ఆకలి దీర్పను నెంచుచు
సాకల్యము పోయి భీతి సతమత జనికిన్
చేకూర్ప సత్య వ్రతమది
వాకొన లేనట్టి మూగ బాధిత పరుకున్

క. కన్యా దాన వ్రతులకు
అన్యాయపు భీత భయత అవనీ సురకున్
దైన్యత చే మనసు చెడిన
మాన్యులు అన దగ్గవారి మనుగడ కొఱకై

వ. దానధర్మాది సత్కార్యము లొనరించుట ధర్మవిశేషము మరియు వినుమని, ఆగమ నిందయు, అనృత భాషణము, గ్రంధ చౌర్యము, ఆల పశువుల వృద్ధుల అబలల, బాలల, నమ్మి వచ్చిన వారల, అమాయకుల బాధకు గురిచేయుట మహాపాప హేతువు. అనిన యంతన బ్రహ్మహత్యా సదృశములని కొన్ని కార్యములనుగ్గడింతు రవి యేవియో దెల్పుమన, అన్నంబు దినబిల్చి ఆకలి దీర్పని, తల్లికడ పాల్దావు తనయుని విడదీయ, నీరు ద్రావవచ్చు గోవు దరుమ,వేదవిద్యకు విఘ్న మాచరింపనగుట బ్రహ్మహత్యా పాతకముకంటె అధిక పాపములు. మరియు గృహ దహనము, పంటలు పాడుచేయుట, భ్రూణము చెరచుటయును అతిపాపహేతువులు.

తే. తనయ కను రూప గుణశీల ధవుని కీక
యిచ్చు వచ్చిన పురుషునితో నుత్సగించి
హెచ్చు ధనముల కాశింప ఖచ్చితముగ
బ్రహ్మ హత్యకు ఎక్కువై పరము చెడును

భీష్ముడు ధర్మరాజుతో పుణ్య తీర్థ విశేషములు చెప్పుట

క. కల వెన్నో తీర్థమ్ములు
తులనాత్మక ఫల విశేష తోరపు మడువుల్
జలకము లాడం జనవర
కవితాపహరణ మగుచును కలుముల నెలవుల్

వ. తీర్థ జన సంసేవనా స్నానపాన దానధర్మముల కెక్కుడు విశేషము గలదు. శ్రమదమముల కోర్వ నగుచు మంచి చెడ్డ అవగాహన కల్గి కామక్రోధాదు లడంగిన శ్రమదమాది సద్గుణములు సిద్ధించనగు. స్నేహసంయమన బుద్ధి పెంపొందును. ఇతరుల కష్టసుఖములు తమవిగాభావించి అన్యోన్యత పెంపొందించుకో నగుదురు. తీర్థ స్నానముల వలన కలుషిత బుద్ధి నశించి పుణ్య

కార్యావగాహన కల్గును. అంతియే కాదు. పుణ్య తీర్థముల యందు దేవతా మునిగణ ధర్శన భాషణ స్పర్శనముల వలన భాగ్యములు సిద్ధించు. పాపములు హరించు. నదీ తీర్ధ సంగమ పుణ్యాశ్రయముల పిండప్రదానము లొనరించిన పితృదేవతలు పుణ్యలోక గతులగుదురు.

క. గంగా సంగమ మాదిగ
పొంగారెడు పుణ్య తీర్థ పూజన విధులన్
భృంగీవర మౌని వరుల
అంగీకృత పుణ్య ఫలము లందం దగుగాన్

వ. ఈ భరతావనీ పుణ్య తీర్థ క్షేత్రమ్ముల దెల్పెద వినుమని.

ఉత్తరమున–హిమాలయముల బ్రహ్మమానస శివఝూటసరోవరము, గంధమాదన ఇంద్రతీర్థము, బదరికా నైమిశాశ్రమములు, కాశ్మీరమున సరస్వతీ తీర్థము, హిరణ్యబిందు సరోవరము, బ్రహ్మ పుత్రాతీర్థము, సప్తసింధు, హృషీకేశ, కాశీగయా, ప్రయాగ కుశస్థ వారణావసి, గంగా,యమునా సంగమములును, కేదారము.

తూర్పున–చంద్రభాగ, పూరీ జగన్నాధ్, కోణార్క దేవాలయము, మహేంద్రగిరి, వైశాఖి, వరాహ నృసింహము, గోదావరీ, క్రిష్ణా యింద్ర కీలాద్రి, గౌతమీ పుష్కరిణి, ద్రాక్షారామము.

మధ్య భారతమున – బృందావన, హేమగిరి, కాళహస్తీశ్వరము, ఉజ్జయిని, భద్రాద్రి, వేదాద్రి.

దక్షిణమున–పంచవటి, పాపనాశన, సేతు రామేశ్వర, శృంగిచేరము, వాఘై, శ్రీశైలపాతాళము, కంచి, మధుర, కన్యాకుమారు శుచీంద్రము.

పశ్చిమమున–ప్రభాస, నర్మదా, తపతీ, ద్వారక, సోమనాధ్, మున్నగున వెన్నియోగులవు. ఒక్కొక్క తీర్థ క్షేత్రమునకు ఒక్కొక్క విధమగు ఫలితములు గల్గుట కలదు. కొన్ని పుణ్యప్రదములును, మరి కొన్ని పాపరాహిత్య శక్తి సంపన్నములు గలవియు గలవు. అన్ని దానముల కంటెను అన్నదాము గొప్పదికావున. అన్ని తీర్థములయందును అన్నదానము చేయుట విధివిధానముగా వేదములలో చెప్పబడినది. అని గంగానందనుండు ధర్మనందనున కెరింగించుటయును.

అత్రి విశ్వా వశువు మొదలగు మునులు శరతల్పగతుండైన భీష్ముని జూడవచ్చుట

క. వచ్చిన మునులం జూచుచు
నచ్చరులా పాండు సుతులు అమ్ముని కెరగిన్
సచ్చరితా దివ్య పురుష
నిచ్చల మా తాత గతుల నెరుగం దెలుపన్

వ. వచ్చిన వారలు కారే అని చూచు చుండగనే తమ దృక్కులు తాత భీష్మునిపై అమృతోప

మానముగా ప్రసరించుచు అంతర్ధాను లగుటయు, పరమానంద భరితుండగుచు భీష్ముండు, ఔను నా కొరకే వారలు వచ్చిరన మనంబున దిగులు నొందిన పాండవాగ్రజుండు తాతా! ఏయే నదులు పుణ్య ప్రదములు, ఏయే నగము సద్విభవముల గూర్చునవి యని అడుగుటయును, వినుమని–

భీష్ముడు ధర్మరాజునకు గంగానదీ ప్రభామహాత్కృష్టతను దెల్పుట

చ. అతిథిగ వచ్చె సిద్ధుడొక డామనిగా గొను విప్రు నింటికిన్
నుత గుణ సేవనా పరత నిర్మల చిత్తత ఆదరించియుం
అతులిత భాగ్య తీర్థగతి ఆత్మ నెరుంగను దెల్పవే యనన్
పతితుల పాపముల్ దొరగు పావని మున్గిన గంగ తీర్థమున్

క. గంగా సంగమ తీర్థ సేవనా స్నానముల కోటి యజ్ఞముల ఫలము లభించనగును. మరియు మానుష మను తను క్లేశములు నశించును.

క. గంగాంబువు గాలి వలన
నింగియు నేలలును గూడ నిర్మల తాందున్
పొంగారెడు తను శోభలు
రంగేళుల దేలియాడ రమ్యత గూర్చున్

చ. ముదమున భాస్కరుం డెగయ మూగిన జీకటి బాయు సంగతిన్
విదళతమౌ గదా మనసు విహ్వల మొందెడు పాపనా గతుల్
పొదలెడు అఘమౌ గతము పోవిడ నాడదె మానసంబులన్
పదుగురు మెచ్చనై విధము పావని గంగను మున్గ నైనచో

తే. అమల కీర్తన గంగలో అస్తి గలుప
కలుషముల్బాసి పూతమై గణుతి కెక్క
మనుజు పాపాలు తుదముట్ట మాయ మగుట
గంగ మున్గుట యెంతేని ఘనతరంబు

తే. మంత్ర తంత్రము లెరుగని మనుజు పగిది
మమత మమకారముల్లేని మగువ రీతి
గాలి వెల్తురు యెరుగని గడప యట్లు
గంగ పారని దేశమ్ము గణన గొనదు

తే. పరమ శరణమ్మగు నపూర్వ పాపగతుల
పూత చరితుల జేయనౌ పుణ్య గంగ
కలుషము ల్బాపి మదిలోన ఘనత కెక్క
తనను సేవించు వారల ధరణి యందు

క. ముయ్యే ద్తరాలు నటు నిటు
సాయుజ్యాల జేయు గంగ సవిలాల్మనుగన్
యే యజ్ఞము జేయ నవకె
నాయని యా దేవగంగ నమ్మిక గొలువన్

క. వినియుం అంటిన మున్గిన
జనములు గంగా యనుచును చతురత వెలయన్
అనుపమ తేజో కీర్తన
మన గల్గుచు దివియ గొంద్రు మనుజాధిపయో

వ. దివిజులు సైతము గంగా జలముల మునుగ భువికి యేతేరరానౌగ. ఈ భువిజనియించియు గంగమును గనినాడు యిహపరములకు చెడిన వాడగు మనుజుడెవ్వదేని, నదులలో కెల్ల గంగా నది మహా పవిత్రమైనదిగా నెరుంగుము. పరంధాముని పాద జాతన, పరమేశ్వరు శిరోభూషణ మున, త్రిభువన పూజిత గంగయ యని ఆ సిద్ధుండు పలుకుటయును వినిచి మందాకినీ నంద నుండు, పరమపూజిత పురుషులైన–

వాసుదేవ నారద సంవాదనము

క. వసుదేవ సుతుని కడకల
నసహాయుడు నారదుండు అరుదేరుటయున్
వసుదేవ సుతుండనియెను
అసహాయా నతు లొసంగ నర్హుల జెపుమా

వ. అన నద్దేవముని దేవకీ నందనున కిట్టులనియె.

క. పరమాత్మా! వరదేవులు
వరుణాది యింద్ర సఖులరు వాయు కుబేరుల్
వరదాగ్రగణ్యు నెవ్వని
తిరముగ పూజింతు రట్టి దివ్యాత్మునినున్

క. మరియును అనహంకారుల
దురితోపశమనమునులర దుఃఖితు గావన్
వరదుల శక్తుల భక్తుల
తరిగొను మహిమోన్న తాత్మ దయగొను వార్కిన్

వ. యెల్లప్పుడు నతులిడుచు యుందు నాయాత్మ యందు మరియును–

క. భూసుర కరుణా మయులకు
దాసరులా విష్ణు భక్త ధార్మిక వరుకున్
భాసుర తేజో విభవుకు
నీ సరి సమ తూగునట్టి నియతాత్ములకున్

వ. అని పల్కెనని వింటివికదా? కుంతీతనయా. నీవును యివ్విధమున దలచి మనమున అయ్యో య్యాగ్రణుల కెల్ల అభినుత వగుచునే శుభములు నొందంగలవన,తాతా!

క. జనపతు లనేక సుకృతపు
పనులం దవిలి యుందు రందు పనిగొన దొలుతన్
వినిపింపవె నాకు నెరుగ
తనియంగా సత్య సంధ ధర్మార్థ నిధీ

క. విభువుడ సామ్రాజ్యాధిప
విభవము యీడేర్ప గలడు విప్రుడొక్కండే
అభినతు వౌచుం విప్రకు
సభలందున నమ్రుమ్మైన సమయును భయముల్

వ. భూసురవర సంజాతుడ వినుము.

క. ఘటనా ఘటన సమర్థులు
ఎటులైనను చేయగలరు యేర్పడ మదిలోన్
కటువాడ నవదు విప్రకు
పటు శాపానుగ్రహులరు పరతత్త్వవిధుల్

క. ద్రావిడ జాతుల నృపులరు
పోవిడ బల్కుటను గాదె భూవరు శాపాన్
చావను బతుకను లేకను
కావేరికి దిగువతీర కానల కేగన్

వాసుదేవ భూదేవీ సంవాదము

క. భూసుర విషయమొకప్పుడు
వాసూ భూదేవి మధ్య వచ్చిన దగుటన్
ఆసరి ఆకర్ణింపుమ
భూసురువై పేరు పొంది భాగ్యుడ వగుదో

వ. అని యా వాసుదేవుండు భూమాతతో, నీవు లోకమాతవు. ఈ జనములు తెలిసీ తెలియక జేయు పాపముల నెవ్విధి పోకార్చ నగుదురన, విన వినిచినదై–

క. ఈ జనములు భూదేవుల
భోజన పూజనల దనిపి పోకార్త్రఘముల్
నీ జనముల నీవైనను
పూజించుచు భూసుర వరు పోగొను అఘముల్

వ. మరియు వినుమని, వాసవు సహస్ర భగభాసురుగా జేసినదియు తిరిగి సుప్రభానేత్ర శోభితుగా నొనర్చినదియు ఆ విప్రతతి కోపన ప్రసాదనములు గావెయనుచు బల్క విని యా వాసుదేవుండు.

క. అధికానంద పరుండయి
పృథివిని కొని యాడియు విప్రవ్రధికార్తనమున్
మధియింపను సర్వ జనులు
బుధ విభుదా వేద విదుల పూజింప నవన్

వ. బ్రహ్మ, బ్రాహ్మణుల సృజియించి మీకు వేదాధ్యనము ఆత్మ కర్మయు పని గొనవేరొండుగాదు. యెల్ల వర్ణములకూ దారకమ్మగుదు. తపస్వాధ్యాయనంబులు వెలుగొంద జేయు ండనుటయు వినిచి భీష్ముండు, ధర్మరాజా! బ్రాహ్మణ వచన పాలన రాజుల ప్రథమ కర్తవ్యముగా నెరుగుదు వని వెండియు–

ఆ. అగ్ని నంటవచ్చు అంబు దీదను వచ్చు
కొండ నెత్త వచ్చు కండ బలిమి
బ్రహ్మ జాతి నణచ పరమాత్మునకు గాదు
బుద్ధి దెలియ నగుదు బద్ధు వౌదు

వ. అన అఘ కోటికి అతివ మూలమంద్రు అవనియ విబుధుల్. దానిదెల్పుమన.

నారద పంచచూడా సంవాదము

క. నారద చూడామణి గత
సారస సంవాదనమ్ము సరిగా వినుమా
ధారుణి అఘముల మూలము
నీరజదళ నేత్ర లవుట నిజమౌ టెరుగన్

వ. దేవ ముని నారదుండు ఆడుచు బాడుచు నారాయణ సంకీర్త నాత్మ అన్నిటవిరిసిం వసుధా వని ఉజ్వలోజ్వలమౌ ఉజ్జయినీ పట్టణమున చూడామణియను వేశ్యాంగనా మణింగాంచికుశలం బడిగి అశీర్వదించ నా విదుషీమణి మహామునులకు పాదాభివందన మాచరించి సాదరమ్ముగా లోని కాహ్వానించి, ఏకాంత మందిరమున గూర్చుండ నియమించి అతిథిసత్కారములౌ అర్ఘ్యపా ద్యాలు లొనర్చి సుఖాశీనుండ గావించి, మహాత్మా! యెందుండి రాక యని విశేషము లడిగిన ఇంద్ర నాగాది యెన్నెన్నియో లోకములు దిరుగుచుంటిం గాని, నీవంటి సౌందర్య రాశిని యెం దును జూడనైతి. నీ చతురిమ వారలందు కానరాలేదు.

క. అచ్చర రంభాది వినుత
నెచ్చెలు లందరును నీకు నే విధి సమమౌ
చచ్ఛాయని విదళింపక
నిచ్చత నీ వెరుగు నంత నిక్కము చెపుదే

వ. అని అనుటయును మునీంద్రులు సర్వలోకగతులు తమకు దెలియ బల్కెడునంత విషయ జ్ఞాననే యనుచు. మీ యెడ దాపరిక మేల నాకు దెల్పుడన నీ వంటి రసిక శిఖామణికే గాని నా వంటి బ్రహ్మచారికి అన్ని విషయములు తెలియవు కదా? అందుకు అడుగుచున్నాడ నన, ఆమె అట్లనే యన, వనితా స్వభావ మెరిగింపుమని యడుగుటయును, ఆమె వానిం జూచుచు పకపక నవ్వుచు–

క. వనితా స్వభావ మిట్టని
అనుభవ యోగ్యమ్మె కాని అగునే పలుకన్
వనితా యోనిం లింగము
జొను పడం స్త్రీ పరవశత్వ శోభన కాదే

క. రతి రమణీయత పురుషుల
మతి మంతన పట్టు విడదు మానిని పురుషున్

మితిలేదన తను సౌఖ్యత
అతివయ యాలింగ్న వశత అంకిత కాదే

క. స్త్రీ యాసక్తన మైధున
సాయుజ్యన పూరుషార్ధ సంగతి పరతన్
మాయా మోహన రూపిణి
నా యను అభిమానురాలు నలుగురిలోన్

క. వనితా సహజము పురుషులు
మనసౌ నెడ మాటలాడ మర్యా దనుచున్
సన సన్నపు కను జూపుల
తను సోయగ వలపు జూప తహతహ లగుటన్

క. సిగ్గను మాటయె దలపరు
నగ్గించును పైటదీసి నటునిటు దోపున్
దగ్గరయై చూచు చనుల
దిగ్గన యా పురుషు డరికి తిరగుచు నడచున్

క. ఉబ్బును రతి మర్మాంగము
తబ్బిబ్బగు చూపు లెగయు తరుణీ మణికిన్
అబ్బాయిల ఊసు గొనును
నిబ్బర మాటాడ జనును నిక్కువ మరయన్

వ. తొల్లి యెల్లరును నిర్దోష యుక్తులగుటకతన భూజనములు తమకు దోచిన దెస సర్గగాములై రానగుట నుత్సహింపక దివిజులు విధాత యొద్దకుంజని తమ మనోగతం బెరింగింప, అక్కమల యోనిసంభవుడు వనితల మాయామోహినుల గావించి వారికి కామ మగ్గలము గావించ వారి చిక్కులంబడి పురుషులు రోషాది మరణ దుఃఖితులగుటం జేసి దేవతలు ప్రియం బందిరనుట యు. మరియు

వ. మానిత స్త్రీ గోపన రహస్య రక్షణ కార్యంబు లనూహ్యగతుల యొనగూర్ప బడుటదిదెలియం దగు నిటు లనుచు–

దేవశర్మ యను ముని కుమారుని భార్య ఋచి యను దాని కథ

క. కలదొక మునిసతి ఋచి యన
తులనాత్మక రూపవిభవ తోయజ ముఖి మున్

దలచియు యింద్రుం డామెను

కలవాలని జూచువాడు కామిత మొప్పన్

వ. మహా తపోధన సంపన్నుండైన ఋచిపతి దేవశర్మ యాగాది కార్యంబుల అధ్వర్యుడుగా నేగు తలంపున యెటకో దూర తీరముల కేగ దలంపు గలవాడగుట తన శిష్యులతో నిట్లను.

క. శచిపతి పరదారారతి

ఋచిపై మమకార రతుడు రూపసి యగుటన్

ఋచిరా సంగమ మతియై

కుంచిత భావజ్ఞు గాన కుహనా బుద్ధిన్

క. వంచన జేసియు నైనా

అంచిత కార్యార్ధుడనగ నాశించును తా

మించిన వాడవు బుద్ధిన

కంచియగా నిలువ దగుదు ఘనమతి ఋచినిన్

వ. అని బల్కి వెడలుటయును, ఆ మునిశిష్యుండు ఆలోచించి తనయోగ తపోమహిమమ్మున ఋచికి దెలియకుండనిద్రించు సమయమ్మున ఆమెదేహమ్ము నందావహించి పరుండుటయును యిదిదెలియని శచీపతి భర్త దూరతీరముల నుండుటదలంచి తదుచిత మునిశర్మ రూపగతుల ఋచియాశ్రమమ్మునదూరి, అచల శరీరుడై పడియున్న యా శిష్యునిం జూచి అమితానంద సంభరితుడగుచు నిశ్శంకనా యర్ధరాత్రమ్మున–

క. ఋచితాశయన తలమ్మున

పచరించినవాడు నగుచు పడతుక లేపిన్

ఉచితజ్ఞుడ దేవేంద్రుడ

అచిరామర సుఖము లొందు అరమర లేకన్

వ. అనుటయు ఋచిలో ప్రవేశించి యున్న ఆ శిష్యాత్మ మేల్కొని–

తే. కాల వశమున పురుషార్ధ కలిత యుక్తి

ధర్మ సాధన పరతంత్ర తారు మారు

నూత్న ధర్మమ్ము మొలకెత్తునో యనంగ

కాల మహిమము కాకున్నె కలి యనంగ

సీ. ఏ మిట వస్తివి యెవడవు నీవని

కటువుగ బల్కుచు గడప దాటు

తగదిది నీకని తడయక పొమ్మనె

మోసపు కాడవు ముదిత నన్ను
యేమన వస్తివి,యేమను కొంటివి
తాపసి వనితల దలచి రావ
సన్నుత మూర్తివి తిన్నగ నేగుము
వచ్చిన దోవనె వాసవ యని

తే. గతము మరచియు నీ విటు కలితు వగుచు
రాగ దెంచుట తలప నీ రాత గాదె
ఘోర పాపుడ మునిశర్మ కోపుడైన
యింద్ర పట్టమ్ము యే మౌనొ యెరగ వకట

వ. అన విని మారు బలుకనేర కా అమరాధిపతి యింద్రలోకమున కేగుటయును, శిష్యుండు ఋచి తనువు వీడి యప్పటియట్ల తన శరీరమును ధరించి మేల్కొనుటయును, ఉషోదయానం తరము గురుండు దేవశర్మ నిజాశ్రమమునకు తిరిగిరా, శిష్యుండు ఆ రాత్రి శచీపతి రాకయుం పోకయుం యెరింగించిన, సంతసించినవాడై దేవశర్మ సర్వ మెరింగిన వాడగుట శిష్యు కనుగుణ ప్రసాదుడై నంతట, గురునానతి ఒక పదార్థమును దే నరిగిన శిష్యుండు ఒండు రెండు చోట్ల వివాదము సంభవించుటయు అయ్యెడ వారలొండురులతో తమ దోసమ్ము లేదనుచు ఉన్నచో మునిశర్మ శిష్యుడా పాపగతి పొందువాడ నగుదు ననిన విన్నవాడు తాను గురుపత్ని శరీరంబున ఆవహించిన దోషితుగా మది గ్రహించు కొన్నవాడగుటయును అత్తరి దేవ శర్మ శిష్యునితో-

క. ఋచి నా సతి తనువున జొరి
అచరిత మాపాదించియు నా కెరిగించ్చె
అచరిత నాపాదించియు
ఉచితజ్ఞుత పల్కనైరి అభయ ప్రదుడా!

వ. అటనొకచో నిన్ననిన యిర్వురును మరియొకచో దారసిల్లిన ఆర్వురును క్రమముగా కాల గతులైన రాత్రిం బగళులును, ఋతు గణములు గా దెలియనగు మంచు, యెవ్వ రేవిధి యెం దెందు ఎట్టు లెట్టిగతుల ప్రవర్తించునదియు, నీడవలె తమ్మంటి నడుచు కాలగతులకు తెలియ వనుకొనుట భ్రమయ వినుమ.

తే. పరమ పావన మూర్తులు పాప హరులు
అన్య మెరుగని సతిపతుల్ అవని యుంట

సత్య శీలురు ధర్మజ్ఞ సాదు లుంట
ధరణి సుస్థిర ప్రదమాయె ధర్మగతుల

భీష్ముడు ధర్మరాజునకు గాంధర్వాది వివాహ విషయములు దెల్పుట

కన్యావరణము కులశీల విద్యా ధన గుణవంతుని జూచి తండ్రి తన కూతురు నిచ్చి చేయునది
క్షాత్రము : పురుషుడు తా కోరిన కన్యపై ఆన యిడి గొను నది
గాంధర్వము : తా వలచిన వానితో కన్య యితర ప్రసక్తి లేకుండ స్వతంత్రించి అప్పటి కప్పుడు పురుషునితో గూడునది
యాసురము : వెల గొని తెచ్చుకొనుట
రాక్షసము : తా గోరిన వనితను బలిమిన గొనునది

పై మూడు విధములును ధర్మ సమ్మతములు. అసుర రాక్షసములు ధర్మేతరముల తల్లిదండ్రు లు అన్నదమ్ములు లేరను భావన కన్యావరణమునకు కనర్హు రాలని శాస్త్ర విదుల మాట. బ్రాహ్మ ణునకు స్వజాతిన దొలుత, దరువాత క్రమమున క్షత్రియ వైశ్య జాతికన్యలతో వివాహము తగు ను. శూద్రవనిత యందు బుట్టిన పిల్లల కలిమి పాప మండ్రు. రాజులకు రాజ వంశజతో వివా హమైన వెనుక వైశ్య కన్యను వరియించుట ధర్మము. వైశ్య శూద్రులకు తమతమ కులజులజాతు ల తోడివివాహము ధర్మము. రాజునకు వైశ్యునకు శూద్ర కన్యావరణము చేయ నగు.తప్పని సరి పరిస్థితులలో బ్రాహ్మడు శూద్ర జాతిని పరిణయమాడుట అంత తప్పు కాదు. బ్రాహ్మణునకు క్షత్రియ వైశ్య జాతులయందు బుట్టినవారు బ్రాహ్మణులుగా పరిగణింపనగు కాని శూద్ర స్త్రీ యందు కల్గిన వారు శూద్రులే అనదగు. బ్రాహ్మణునకు నాల్గు జాతుల స్త్రీల యందున కల్గిన సంతానమునలకు పిత్రీయ ఆస్తి భాగములు వరుసగా 4, 3, 2, 1 గా పాలు పంచనగు. క్షత్రియునకు తన మరియు వైశ్య శూద్ర జాతుల యందలి సంతానములకు వరుసగా చెందనౌ తండ్రి ఆస్తి క్రమముగా 4, 3, 1, పాళ్లగు. వైశ్య సంతానములకు తనతో బుట్టు శూద్రు భాగ ములు 4, 1 పాలు గనగు. శూద్ర భార్య సంతానము లెవ్వైనను అందరు సమానముగా పంచు కొన దగుదురు. యజ్ఞ యాగాదుల యందు బ్రాహ్మణ సుదతి మగనితో గూర్చొన నర్హురాలు.

భీష్ముడు ధర్మరాజునకు ఔరసాది పుత్ర బేధము లెరింగించుట

వ. అగ్నిసాక్షిగా వివాహమాడిన స్త్రీ యందు జనించిన వాడు ఔరనుడు/వారసుడు. అగ్నిసాక్షిగా పెండ్లాడ నిచ్చిన కూతురు కడుపున బుట్టిన వాడు దౌహిత్రుడు. తన పుత్రుని పుత్రుడు పౌత్రుడ నగ బరగు. ఆస్తికి హక్కు దారుడతడు. ఉదక ధారా దత్తముగా పొందిన వాడు దత్తుడగు. దత్త పుత్రుడు. పుట్టుకెరుగని వాని పెంచిపెద్ద జేసిన బిడ్డ కృత్రిము డనగనొప్పు. పెండ్లిభార్య యందు

గాక యితర భార్య యందు ఎవనికి బుట్టెనో తెలియవి బిడ్డడు గూఢజుం డనగబరగు. తల్లిదంద్రులు తమకు కాదని విడువ, వానిం దెచ్చి బెంచుకొన్న బిడ్డ డపవిద్ధుండగును. పెండ్లిగాక మున్ను తండ్రి యింటను కన్య గడుపున బుట్టిన వాడు ఆ కన్యను జేసి కొన్న వాని కొడుకగు. కానీనుడంద్రువాని. పెండ్లి ముందు గర్భిణియైన పిదప బుట్టిన వాడికి ఆ తల్లిని పెండ్లాడిన వానికి పుత్రుండగు. వాని సహోఢుడంద్రు. విభుని విడచిన లేదా విభునిచే విడు బడినదియు లేదా వైధవ్యయు యెవ్వని వద్ద నుండి బిడ్డను గనునో వాడు ఆ బిడ్డకు తండ్రియగు. వానిని పౌనర్భవుం డందురు. ఎవరికిం చెందక తనకు దానుగా యొకరి కడ బిడ్డగా పెరుగునో వాడు స్వయం దత్తు డనగ నొప్పు. తల్లి దంద్రు లమ్మగా వానింగొని బిడ్డగా పెంచిన వారల కాతడు కొడుకు. వాడు విక్రీతు డనంగ నంద్రు. ఈ పన్నిద్దరు అర్హులన్ని కర్మల కందు ఔరసుండు పెద్ద. పరిగణాధ్య.

చ్యవన నహుష సంవాదము

వ. స్నేహ సహవాస సందర్శన మహిమ యిది యంచు ధర్మజున కిట్టులనియె.

క. భృగు వంశీయుడు చ్యవనుడు
తగ గంగాంబువుల మధ్య తత్పర మతియై
నిగమాగమ సంకీర్తన
లగు మనమున తపసు నుండె లక్షగు దినముల్

వ. అటుల పెద్ద కాలం బగుడు. జలచర సహవాస స్నేహ భావమ్మున తానును అందు ఒకండై యుండుటయును, జాలరులు వలలు పన్ని మీనులతో బాటు అమ్ముని వరుంగూడ సంధించి పైకి దీసి చూచి యేమి చేతు మీతని యను మనంబుల చూచు చుండ–

క. తననుం గొని పో యమ్ముకు
ధనముది గొను డనుచు బల్క తడబడ నంతన్
వినుడీ మీనుల నొకడను
అనుమానింపక ధనముల కమ్ముడు నన్నున్

వ. మీ వంటి మునుల నెవ్వరు గొందురు మహాత్మా అనుటయు నంతట–

క. అన్నిటి గొనగలవాడా
సన్నుత నృపవరుడు నహుష సదయుండగుటన్
నన్నుం గొనిపోవుండల
యెన్నెన్నో ధనము లిచ్చు యెంతయు మేలౌ

వ. వారలా మహా మునిం దోడ్కొని రాజ సమ్ముఖమునకుం బోయి విషయముం వివరింప, నహుషుండు సభక్తియుక్తి యుక్తమ్ముగా నంజలించి నా ప్రజలు జేసిన యపరాధము నా యది య. మన్నించి అనుగ్రహింప వేడుకొందునన. రాజా! యిదియ వారల కులధర్మము. కావున–

క. తప్పేమియు లేదు జనుల
కిప్పింపుమ నాదు తనువు కిమ్మగు ధనముల్
నొప్పని నీదగు మనముం
యిప్పని జాలర్ల బతుకు యెరుగం దగుగాన్

వ. అనుటయు రాజు సంతోషించి యీ జాలరులకు వేయి మాడలిచ్చి పంపుడనిపల్కుటయును, మునివరుడు వీరలు ఆశించి వచ్చిన వారలు తగవెరిగి యీయదగుదన, పదివేలిమ్మని పలుకుట యును, ముని యెప్పటిలా పల్కుటదియ, ఆలోచనుడై లక్షనీయగ బలుకన్, లక్షయ పలుకుట దగవే యనుటయు రాజు కోటివరహా లిమ్మనుటయు నమ్మాట కమ్మహాత్ముండు–

క. రారాజనదగు వినుదే
నీ రాజ్యము నీ జనులర నేమని దలతున్
కాదే వారలు వీరలు
నీ రాజ్యము నీదు శుభము నెంచెడు వారల్

వ. అనగా నప్పుడా నహుషుండు అర్ధరాజ్య మిమ్మనుటయును.

క. సగమా యీయం అంటివి
నగరే రారాజు సార్వ నహుష ప్రముఖా
వగపేల అడిగి యిమ్మీ
దగు మంత్రుల తోడ పల్కి తగు ధనమీయన్

వ. అన నప్పుడు నహుషుండు తనదు మంత్రుల తోడ నాలోచించుచుండ, గవిజాతుండగు సం యముడొక్క డాకాశగమనుండై రానగుటయు వారలువానింజూచినమస్కరించి యేమనియడుగ వారలాతనితో తమ పరిస్థితిందెలుప, విచారముం దొలగుడు. నే నిశ్చయింతునా సన్ముని వెల యన యీ విషమ పరిస్థితులనుండి తనను తన ప్రజలను రక్షింప వే అని ప్రార్థించుటయును.

వ. ఆత్మ గతుండయి నా సం
యాత్మన సద్ధర్మ డనియె ఆవును మునియున్
ఆత్మోన్నతి బుట్టనగు త
దాత్ములు విన ధన్య జన్మ లగుటది యెరుగన్

క. ధన కనక రాజ్య రమణియు
మునిగో సంయముల కెనయె మొనయునె దూచన్
మునుజాధిప విషయజ్ఞుడ
మునిసమ గో వెకటి గాదె ముదమున గూర్పన్

క. అన విని ముదితాత్ముండై
మునికడ కేగియును మ్రొక్కి మోదము దనరన్
ధనముల దూచం గలమే
ముని జనములు గో సములన మోదిత హృదుడై

వ. యా భృగువంశ సంజనితుండైన చ్యవనుండు యెంతయు సంతసంబంది,మనమ్మున ఆ జాలరుల వంకం గనుచు–

క. గో వధిక తపః ఫలమగు
భూవర ఒక గోవు నిమ్ము భూతాదులకున్
పావన మదితో గొండన
దేవర మామాట గొనుడు దీనన మీరల్

వ. తమ్ములతో నుంటిమీ దనుక కలసి మెలసి దయగొను డనుచుం ఆ మునిపాదములపై బడి ఆ జాలరులు ప్రార్థింప. కృపాసముద్రుండై వారల కాదననేరక అటులే అని యా గోవుంగొని–

తే. కరుణ వారల మీనుల కనులజూచి
స్నేహ సహవాస సాంగత్య ఊహవేల్మి
నాకలోకమ్ము జనుడిదే నాదు తపసు
ధారబోయుచు నుంటిదే తరల నౌగ

క. అనిన తడవున పుష్పక మటకు రావ
మీన జాలరి గణము లాశీను లవగ
నాక లోకోన్ముఖమ్ము దారగుటయును
జూడ నటనున్న జనులంత చోద్యమంద

వ. రాజును ప్రజలును చ్యవనునకు ప్రణమిల్ల రాజానుమతిన రాజ పురోహితుని రావించి చ్యవనుడా గోవును వానికిచ్చి వారల నాశీర్వదించి, తనదారిన తపోవనంబుల కేగె ననుటయును, గో మహిమంబును సహవాస సాదృశ ఫలమును వివరించి గంగా తనయుండు వెండియు–

చ్యవన కుశిక సంవాదము

వ. చ్యవనుడు తనదైన బ్రహ్మకుల భార్గవాన్వయమునకు కుశిక కులంబు కారణముగా సంకర ముకలుగగలదని యెరింగి, దానికొక యుత్పాతమ్ము ఆపాదింపగోరియా క్రియ కుశిక భూపాలు సన్నిధి కేగి నతండు బ్రహ్మకుల సందీప్తుల యెడ తనకు గల భక్తి తత్పరతా గరిమంబున భార్యా యుత సపరివారుండై చ్యవనుని కెదురేగి పాదపూజనము గావించి నిజ సదనమునకుం గొని వచ్చి ఉచిత సత్కారములు గావించి ఉచితాశీనుల గావించి–

తే. మాన ధనుడవు మహనీయ మహిని గొనుము
ఏల నౌదవు నీ రాజ్య మేక రీతి
నీదు దాసుడ సతి తోడ నేటి నుండి
సదయ సామంత పరివార సమ్మతంబ

తే. వ్రతుడ రాజ్యమ్ము పాలింప వలవ నవదు
సేవ లొందగ వ్రతుడ మీసేవలొంద
వ్రతము పూర్తైన మీ సేవ వదల నౌదు
మీరరాదెందు నా మాట మీర వెపుడు

వ. అనిన ఆమాట కానంద మొంద నగుచు ఆ రాజ దంపతుల్విరును స్వయముగా తామే యెప్పటి కప్పుడు కొలవ నగుత.

తే. తమకు మౌనికి అనువుగా తగు విధాన
శైన మందిర మందున సేవ లిడను
అన్న పానాదు లన్నియు ఐన వెనుక
మౌని వర్యుడు పల్కెనా మనుజ పతితొ

తే. లేప వల దెందు వినుడ నే లేచు దనుక
అనుచు యొరిగెను తల్పాన ఆత్మగతుడు
మూడు వారాలు గతియించె మోదమలర
ఆక లగుచుండె శ్నానాదు లాచరింప

తే. త్వరగ గూర్పుడు అనగ నా తరలి బోడి
భర్త తోడుత అతివేగ పరతయౌచు
సకల యేర్పాట్లు జూచుచుం చాల కినిసి
వేగ గతుడౌగ వెంబడిం వెడల నడచి

వ. చాల దవ్వేగునంతకుం చూపుకందని నడకలం చకచకా చాల దూలి దూలియుముందుకు మాయమ్మై పోవ, వెదకివెదకి యెందు గానక వెన్దిరిగివచ్చినారు సతియు పతియు. అంతఃపురాంతర లోగిళ్ల అతని శయన మందిరము కడకేగ, కనుల యెదుట తనదు తల్పమ్ము కటుదిరిగి శయనుడై యుండుటం గాంచి, విస్మయానంద విభ్రమాన్వితులు కానయి, నిద్రలేప వద్దని పల్కుటం, నియమ పరత.

తే. లేచి రానగు నంచని వేచిచూడ
మరియు మూడై దు వారాలు మరలనైన
లేచివచ్చియు అరదమ్ము పూచిదెమ్ము
వేగ పోవలె రమ్మంచు వేగిరించ

వ. రథము దేనైన యంతట రాజా! రథ్యముల తొలగించి వేవేగ–

తే. రథము లాగుదు సతిపతుల్ రహివెలుంగ
దాన ధర్మాలు చేయుదు దారి పొడవు
ఖీద సాదల కెల్లర ఆదరంబ
ననగ నటులనే సమకూర్ప నయిన యంత

వ. వారలం జూచిన యా రాజ్య జనులు ఆత్మలందున క్షోభించుచుం అనగ నేరరైరి .ఆ మౌని నొక్క మాట సేవలం దవిలి సతిపతుల్ చాల దినముల నుండి నిద్రాహారాలు సరిలేక నీరసించి యుంట–

తే. లాగ లే రైరి అరదమ్ము లశ్వగతుల
తోలు కమ్చీతొ బాదనై తోల మౌని
సర్వ జనములు రోదింప సత్త్వదాంతు
రాజు రాణియు జూడనై రాల రుధిర

వ. కనుల నేడ్చుచు ఇట్టిదియా యీ మౌని వ్రతము. అధర్మమని కొందరు. అన్యాయమని మరి కొందరు. నీతి దప్పని నియమమన యింతటి విపత్తులా? యిదియా యీ మౌని మహిమము. అనుకొనుచు నుండిరే కాని యెవరికి వారు ఆత్మలందు రాజ దంపతుల సత్త్వ దాంత శాంతి ధీరత్వముల నుగ్గడించువారు కొందరునె, ఆడినమాటగా యెంత కష్టమైనను భరించి అధిగమించనగు వారలే మహనీయు గరిమమను వారలు మరికొందరు. అనురాగ జాడ్యమ్ముల అభిమాన మానసంబుల బాధాజనిత మానసమ్ముల తత్త్వ చింతనులై కొందరు. మతిచలించి వారలింకొందరు. చూడలేక కనులు మూసుకొన్న వారెందరో, అందరు చూచుచుండగా ఆ మౌని పుంగవుడు అరదమ్ము డిగ్గి రాజ దంపతుల కడకేగి పగ్గమ్ములూడ దిగిచి, వారల శిరంబున కరంబుంచి

నిమీలిత నేత్రుడై భగవన్నామము స్మరించి వారలతనువుల సంస్పర్శించి ఆలోకించివరంబిచ్చెద, వగపు దక్కిపురంబునకు జనుడు. ఏను గంగా సంగమ తీరమ్మునకేగి వ్రతచర్యా శేషము పూర్తి గావించుకొని యెద. యెల్లి నా కడ్డు రాదగుదన, మహాత్మా! నాకు వగపెక్కడిది అనుచు–

క. అమితాశ్చర్యము కాదా!
విమలోద్ధతి శక్తిదనరె వేసట లేదే
తమ చూపది ప్రసవించిన
కమనీయుల మైతిమపుడె కరుణా మయుడా

క. అనుచు చ్యవనునకు పాదాభివందన మాచరించుటయును వారల వీడ్కొల్పిపురంబున కేగ ప్రజలతో సంతుష్టాంతరంగుడై ఆ దినము రాత్రియు గడిచి మరునాడు మౌనివర్యుడు పల్కిన గంగా తీర ప్రదేశ వనమ్ములకేగి తాను బల్కిన నిర్దేశ స్థలమందు పర్ణ కుటీరము కాక–

చ్యవనుడు తన యోగ మహిమమ్మున అట కుశికునకు నాక లోకముం జూపుట

చ. అటనొక మందిరమ్ము గని రద్భుత రీతుల విభ్రమింపనౌ
పటుతర దీప్తకాంతి రుచిభాసిత తొయ్యలి ఆటపాట్లతో
తటతటి రెల్లు శోభనము తార్క్ష్యత గొల్పెడు మన్మనోద్ధతిం
పిటపిట లాడు యెవ్వనత బేధన సంగమ దివ్య దీప్తులన్

తే. చంద్రకాంతికి వేరెట్లు చల్లనైన
శాంతి సౌరభ పరిమళాచర్చనీయ
సరస సంగీత సాహిత్య సౌరభమ్ము
వేదవేదాంత చర్చల విబుధ గణము

తే. ఆత్మమయ రూప సంభాష్ణ లాలకింపు
గరుడ గంధర్వ అప్సరా గణములాడ
నాక మానందమయ మిదా ననుచు గనుచు
యింద్రమయ శోభ లివియనా యెంతొ మురియ

ఉ. ఎంతటి భాగ్యమో యిదియ యీ తెర గెన్నడు చూడ రెవ్వరున్
యెంతటి వాడు గాక మన కిట్టుల నాకము చూప రమ్మనున్
వింతల వింతయౌ వినగ వీనుల విందుగ దివ్య కీర్తనల్
సుంతయు పాలుపోదు మది చోద్యము కాదొకొ ఆత్మభాషణల్

వ. అనుచు నా మందిరమున ముందుముందుకు వాకిళ్లుదాటుకు ఆ మందిర రమణీయతకును

పచ్చల పందిళ్ల సోయగమ్ములకును, హంస కారండవ కుక్కుటకోకిలా శుక పిక శారికానికర కూజిత మధుర స్వనంబులును, స్వర్ణమయ తామర తంపరా పద్మరాగ పూదేనియలు త్రాగి దోగాడు భృంగాది మధుకర ఝంకారములును, హృదయానంద రవ వాద్య సంగీతములును వినుచు అమ్మౌని యేడనున్నాడో యని విలోకించుచు సౌధాంతర అంతరమధ్యస్థ మణిమయ రత్నాంచిత చీనీ చీనాంబర పట్టు పరుపుల పాన్పు మధ్యమ్మున శయనించియున్న చ్యవనుని గాంచుచు–

తే. యోగి పుంగవు మునివర భోగమెరుగ
నేర మది వేరు రాజ్యమ్ము నేల మనుట
ఎంత యవివేక కార్యమ్ము యెరుగ నగవె
తపము యోగము గాకను దలపరెట్టి

క. అని మనంబున దలచుటయును దాని నెరింగిన వాడుగా వారల రాబిల్చి దగ్గర కూర్చుండ నియమించి–

తే. మనసు నిర్మలమైనదా మాననీయ
కోపమొక యింత లేదుగా కోరు కొనుము
వరము నేదేని సమ్మద పరత నిడుదు
సంతసంబాయె నీ శాంత సౌరభాన

వ. అన కుశిక వరేణ్యుండు కరములుమోడ్చి మౌని పదపద్మము లందు శిరసు నుంచి మిమ్ముల కొల్చి సేవించి మీ మన్ననలందుట కంటె వేరుభాగ్యమ్ము గలదె. అదియె వరముగానెంతు మహ నీయ మమ్మాదరింప నగుట. ఐనను అడుగ మంటిరిగాన అడిగెద నొక్క విషయ మెరిగింపుమా యనుచు.

క. వలదు రాజ్యమ్ము నాకేల వ్రతవిధాన
అడుగు దెంచితి నంతియే అనుచు పల్కి
వింత వింతల పోకడల్ సంతరిస్తి
మూడు వారాల కాలాలు ముద్ద లేక

వ. వినగల్గ నగు దేను ఆ కారణ మేమియో దెల్పుమని ప్రార్థించుటయును, తొల్లిసుర జ్యేష్టుడైన పరమేష్ఠి తన సభామంటపమ్మున సురవరులు మునీంద్రులు దిక్పాలురును పరివేష్టించి యుండ, ప్రసంగ వశమున ముందుముందు భృగుకుశిక వంశములకు బ్రహ్మ క్షాత్రములు తడబడి సంక రంబు వాటిల్ల గలదన వినిన వాడనగుట ఓర్వనివాడనగుట మీ క్షత్రియాన్వయము ఏదేని నెపం బున దుదముట్ట జేయుట లెస్సయని వ్రతమను మిషగా మిమ్మెన్ని యో బాధలకు గురిగావించి

నాడ. అయినను మీర లతి శాంతిదాంతి క్షమా సమన్విత సాదుభావవర్తనా గరిమంబున ప్రసన్నతం బడసిన వారగుడు వరంబు వేడమనియు, తనివి జనక మీకు నాకమ్ము జూపి సంతుష్టుం జేయ నెంచితిననియు క్షాత్ర కుల ద్వేషము వైదొలగినాడ. మీ కులంబున బ్రహ్మ తేజోదీప్తుండైన వాడుద్భవం బొందునదియునుం దెల్ప అదియె ప్రసాదమ్ముగా వరమిమ్మన అట్ల యగుగాక అని వరం బిడుటయు తద్విధి కుశిక వంశజుడైన విశ్వామిత్రు బ్రహ్మత్వము గైకొన గల్గుటయును, భార్గవవంశజుడైన భార్గవరాముడు క్షాత్రత ప్రకటించుటయును దెల్పి చ్యవనుడు వారల దీవించి నిజేశ్చం జనుటయు–

భీష్ముండు ధర్మరాజునకు దాన విశేషముల నెరింగించుట

క. దానము ధర్మార్థ మగుచు
తానుగ మది దలచి యీయ ధన్యత వెలయున్
యే నరుడైనం గానీ
దానమునకు అర్హుడగును ధరణీ జనముల్

క. ఆకలి యగు నాడన్నము
చేకూర్చుట చాల మేలు జీవుల కెల్లన్
యీ కలియందు దానము
చేకూర్చును యాగ ఫలము. చెప్పిరి పెద్దల్

వ. విశేషించి దానము అర్హులైన సద్విజుల కిడిన ఫల మధికము. అవసర సమయముల ఆదుకొనుటయు మంచిదే. అది దానము క్రిందరాదు. ప్రతి ఫలాపేక్ష లేకుండా యిడినదే దానమగు. చేయిచాచి దానము గొన్నవాడు యెంత ఉత్తముడుఅర్హత గలవాడును అగునో అట్టి దాతకు అంత పుణ్యము కల్గును. అధములకు దానమిడుట అమిత ఫలప్రదము కాదు కదా. కొంత పాపమునకు గూడ భాగస్థు లగుదురు. గోదానము, విద్యాదానము, మంత్ర దానము మహిమోపేతములుశరణన్న వానిని రక్షించుట ప్రాణదానముతో సమము. గర్భాదానము విధివిధానమగు సద్ధర్మమని వేదవిదము. కన్యాదానము గోదానఫలము నిచ్చును. భూదానాది స్వర్ణవస్త్ర దానము లిడుటయును ఆయాయా ఫలములనిచ్చి పుణ్యగతులకు కారణ భూతము లగుట తెలియందగు.

భూదాన మహిమము

క. ధరణిన పండును సర్వము
ధరణిన యోషధులు గలవు తరుగని ధనముల్

ధరణిలొ నీరును గలదల

ధరణిన జనియించు జీవ తతులవి పెక్కుల్

వ. కావున భూదానము వలన సమస్థ దానములు యిడిన ఫలము చేకూరుననుట ధర్మ విదుల మాట. భూ సవర్ణ దానముల వలన రాజులకు యుద్ధము లందొనర్చిన ప్రాణి హత పాపము తొలగ గలదు. అంతియే కాదు. అశ్వమేధ యాగఫలము లభించ నగును.

తే. ఇచ్చి పుచ్చు కొనుటది యిహము చెడుపు

పాపపంకిల మనృతాన పరము చెడును

సత్యభాషణ మన్నింట సమత గూర్చు

ధర్మ దేవత పల్కెదో ధరణిపాల

అన్నోదక దానముల మహిమ లెరింగించుట

తే. అన్నమఖల దానముల కంటె మిన్న యగుడు

అన్న మమృతమ్మని యజుడు అన్నగాదె

మున్నుగా పల్కిరా సురల్ మోదమలర

అన్నదానము లేనట్టి దెన్న దగదు

వ. అని వేద వచనముగా అన్ని జీవనగతి కార్యక్రమముల యందును దేవళములయందును అన్న ప్రసాదాది సంతర్పణలు గావించుట.

క. ఉదకము లేనిదే తిన్న దరుగదు ఊహసేయ

ఉదకమె మూలము జగతి జీవుల గతికిన్

ఉదకము నిడ జీవుదూర్ధ్వ గతులకు నేగున్

ఉదక దానము అన్నింట అధిక తరము

తే. అన్ని తిథివార నక్షత్ర దినము లందు

యెన్న దగుగాదె అమవస మిన్నదినము

దాన ధర్మాది కర్మల దలప నైరి

వేద వేద్యులు మున్నుగా విధి యనంచు

క. పితృకర్మల యందు తిలలతో తర్పణము లీయ

అభ్యుదయ మగునని ఆర్యు లనరె

ఉప్పు రసోత్కర పదార్థము

మాననీయము వస్త్రదానము అని వివరించి పల్కుచు

నృగ చరిత్రము – శ్రీకృష్ణుని దర్శనమున నృగుడు పుణ్యలోక గతుల నేగుట

క. గోదానము లెస్సైనను
బాధా జనకమ్ము బ్రాహ్మణ పాపపు ధనముల్
యేదియొ దెలియని కతమున
నాగతి యేమని నృగ నాయకు డనుటన్

వ. ద్వారకా నగర ద్వార దేశమ్ముల నొక తొండ నొకకూపమ్మున యుండుటంగని నీరు పాడగు నని దాని మెడకురులు బంధించి యెంత లాగినను పైకి రాకుండుటం, ఆ విషయమును గోపాలురు గోవిందునకు యెరింగించుటయు కృష్ణ పరమాత్మ చనుదెంచి, నీవిట నుండుటకు గతం బేమియని యడుగుటయును,పరంధామా! నీ దర్శన భాగ్యమున కాదె నాకీనాడు పూర్వాపర జ్ఞానము కల్గినది. సర్వాంతర్యామివి. నీకు దెలియని దేదియుం లేదు. నేను తొల్లి ‘నృగ’యను నృపుడను. దెలియక జేసిన తప్పిదమునకు యముని మాటగా నేనిట్లు కూపగతి యనుభవించు చున్నాను. నీ దర్శనము వలన పుణ్యలోకముల కేగనగు వాడనన అది యేమని పల్క , వినుము నే జేసిన దానముల యందలి గోవొకటి మరలనా ఆలమందలలో గలియుటయును నేదెలియక దానినే మరల నొక బ్రాహ్మణునకుదానమిచ్చుటయును, అవ్విధముగా నేనిచ్చిన గోవు నేనే స్వీకరించుటయును, యీ పాతకమ్మున దగుల్కొంటిని. యిది యమధర్ముని మాటయనుచు, నీ దర్శనభాగ్యమైనయంతనే పుణ్యగతి నొంద గలవని యాధర్ముడు పలుకుటయు. అని అతని పాదముల కడ భక్తి యుక్తి పురస్సరముగా ప్రణాముం డగుటయును, నాకలోక విమానము వచ్చి అంద తండు దివ్యలోకగతుల ఊర్ధ్వ తలములకేగుటయును అను బ్రాహ్మణ ధనములు గొనుట యందలి మహాపాపమును దెల్పుట యెరుంగు మనియు విషయ పరిజ్ఞానుండవై యుండగలవని గంగానందనుండు పల్కుటయును–

గో ప్రభావ విషయిక ఔద్దాలకి పుత్ర చరిత్రము

క. ఔద్దాలకి యను మునివరు
దద్దిర కోపించి సుతుని అమితోగ్రుండై
ఒద్దిక యేగుము యమపురి
గదియ కదలాడ నౌగ కాదన లేకన్

క. జనకుని మాటయె శాసన
మనుచును తా మదిని నమ్మి మనుజాధిపయా

తనయుడు దలచిం జమునిం
తన వాకిట నేల కొరిగె తండ్రియు పొగులన్

క. విగతా అసువుల దేహము
బిగుచుకు చలనంబు లేక పిడికిట అసువుల్
బిగ బట్టిన వాని కడను
సగజచ్చిన వాని పగిది సాగిలి అవనిన్

వ. సూర్యాస్తమయం బగుడు ఆ రేయి అంతయు జాగరణుండై పడి యేడ్చుచు ఆశవిడక వడి లేచియు సుతుని ముఖము వంకకు జూచును లేచును. తనువును కరముల నాడిం దాకుచు–

క. మునుకొని ముద్దాడి సుతుని
తనగతి యెట్లనుచు మదిని దడదడ లాడ్చున్
తనకీ కోపము తగదని
తన శిరమును మొత్తుకొనుచు దయగొన నవుచున్

వ. ఆ యముని ప్రార్థించుచు కన్నుల జాలువారు నశ్రు ధారలు కరమునం బట్టి ధ్యానుండై ఆత్మ యోగమ్మున అచలుండై పడియున్న తనయుని తనువుపై ప్రోక్షింప–

క. తనువున చలనము కల్గియు
కనులం జూచుచును జనకు కంటిం జమునిన్
అను నంతన ఔద్దాలకి
మనమున ఆ యముని నిలిపి మామక యనుచున్

క. ఆత్మ తన్మయ తశ్రువుల్ అవని రాల
ధర్మదేవత వౌదు నా తనయు నిచ్చి
ఆర్తి గాంచిన వాడనా అధిప వగుట
అంజలింతును గొనుమిదే ఆత్మ మయుడ

క. అని తనయు నెత్తిముద్దాడి ధర్మమూర్తియ ధర్శనం బగుట నీదైన ధర్మమెన్న. నాదు పుణ్యమ్మొ కాదొకో అంచు పలికి, అచటి తెరగది దెల్పుమా అనుచు నడుగ–

తే. చూచి వస్తిని అట చోద్యముల్ వినుమయా
యమధర్మ లోకమ్మొ యముని కరుణ
ధర్మార్థ కాములై కర్మాను వర్తన
తరలి వచ్చిన జీవ తతులు తమదు

క. పాప పుణ్యంపు భావాల కనురూప
నరకయాతన విధుల్ ననువు పడగ
పొంద నగుదు రిచ్చట పూర్వా పరమ్ముల
భవ్య జీవన గతిం బడయ నగుచు

క. ధర్మ మార్గాను గాములై తరల గలరు
బంధ మోక్షణ ఆత్మన భావగతుల
సత్యసంధాన కర్తయా సమయ ఫక్కి
ఆత్మ శోధన పరుడైన ఆత్మ మయుడు

సీ. వరుణేంద్ర లోకాల వరస నీ యమలోక
ఆత్మ భావన నెంచ అధిక మరయ
అలరనౌ ధూపాధి అగరు వత్తుల శోభ
మనసది రంజిల్లు మహిత గూర
భవ్యమౌ ఆభర్ణ దివ్యానుభూతులు
కనుల కాంతుల జిమ్ము కనక మయము
నరక యాతన కాదు నమ్ము నా మాటయ
భావ బంధుర ప్రేమ బడయ నగుచు

తే. సర్వ సమ్మద మొన గూడు సాదు తనము
మంచి యొనగూడ నగుటయా మహిత యుక్తి
ధర్మ మూర్తిని గొనియాడ దగుదు రెల్ల
జీవ ఆత్మను లచ్చుట చేవ గదుర

వ. గోదాన సద్గతుల జూచితి నచట సంభావ నాత్మన సదయ హృదయ. మంచి ఆపటెద్దును భూసురులకు దానమిడినను గోదానము కంటెను మిన్నఫలము గల్గుననియు వినిచి వెండియు గోదాన విషయకముగా బ్రహ్మ పల్కిన పల్కుగా–

గంగా సుతుండు ధర్మనందనునితో గోలోకమును గూర్చి దెల్పుట

క. కలదొక లోకమ్ము కలుముల పంటయ
పూతమౌ చరితుల పుణ్యభూమి
గోకుల వర్ధనా గోలోక మనియెడు
మహిమాన్వితమునై మసల నవుచు

క. సత్యసంధులు శాంతి సద్ధర్మ నిరతులు
నిర్మలాత్మన భావ నీతిమంత
వసియింప నౌదురు వయసుతో బనిలేదు
జర డప్పి రోగముల్ జనవు అటకు
తే. భవము భావనె లేదందు పశుపతీశా
పూజ్య భావన మొందనౌ పుణ్య తలము
ఆగమార్చన విధి విధానార్య జనుల
సంగమంబది గోలోక సర్గ తరయ

వ. దాయ భాగాప హరణ ధనము. అక్రమార్జన వడ్డీల నరయు ధనము. అనృతాదాయమగు ధనమ్ము, స్త్రీ విత్తమ్ములు, జూద ధనముల తోడను పుణ్య కార్యము లొనరించి పాపహరణము గావించు గొనదలచు వారికి ఇందు కాలిడు నవకాశ మిసుమంతయును లేదు. అని నిర్దేశించ నా అజుని విధము. తేట తెల్లము గావించి తెలియనగు. ఇది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయుప్రణీతంబైన –: శ్రీమదాంధ్ర మహాభారత అనుశాసనిక పర్వ ద్వితీయాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము
అనుశాసనిక పర్వ – తృతీయాశ్వాసము

శ్రీరామ సేవా భరణుడ
ధీరోద్ధత శిష్ట రక్ష దీన శరణ్యా!
కారుణ్యాళుడ వరదుడ
ఆర్య జనోద్ధార వినుత హరిహరనాధా!

ధర్మరాజునకు భీష్ముడు అనుష్ఠేయములం దెల్పుట

వ. దేవా! వైశంపాయన ముని జనమేజయున కనినట్లు, శంతనుని కుమారుడు ధర్మరాజునితో నిట్లను.

క. వేదాధ్యయనము ధర్మము
   వేదాద్ధారణయు తపము విబుధుల సంసే
   వా దానము దయ సత్యము
   భూదేవాపరత నిష్టపూజన చర్యల్

వ. అనుష్టించుట మహనీయం బనుటయును, గోదాన విధివిధానము లెరింగింపవే యనట యును–

బృహస్పతి మాంధాతకు దెల్పిన గోదాన విధానము

క. మాపున గోష్టమున నిలచి
   ఆ పగటిన నిద్రలేచి ఆవుం దూడన్
   చేపట్టు బ్రాహ్మణునకు
   నీ పాటికి భక్తి అర్ధ నీరము తోడన్

వ. గోమాత తోక కుచ్చున గంగాజలము వారునట్లు "గోదాన సంప్రతిష్ఠ సమపి" అను మంత్రోచ్చారణ విధి బ్రాహ్మణుని చేతిలో ధార పోయవలయును. అటుల ధారగాపారుజలమునే అర్ఘ్య మందురు. ఈ విధముగా గోదానమిచ్చినవారు శాశ్వత గో బ్రహ్మలోకములొంది ముక్తిలభియింప గలదను బ్రహ్మావాక్కుగా ఆ దేవగురుడు బృహస్పతి పలుకుటయును, తొలిరోజు గోష్టమున వసియించినపుడు గోమయ మూత్రముల నన్న పానీయములుగా గ్రహింప వలయు. కపిల వర్ణ గోవులు దానమునకు అర్హతరముగా నెంచునది యని, పల్కిన ఆ భీష్మునకు అంజలి ఘటియించుచు మరల ధర్మతనయుండు కపిల వర్ణ గో విశిష్టత దెల్పదే యనుటయును–

కపిలత్వ సిద్ధి ప్రకారము

క. ధేనువు పాలమృత మయము
ధేనువులం కపిల గోవు దివ్యము దెలియన్
ధేనువు నీయం దానము
మానితమౌ పుణ్య పథము మహిమాన్వితమౌ

వ. క్షీరసాగరమున లక్ష్మీచంద్ర అమృతములతో బుట్టినది గోవు. ఆ ధేనువులు తమ బిడ్డలు పాలు గుడుచునప్పుడొక దుగ్ధాంబువు ఆ లేగ నోటినుండి జారిపడుటయు, నది హిమనగంబున తపోనియతుడైయున్న ఫాలాక్షునిపై బడుటయు కోపవీక్షణము ఆ సౌరములందాక వానిదేహము కరి కమలాలక కనకాంబర కాంచన వర్ణ మిళితమునై వాడి వాలుటయును, గోవు లజునిం బ్రార్థించుటయును కమలోద్భవుండరుదెంచి –

మత్త. ఫాలలోచన పాలకెంగిలి కాదు కావున అయ్యరో
ఆవు పాలవి అమృతత్త్వము ఆత్మ శోధవు గమ్మినెన్
దూడ దాగిన దుగ్ధ బిందువు దుగ్ధ మెంగిలి కాదనిం
దూడ గొన్మిదె దూర మేగను తుర్గ రీతిన రౌతువౌ

వ. అంత ఆత్మమయుండైన పరమశివుడు అజుని ప్రార్ధనంబువిని సంతుష్టినంది మనమ్మునఆవు దూడను నందిగా గొనుటయే గాక (ధేను) నందినీధేను కేతనుండై విరాజిల్లుటయు, అట్లు కపిల వర్ణము గోవులకు సిద్ధించుటయు దెల్పి వెండియు, సౌదానుండను ఇక్ష్వాక సంభవుండు తొల్లి దా జేసిన యజ్ఞముల యందునువాజపేయమ్ముల కపిల గోదాన ధర్మము లెన్ని యో జేసె నని యును మరియు భరత దిలీప భగీరథ దాశరథీ ప్రభృతులెందరో గోదాన ధర్మములు చేసి విన తులగుటయును గోదానము సర్వ పాప హరమనియును వెండియు–

వేదవ్యాసుడు శుకునకు దెలిపిన గోదాన ప్రభావము

క. ఇంటను పాడియు పొలమున
పంటను కురియించు గోవు పాపము తొలగన్
వంటింటి లచ్చి యనగా
యింటింటను పూజ లొందు ఇంతుల చేతన్

వ. గోమాత మనయింటి మహాలక్ష్మి యని పెద్దల వచనము. గోపూజ ఇహపర సాధనాయుత ము. గోవులవలన ఆరోగ్యము ఐశ్వర్యము పెంపొందగలదు. గోవుల పెంటయె పంటనునానుడి కలదు. గోవు తల్లి వంటిది. కావుననే గోమాత అనుమాట స్థిరముగా పల్కనగుచున్నది. మంచి

వాళ్లను గోమాతతో పోల్చెదరు. అమృత తుల్యమైన క్షీరము గోవులనుండియే కదా లభించనగు. గోమూత్రము పేడ యే యింటనుండునో అక్కడకు జాడ్య కారక క్రిమి కీటక విష పురుగులు రా నేరవు. కావుననే ఆవుపేడతోయిల్లలుకు కొనుట విశేషము, గోమూత్రము తాగిన కుష్టురోగము మాయమగును. ఆవుపేడ ఒంటికి పూసుకొని గంగాస్నానము చేయవలయునని మునివాక్యము. ఆవుపాలు తల్లిపాలతో సమానము. ఆవు ఉన్న యింట లక్ష్మి నిలచును. గోసేవ, తులసి పూజ, దేవతా ప్రీతిదాయకములు. గోమయము గాయ నివారిణి. గోదానము వలన అభీష్టమునెరవేర గలదు. దేవతలుసంతసింతురు. పితరులుతరింతురు అనునిది వ్యాసముని ప్రోక్తమైనదిగా పల్కు టయును, గోవు బ్రాహ్మణుని తోడను కడుపున బుట్టిన పిల్లతోడను సమానముగా పెద్దలైన మా జనకుల వచనముగా పల్కునది విశేషము.

సుమిత్రుడగు మునిచే పోషింప బడిన గోవుల ప్రభావము

వ. త్రికూట పర్వత ప్రాంతారణ్యముల భృగు వంశజుండైన సుమిత్రుండను పేరుగలడొక నిష్ఠా గరిష్ఠుండు. తన సఖుం డంగిరసుం డిచ్చిన గోమాతను ప్రీతిపూర్వకముగా పెంచి పెద్దజేయుట యును అది యొక వృషభమ్ము పొందు వడసి లేగలగనుటయు, అవి మందగా పెరిగి మును లకు వలయు క్షీర పదార్థములు గురియుటను, గో లోకము నుండి వచ్చిన కావ రూప గోవులు కొన్ని త్రికూటా సరసి రమణీయత మెచ్చుచు అంగనామణి రూపులై జలకమ్ము లాడుచుం డు సుమిత్రుని గోవులు వారిం జూచి మీకిట్టి అమృతమయ విచేష్ఠితము లెట్లు గల్గెననుటయువారు మేము గోమాతలము, మమ్ముం జూచి యీర్ష్య పడ నవదు. హవ్య కవ్య అతిథి పూజనంబుల యజన భాజన దానంబుల ఫలముగా గోలోక ప్రాప్తి గల్గెననుటయు, మాకుం యిట్టి సుగతి తెరవెరుగ దెల్పుడన, వారలు రంతిదేవుడు చేయు యాగముల బలి పశువులైన మీరును యిట్టి గో లోక గతి వడయ గలరనుటయును, ఆ గోవులు సుమిత్రుని యనుమతంబున–

రంతిదేవుని యజ్ఞ పశువులై ధేనువులు గోలోక ప్రాప్తి పొందుట

వ. రంతిదేవుని కడకేగి తమ్ము బలిపశువులుగా స్వీకరింపుమని ప్రార్థించుటయును అతడు నేనె ట్లు గోవధ గావింతునని అతడు కాదనుటయు, నప్పుడు కపిలుడను గోవు తాను ఆ పని చేయ ననుజ్ఞయిమ్మని అడుగటయును, మీలో నొకటియైనన్ను అనుభావమ్మున యియ్య కొనిన జాలు. నా మఖము యోగ్యంబగుడునన ఆముఖమై యొక కపిలము తను లేగ యెందైనను బోవుమన. అది విని రంతిదేవుడు, యిక యా మిగిలిన గోవుల పాలికి జనకం, తనయాగము పరి సమాప్త ముగావించిన, బలి పశువులుగా బోయిన గోవులు, గోలోకమునకేగె. అవి,రంతిదేవా నీ యాగ మున మాకు సుకృతము గూడె వరమిచ్చెద వేడు మటన్న, అతడుఆ గోమాతల యెడ తన

పూజన భావము తరుగకుండుటదియే వరమని పల్కుటయును అట్లనే అని గోవులు అతనికిం సుగతుల గూర్చుచు తమతో సుమిత్రునకు గూడ సుగతులు గూర్చుటయును–

వేదవ్యాసుడు శుకునకు దెల్పిన మహిమలు

క. గోవుల నేకత గొల్చిన
సేవించిన వారికెల్ల సేమము గూరున్
భావమ్మున ధర్మ మొదవు
దీ విభవత సూక్ష్మ దృష్టి తీక్ష్ణత బెరుగున్

క. సురముని యింద్రాది గణము
తిరముగ గొల్చెదరు గోవు దేవత యనుచున్
వరముల నొందెదు రెండో
సరి సాటిగ బ్రహ్మ రుద్ర సదయుల సమతన్

వ. గోదానము నిచ్చిన సమస్థ పాపములు తొలగి కైవల్యము సిద్ధించుననుచు, అగ్నిభట్టారకుడు గూడ గోవులయందు గోపనుడై మెలగుటయును దాన గోవు కపిల వర్ణయగుటయును, తద్దాన ఫలముగా యుత్తమ గోలోకవాస ప్రాప్తియు గల్గుననకపిల గోవునుయిచ్చిన, కొన్న వార లిర్వురు పూజనీయు లగుట వినిచి–

తే. కనుల గిట్టల మూపున కంఠ మందు
కడుపు కిరు పార్శ్వ పిరుదల కపిలయైన
కపిల గోవన నొప్పనౌ కామితార్థ
పలికె నమ్ముని ముద మొంద పద్మభవుడు

వ. మరియు గోవు లక్ష్మీ సమానయనియును కనక భూదానాదుల కంటె మిన్నయనియు పల్క యింకను దెల్పుమన–

గో – శ్రీ సంవాదము

క. గో మహిమము వినుచుం మది
శ్రీ మహ లక్ష్మి యును అల చెంగట నుండన్
ఆమనిగా దలచి విభుత
గో మాతల కడకు నేగి కోరెను తనుగా

వ. వారలతో కలసుండ నగుదు ననుటయు ఆ గోవులు,

క. చంచల లక్ష్మివి నీవని
వంచించియు దనుజ కోటి వలచియు సురకున్
పంచితి వమృతము దయతో
నెంచం దగగాద్మరి నిన్నేమన వచ్చున్

వ. అనిన, నా సిరి పాలకడలిని బుట్టిన వారమగుట మీరలే యిట్లన నేనెటకు బోదునన, ధేను కులమంతయుం మదివిచారించి, మాదు మొగము శాపగ్రథ్థమాయె.మూత్ర పురీషావయములే మోక్షప్రదము. ఉండదలచిన యిండమా ఉండునందునన, సిరియనపుడు అదియెంత భాగ్యమో అదియె చాలునన గోవులన్నియు సంతోష సంభరితమగుట. అటులగోపృష్ఠభాగము దర్శనీయం బగుటయును గోలోకము బ్రహ్మలోకమునకు పైగా యుండి కీర్తింప బడుటయును వెండియు.

సువర్ణ దాన మహిమాతిశయముల నెరింగించుట

క. శంతన నృప వరుదేహము
వింతగ పంచత్వ మొంద విను తర్పణముల్
సంతస గంగా జలముల
సంతోషాత్ముండ నగుచు సల్పెదు వేళన్

క. జలతర్పణ విలతర్పణ
లలనా పిండంబు బెట్ట అద్భుత సరళిన్
వలనొప్పెడు కరమొక్కటి
అలగానగ వచ్చె కనుల అబ్బుర పడనా

క. మురువుల జూచుచు పోల్చితి
అరయం అది జనకు డగుట అందుల నిడనా
కరమది వెనుకకు దిగిచిం
దరినున్నా దర్భ జూప దర్భల పైనన్

వ. పిండ ప్రదానము గావించి తిలాక్షతలతో అర్పణము గావించినంత. ఆ మురువు చేయి అదృ శంబగుటయును ఆత్మ సంతృప్తినొందిన వాడనై, అన్నోదక సంప్రీతికై భూమిని, గోదానములతో పాటు మహిమాన్విత సువర్ణ దానమజేస్తి ననియు.భూపాలక నృపనీతియ అని ధర్మజునకు శాం తనపుడు పల్కి వెండియు, పరశురాముడు ఇరువది యొక్క పర్యాయములు నృపకులుల వెదకి వెదకి క్షాత్రకుల సంహారుండై తన్పాప పరిహారార్థము భూసురులకు హిరణ్య దానములిచ్చె నని పల్కుటయును, అద్దాన దేవతలు సంతసించి నారనియు–

వశిష్ఠుడు పరశురామునికి దెల్పిన సువర్ణ మహిమము

క. శివుడు తనయం దుద్భవించిన సువర్ణమయ వీర్యంబును అగ్నియందు దాచ,దాని కొరకై పెక్కురు దానవులు క్రిందుమీదులుగా వెదుకులాడ. ఆ యగ్ని వారల కంటబడకుండ దాపతారాడు చుండుటయును, కార్తికేయుడు జనియించి, ఆదనుజుల బరిమార్చి ఆ హిరణ్మయ వీర్యంబును గాచుటయును, బృందారకులానందింప, వహ్ని హిరణ్యాత్మక మగుటయు. తేజోమూర్తి హిరణ్య రేతుండన బడుటయును, ఇట్లు సువర్ణము మహిమాన్వితం బగుటను దెల్పి, నీవును హిరణ్యా దానమునొనర్చి తేజోవంతుడ వగుమని పల్కుటయును–

ధర్మజునకు పితృపూజా విధానము నెరింగించుట

వ. అమావాస్య రోజున విధివిధానముగా శుద్ధోదక తర్పణముతో పాటు పిండప్రదానము చేసిన. అనుదినము చేసినవాడగునని శాస్త్ర విదితము. పితృయజ్ఞమునకు విధి విశేషములు వినుమని–

క. అపరాహ్ణ తిథుల యందున
జప తత్పర బ్రహ్మ విధుల ఛాందసు లనగా
అపురూప పర్వ దినముల
సపిండ తిలోదక దర్భ ఉదక సంపద తోడన్

వ. మరియు పుణ్య నదీ సాగర సంగమ తీర్థముల యందున, పుష్కరిణీ క్షేత్రముల, అయన సంక్రాంతు సాంవత్సరిక తిథుల యందున పితృపూజాపిండ ప్రధానములిడుట ప్రశస్థము. మరియును భోక్తవ్యమునకు ఆయుతజ్ఞులును, పంక్తి పావనులును, శాంతలును, సత్యమంతులును, ఆదరణీయులును, అభిమానధనులును, వేదవిదులును, అన్నాతురులును, అహింసా పరులును, భార్యాబిడ్డలతో నున్నవారును, గో దైవ బ్రాహ్మణ భక్తిపరులును ఐ యుండుట ప్రశంసా పాత్రములని పల్కుటయును.

అత్రి మహాముని నిమి కెరిగించిన శ్రాద్ధ క్రియా విశేషములు

వ. అగ్ర సమంచిత దర్భలు, తిలలును, కలాయము, కందమూల పదార్థములును, పనసకాయ, ఆపూప, వడలు, గారెలు, పరమాన్నము, తిలపిండము, పప్పుచారుపెరుగు పండ్లు, పిండములు, అగ్నియందు గాని ప్రవహించు నదుల యందు గాని కలుపుట మంచిది. గోవునకు కుడుపుట శ్రేష్ఠము. అతి శ్రద్ధాభక్తులతో జేయునదియే శ్రాద్ధము. మడిగా వండునపుడు మాటాడ దగదు. తుమ్ముట యేడ్చుట తగదు. నిషిద్ధములును తినగూడని పదార్థములను వాడరాదు. తేనె పండ్లు, పాలు అమృత మయములుగాన తప్పక వాడవలయును. తడిబట్టల మడి బట్టలనేవాడనగునని పుణ్య స్త్రీలే వంటజేయ వలయుననుటయుం దెల్పవిని దానమిచ్చుపుచ్చు కొనెడి విషయములెరిం

గింపుమని అడుగుటయును.

సప్తర్షి వృషాదర్భి సంవాదం బను యితిహాసము

క.కశ్యప, అత్రి, విశ్వామిత్ర, గౌతమ, భరద్వాజ, జమదగ్ని, వసిష్ఠులు, సప్తఋషులు.వశిష్ఠుని భార్య అరుంధతి. వీరలకు పరిచర్య చేయుచు, 'గండ' అనుయువతి దాని భర్త వసుసఖుండను వాడు భూలోకమున సంచరించువారునై యుండ

తే. కాలగతి యనా వృష్టియు కావనంత
తినగ నేమియు లేకనై దివిజ మునులు
త్రాహి త్రాహ్యంచు దిరగనై తల్లడిల్ల
రాజవరు డొక రూహించి రమ్మటనుచు

తే. బహుళ పదార్ధ రసవర్గ వంటకముల
వస్తు వాహన విషయకా వస్తుచయము
గోవు గజ రథ తురగాద్లు గూర్పనెంచ
వలదు వలదంచు సురమునుల్ వానితోడ

తే. రాజవరు కడ గ్రహింప రాదు వినుము
అనిన యంతన వృషదర్భి ఆద్యగుణుడు
తనదు మంత్రులచే బంపె ధాన్య తతులు
స్వర్ణమయ శోభ వెలుగొంద సమత భక్తి

వ. వానిని వారు గైకొనకుండుటకు కినిసి వృషదర్భి, కృత్తి మేర్పించ నందొకఘనుడు పుట్టి అడ్డ గింపను మునివరు నంతనంత. వారల వెదకి కొనుచు వచ్చిన పరివ్రాజకుండు సునస్సఖుడు తన యోగశక్తిచే దాసిం బరిమార్చుటయును.

వృషాదర్భి పుత్తెంచిన కృత్తి సునస్సఖునిచే చచ్చుట

వ. సునస్సఖుడు గొని వచ్చిన బిసము (తామర తూడు)ల నాకట దినంగోరి జూచుదునవిఅక్కడ కానరాకుండుటయును మునులందరును ఒండొరుల శంకించుకొనుచు శపథములు పలుకుదు ము గాక యని ఒప్పందము గొనినవారై–

క. గోవును దన్నిన మరియును
పావనమౌ అగ్ని జలము పాడొనరించిన్
కావరుడై వేదచయుము
భావింపక మంటగలుపు పాపపు గతికిన్

తే. పోవని అత్రియు పలుకన్
ఆదట సూర్యుని కెదురుగ అనుచిత రీతిన్
పాదము ముడువక మూత్రము
బాధా విధి విడుచు పాపి బడనగు గతికిన్

తే. పోదని వశిష్ఠ డనినం
సాధిత పుణ్యముల బాసి సద్గతి కెదయై
పోదనె జమదగ్నుండల
వేదాలకు దప్పినట్టి వెంగలి నగుచున్

వ. ఇట్లు యెవరికి దోచినట్లు వారు పుణ్యకర్మలు పో నాడనగుచు, దుష్ట దానముగొన్న పాపము నకు పోదుననియును, కూతురు నమ్ముకొన్న పాపమునకు పోదుననియు, గురుధిక్కార పాపము ల గుందనగునని యింకొకరును, మల మూత్రముల నదీజలములు కలుషితము జేసిన పాప గతికి పోదుననియును, శరణాగతుల రక్షింపని పాపి నగుదునని మరియుం నొక్క అతిథి కన్న ముపెట్టక తాదిను పాపమునకు బోదునని అరుంధతి యును బల్క సునస్సఖుం డిట్లనె. ఆగురు చందోజ్ఞున కైనను ధనదాన్య సమృద్ధ ను నకు నైనం గూతు నిచ్చెదు గతికే నేగగదగుదని ప్రతిన జేయుటను విని అందరు పుణ్యకర్మ విషయ క శపదమ్ము చేసిన వాడగుట నీవే యీపాప ము జేసిన వాడవని మమ్మలయింపక తామర తూడుల నిమ్మనుటయు, నతడు నిజమే. నే దాచిన వాడను. మీమీ తెరంగు లెరుగందగు నగుటని –

క. నేనింద్రుడ నని పలుకుచు
మానిత ధర్మాత్ములార మహనీయగుణా
భూ నభముల కీర్తి గనుడు
దాన పరిగ్రహ ఘన వినుత ధర్మార్థ మహా

వ. కావున లోభము విడుచుట గొప్పని, గుణసదయులు, సురమునిగణములు మెత్తురు. అను చు భీష్ముండు ధర్మ రాజునకు–

ఉపానదాన విషయక సూర్య జమదగ్నుల సంవాదము

వ. పితృ కార్యము లందు గొడుగును చెప్పులును దానవ స్తువులుగా ప్రశస్థములం దురు.దానం దెల్పవేయని యడుగుటయును.

సీ. జామదగ్నుని తండ్రి జమదగ్ని భార్యతో
అడవి క్రీడల కేగ నస్త్ర విద్య
అరుదైన అస్త్రాలు అంతంత దూరాన
పైపైకి దూలుచు పారదవ్వ
అన్నిటి గొని దెచ్చి ఆసతి రేణుక
అల్ల నల్లన భర్త కంది నీయ
యెండ వేడిమి తాప మెంతెంతయో యన
నింగినేలయు నంటి నిలువనీక
తే. డస్సియెంతయొ నా సతి డప్పి యగుడు
చెట్టు నీడను నిలచియు చెమట నూడ్చ
ఆలసించిన దగుటయు అస్త్ర మీయ
కోపతాపమ్ము రెట్టింప క్రుద్ధ తపసి
తే. ఏమి కారణ మాలస్య మింత అవగ
ఇనుని తాపాగ్ని కార్ణాన యింతనాయె
అనగ జమదగ్ని కన్నులం అంతజేసి
నీవు గనుమిదే ఫలితమ్ము నినుని దెసగ

వ. అనునంత సూర్య భగవానుడు బ్రాహ్మణ వేషధారియై అవనికవతరించి, జననుత జామదగ్న చల్లబడుము. ఇనుని తాపము లేనిదే యిహము లేదు. నీరు ఆవిరవదు నినుని వేడిమి లేక వాన గురియదు. పంట పండదు. గాలి కదలదు.మొక్క మొలవదు. అండ పిండము లట్టె యుం డును. జగతి జీవన ముడుగు దెలియుమ. జగదోద్ధారుడవు కమ్ము జమదగ్నా! అనుటయు ప్రస న్నుండై ఆతడు ఆ బ్రాహ్మణుని దెసగనుచు. మహాత్మా! మిమ్మెరుంగ దగనే? యనుటయునాతడు నేనినుడ. నీ తపో బలము శక్తియుక్తులు జగదోద్ధారణకు కావలెననుటయును విని సూర్యభగవా నునకు ప్రణమిల్లుటయును, సంతోషించిన వాడై కరకిరణుడు అప్పటికప్పుడు ఉపానము చెప్పు లు ఛత్రము రూపొందింప జేసి జమదగ్ని కిడుటయును, అటుల నివి వాడుక లోనికి అవతరిం చెనని గంగా నందనుడు ధర్మజునితో బల్కుటయు.

శూద్రుడు అవశ్యానుష్టేయ ధర్మముల తెరం గెరుంగుట

వ. వర్ణాశ్రయ ధర్మమ్ముల
నిర్ణీతత శూద్రకులుడు నేరమి లేకన్

వర్ణమ్ములు తృణ ధాన్యము
దుర్ణయ మెంచకను దినుచు దోహద పనులన్
తే. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య జాతుల కెల్ల అద్యయన ఆత్మరక్షణ ధనధాన్య సమృద్ధ
ములగునట్లు సేవా దక్షతు డగుచున్
క. లోక హితార్థము విధిగత
సాకల్యత సేవ లొసగి సత్కృప నెగడిన్
ఏకత్త్వత సాధింపను
ఏకోదర సన్నిహితునిగ యేర్పడ నగుచున్
వ. ఇయ్యవి వేదవిదిత శాస్త్రార్థములు. అట్లుకాదని కాలగతుల మదినెంచక–
క. మేమే పెద్దల మనుచును
ధీమంతత బుద్ధికుశల తేర్పడ మదిలో
మేమా సేవక వృత్తుల
కామెంతయు ననుచు వీగి కడచను నగుటన్

వ. ఆదిగా పల్కి శౌచవిధి తెలియం జెప్పనెంచి యిట్లనియె. అందరు చూచునట్లుగ మలమూత్ర విసర్జనము చేయ దగదు. అరచేత నీరు పోసికొని ముమ్మారుఆచమనము గావించి రెండుపర్యాయములు ముఖము కడుగుకొని ఊర్ధ్వముఖముగా కాని తూర్పుదిక్కుగా కాని యజ్ఞోపవీత ధారణము అన్నపాన సమయముల ముందునను చేయవలయు. ముఖశఌద్ధి చేయు నపుడు నోటి పండ్ల మధ్యను ఆహారవేశములు లేకుండా పరిశుద్ధముగా పుక్కిలించవలెను. ఆపై ఆచరింపవలెను. శూద్రునకు చేత నుదకమ్ము పోసికొని నెత్తిన జల్లుకొనిన చాలు. అవనీసురుడు జప తపసాధ్యాయనుడుగా నుండనగు. భూవరుడు, యజ్ఞయాగ విధినొనరించగానగు. దండనీతిపాలకుడు వైశ్యుడు. వ్రతవిధాన కర్మోప జీవి. వ్యాపార విధుడు. అతిథి శోభితుడు. శూద్రుడు పరిచర్యా యజ్ఞ విదుడు. కాదేని పై మూడు వర్ణముల వారల భక్తి సమర్పణుడుగా నుండనగు. సర్వజనులకును ప్రియవాదిత్వము, శాంతియు, సత్శీలత పాటించుట వలన సుఖ జీవనులై తరించ గలరు. శూద్రునకు దానోపవాసన విధిలేదు. యతిదెస సన్మాన మొప్పు. యతిసేవనమున శూద్రుడు తరించు, అనుచు మరియు.

సర్వవర్ణ ధర్మ నిరూపణము లెరింగించుట

క. పరధనముల కాశింపక
దురితమ్ములు చేయజనక దుర్గతి పోకన్

తరతమ మెరిగియు మనుట
పరమోత్కృష్టము జనులకు భవ్యత గూర్చున్

వ. ఏదేని జంతుహింస గావించిన ప్రాయశ్చిత్తముగా ఉపవాసముండి ఒకరాత్రి స్నానమొనర్చిన తీరు. కల్లు దాపుట, గురు తల్ప గమన మధిక పాతకముగూరు. సర్వజీవ హితముగా బరగు టెల్లమేలు. స్వధర్మ వృత్తిన అందరును సుఖింపనగు ననుచు అరిష్ట గతు లెరుంగ వినుమనుచు. రవి మండలము విభ్రమమున గాననగుట, చంద్రుని వెన్నెలతూటు (తునకగా) పడ్డట్లు కొననైన. అది వివర్ణమైన, చెవుల గుయ్ శబ్ధము గనక నున్న, చెవులు ముక్కును పటుత్వము గోల్పోయిన, నోటి పండ్లు, కనులు, నాలుక వికృత వర్ణమై న మరణ గతిపట్టినట్టుల మాననీయ.

క. ఇట్టుల గనినం మనముల
యెట్టని బాధిలక బుద్ధి యెరిగియు విధియున్
పట్టని గతముల నెంచక
దిట్టత విధివిహిత గతుల ధీరత నెగడన్

క. ఇహమిది శాశ్వత గాదని
సహజీవన శక్తియుక్తి సద్గతి దలచిన్
సహనోద్ధతి కర్మగతుల
విహరించుత మానవుండు విజ్ఞత పరతన్

క. నియతోద్ధతి యతులకడను
భయభక్తిన మెలగనైన బాయను కర్మల్
నయవిధి ధర్మోద్ధరణుడు
జయమొందును బుద్ధి శాలి జననములేకన్

క. యతియన నియతుడు జనముల
మతిమంతత నిద్రహార మావల ద్రోచిన్
అతిశాంతత దాంతుడగుచు
దృతిమంతత దేహయాత్ర దైవత మనుచున్

క. సద్యతి సద్గతి మెండుచు
ఉద్యముడై యుద్ధరించు నోహెూ యనగా
సద్యోఫలమగు ముక్తికి
ఆద్యంతము ప్రోత్సహించు అభయం కరతన్

పరాశర ముని ప్రణీత ధర్మములు

వ. ఇంద్రియ నిగ్రహణము సర్వ సమాదరణ సదాచారము సంతృప్తి గలవాడు దురాశకు దూర మగును. మనశ్శాంతి నొందు. అసంతృప్తి – సదాచారముల మంటగలుపు. సజ్జన సాంగత్యము న దైవభక్తి పెద్దల యెడ గౌరవము. పిన్నల యెడ వాత్సల్యము కలిగించును. సద్బ్రాహ్మణ సహ వాస బోధనమువలన మంచిదెలియు. క్షీణ గతులకు సద్బోధ అసంభవము. సంభవమైనను తలకెక్కదు. గర్వము అధోగతి పాలుజేయు. శాంత చిత్తుడు సదాచారుడు ఉత్తమగతులొందు శాశ్వత అశాశ్వతముల నెరుంగుటయేసాంఖ్యము. పాంచభౌతిక దేహమశాశ్వతము. సాంఖ్యము కర్మోపాసన. సాంఖ్య యోగములు సౌఖ్యప్రదము సమత గూర్చు. పరమహంసల చేరువ పరమ పదము. గురుశుశ్రూష పాపహరము.

కూప తటాకాది ధర్మ నిర్మాణ నిర్వహణ విషయ సంవాదము

క. జీవ జాతి జగతి జీవింప నొగాదె
నీరు గల్గె నేని నిక్క మరయ
నీరు ప్రాణ మరయ నిఖిల మాధారమ్ము
నీరు లేని చోట నిలువ నవదు.

వ. కావున నీరు కలుగు నట్లు కూప, తటాక నిర్మాణ నిర్వహణ మఖిల జీవ హితము. అట్టుల గుట ధర్మార్థ కలన జేయు టుచితంబు. వీని–

క. చెరువులు నూతులు దొరువులు
సరిగూర్చిన ధర్మదాత సరియాసురుతో
పరలోకంబున పూజిత
తరుగని యా కీర్తిధనులు ధర్మో పేతుల్

వ. నదీ నదములు లేని తావుల ప్రాణి కోటి కాధారముగా చెరువులు కల్పించి కట్టల కట్టించి, చెట్టు చేమలు నాటించి బాటలు యేర్పరించి చల్లని నీళ్లను నీడను కల్పించిన పుణ్యాత్ముల అటు యిటు యేడేడు తరముల వారు స్వర్గలోక సుఖముల సుఖించ గలరని వేద విదుల మాట. చెరువుల జలచర జీవుల కాశ్రయము. చెట్లు పక్షులకు ఆశ్రయము. జంతుజాతులకు చల్లని నీడ నిచ్చును. అడవులలో ఆకలల ము దిని చెరువుల నీరు ద్రావి జీవ జంతువులు సుఖం బుండు. చెరువులు నిర్మించిన వారలు దేవతలతో సమానము అని పల్కిన ఆ భీష్మ పితామహు నితో ధర్మరాజు గృహస్థ ధర్మము లెరిగింపవే యనుటయును ఇల్లాలితో కూడినదే యిల్లనివినవే. పెండ్లి గానివారు గృహస్థుడు కాడు. గృహిణితో కూడినదే గార్హ స్త్యము. భార్య ఇహ పర సాధ

నముల ప్రాపు .కావున పావనకులముల బుట్టినవాడు–

క. పెండ్లీ పేరంటము నయి

పెండ్లాముతో అగ్నికార్య విధులకు నెలవై

కండ్లూ కాళ్లూ లేనౌ

వాండ్లను సేవల దనిపెడు పావన గుణుడై

వ. నిత్యాగ్ని హోత్ర పితృ దేవతా పూజనములు యధా విధిగా నిర్వర్తింపుచూ అతిధీఅభ్యాగతుల నాదర పూర్వకముగా ఆదరించి ఆకలి దీర్చి, తాను దిని సుఖించనగు. అంతియే కాదు బలి విధానములు యధా విధిగా నిర్వర్తింప వలయు. అట్లొనర్చినవాడు యిహపర సంపూజితుండని సర్వాభీష్ఠ సిద్ధిందనరు ననియుం పల్కిన ధర్మరాజు సంతుష్ఠాంత రంగుండై యుండెననుటయు అనునిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ ప్రణీతంబైన

–: శ్రీమదాంధ్ర మహాభారత అనుశాసనిక పర్వ తృతీయాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

అనుశాసనిక పర్వము చతుర్థాశ్వాసము

శ్రీకారణ భవ భారణ
సాకారిత సర్వలోక సంభవ వినుతా
లోకారాధ్యుడ దేవా
ఏకాత్మన జీవకోటి ఏకైక విభో!

వ. దేవా! వైశంపాయనుండు జనమేజయుని కనినట్లు ఆ కురుపితామహుడు భీష్ముండు ధర్మ రాజుతో యిట్లనె.

ధూపదీప నైవేద్యంబుల విషయములు

వ. పూలు పండ్లు తేనె వెన్న జున్ను మున్నగునవి అమృత మయములు. తోయము పత్రములు సేదనీయములు. హాయిని గూర్చునవి.

క. ఫలపుష్ప పత్రతోయా
 లలినా దీపాది ధూపములతో నై వే
 ద్యుల పూజనము జరుపుటది
 కలిత మనోభీష్ట సిద్ధి కలిగించు ననిన్

వ. దీనిని శుక్రుండు బలిచక్రవర్తికి బలిమనువునకు అతనివలన తాపసముని వరులతో పాటు నారదుడునకు, ఆమహనీయుని వలన నేను వినియున్నానని పల్కుచు భీష్ముడు ధర్మరాజునితో యిట్లను–

క. సురులును దైవత పితరు లు
 విరి పూజల హాయి గనుడు విజయోత్సుకతన్
 వరములనిత్తురు తనియగ
 గురుతరమౌ భక్తి గొల్వ కూరిమి తోడన్

వ. దేవ పితృపూజనముల తెల్లని సు మనోహర సుగంధ భరమౌ విరులవాడుట కలదు. తంత్ర మంత్ర తాంత్రిక పూజా బలి విధానములందు ఎఱ్ఱని రక్త వర్ణ పూలు వాడుట కద్దు. దీపమున కు ఆవునేయి శ్రేష్ఠము మరియు మహిషాది జంతు పాలనుండి వచ్చిన నేతిని గూడ వాడుట మంచిది. నూనె దీపము గూడ పెట్టుట ఒప్పును. కాని జంతు అస్తిమేధల నుండి వచ్చు పదార్థ ములతో (అనగాకొవ్వు) వచ్చు పదార్థములను దీపమునకు పనికి రాదు అని హైందవ సిద్ధాంత

ము. తేనియగల పుష్పములే దేవతా పూజనమునకు వాడనగు – పరిమళ ద్రవ్య ధూపముగా వాడుట మంచిది. గుగ్గిల ధూపము అమ్మవారి గుడులలో ఆచరింతురు. వివాహాది శుభ కార్యముల యందును, భగవదారాధన పూజా విధులయందును కర్పూర ధూప హారతులు, పరిమళ అగరుకడ్డీలు వెలిగించుట, మనోహరము, దీనిన దేవతలు ప్రీతి నొందుదురు. మంచిగంధము, పునుగు జవ్వాది మొదలగు వాని వలన అమర తతులు ప్రీతిపొంది ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిగా ఆశీర్వదింతురు. పరులిడు దీపమునువాడిన మనుజులకు అంధత్వము వచ్చును (దీప చౌర్యము). గుడియందు దీపములు వెలిగించుట వలన వైభవ మొందగలడు. దీపదానమున తేజోవంతుడగు. దీపమీయుటం దాసక్తి లేనివాడు రాక్షసుడుగాపుట్టు. దేవతలకు నైవేద్య మిడిన తరువాత తా కుడుచుట ధర్మము. ఆ పదార్థము అమృతము. తేజస్సు ఆయుర్వృద్ధికలిగించును. దేవతా నివేదనము కాని భోజనము రాక్షస (తిండి) కృత్యము. నువ్వులపిండి వంటకము దధిమున్నగునవి బలి హారములు. భూతప్రేత పిశాచాదులకు రక్తమాంస భక్ష్యములను సమర్పించిన శుభము లిత్రు.

నహుషుని ధూప దీపన దాన విశేషములు

క. తా జేసిన పూజనముల
నాజేయుండై నహుషుడు నాకవిభుండై
జేజే లొందియు గర్వత
నా జరరుం డగుచు గూలె నవనికి మరలన్

వ. తాజేసిన దీప ధూప నైవేద్యాది దేవతా భూ దేవాదుల పూజా సంతర్పణముల మహిమ వలన శాపమోక్షణుండై బ్రహ్మలోక గతుండు కాగల్గెనని వినిచి–

క. దురితము ధనాపహరణము
సురులం దూషణము జేయ సూద్రత యొడమున్
గురు వర భూసుర ధనముల
నరకము ప్రాప్తించు దెలియు నాకము దొలగున్

వ. గౌతముడను ముని యొక యేనుగు గున్నను స్వంత బిడ్డగా పెంచిపెద్ద జేసి గారాబున చూచుకొనుచుండ యింద్రుడు భూపాల రూపమ్మున వచ్చి తనకా శుండాలము నిమ్మని కోరుటయును–

క. ఇది నా బిడ్డయ కానగు
మది దలపను దీనినీయ మర్త్యుల కనగా

అది యిష్టుడు అనెను వినగ
విదితం బీతడు సురపతి వినుమన యంతన్

ఇంద్ర మతంగ మహామునుల సంవాదము

క. నరపతి గానని యందువ
సురపతి నేనగుదు నేని చూడుము దయతో
సురలోకము రా నాతో
కరి విభవా ముని కుమార ఘనుడవు కావే

వ. అనగా మతంగ ముని యాతనితో దేవా! నీయంత వాడవు నీవు. నీకేమనగలవాడ అడుగుము. నా యీ మాతంగ కుమారు డాయన. అది యాతనికి నమస్కరించి, దేవా మహేంద్రా! నేనొంటి నాయీా పెంచిన జనకుని వదలి రాజాలను కావున నాతోపాటు మా యిరువురను స్వీకరింపుమన ఆ మాతంగ కుమారుని మాటను కాదనలేక యింద్రుడు గౌతమునకును ననుజ్ఞ్ణయిచ్చుటయును, అట్లు ఆ ఉభయులును శాశ్వత స్వర్గమున కేగి సుఖింపనగుటయును.

భగీరధునకు బ్రహ్మతో నైన సంవాదము

క. తప మొనరించి భగీరధు
డపురూపత బ్రహ్మసభను అజునకు మొక్కన్
అపురూపత గాంచి యతడు
సఫలీకృత రమ్మటనుచు సమ్మతి తోడన్

క. వచ్చిన వానిని మెచ్చుచు
సచ్చలితా యేమనంచు సమయా వచనన్
మెచ్చితి నెంతయు మనమున
యిచ్చుది యేమైన గాని యెరిగింపు డనన్

వ. భగీరధుండు వినమ్రుడై వాని పాదములకు మ్రొక్కి సత్యవచో పరబ్రహ్మ స్వరూపా.

క. నీవచ నమమోఘము నన
జీవనము శతాయు వనగ చెప్పగ విందున్
జీవన గతి అల్పమునై
కావం జచ్చుటయు గలదు కారణమేమా!

వ. అని తెలియందగ ననుటయు

క. ఆయువు పెరుగుట తరుగుట
సాయోగ్యత యోగ ఫణితి సాధిత మగుచున్
ఆయాయా జీవగతుల
సాయుజ్యము గూరుచుండు సద్గురు కృపచేన్

క. దా జేసిన దైవాంశల
భూజనముల ఆయువృద్ధి భోగత వెలయున్
రాజను దుష్కృత సూకృత
భాజనమై గూరు నెల్ల వారల విధులన్

వ. కావున ఆచార విధులు ఏ మంచి చెడుకైనను మూలము కాగలవు. అదియే విధి విధానము కాగలదు. అన వేదవిధి సదాచార విషయము యెరింగింపవే యని ప్రార్థించుటయును, నావిధి విధాన మెరుగుమని గంగా తనయుండిట్లను.

క. గురుమాటకు యెదురాడుట
తిర మెరుగని తీరు అదియ తెలిసియు లేకన్
అరుణుని సంధ్యోపాసన
దురితాపహరము సుకృతియ దోసెడు నీళ్లన్

క. పర దారా ధన హరణము
గురు వృద్ధ నృపాల బాలకుల బాంధవ భూ
సురవర బుధ విబుధులు నా
సరస స్త్రీలం గలిపిన సద్గతి దొలగున్

వ. మరియు హానియు ఆయుక్షీణము పొందనగు.

క. పది మందికి మేలగునది
యెద నూహించినది మంచి యెద్దియు జేయన్
ముదమగు ఆయుర్వృద్ధియు
విదితమ్మిది వేద విదిత విబుధుల పలుకుల్

వ. ఇంకను వినుమని యిట్లను. దేవాయతనముల రచ్చ వాకిళ్ల జన సమ్మద కూడళ్ల పట్టుల మలమూత్ర విసర్జనాది చెడు పనిచేయుట తగదనె. నిలబడి కుడుచుట తగదు. తూరుపుగా దిననగు. అనల గోబ్రాహ్మణుల కెంగిలి యిడుట మహాపాపము. వృద్ధులు పిల్లలు గర్భిణీ స్త్రీల. అస్వస్థులు ఎదురు వచ్చిన దారియిచ్చుట మంచిది. రెండుచేతుల గోళ్లతోను తలగోకు కొనుట తగదు. అధ్యయన సమయమున తలంటు కూడదు. గురువుల యెడ కోపము నింద అనృత

మాడుట తగదు. ఆయుక్షీణమగు. పాదము లొండొంటి దోముట తగదు. మంగళ గురువారము ల క్షుర క్రియ పనికిరాదు. అభాగ్యుల నణచ జూచుట పాపము. డబ్బుగొని జోస్యము దెల్పుట తప్పు. దంతధావన మల విసర్జన సమయముల మౌనముగా నుండవలయు. సంధ్య వేళలనిదు రింప తగదు. గర్భిణీ సంగమము హాని. తల్లిదండ్రి ఆచార్యునకు మ్రొక్కిన పిదప యితరులకు మ్రొక్క వలయు. వట, పిప్పల, మేడిపండ్లు, దిననొల్లదు.భోజన సమయముల స్థిమితముగానుం డనగు. ఉప్పు చేతితో అందుకోరాదు. రాత్రి భోజనమున అధికముగా పెరుగువాడరాదు. ఇతరు లకు పెట్టకుండ అందరి మధ్యను ఒంటి గుడుచుట తగదు.పగటిసురతి తగదు. స్త్రీని నగ్నముగా చూడరాదు. పూవుల తోరణములు గుమ్మములకు కట్టుట లక్ష్మికి నిలయమగు. నివాంధములు గూబలు గ్రద్దలు యింటియందు జొరరాదు. పితృ కార్యము రాత్రి తగదు.కులస్త్రీ రహితుడై విధి విధానముగా పైతృక క్రియలొనర్చుటలెస్స. క్షత్రియునకు అధ్యయన క్షాత్ర విద్యలతోపాటుయుద్ధ నీతి, దండనవిధి తెలియనగు. ప్రజారక్షకునకు శాస్త్ర జ్ఞానమవసరము.వర్ణాచారముల నడుపుట అందరకును వలయును. రజస్వల నంటుట పాతకము. భూతహితము సద్ధర్మాచరము. ఆచరణీ యము అనుటయు.అన్నదమ్ముల మైత్రి బంధ మెట్లుండ వలెనని యడుగుటయును.

తే. తండ్రి పిమ్మట అన్నయె తండ్రి తమ్ము
లకును యెల్లరు వినుతింప లక్ష్యమగట
భావబంధుర సఖ్యమ్ము భవ్యగుణము
పాండు పుత్రుల దెలియుమా పాండ వాఖ్య

వ. పాలిచ్చి చన్ను గుడిపి పెంచినదియు తల్లితో సమము. అక్కయు తల్లితో సమానము. ఉపా ధ్యాయుని కంటె తండ్రియు, తండ్రి కంటె తల్లియు పదిరెట్లు అధికులొక్కరొకరున్ అని గురుజన తారతమ్యములు దెల్పుటయును మరియు–

ఉపవాన విధి విశేషములు

క. ఉపవాసము ఆరోగ్యము
ఉపవాసము ఆయువృద్ధి యుద్ధతి పెరుగున్
ఉపవాసాభ్యసన కలన
ఉపయుక్తము పోషకమ్ము ఉర్వీ నాధా!

వ. పక్షోపవాసముల్ వ్యాధుల మాన్పు. బ్రాహ్మణ క్షత్రియులకు చెల్లు వైశ్య శూద్రజాతుల కంత గా నవదు నడుప నుపవాస వ్రతము. మరియు ఏకభుక్తము ఆత్మబలము. జిహ్వా చాపల్య మరి కట్టు. దాన తేజస్సు పెరుగు. ఉపవాస వ్రతము తపముతో సమానము. దుర్దినముల (సూర్య

భగవానుడు రోజులు కంటికి కనబడని) ఉపవాసమొక వ్రత విధానము మహితాత్ములకున్. ఏకాదశి ఉపవాస వ్రతము గొప్ప ఫలము నిచ్చును. విష్ణు ప్రియము ద్వాదశ పారాయణము. అనవిని యింకను అధ్యాత్మన విషయంబు లెట్లని.

హర సనత్కుమార సంవాదము

క. ధ్యాన ధ్యేయంబెయ్యది
మానసమున గానవచ్చు మయమన నేదో
దానిం దెల్పవె గొల్పెద
మాన్యుడ నీ మానసాన మసలెడు దానిన్

వ. అనియడుగుటయును – ఆ అంభోజ విభుడు వివరించినట్లు నారదుని వలన పరాశరాత్మ జుండును వాని వలన తానెరింగి నదియునువంగా శంతనుకుమారు డిట్లను.

క. ఇరువది నాలుగు తత్త్వము
లరయం ఆ కాష్ట మందు అగ్నియు పోలెన్
పురుషత నొప్పెడు వేద్యుడు
పరము శివుండనెడు బ్రహ్మ పదమన నొప్పున్

వ. భూతములు ఐదు. నింగి, నేల, నీరు, అగ్ని, గాలి, వాని గుణములు ఐదు.జ్ఞానేంద్రియ కర్మేంద్రియములు పది. మనస్సు, బుద్ధి, అహంకారము, ప్రకృతి అను–

క. ఈ తత్త్వములం నెగడుచు
ఈతన్విశ్వమ్ము నిండి యెంతయు తానై
భూతాదుల సృష్టి స్థితి
యేతన్మాత్రత చెలగును ఈశ్వరు డగుచున్

వ. ఈ తత్త్వ జ్ఞానము బ్రహ్మము. అమృతమయమౌ ఈశ్వరోపాసనులు–

క. శ్రద్ధాసక్తులు యింద్రియ
శుద్ధాత్మన వేదవిదులు శుంబద్వీర్యుల్
అధ్యాత్మన భక్త జనులు
బుద్ధి ప్రదయోగ యోగ్యు పూరుషు దెలియన్

వ. శక్తిమంతు లగుదురు అనుచుం సర్వ జీవ సామాన్యమైన ధర్మము అధ్యాత్మము. అంతకు మించి గనుటను నది యసాధ్యము సామాన్యుల కనుచు–

క. అధి దైవత మా బ్రహ్మము
అధి భూతాత్మనత నొప్పు అవ్యం దగుటన్

నిధియగు సర్వాత్మలకుం
సద్ధర్మ సనాతనుండు సాక్షీ మయుడున్

క. ఓంకార శబ్ద రూపము
'హం' కారత లేని శక్తి హరిహర బ్రహ్మం
హుంకాకృతి వెల్గు నభవ
'మాం' కారత నొప్పు నాత్మ మహిమాన్వితమున్

క. ఆద్యంత రహిత మభవుడు
వేద్యం బపురూప దీప్తి వివిధోజ్వలమౌ
ఉద్యద్భాను సహస్రము
సద్యో సంభాస మాన సత్త్వము దెలియన్

సనత్కుమారుడు శివునకు దేహాంతర్గత దైవతములం దెల్పుట

వ. ఆ పరబ్రహ్మ మయుండయిన ఆనందమయు డభవు–

క. అఖిలాత్మన సంశోభిత
ముఖమాది సమస్థ జీవ మూర్తుల యందున్
నఖశిఖ దేహా ద్యవయవ
మఖిలముదానొచు వెల్గు మహిమోజ్వలతన్

వ. ఇంద్రియ వ్యాపారముల తానయై యానందించు అభవు నప్రమేయు అనిర్వచనీయు నెరుంగుట యెవ్వరి తరము. నారాయణ అనునామ స్మరణము దక్క, అనన్యభావనులైన మహాయోగులకు దప. యోగానుభవోద్యోగులు మాత్రముఆ మహాయోగ మయుని తమ దేహావయవములం దెల్లెడ అనన్యముగా అభివ్యక్తులగుచునుంద్రు. అతడే సర్వము. సర్వాంతర్యామి.సర్వేశ్వరత్త్వము. యోగియైనవాడు యోగ సమాధిన గల్గు మూడవస్థల నొందు. నవి యేవన.

- ఇంద్రియ జ్ఞాన శూన్యత, శూన్య మనస్కుడగుట, నిద్రాహార విషయ జ్ఞానము నెరుంగకుండుట
- గురూపదేశముగా నడవు యోగ సమాధిన, ఆకలి దప్పిక పొందకుండుట, అచలత్త్వ డగుట
- ఈ స్థితులం బొందెడు యోగి, నిర్వాత దీపగతి కాంతిమయ శోభితుండగు.

వ. దీనిం పొంది హృదయాంతర్గత పరబ్రహ్మం పొందుటకు గొప్ప నిష్ఠగావలయు. ఈ విజ్ఞానమును పొంద వలయుననిన నిరోమయ, నిశ్శబ్ద, నిర్జన, సంభావనీయ పరిసర మావశ్యకము.

మరియును సజ్జనాన్వితమగు పరమహంసల నిలయము ఆవశ్యకము అని యెరిగించుటయును.

క. నిరతేంద్రియ ఆత్మావన
నిరవధిక సమాధియోగ నిష్ఠులు అధికుల్
సుర యక్ష రాక్షసాదిగ
గరుడోరగ సిద్ధ సాధ్య గంధర్వులకున్

వ. అని వివరించి యిట్టి మహాయోగులు తమదైన దైవాత్మన నిజేశ్ఛులై సంభావనా వ్యాపారము గా జన నగుదురు. అనుచు సనత్కుమారుడు నిజ సహజన్ములైన సనకస నందన సనత్సుజాతు లం దలపించిన వాడై పల్కుటయును.

సనత్కుమారుడు రుద్రునకు సాంఖ్య యోగము నెరింగించుట

వ. ఇంద్రియములు, మనస్సు, అహంకారము, బుద్ధి, ప్రకృతియు, క్రమగతి ఒకదానికంటె మరి యొకటి యెక్కు డగుటయును, పురుషుడు వీని కన్నిటికంటెను అధికుండు శక్తిమంతముగా నుం డుననియును, ప్రకృతియందు చతుర్వింశతి తత్త్వ సమ్మితమునై వర్తించునపుడు పరమ పురుష నిర్దేశ్యముగా సమస్థ ప్రకృతియు, ప్రదీప్తము నొందుచుండు. ఈ పురుషుండు నిర్గుణుండు తామ రాకు యందలి నీరువలె దేనికి నంటకుండు.ప్రకృతి పురుషుని కాదని అహంకార సమ్మిళితమైన యప్పుడు ప్రళయముల సృష్టించు కొనుచునుండు. నిస్సంగ నిర్గుణాత్మన యగు యే ముక్తియం ద్రు. అని వినిచి సనత్కుమారుం డాకాశ గమనమున నిజేశ్ఛం జనుటయు, రుద్రుండును దివ్య ధామన విహారుండగుటయును, భీష్ముండు తానెరింగిన సాంఖ్యయోగ విషయమ్ములు ధర్మరాజు న కెరింగించి వెండియు.

బృహస్పతి ధర్మరాజునకు ధర్మ విషయము లెరింగించుట

క. మృతుడైన వాడు తానుగ
గత జన్మల చేసి కొన్న కామ్యన పరతన్
జత గూరును జన్మ మవల
ధృతి నెగడెడు పాపపుణ్య ధర్మార్థములన్

వ. తా జేసిన ధర్మాధర్మములే జీవుని వెంట దగులు చుండు. చెడ్డ చేసిన వాడు నరకము పాల గుటయు, సుకృతులు సుఖ ప్రాప్తులగుటయు కర్మ సిద్ధాంతము. ధర్మాచరణమే ఉత్తమగతి మా ర్గము. పాపకర్ములు క్రిమికీటక క్షుద్ర జననములొందుదురు. దీనిని దప్పింప నా బ్రహ్మాతరమును కాదనుచు. ఆక లెరిగి అన్నము పెట్టుట ధర్మములలో కెల్ల గొప్పదనుచు స్వామి ద్రోహమ మహా పాపమనియు, పాముగా జన్మించుననియును, దైవధనాపహారులు శునక జన్మమొందెదరనియు,

గురుద్రోహమున రాక్ష సత్త్వము సంభవించుననియు మాతా పితరులసేవ జేసినవాడు ఉత్తమ లోక గతుడగు ననియు, ఆడుదానిని శిశువులను చంపిన రౌరవాది నరకము లనుభవించునని యును, స్త్రీ లీ పాపములు జేసిన ఆయాయా జన్మ జీవుల పత్నులుగా పుట్టెదరనియును–

క. వేదాధ్యయనత విప్రుడు
భూ దానాదుల నృపులును భూసుర పూజన్
ఆదాయార్జన వైశ్యుడు
భూదేవుల సేవ శూద్ర పొందెదు శుభముల్

వ. ధ్యానము, గురుసేవ, అహింస, శాంత స్వభావము, తపము, దానములలో ఉత్తమ మైనది అహింస అనియును పల్కి, ఆమంత్రణుడై దేవగురుం డమరలోకమున కేగుటయును.

భీష్ముడు ధర్మజునకు అహింసా స్వరూపము నెరింగించుట

క. హింసది కర్మాచరణము
హింసది సద్ధర్మమంద్రు యిజ్ఞిత బుద్ధిన్
హింస మనోవాక్కాయత
హింసది మాంసము దినుటయు హింసయె అగుగాన్

వ. అహింసా చరణము అంత సులభమని చెప్పనవదు. సత్యము శాంతము,ధర్మము, అహింస అనున వీ నాల్గును పరమాత్మునకు నాలుగు పాదములు.యిందే యొక్కటి కుంటుపడిన అదివెల్తి యే. పరమధర్మాచరణము వికలమగును.ఆత్మ ద్రోహమే అగును దలప. మనోబుద్ధి వాక్కాయ కర్మంబుల యెత్తెరంగునహింస పొడజూప బడినను అది హింసయేయగు, మాంస భక్షణము హింసతో ముడిపడియుండు. అందుచే మాంస భక్షణము దోషమనిరి బుధులు. రాళ్లనుమ్రానుల మాంసముండదు. వానికి దాకిన మనలకు ఏచలనముకలుగదు. కావుననే. మాంసము మానుటె అహింసగా పెద్దలు పల్కుదురు. మాంస భక్షణముమానుట గాదె సురు లసురుల జయింపగల్గు నది. మాంసాహార వర్జనులు యాజ్ఞికులు సుగతుల నొందగలరని వేదవిదితము. ఒకజీవిని చం పినను, జంప మనినను, జంపదలచినను, బుద్ధి దనరినను అది హింసయే కాగలదు. అందువ లననే, సంయమీంద్రులు. తమ మునయే ప్రాణికిని హింసగలుగ కుందునట్లు వాయునీరముల, ఫలభక్ష్యముల దినుచు తపమా చరింప తపోవనముల నుందురు . అని బల్కుటయును. మరి యును .

భీష్ముడు ధర్మజునకు మాంసరుచి విశేషము నెరింగించుట

వ. మాంస రుచి మరగిన వానికి మాన వశముగాదు. సురతా సక్తనముగూడ అట్టిదే. మాంస

భక్షణమున బలము వృద్ధినొందు అపూపఫల భక్షణమున గూడ బలముగూరు. ఐనను యజ్ఞము ల పశువులు బలివిహితములు. కావునమాంసభక్షణముదోషమంద్రు.రాజులకు వేట చెల్లును. అ దియును లోక రక్షణార్థము. కౄరమృగముల వేటాడుటయును, పితృ కార్యముల స్వహస్త విక్ర మార్జిత మాంసచయములభోజ్య పదార్థములుగా గొనిరా వేటలం దవులుటయును కుతూహల ముగా వేటాడుటయు కలదు. దోషము కాదు.

తే. దాన ధర్మాది యజనమ్ము తపము జపము
 లన్ని కలసియు సమగా వహింస కంటె
 ఉత్తమం బైన దేదియు యుర్విలేదు
 హింస విడనాడ స్వర్గమే యిచట గూరు

వ. అట్లుగాక మాంసాహారత పాపము గట్టుకు సురతాపాన విశేషమత్త శూద్రతయొడమం క్షీణదశాకర్మబద్ధ జంతుజాతి జన్మల క్రమతం. క్రిమికీటక దుర్భర పుట్టువు లొందుట జరుగున్.

క. అన విని యా ధర్మతనయు
 డనె యీ కీటక దశలకు అంతము లేదా
 వినదెల్పవె సాంతనవా
 యన వినుమా యంచు భీష్ముడనియెం వాక్కిన్

వ్యాసుడు కీటకములకు ఉత్తమ జన్మోద్ధరణము గల్గించుట

వ. నారాయణ నామస్ఫుర, స్మరణ, చింతన, భాషణము లొక్కటి యే మార్గముజీవకోటి ఉద్ధార ణ కనుచును. తొల్లి వ్యాసభగవానుడు నారదునితో పల్కుటయును, నాతడు అంతటి మహాత్మ్య మా అనుటయు, నారదుని దగ్గరకు జేరి, చూడువలదే. ఆ రొంపిలో తగుల్కొని కొట్టుమిట్టాడ కీటకము చెంతకేగి నారాయణనామ స్మరణ మహాత్మ్య మేమని అడుగుమనుటయును, నార దుండట్లే ఆ కీటకము కడకేగి ఓ కీటకమా! నారాయణ నామమహాత్మ్యమేమని ప్రశ్నించుటయు నుఆ కీటకము విగత ప్రాణి అగుటయు, యా నారదుడు పరుగున వచ్చి మహాత్మాఆ కీటకము నామాటగా నారాయణ నామమును వినుచునే చచ్చినదనుటయును అటులనా అనుచు చూడు మా చెట్టు తొఱ్ఱ అప్పుడే అండదుద్భవంబగు శుక సందానము నడుగు మనుటయు, నారదుండ ట్లు గావించనదియు విగతయగుటయును, మరలివచ్చి, విషయ మెరిగించుటయును, అదిగో ఆ యింట గోవు యీనుచున్నదా కడకు బోయి ఆలేగ కడుగుమనుటయు నారదుండు భయపడి ఆ యింటి వారు (నా వలననే యేమైన సంభవించిన) దండింతు రనుటయు, కాదు పొమ్మడుగు మనుటయు, నా తాపసుండు ఆగోసంతానము వద్దకేగి నారాయణ నామ మహాత్మ్యమే మని

యడుగుటయును, ఆ లేగయు విగత జీవి అగుటయు, భయమంది నారదుండు యెవ్వరును జూడకుండుట మంచిదిగా నెంచుచు, వ్యాస భగవానుల కడకువచ్చి విషయమును వివరింప నాతడు ఆహా యనుచు ముని సత్తమా! నీవు యీ పుర ప్రభువు నింటికేగి, ఆతనికి కల్గుబిడ్డ నుఅడుగుమనుటయును, నారదుండు వెళ్లననుటయును, నేను గూడ వత్తు రమ్మని యిర్వురుం ఆ ప్రభుని మందిరము కేగుటయును, రాజు వారల సగౌరవ సత్కారముల నాదరించి, యేమి సెలవానతీయుండన, రాజేంద్రా నీ భార్య కడుపున బుట్టు మగ సంతానమును మావితో సహా మాకడకు గొని రాగోరుచున్నామనుటయు, రాజట్లే గావింప నాజ్ఞలిడుటయును, మహారాణి గర్భ మున జనించిన మగశిశువును బంగారు పళ్లెరమున దెచ్చి వారల ముందుంచుటయును. అంద రు జూచుచుండ నారదుడు భయముతో వ్యాసమునీంద్రునాజ్ఞ ఆ శిశువు కడకేగి ఓయువరాజా! నారాయణ నామ మహాత్మ్య మెరుగజెపుమా! అని అడుగుటయును, అంత నా శిశువు అమృ తోపమాన సుస్వరభాషణముల మహాత్మా! మీకు దెలియదా? యనుచు, తొలుత తానురొంపిలో కొట్టు మిట్టాడుచుండగా నారాయణ నామ స్మరణ ముగర్గించి, తరింపజేసినది మీరుకాదె? అటు లనే శుక జన్మంబున గూడ వినిపించి గో జన్మము లభింపిం జేసినదియును, యిపుడు యీ వి ధముగా పుట్టి వారల నారాయణ నామమును వినిపించుటయు, నే వినుటయునకాదు. ఇక్కడ నున్న వారెల్లరు విని తరింపనగు శక్తి గలదని వేర జెప్పవలయునే? అనుటయును, విన్న వారెల్ల రు తమ మనమ్ముల నారాయణ నామ జపమునుజేయం గడంగుటయును, మునీంద్రులు వార లందర నారదమునిఆశీర్వదించి నిజేశ్చం జనుటయునువినిచి భీష్ముండు ధర్మరాజుతో వెండియు యిట్లను.

క. తనయుం డా రాజసుతుడు
తనుగా నారాయణ పద తత్పరు డగుచున్
తన రాజ్యపు జను లెల్లరు
మనసా స్మరియించు నటుల మన్నన జేసిన్

వ. తల్లి గర్భములో నున్న పిండమునకును మాయతో సంపర్కములేని మావిలోనున్నంత వరకు యే శిశువునకు నైనను పూర్వ జన్మ జ్ఞాన ముండుననియును, బొడ్డు తెగిన వెనుక ఆ జ్ఞానము నశించుటచే ఆబిడ్డ రోదించు ననియును పల్కుచు మరల వ్యాస భగవానుల రావించి సమస్త రాజోపచార విధులం పూజించి పాదములు కడిగి ఆ నీటిని తలపై ధరియించి మహాత్మా! క్రిమి కీటకాదులకు ఉత్తమ జన్మలు గల్గు తెరవు లెరింగింప వేడుటయును.

క. నారాయణ జప తత్పర
నీరజముల తోడ పూజ నియతోద్ధతుడై

నారాయణార్పితమ్ముగ
పోరట యీనైన గాని భోజన మిడుటన్

వ. ఏ నరు డాచరించినను, ఆ నారాయణ నామశబ్దము సోకినంత వరకు యేచిన్న క్రిమికీటక జీవ జాతికైనను ఉత్తమ జన్మగతులు ప్రాప్తించుననుచు, నను గ్రహించుటయును, ఆ రాజ తన యుందు మహాత్మా! కీటక స్థితి నుండి నన్నీ స్థితికి రాననుగ్రహించిన వారలు మీరలు కావున మీరలే నాకు యింతకంటెను ఉత్తమమైన బ్రాహ్మణ గతిని బ్రహ్మపద ప్రాప్తియు ఒనగూడు మార్గ ములు ప్రసాదింప వేడుకొనుచుంటి ననుటయును, వ్యాస భగవాను డప్పుడు వెండియు నాతని తోయిట్లను. ధర్మ రక్షణకుగా –

క. ఉత్తమ క్షత్రియ జన్మలు
కత్తిని బట్టియును గూడ కారణ విధుడై
నెత్తురు లోడ్చియు జనులను
ఉత్తమ జన్మమ్ము నొందు ఉద్ధతి మిగులన్

వ. ధర్మార్థములౌ యజ్ఞ యాగాదు లొనర్చుట వలనను అన్న దానాది సత్కర్మ లొనర్చుట వలన ను, దేవ పితృ తర్పణముగా భూదేవుల ననుగ్రహించుట వలనను, భూ సువర్ణ దానము లొన ర్చుట వలనను, సత్యశాంతి క్షమాది సద్గుణములపెంపొందించుట వలనను మనసా అహింసా పరు డగుట వలనను ఉత్తమోత్తమ బ్రహ్మపదముల నొంద గలడని దెల్ప, అట్లొనర్చి ఆ రాజు తనయుందు ఐహికభోగములంది పరమును పొందగల్గెనని ధర్మరాజునకు భీష్ముడు వినిపించుట యును. మరియు వినుమని ధర్మజా! నీవును నీయనుజులును జేసిన ధర్మయుద్ధమున మడిసిన నృపవరు లెల్లరు అమరత్త్వము నొందెదరని నమ్మిక బలుకన్. విని విద్యాతప మెయ్యది ఔద్ధతని యడుగుటయును.

వ్యాస మైత్రేయి సంవాదము

క. విద్యా తపముల పెద్దై
విద్యాధిక మగును తపము వేదము చదువన్
విద్యాధిక బుద్ధి దనరు
విద్యకు సాటౌనె ధనము విశదము దెలియన్

క. తపము మూలము ధర్మువు
అపవర్గము చేరుకొనగ అమరుల కైనన్

జప తపముల రెంట నడుమ
తప మెక్కుడు గాగ నంద్రు తాపస ముఖ్యుల్

వ. దానము ధర్మము గూడను సాధారణ తపము కంటె సర్వోత్తమమౌ. ఏదారియులేని దారి కాధారము జూపుటదియ అధిక ఫలంబౌ, అనివినుప ధర్మరాజు స్త్రీ సమాచారములు దెల్పు మన, విను నీయర్థము, కైకేయీ శాండిలీ సంవాదమున తెల్లం బగునని–

కైకేయి శాండిలీ సంవాదము

క. అమరావని యిరు సుదతులు
సమయోచిత భాషణముల ధన్యత వెలయన్
అమరత్వం బే వరసన
సమగూరెను దెల్పు మనగ సమ్మతి తోడన్

వ. కైకేయితో శాండిలీ లలామ యిట్లను

క. పతి సేవా పారీణత
అతి వేడుక మెలగ నగుత ఆత్మీయతతో
ధృతిమంతత బంధు జనుల
కతి వినయత అత్తమామ్ల నతిధుల గావన్

వ. దైవ పితృకార్యాలు యధావిధి నిర్వర్తించుట వలనను, ఆశ్రితుల యెడ నాప్యాయతతో మెల గ నగుటయు, ఆకలని వచ్చిన అభ్యాగతుల కన్నమిడుట చేతను మరియును–

క. ఎటకే నేగిన నాధుడు
అటుగా తావచ్చు దనుక ఆతని కొఱకై
వట పత్రమ్ములు కుట్టుచు
అటు నిటు రాజూతు వేడ్క ఆకలి అనకన్

నారద పుండరీక సంవాదము

వ. పుండరీక నామధేయుండైన పారుం డొక్కెడ నారద మహర్షుల నతిభక్తి వినయ తాత్పర్యమ్ము ల పూజించి, సర్వ శాస్త్ర వేద పారంగతుడవు. నీకు దెలియని యర్థమ్ము లేదు. యీ సమస్త జగమ్ముల నెయ్యది శ్రేష్ఠమని యడుగుటయును.

సీ. వినుమా శ్రేష్ఠము వేదాంత వేద్యమ్ము
విశ్వాత్మ కుండదే వేదమయుడు

ఆది మధ్యాంత రాహిత్య అభవ విభవ
ఈశ్వర బ్రహ్మమ్ము యిద్ధ చరిత
ఓంకార శబ్దమ్ము యోగీంద్ర విభవమ్ము
నారాయణుం డనా నాది పురుష
శ్రీవత్స లాంఛన శోభన కౌస్థుభ్య
శంఖ చక్ర గదాది శార్జ ్ఞధరుడు
తే.అన్ని తత్త్వాలు తానైన ఆత్మమయుడు
భక్త జనముల పాలించు భవ్య గుణుడు
కార్యకారణ విధి కృపా కామ్య కరుణ
ఆవ్యయానంద గోవింద హరి ముకుంద

భీష్ముడు ధర్మజునకు శ్రీకృష్ణుని చిత్ర చరిత్రము దెల్పుట

సీ. తనయుని బడయను తపసుల కడవుల
రయమున రమ్మని రుక్మి ణడుగ
ద్వాదశ వ్రత దీక్ష తత్పరమతి యౌచు
తలిరు రుక్మిణి తోడ ధర్మతతుడు
గోపాంగనా పాల గోపాల కృష్ణుండు
ముక్కు మూసుకు యెంతొ ముదము గూర్ప
తే. సమయ పాలన విధులౌచు సంయమీంద్రు్లు
వాసుదేవుని గొల్వనై వచ్చిరంత
వెడలె మహాగ్ని నాతని వీక్ష్ణ మెగయ
కమ్ము కొనుచును సర్వత్ర కావరింప
తే. తలప లేనైరి యిది యేమొ తపసు లెల్ల
లోక మల్లాడె విభ్రాంతి లోలు రగుట
చేష్ఠ లుడిగిన వారైరి సిద్ధ సాధ్య
గరుడ గంధర్వ లాదిగా గగనవాస్లు

వ. అంత నా వాసుదేవుండు విభ్రాంతుడై చేష్టలుడిగిన ఆ తాపస వరుల నెల్లనచేతనులు గావించ మును లెల్లరు చేతులు మొగిడ్చి, కరుణామయా వాసుదేవాయేమి యీ వైపరీత్యము యెరుంగ జేప్పుమా! అని అడుగుటయును అందరు విన వాసుదేవుండప్పుడు వారలతోయిట్లను.

రుక్మిణితో తాను వచ్చుటం దెల్పి–

క. దనుజు డొక్కడు ముల్లోక దహను డగుట
వాని జంపనా తనువునం వహ్ని బుట్టె
నదె తనూజుడై మన్మథు డవతరించె
సర్వ లోకాలు మన్మథ సంభ్రమింప

వ. అని పల్కి వారల శాంత చిత్తులంజేసి మీరెల్లరును సర్వ విదితులు. ఏదేని అపురూప సంఘటనముం దెల్పగలరని మహాత్మా! నీకంటెను మేము దెలిసిన వారమే? సర్వజగత్ కర్తవు. భర్తవు నీవే. నీవే దెల్ప నగుదన. నేను మానవ జన్మమాత్రుండ నగుట మీరు దెల్ప వినుటయకదే అనుటయు నప్పుడు వారంత నొక్క మాటగా–

క. లోక సంచారణా లోక్న లోక విదుడ
నార్ద మునీంద్రు డొక్కరే నయము గూర్ప
మాకు మీకును సమ దృష్టి మహిత యుక్తి
శక్తి మంతుడు సర్వజ్ఞ సద్భవుండు

వ. అనగ నాతడు అందరు దన్ను వీక్షింప వసుదేవ సుతునకు నమస్కరించి.

ఉమా మహేశ్వర సంవాదము

క. తాను తీర్థాటనమ్ముల తిరుగు నాడు
వేన వేలగు నద నదీ వితితి గిరుల
ఈశ జగదీశ సర్వేశ్వరీశ్వరుండు
ఎందు జూచిన తానౌచు సందడింప

వ. సుర సిద్ధ సాధ్య విద్యాధర గరుడ గంధర్వ కిన్నెర కింపురుష లొక ప్రక్కన,భూత ప్రేత పిశాచ శాకినీ ఢాకినీ శుండాల మండిత భూత గణము లింకొక ప్రక్కన గూడి బృంగి నందీ బృందారక గణ నృత్య గీత నాట్య వాద్య విశేషమ్ములు మారుమ్రోవ, ఆనంద తాండవ కేళీ వినోదమానసుండై కూడి కూర్చుండి యుండునెడ–

తే. శక్తి యుక్తులు తనవైన సక్త చిత్త
శంభు రారాణి జగదంబ శాంబ్వ గౌరి
శర్వు వామాంగి తా వచ్చి సఖులతోడ
హస్తముల్ రెంట తా మూసె అభవు కనుల

తే. అంధకారమ్ము నెలకొల్ప నభవు కనుల

చిమ్మ చీకట్లు జగమెల్ల చెలగె దిశల
ఆర్త నాదాత్ములై రెల్ల నభవు దలచి
ఫాల నేత్రము దీపింప ఫాలలోచ్న
తే. అగ్ని దోపించె కాంతితో అభవు నొసట
శరణు శరణంచు ప్రార్థింప సర్వ జనులు
కరుణ జూపుదు శర్వుండు వరదు డౌచు
గంగ గురియించె జగమెల్ల నింగి కెగయ

వ. ఇది యంతయూ జూచు నా శర్వాణి పతి పాదముల కెరగి ఫాలలోచను వగుటకు కారణం బేమని యడుగుటయును.

తే. ఏను సర్వేశ్వరుండనా యెల్ల జగతి
ఏది నేనొందు తానునుం అదియ పొందు
కనులు మూ స్తివి చీకట్లు క్రమ్మ నాకు
జగము నిండెను చీకట్లు నింగి నిండె

వ. అనవిని అంబిక తాను అడుగ వలసినవి చాల కలవన, నా కపర్ది అట్లనే అడుగుమన–

తే. నీలకంఠపు వైనమ్ము నెరుగ జెపుమ?
నంది వాహన మెభ్భంగి నయము గూర్తు
నాల్గు మోముల దనరంగన వుటయేమి?
పాణిన పినాకి నీ కెట్లు పట్టువడియె?

వ. అని అడుగుటయు న మ్మహాదేవికి న మ్మహాదేవుండు వినుమని–

వ. అమృతోద్పాదనము నాడు పుట్టిన గరళముం ద్రావి కంఠమున భద్ర పరచ గరళ కంఠుండ ననగ నైతి. నంది వాహనముగా నొంది అధిరోహించిన కారణముగా నంది వాహనుండను నామమొప్పె. దిశలు నాల్గును నాదైన తిరిప గతుల చతుర్ముఖుండనా చెప్పబడుదు. బ్రహ్మ దత్త మీ పినాకి దుర్మదాంధులం ద్రుంచ గొనుట పినాక పాణినైతి నని పల్కుటయును–

వ. అమ్మహాదేవితో పాటు అటగల సర్వలోకులతో పాటు నేనును తెల్సుకో గల్గితినని నారదుడు పల్కుటయును, మరియు అప్పరమేశ్వరునితో పరమేశ్వరి సర్వేశ్వరా! నీ నివాసము శ్మశానములు గా నుండుటకు గతం బేమని పల్క నడుగుటయును.

పరమశివుడు పార్వతికి తన శ్మశాన నివాస కారణము దెల్పుట

క. ఉర్వీ జన సంరక్షణ
దుర్విధి నీ యుర్వి గావ దురితము వాయన్
సర్వ సముడ సర్వేశ్వర
గర్వం బిసుమంత లేని కరుణా మయుడా!

క. అని పలుకుచు వారిజ భవ
నను వేడిన మాట గావ నయవిధి లలనా!
అనుదీ శ్మశాన భూ మని
మనమున చింతించిన నాడ మామక యనుచున్

వ. జగతి జీవు లేయే గతి యెక్క డెక్కడ జనియించినను యిక్కడకు రాక తప్పదు .కావున యిచ టనే యుండి సర్వభూత హితుండ నగుచునుందు.

క. అన నటనున్నా మౌనులు
తను భావము వీడి జనులు ధర్మోద్ధరణా
జనుయాత్మలు దివ్యావని
తనమన బేధమ్ము వీడి తరలుట వినమే

వ. నీవు సర్వభూత హితుండవు. సర్వేశ్వరుండవు. నీ మహిమమ్ములు దెలియ మము బోంట్ల కగునా యని స్థుతియించుటదియును అనునిది .

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజుపౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ ప్రణీతంబైన

–: శ్రీమదాంధ్ర మహాభారత అనుశాసనిక పర్వచతుర్థాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

అనుశాసనిక పర్వము పంచమాశ్వాసము

శ్రీ విద్యా ప్రాభవ జని
తా విభవోజ్వల వినూత్న తాత్విక కరుణా
భావన మహిమోద్దీపన
జీవన సాద్గుణ్య ధామ జేజే విభవా

వర్ణాశ్రమాచారములు

వ. దేవా! వైశంపాయనుడు జనమేజయున కనినట్లా! గంగానందను డా కుంతీ తనయాగ్రజుతో నిట్లను.

క. పతియా పార్వతి మాటల
కతిశాంతా కలితు డౌచు అతివా వినుమా
మతి మంతుడు పద్మభవుడు
ధృతి దలచుచు సృష్టి జేయ దుర్వా ర్దాదిన్

వ. ద్విజులా క్షత్రియు లాదిగ
సుజనా వైశ్య వర శూద్ర శుభగుల జాత్కున్
సృజియించె తనదు ముఖమా
ద్భుజ బాహు యుగోరు వీర్య భూమిక గతులన్

వ. మరియును వారొారి జాత క్రియా పరతత్త్వవిభాగ భావములకు తగినట్లు ద్విజులకు యజ్ఞ యాగాది క్రతువిధి విధాన అధ్యయన దాన ధర్మాది సత్య శౌచశాంతి దాంతిగుణ సమన్వయు లుగాను, క్షత్రియులకు ప్రజాధిపత్య ధర్మపాలనా దండనాది నీతి నియమ పరాక్రమ వీర్యవంత జ్ఞులుగను, వైశ్యులకు సమాజోపయోగములగు వ్యాపార వృత్తుల యందును, శూద్ర జాతులకు వ్యవసాయాది నిజ జీవన గతుల యందును సర్వజనీ నాదరణీయముగా వ్యావృతింపగనునియ మించె. మరియును–

తపస్స్వరూపము నెరింగించుట

క. తాపస మునివర సాధన
సోపానము లెక్కి యెక్కి సద్భవ గతులన్

తా పొంద్నగు బ్రహ్మపదము
కాపీర్ణత లేని మదులు కర్మాంతమునన్

వ. వాన ప్రస్థాశ్రమ వాసధర్మార్థములునై యింద్రియ నిగ్రహ పరతన్, భవబంధ విముక్త కామ భాసుర యశతన్.

క. భోగార్ధ మమర సంగతి
రాగోద్భవ ముక్తి కాంత రమణీయతయున్
భాగస్థిత అమర భూ వా
రాంగన యుజ్వలత నెంచు రాజస వృత్తుల్

వ. అనిన విని భవాని వ్రత విశేషములు దెల్పుడన–

క. ఉపవాస మిుర్వి పడకయు
జపతప మితమైన తిండి సత్యము మరియున్
అపురూప మౌన పరతయు
నిపుణత నెవ డాచరించు నియతా వ్రతుడై

వ. సలిల పూదేనియ ఫల విశేష సత్కృప భిక్షాచార పరుండగుట బ్రహ్మ చర్యము నందున్, వైఖానసులు తృణ ధాన్యముల చితుక దంచి కొనియును, కొందరు ఆకు లలముల భక్షించుట యును వ్రత దీక్షల నెరపుచుండ్రు. మరికొందరు అంగుష్ఠమాత్ర దేహులు మృగాజిన వసనులు, నిర్ద్వంద్వ భావనులగు వాలఖిల్యు లనం బరగు ప్రసిద్ధ మునులు దినకర తేజో రశ్మల నాహార ముగా గొని వర్తిల్లుదురు జగతి. తత్ మహనీయ తపో మహిమ ప్రభావమ్ముల గాదెయిజ్జగమ్ము లిట్లువర్తిల్ల గల్గుటయును, తపమ్మునకు మించిన ధర్మమొండు లేదనియును వక్కాణించి పల్కుట యును మరియు గృహస్థ ధర్మమునకు సాటిరాగల ధర్మము మరియొకటి యుండ బోదనియు–

తే. అతిథి అభ్యాగ సన్యాసి కన్న మిడుచు
సమత గూర్పగు సద్ధర్మ చార విధుల
ఆశ్రమము లందు గృహస్తు అలరు గాదె
సృష్ఠి కామన భావమ్ము పుష్ఠి దనర

క. పతి ధర్మము సతి కనుచును
మృతి నొందిన మాత పితర మాసిక విధులన్
ప్రతి వత్సర శ్రాద్ధ క్రియ
మతిమంతత దీర్పవలయు మానక సుజనా

వ. మరియు సర్వ సమతా భావనుడై యెట్టి పరిస్థితులయందును అందరం దనుపుచు తృప్తుండై

యుండు నతడు అశ్వమేద ఫలంబు నొంది ముక్తి నొందు.

శివుడు పార్వతికి రాజత్వ మహిమమును దెల్పుట

సీ. రాజత్వ మనునది రాజిల్లు విష్ణ్వంశ
ధర్మార్థ పాలనా తత్త్వమరయ
సప్తాంగ సంపన్న సారధ్య మంత్రాంగ
మూర్వి పాలన జేయు ఉత్సు కెగయ
అధికంపు దమముల ఆర్జించు శక్తుల
శత్రు జాడ్యత లేని సత్త్వబుద్ధి
నిగ్రహానుగ్రహా నిర్ణీత రక్షణ
యింద్రియ జయములా యిద్ధ చరిత
తే. మోక్ష కాముకు డౌచును మోద మలర
భక్తి పూజల వర్తించు పరమ ప్రీతి
శాంతి దాంతులు శోభిల్లు సాదు వాడ్ని
రక్తి సక్తుడు శ్రీరామ రక్ష కావ

వ. అని పల్కుటయును ఆ జగన్మాత భూతేశా! హింస కాకుండ యుండుటనునది తలంచి చెప్పుమా అనుటయును, ఆ పరమేశ్వరుండు ఆమెతో–

తే. హింస రాకుండు టనునది యెరుగ నగునె?
చీమ దోమల నల్లులం చెరుపు టెరుగు
కీట కమ్ములు చావవే కోట్ల కోట్లు
వంట మంటల కొర్చిచ్చు వహ్ని గూరి

వ. విధి వశమ్మున కాలము చెల్లుట వలనను జీవకోటి చచ్చుచుండు. ఐనను నిరహంకారుడై ఆ జీవుల యందుండు పురుషునకు కల్మష మంటదు. యజనముల వధ మకలమ్మషమని వేద వచనము గాదే!

వర్ణ కర్మ పరి పాకములు దెల్పుట

వ. వర్ణక్రమాది గతకర్మ పరిపాకమున యెవరెవరు యెంతజేసిన అంతింతియమేలు పొంది దేవ లోకమున సుఖింతురు జనముల్. అంతమాత్రమున అధికుండైగర్వింపక లేమిని దురపిల్లక ధర్మ బద్ధ జీవన గతుల నెరపుటది సమంజసము. సుఖదుఃఖములు తాను చేసి కొనిన కర్మ పరిపాక మున సంభవించు. ధనముఆర్జించవలె గాని దురాశకు లోనుకాకూడదు. ధనమును వ్యర్ధముగా

పాతిపెట్టి యుంచుటయు పాపహేతువు. ధనము ధనమును గూర్చును. దానికి పురుషత్వము తోడు కావలయును. వినుమింకను యెన్ని కల్గినను అనుభవించనగు యోగ్యతలేనివారు కృపా రహితులు. ఆశ్రమమున ధనికులగువారు తాము తొలిజన్మల పాత్రార్థుల బిలిచి తగు విధముగా సత్కరించిన వారలు. తొలిజన్మల మాంసాహారములు వర్జించిన వార లీ జన్మమున సౌందర్యవంతులుగా పుట్టుగలరు. చాడీలు చెప్పినవారు కురూపు లగుదురు. కామ క్రోధాది గుణులు భార్యా బిడ్డలతోకష్టము లనుభవింతురు. పర స్త్రీ భోగైక పరత జూచువారలు యీ జన్మమున కంటి బాధల నొందుదురు. శిష్ట జనులను నొప్పించుట, దుష్ట సంతానము నొందు. పరజాతి జంతు జాతులగవియ నెంచువాడును పరుల ఆహారమును అపహరించువాడను నీచజన్ముడగును. సాదు జనముల పరిభవించు వాడు యీ జన్మమున కుంటువాడగు. కాయ కంతులతో బాధపడువారు తొలి బుట్టువున పరుల హింసించినవాడు, కాళ్లు కడగకకుండా మురికిగా దేవాలయముల కేగు వాడు పాద రోగముల నుభవించు, జ్వరములు, గుల్మష పీడల, అతిసార విషజ్వర,రణములు ఉదరరోగముల, మూత్ర పురీష బాధల నొందువారు గత జన్మల నితరుల హింసించిన వారలు గుదురు. శిశు హత్యా పితృ కార్య వర్జనులు అనపత్యులగుదురు. ఆవుపై దూకు యెద్దును బట్టు వాడు నపుంసకుడుగును. కామ సుఖ విఘ్నకులును. భర్తృ వంచకులును విధవ లగుదురు. ఇతరుల నపహసించిన వారలు నీచ వృత్తులుగా పుట్టెదరు. బంధుజన సమేతముగా జచ్చినవారు తొలిజన్మమున నర మేధ మొనర్చి నట్టి దురాత్ములు.

క. ఇంకను అనేక తెరగుల
 సంకట పడు పాప కర్మ సంభవ ముడుపన్
 కింకరు బాముల పడుటది
 సంకట ముడుగంగ దనుక సంభవ పరతన్

క. అతి జాగ్రత్త బుద్ధి జనిత
 గత జన్మల అనుభవాన కార్యా కలితన్
 నుతు కెక్కుచు కాల వశత
 మతి మంతుడు గాగ నుంట మాన్యత కాదే

వ. దేవతా జనములు మునులు మానవుల వలె మరు జన్మముల కాక, ఆ జన్మలనే తపఃఫలము లనుభవింతు రనిన, భవాని వెండియు ధవునితో పాపమునకుప్రాయశ్చిత్తము లేదా అనుటయును, పశుపతి–

క. జనపతి దండన పరులయి
 జనములు యమ దండనంబు మరిగొన రనియున్

జనపతి దండన విధమది
కని విని భూ జనములు మరి ఘనతర బుద్ధిన్
క. మొనసియు పనిగొను కొఱకే
తన కర్మము తా కుడువను తప్పదు అనుచున్
విను పశ్చాత్తాపము మరి
అనువిద ఆత్మావలోక్న మనునవి రెండున్

వ. పాపోప శమనము గావించి ప్రాయశ్చిత్త ఫలము కంటెను యెక్కుడు ఫలముగూర్చు. కామ్యయిత జేయు పనుల ఫల మనుభవించుట తప్పదు. మంచిగానిచెడ్డకాని అకామ్యముల చెడ్డ ప్రాయశ్చిత్త విధి తొలంగ నగు. మరియు గ్రహచార యోగ్యము గానగు శుభా శుభ కార్యములు ఒనగూడుననియు, కర్మానుభవము తప్పదనియును, ఆత్మ నిత్యమని, దేహమనిత్య మనియును, తత్గతిన బోవుటయే మరణ మనియును పూర్వ కర్మ ఫల ప్రాప్తానుసారము మానవుల జీవిత కాలములు పూర్వా పరములుగా వృద్ధి క్షయ గతి గల్గుచుండు ననియును–

ఆయుర్వృద్ధి క్షయముల నెరింగించుట

తే. మనసు నిశ్చయబుద్ధితో మసలు విధుల
గురుల అభిమతాశీర్వాద కూర్పుకలన
సత్య ధర్మార్థ విధి విజ్ఞ సర్వసమత
జీవ్నకాల క్షయవృద్ధి చెలగు నిజము
తే. యోగి పొందు క్రియాయోగ యోగ్యమహిమ
ప్రాణ యామన క్రియ కృతా వాయు చలన
రేచ పూరక కుంభక రీతి నెగడ
ఆయు వృద్ధియు క్షయములు అగును దెలియ

వ. తపమున బ్రహ్మచర్యమున హితమితాశన క్షీరామృత పాననమున ఆయువు పెరుగు. అహిత కర్మల నాయువు క్షయము నొందు. ఆత్మకు స్త్రీ పురుష బేధములేదు. గుణవిభాగముల చెలువొందు జీవుడు సాత్విక రాజస తామస నను మూట సత్యము శాంతము శౌచము శమముదమముల సాత్వికములు. తేజము పౌరుషము యశము అహంకారము భోగ భాగ్యములు రాజసములు. అనృత హింసాచారము ధైర్యహానియు నిద్రయు దర్పము మదమత్తత నాస్తిక బుద్ధియు ఆత్మాభిమానము లేమి. తామస వృత్తులు గుణ త్రయ విభాగ యోగ్యముగా మరల జన్మింతురు. చచ్చి బ్రతుకుటయును కలదు. ఒక్కొకపరి సందియము లేదనుటయును.

శివుడు పార్వతికి స్వప్నాదుల తెర గెరింగించుట

తే. స్వప్న మనిన మనోభావ్న సంగతమ్ము
సుప్త చేతన దైవతా సూచకమ్ము
కలలు కల్లలు కావవి కమల నయన
భావి కాలాల కాలజ్ఞ ప్రజ్ఞ దెలియ

వ. పూర్వ కర్మ ఫలము దైవికము. ఇప్పటి చేత పౌరుషము. ఖనన మధనములజనము చిచ్చును చుట్టునట్లు, వర్ష వాయువు సంభవమైను దెలియ కావున వృద్ధిక్షయములకు దైవలీల మానవ ప్రయత్నములు అనుకూలించు టదియ యేవిధము గానైనను కర్మ ఫలా ప్రాప్తి వలయుననియు దైవ రహస్య మెరిగింతువినుమని అమ్మహేశ్వరితో సర్వేశ్వరుండు–

క. గజ జన్మల విషయమ్ములు
మతి మంతల దెలియ నగుత మర్త్యా వనిలో
పతితం బది లేకుండుట
సతమతమై అమర భూమి సందడి గొనుటన్

క. యమ లోకము అతి దీనత
కమనీయత కోలుపోవ కర్జము లేకన్
అమరేంద్రుడు సమవర్తియు
కమలోద్భవు రక్ష వేడ కరుణాలుండై

వ. మానవ లోకజ్ఞులకు పూర్వ జన్మజ్ఞానము లేకనుండునట్లు అనుగ్రహించుటయును, నరకము సమ్మర్ధనమై అమర లోకము పేద వడుటయు, నప్పుడుబ్రహ్మసరిసమయై యిరు దెసలకు మను జు లరుగునట్లు పరలోక విధము శాస్త్రార్థముల పొందు పరచుటయును దెల్పవిని పునర్జన్మ కల దు. లేదను వాదనము యెరుగదెల్పుదు వన నయ్యంబకు పరమశివుడు యిట్లను.

తే. కలదు లేదను వాదమ్ము కనులకనగ
యేరి తరమగు యిహ జన్మ డెవ్వడేని
అసభవించియు మును ముందు అవునొ కాదొ?
వేద వాఙ్మయ భాషలం విశద మవదె

వ. పాప పుణ్యముల తెరంగు దెల్పవేయనుటయును. మానవ జన్మలు తమతమ పురాకృత పుణ్యము వలనను మర్త్యమున చేసికొన్న పుణ్య ఫలములుగామరణించిన పిదప పుణ్యప్రదమగు పరలోక గతుల యందు సుఖింతురు. పాపగతులురౌరవాది నరక యాతన లనుభవించి పాప

పరిహారమైన వెనుక మరల మర్త్యమున పునః పునర్జన్మముల నొందుదు రనుటయును త్రివి ధ మానసిక వాచకాయక పాపముల నెరింగింపవే యనుటయును.

త్రివిధ మానసిక వాచ కాయక పాపముల తెరం గెరింగించుట

క. బుద్ధి దలంచిన పల్కిన
ఉద్ధతి బాధా కరత్వ మొనరం జేయన్
సిద్ధించును పాప మనుచు
సిద్ధాంతము జేసె మనువు చెప్పెను అజుకున్

వ. పర ధనాపేక్షయు ధర్మ ద్వేష భావనము మానసికదోషములు. మాటలతో కష్టపెట్టుట చాడీ లు పల్కుట యిత్యాదులు వాచక దోషములు. వధయు మాంసభక్షణము అశుభ్ర అనారోగ్య పదార్ధములు దినుట అన్యదారా నుభవము సురాపానము మొదలగునవి కాయక పాపములు. చెడ్డకనుట వినుట నోట పల్కుట దిట్టుట గృహదహనము మున్నగునవి మరియు వినుమని–

క. ఔపమి కాచార విధుల
పాపం బెడబాయ నగును పరమది గూరున్
పాపోపశమన సూక్ష్మ త
రోపాయము విధి విధాన రూపిత మౌటన్

తే. కష్టమైనది కాదు వ్యయం బేమియు న్లేదు
శ్రద్ధయున్నను జాలు పాపమెల్ల యున్బాపు
సుగతి గూర్పను గల్గు సత్యహింసల తెన్ను
నేర రజ్ఞాన బుద్ధి చింత జేయరా చరింప

వ. బాహ్యాభ్యంతర శుద్ధి శుచిత్వము సత్యాత్మనము ధర్మార్ధ దార్మికతలు పాటించినచాలు. చేయ గల్గిన మంచి జేయుట చెడు తలప కుండుట అంత మాత్రము చాలును. తీర్ధ సేవలు దాన ధర్మములు చేయగల్గిన చేయుట మంచిది. లేకున్న సత్సంగముల కేగుట బుధజన పురాణ పఠన ము నొందుట దేవతార్చనము నియమితాహార నిద్రలు భగవన్నామ స్మరణము ఒంటిగ నున్న స మయముల యోగక్రియాపరుండగుట నిస్సందేహముగా పాపములుతొలగి భక్తి ముక్తి మార్గము లలవడి పరతత్త్వమును దర్శించిసుఖించగలడు. పితృ కర్మ పరిపాకమున నరకప్రాప్తి దొలంగు.

దాన ఫల విశేషములు దెల్పుట

తే. అన్న పానాలె ప్రాణమ్ము అవని జనికి
అన్ని దానాల కంటెను అన్న మిడుట

దొడ్డ దానమ్ము అని బల్కె తొల్లి బ్రహ్మ
అన్ని కార్యాల విధి యాయె అన్న మిడుట

వ. గో, హిరణ్య, భూ, ధానములు చేయుట వలన అమరత్త్వ సిద్ధికూరు. కన్యాదానము ప్రశస్థము. జాతి సంవృద్ధమగు. విద్యాదానము విభవము గూర్చు. వేద పురుషుడు మెచ్చుకొను. యింకను అనేకానేక దానములు కలవు. వానికెల్లను ఆయాయా విధి విధానకమగు ఫల ప్రాప్తి కలదు. వేయేల. సత్పాత్ర దానమున దాతయు గ్రహీతయు వన్నెకెక్కనగు. అపాత్ర దానము వలనను, మనస్ఫూర్తిలేని మొక్కుబడి దానము నిడుట వలనను యే ఫలమును యుండదు. వినుము యజ్ఞములు, వైదికము లౌకికము అను రెండు విధములు. పరమేశ్వర ప్రీతికై దేవతారాధనా విధి ఋత్విక్ యాగములు, వైదికములు. దేశకాలమాన పరిస్థితుల కనువుగా మానవ కోటి సముద్ధరణైక ఫల ప్రాప్తికిగాను మహోత్సవములు చేయుటయు అన్నదానముతో పాటు అన్ని దాన ధర్మ విధులు విధి విహితముగా నొనర్చునవి లౌకిక యాగములు. ఇందు దేవతా పూజనముతో పాటు సమస్త పాపపరిహారము గావింపబడును.

తే. దానధర్మంబు లెన్నేని దయను గొనిన
యజ్ఞ యాగాల సరిగావు విజ్ఞతెరుగ
ఒక్క యజనంబు సల్పినా నిక్కమారయ
సర్వ పాపాలు నశియించు శాస్త్ర మిదియ

వ. దాన ధర్మము లొనర్చుట జేసి యాయా యా విధి ఫల ప్రాప్తియుండును. శుద్ధాంతః కరణుండై చేసిన దానఫలము శ్రేష్ఠము. దీనజనోద్ధరణమును, అనాధ ప్రేతదహన సంస్కరణమును కోటి రెట్ల యజ్ఞ ఫలమునిచ్చునని పల్క శివునితో శివి ధర్మ విషయ విశేషము లెరింగింపు మనుటయును.

పరమశివుడు పార్వతికి ధర్మ విషయము లెరింగించుట

క. ధర్మము నానా విధములు
నిర్మలమగు నీతి వినుత నిశ్చయ బుద్ధిన్
కర్మాచరణము ఫలమిడు
ధర్మార్థము చేయుటదియ ధార్మిక బుద్ధుల్

వ. జీవధర్మము, జాతి ధర్మము. రాజ ధర్మము. కాల ధర్మము. ఆపద్ధర్మము.మొదలుగా అనేకములు. కాల,మాన పరిస్థితుల ననుసరించి ధర్మ నిర్ణయము జరుగుచుండును. మరియు అందుల పరమార్ధమును మార్పులు చెందుచుండు.

ఒకప్పుడు మంచి అనునది మరియొకప్పుడు వేరొక పరిస్థితులలో చెడ్డగా అగుపడనగు లేక మా రనగుటయు. గౌరి పుణ్యలోక భోగమ్ము లెట్లుండునన.

తే. కూర్మి ఫల పుష్ప దీప్తులం కురియు వృక్ష
తతులు కాల ధర్మమ్ముగా తరుగ నటుల
ప్రాప్తమౌ విధి విధముగా బడయ నగుచు
జీవ కోటులు జీవింప చిరము గాగ

వ. అటులనే అనిమిషలోకమ్మున స్త్రీ పురుష బేధము లేకుండ అన్యోన్య ఆనందమయ జీవనులు గా మమేకముగా జరయు రుజయు నెరుగక వినోదించుచుందురన, మరణించిన వారలు పొం దు మార్గ నిర్దేశ్య మెట్లెరుంగ నగునని యించుకయడుగ.

తే. చచ్చిన పాడి వెంబడిన చయ్యన నేగెడి వారి మాటలం
మెచ్చును చెప్పుకోనయిన మాన్యుడ వీడని తేట తెల్లమౌ
నిచ్చలు పోవుచుం బలుక నీచుడు కాకని యెంచనొగదే
యిచ్చుట కాదు యెంచుటది యేర్ప దెల్వను ధర్మమూర్తిచేన్

క. సుఖదుఃఖమ్ములు కాల గతిన యెల్లరకను కల్గుచుండు. వాని ననుభవించుచునేధర్మార్థ సత్య సంధుండై యుండుట మోక్ష కారక మగును. సంసార సుఖవిముఖుడు కాక యెవ్వడును ముక్తి మార్గమునబడడు. ముక్తిమార్గమున బడినవాడు సన్మార్గుడగును. వైరాగ్యము ప్రశాంతికిమార్గము.

శివుడు పార్వతికి సాంఖ్యము నెరిగించుట

వ. నిత్యానిత్య, సత్యాసత్య ధర్మాధర్మ, జ్ఞాన విజ్ఞానములు బొందుట సాంఖ్యమునాబడు. తపస్సు, మనోబుద్ధి అహంకారముల, వికృతము గాకుండ జేయుసాధనము. ప్రకృతి పురమ పురుషుని చతుర్వింశత్తత్వ గుణానుసారము రూపొందు. అవ్యక్తము సాత్విక తత్వమున సౌఖ్యత యేర్పడు. రాజసమున మోహప్రకాశము లేర్పడు. తామసమున అహంకారము, ద్వేషము, యీర్ష్యలు, జ నించు. బుద్ధి మహత్తత్వగుణము. అహంకారము నశించనిదే మోక్షము దారి అలవడదు. మన స్సన్నింటికిని మూలము. దేహమున నుండెడు దేహి/ధ్యేయము నెరుగుట యే సాంఖ్యము. ఇది వినుమని. వెండియు –

శివుడు యోగ ప్రకార మెరింగించుట

వ. మనస్సేంద్రియ నిగ్రహముతోపాటు ఆత్మావలోకనుడై ప్రాణ అపాన వాయుగతుల సమాన స్థితిగా నియంత్రిచ నగుటయే యోగ ప్రక్రియ. ఈ స్థితి ప్రజ్ఞా యోగమునను సంధించిన జీవా త్మయే పరమాత్మ యనగ నొప్పు.యోగసిద్ధిన అష్టసిద్ధులును వశవర్తనమగు.అలసట ఆకలి దప్పి

నిద్ర అనునవి ఉండవు. బాహ్యేంద్రియ జ్ఞానమునం దనాశక్తుండగు.

ఆత్మ సాయుజ్యము నెరింగించుట

క. విను. మీశ్వర సర్వేశ్వర
ఘనలింగా చంద్రశేఖ గౌరీనాధా!
మనసిజ రూపా శంకర
అను నామము లెన్ని గలవొ అఖిలము నేనే

క. సాంబ శివా పరమేశ్వర
శంభోశంకర భవాని శార్వరి వరదా
అంబాపతి అమరవినుత
శాంబరి కమనీయ నేత్ర సర్వేశ శివా

వ. నేనీ భూత కోటి కెల్ల ఆరాధనీయుండ. కావుననే నన్ను భూత నాధు దందురు.నా భక్తు లే విధముగా నన్ను సేవించినను వారల రక్షణ నాదే. మనసా వాచా కర్మణా వారేవిధముగా నైన ను నన్ను సేవించినను తరించగలరు.

క. స్తోత్ర మభిషేక మర్చన
పత్రం పుష్పం ఫలాది పాలన్ నీటన్
మంత్ర జపాది శివాక్షరి
తంత్రంబుల పూజ లిడిన ధన్యత గొందున్

వ. ఇది శివసాయుజ్య ప్రకారంబని పల్కి వెండియు.

క. లింగార్చన సాయుజ్యము
పొంగారెడు మనసు తోడ పూనిక గొల్వన్
కొంగున గట్టుకు వారల
సంగతి నేగొందు ముక్తి సాధన పరతున్

వ. శివార్పణమనుచు యే మనుజుడేని ఓంనమః శివాయః శంభోశంకర సాంబసదాశివ అంబా ధవ రక్షయంచు అభిషేకించినచో నయినను ఫలపుష్పములతో పూజలిడినను దీపధూప నైవేద్య ము లిడినను యే అల్పమైనను దానిని కొండంతగా భావించి వారల ననుగ్రహింతునని పల్కుట యును, మరియు నిట్లను. ఓశర్వాణీ! నీవు అర్ధనారీశ్వరివి. పతివ్రతా శిరోమణివి. నానుండి అ డిగి మరీ యెన్నెన్నియో యెరింగిన దానవు. పతిభక్తి పారీణవు.

క. కాంతా ధర్మపు దెరగులు
కాంతా నీ నోటి నుండి కామిత మొప్పన్
యెంతయు యెరుగంగ వలదె
కాంతల కిది గౌరవంబు కాదే తెలుపన్

వ. అనవిని యెంతో సిగ్గున వనితామణి ధవునితోడ పార్వతి నగుచున్ వినుడని మృదు మధుం గతిం మనసున తా యెరిగినట్లు మనసోల్లాస్తన్ తనతోటి అంగనా నదీ గంగామాతలతో సమా లోచనము గావించి వచ్చి యిట్లను.

క. పతినంటి యుండు టదియ
మతి మంతియ మగువ గుణము మన్మథ వశతన్
పతి మాటల కెదురాడక
సతి ధర్మము నడుపు టదియ సమ్మత మనియున్

క. లింగా! నీ లింగము నా
లింగన గావించుకొన్న లింగాయతులున్
అంగాంగ రుచుల దేలుచు
పొంగారెడు రక్తిముక్తి పొందెందు రనియెన్

క. పతియే దైవమ్ము సతికి
అతి ఆత్మన మాననీయ అతివకు యెపుడున్
పతి పూజయె సర్వస్వము
పతి కంటెను వేరు లేదు వనితా ధృతికిన్

వ. అతిధి సమాదరణ యందు పతికి చేదోడు వాదోడుగా నుండుట పతివ్రతా ధర్మము. సర్వ కార్య కామ్యముల యందును తను మన శక్తి యుక్తులకు తగినట్లుగాచతుర్విధ పురుషార్ధ గతుల పతి ననుసరించి యుండుట సతికి పరమ ధర్మము.పతి కహితముగా సతి యే కార్యమును చేయనవదు. అట్లు చేయుట ధర్మ విరుద్ధము.

క. పతి పళ్ళెపు టెంగిలి దిను
అతివయ పుణ్యాత్మురాలు ఆత్మీయతయున్
పతి దినక మున్ను దినెడు
అతివయ పాపాత్మురాలు అతివా జనికిన్

క. సవతీ వనితా జనముల
కవమానము నొందనీక ఆదం౯బుద్ధిన్

ధవువకు మర్యాద లెగయ
సవతులలో మెప్పుపొందు సతియే సతియౌ

క. ఇచ్చకపు మాట దలపక
దుచ్చరితపు దోవ జనక దోసం బగుటన్
నచ్చిన సుగుణాదరతం
సచ్చరిత మగువ యగుట సమ్మతి నాకున్

వ. అని అనునయ స్త్రీ ధర్మంబు లివియని తనకు దెలిసినంత వరకు పలికి, నాధా!పతుల యెడ అతివల అధర్మ వర్తనము లేమైన యుండు నెడ యెరుంగ దెల్పవేయని అడుగుటయును. నీవే దెల్పుమన సతి తన పతితో యిట్లను.

పార్వతి శివునితో పతివ్రతల కనర్హములగు విషయములు దెల్పుట

క. కుల కాంతకు మగనాలియ
జలజాక్షి మాననీయ జవ్వని మగువా
లలనా సుదతీ యింతి అ
బలా పడంతీ లలామ వామాంగి యనన్

వ. రాక్షసి పిశాచి గయ్యాళి కలహకంఠి సార్థక అశ్లీల దుర్భాషిణి మొదలగు యెన్నో –

క. సార్థక నామాలు విన స
మర్థ గుణ విశేష మహిమ అన్వయ పరతన్
నిర్ధారించియు నుడివిరి
అర్థాంగీ చండికాది అప్రియ పదముల్

వ. అట్లుకాక పతితో సహగమనము నెరపిన సతికి సద్గతి సంప్రాప్తమని వేద విదితము అని పల్కుటయును, వినిన వారెల్ల మునులును సంప్రీతిని పార్వతి మాటలు మనంబుల దలంచి అభినందనులై ప్రస్తుతింప, పరమశివుడుపడతీ! మనయీ సంభాషణ జగతీ జనములకు సర్వశు భములు నొసగుం అని పల్కుటయును, విన్నవించి భీష్ముడు ధర్మజునకు.

పరమ పద పాప్తి సంజనితమ్మగు విశేషమ్ములు దెల్పుట

వ. ఓం నమో భగవతే వాసుదేవాయ. ఓం నమో పురుషోత్తమాయ. ఓం సర్వలోకగురవే అను విష్ణునామ జపము చేయుట వలన సర్వ పాపహరమగు ననియునుసంస్తుతి సర్వాభీష్ట దాయక మనియును వ్యాస ప్రణీత విష్ణు సహస్ర నామపఠన పారాయణము వలన సర్వజనములును పాపములు బాసి మోక్ష ప్రాప్తులగుదురని నుడువుటయును, బ్రాహ్మణ పూజా నమస్కారములు

మహోత్కృష్టములని పల్కుట.

క. మంచిది సద్విజులను పూ
జించిన శుభ సిద్ధి వొడము చింతిలజేయన్
వంచనుడై నశియించును
యెంచక సద్విజుల మహిమ యింతయు నెవడున్

వ. యీ విషయ సంబంధమైన యితిహాసమ్ము వినుమని –

పవన కార్తవీర్యార్జునుల సంవాదము నెరిగించుట

వ. అలనా సహస్ర బాహుండైన కార్తవరాయణ కార్తవీర్యార్జునుడు సహస్రోపేత భుజబలగర్వ సంపన్నుండై యెదురులేక సప్తద్వీపావసుంధర నేలుచు తనకెవ్వరును సాటి గారని మదిం దల పోసి యుండు నవసరమున గగనాంతర్గతము నుండి–

క. ఎరుగక పల్కెద వయ్యో
గురుతరులా భూసురాగ్ర కూరిమి కాదే
ధర నేలిరి రారాజులు
సురపతి సమమౌచు యెంతొ శుభగులు అగుచున్

వ. అని వినబడుటయును అంతకార్తవీర్యుండు–

క. ప్రభువుల వలనం దయతో
విభవమ్ముగ దాన మొందు విభవోద్భవులా
ప్రభువుల కెక్కుడు అగుటయ
అభిజాత్యుడ రమ్ము ఎదర కభిమత మగుచో

క. అని పల్కుట తోడన, అభూతవాణి భయమంది ఎదుటకు రావెరగందుచు పాయుటయును, ఆ మాటలు విన్న పవనుడు తన్నెరింగించుకొని యిట్లనియె.

క. అహహా బహు బాహుబలా
మహనీయుడ వౌదు నీవు మహిమాన్వితవో
అహమత పలుకం దగునే
మహనీయులు భూసురాగ్ర మహిమము గలవో

వ. ఇంద్రుండు అహల్యకు గా గౌతమముని వలనను, అగస్త్యునిచే అంబోధియు, భృగు శాప మున అగ్నియు నిస్తేజము నొందనైరికదా? ఎరుగవే అనుటయు .కార్తవీర్యుండు పలుక కుండుట యును.

పవనుడు కార్తవీర్యార్జునునకు అత్రి ప్రభృతులవ ుహిమ మెరింగించుట

వ. దేవ దానవుల యుద్ధమున రాహు అస్త్రమున చంద్రాదిత్యులు వేటుపడి కాంతిసన్నగిలుట యును, యింద్రాది దేవతలు,అత్రి మహాముని కడకుబోయి ప్రణమిల్లిరక్షవేడుటయును, అంత నతండొక్క మంత్ర ప్రభావమ్మున చంద్రాదిత్యులు అమిత తేజోవంతులుగా నొనర్చుటయేకాక దే వబలము పెంపెక్కున ట్లనుగ్రహించుటయును, చ్యవనుడు ఆశ్వినులకు సోమపానార్హత గల్గించు టయును, మరియు దత్తాత్రేయుని భక్తి శుశ్రూషల గాదె సమస్థ సురాసుర భూతజాలము మర ల సమృద్ధమగుటయు, అవనీ సురోత్తముల దయాదాక్షిణ్యములగాదె అని దెల్పుటయునువిని మారాడనేరని కార్తవీర్యార్జునుండు–

క. నీ కతమున ననహంకృతి
చేకూరెను వినుము మదిని చేకురు శుభముల్
ఈకువలయ విప్రోత్తము
నాకాశ్రయమగును గాత నమ్ముము అనిలా!

వ. అనుచు సంతసిల్ల బల్కుటయును దెల్పి గంగా శంతనుల నందనుండు ధర్మరాజా! వింటివి కదా. నీవును నీ సోదరులును విప్రోత్తముల భక్తి నారాధించి మేలొందుదనుటయును, విప్ర ప్రభావం బింకను దెల్పుమని ధర్మరాజు అడుగుటయు.

భీష్ముడు ధర్మంబుజ సోదరులతో కృష్ణ ప్రభావము నుగ్గడించుట

వ. భీష్ముడు ధర్మరాజుతో యిట్లను.

క. తను మనములు అలసట వడె
అననేటికి దక్షిణాయ్న మాఖరు గావన్
తనువది వీడెద దెలియుమ
మనుటది ఆ కృష్ణు యెదను మమతలు దొలగిన్

క. ఎరుగుదు రందరు కృష్ణుని
యెరుగాదు నా కృష్ణునేను యేర్పడమదిలో
తిరమగు తావది జన్మము
మరి మరి భువి లేక నుంట మనుజాత్మలకున్

క. లీలా మానుష విగ్రహ
కాలాన్గుణ మాటలాడు కామిత మొప్పన్

సాలోక్యుడు సర్వమయుడు
ఆలోచన చేయు కొద్ది అవగతు డౌచున్

క. సృష్టి స్థితి లయ కారణ
పుష్టింగల యట్టి శక్తి పూరషు డౌటన్
నిష్ఠా నిష్ఠత జగముల
సృష్టించుచు నాటలాడు సర్వాత్మకుడున్

క. వేదము తానే అఖిలము
వేదమయం బగుట వేద వేద్యుడు తానే
వేదాంతము గూడ యతడె
ఆద్యంతము లేనివాడు అభవుడు తానే

వ. ఆ పరమాత్మ స్వరూప శ్రీకృష్ణుడు మీబావవిప్ర ప్రభావమును నాకంటె గొప్పగా నీకు దెల్పగ లండు, సర్వము అతడే నీకును నాకుం అని పల్కుటయు.

కృష్ణుడు ధర్మరాజునకు బ్రాహ్మణ ప్రభావ మెరిగించుట

క. అంజలి ఘటించి బావకు
రంజనులౌ పాండు తనయ రాజస మనకన్
సంజయ యతులై అందరు
కంజదళాక్షుని పదయుగ కమలా లంటిన్

వ. భూదేవుల ప్రభావ మహాత్మ్యములు దెలుప వేడుటయును, వారల కప్పుడు–

క. ముని ప్రద్యుమ్నుం డడిగిన
వినుమని తాదెల్పినట్లు విప్రుల మహిమన్
కనువారు శ్రీయు కీర్తియు
గొను ఆయుర్వృద్ధి ధన గురుతర సిద్ధుల్

క. మరియుం విప్రుల కోపము
సురవరు తుదముట్టజేయు శోభల గూర్చున్
విరివాగులు బాలి నటుల
సరిమంత్రపు శక్తియుతులు సద్భవ వరదుల్

దూర్వాసుడు కృష్ణుని మనశ్శుద్ధి పరీక్షించి యనుగ్రహించుట

క. అతి ఆశ్చర్యము విననగు
యతి యా దూర్వాస మౌని ఆత్మన భక్తిన్
మతిమంతుడు మంత్ర విభుడు
అతి కోపియు శాప కరుణ అనురాగములన్

క. కుడుచుం కుడువడు వరుసన
కడు వేడుక నెలల కొద్ది ఘనతర శక్తిన్
అడుగిడి నడచును అగ్నుల
పిడుగుల బట్టుం కరముల వెరపది లేకన్

వ. సర్వస్వతంత్రుడు. తానేమి చేయునో తనకే తెలియదు. ద్వారకాపురిం ఒకప్పుడుమన్మందిర మునకు వచ్చిన, సభక్తికముగ నాదరణ పొందినవాడయ్యు యెంతవేడినను ప్రసాదమ్ము గొనడు. అటునిటు దిరుగాడు. ఎటకో బోవుచు వచ్చునునుండెను. అతని కెవ్వరును యెట్టి యాటంకము ను జెప్ప సాహసించిన దిలేదు నా యాజ్ఞగా యాదవానీకం బెల్లరు మారు పలుక కుండుటయు ను, ఉన్నట్లుండి యొకనాడు ఆమౌని నాకడకు వచ్చి కృష్ణా!

ఆ. వలయు పాయసమది వడ్డింప వేయన్న
మధు రసంబుల తోడ మరగ బెట్టి
బళ్లెరమ్ముల తోడ పరమాన్నముం దెచ్చి
ఆరగింపవె యన్న అంత నతడు

ఆ. కొంత కొంతగ దిని కోర్కె దీరగ సుంత
ఒంటి్కి బూసుకు కొంత ఉన్నదంత
నాకు రుక్మిణి కిచ్చి నవ్వుచు దినుడంచు
అలదె ముఖముల నిండ అమిత భక్తి

ఆ. రధమునందున గూర్చుండి రధములాగు
డనుచు ములు కోల గ్రుచ్చియు యతివ నన్ను
అన్న వానికి యెదురాడ్క యాపె గూడి
రధము లాగిన మీద టారమణి నన్ను

తే. ఆదరంబున జూచుచు అభవ కృష్ణా
కోపమన్నది లేకుంట్వి గ్రుచ్చి పొడువ

శాంతచిత్తులు యిర్వురు శర్వుసాక్షి
నన్ను మన్నించు మాధవా! నయవిదుండ

తే. అనుచు ఒడలెల్ల యొత్తియు అభినుతించి
నిన్ను భజియించు వారలు నిజముగాను
సర్వ శుభములు బడయనౌ శాంతు లౌచు
అవ్యయానంద గోవింద హరిముకుంద

వ. అని నిర్దేశించి వరంబిచ్చెడ గైకొందువన. పరమాత్ము డాతనితో నిట్లను.

క. ఒడలెల్ల యొత్తి పదముల
అడుగున ముట్టవది నీకు ఆపద సుమ్మా
వడిపొందెదు తప్పదనుచు
కడుచోద్యము నీదు మహిమ గర్వోన్నతిమై

వ. అదియును సాయుజ్య ప్రాప్త సంభవము గూర్చుటన శుభముగా నెంచనవదు. అనుటయు అమ్మని అంతర్హితుం డగుటయు, రుక్మిణీ కృష్ణులు మందిరమున కేగుడు యింట వస్తుచయము నిండి రెండింతలు తమ ఒంటి అలసతలన్నియుబాసి ఉత్తేజము పొడజూపుటయును భూసుర మునివరు ప్రభావముగా దలంచి సంతుష్టాంత రంగులునైయుంటిమని దెల్పుటయును.

కృష్ణుడు ధర్మరాజునకు శివుని మహిమలు దెల్పుట

క. శివకేశవు లొక్కటి యన
శివ నామము కొలిచినంత చింతలు వాయున్
అవినాభావులు యిర్వురు
భవ నాశన కారు లగుట పాప వినాశుల్

వ. శివుడు సర్వలోక శరణ్యుడు. సర్వేశ్వరుండు త్రిపురాసురసంహారి. త్రినేత్రధారి. త్రిశూలపాణి, పశుపతి, గంగాధరుడు, గౌరీధవుడు, నాగాభరణుడు, ధూర్జటి రుద్రుడు, మహాదేవుడు అను అనేక నామములతో పూజింపబడువాడు. పరమశివుడు లింగరూపుడు. సర్వలోకారాధ్యుడు. కరుణామయుడు.

క. శత రుద్రీయము సల్పిన
అతులిత ఐశ్వర్యమిచ్చు ఆపద లొలుపున్
సతిపతి దేవాశంకర
పతితుల మము కావుమయ్య పార్వతినాధా!

వ. లయ కారకుండైన పరమశివుడు పశుపతి యనుపేర ప్రాణులపాపముల లయింప జేయు చుండు. వరదాయి, తన్నుగొల్చిన వారికి లేదనక వరములిచ్చు. రుద్రాకారుడై తన ఫాలనేత్రము ను దెలిచినచో లోక క్షయముకాక తప్పదు. కావున పరమశివుడు యెల్లప్పుడు కనులు మూసుకొ ని తపోనిష్ఠ నుండియే పదునాలుగు భువనముల కాపాడు కొనుచుండు. కైలాసగిరి యను హి మనగమున ఆనగతనయతో ఆనంద తాండవ కేళీలోలుడై వీక్షించుచుండు. ఆ పరమశివుని శక్తి సంపన్న మహిమాతిశయములు వర్ణింప ఆ నలువ కైనను అగునా అని పల్కుటయును–

భీష్ముడు ధర్మరాజునకు ధర్మ సూక్ష్మములు దెల్పుట

వ. ధర్మము అతిసూక్ష్మము. లోలోన వెల్గుచుండు. నివురుగప్పిన నిప్పువోలె .మరియు తృణా వృతమై లోతైన నూతి నీరు వోలె మూసిన పిడికిలి చందము అతి గుహ్యము. తేటతెల్లము. మ నమున చింతింపవలయు. కనులకు కానరాదు. ధర్మ దృష్టికి గోచరించు. నిజము నిలకడగా తే లుచుండు ననెదరు పెద్దలు. ధర్మము న్యాయము ఒకటిగా చెప్పనైనను, న్యాయము – ధర్మము వేరు వేరు. ధర్మముదయతో కూడుకొన్న పరమార్థము. న్యాయము అట్లుకాదు. న్యాయము సర్వ సమానము. న్యాయస్థానముల ధర్మదేవతల కనులకు గంతలు కట్టియుండు.చెవుల విన్నదేకాని నేత్రముల జూచినది కాదు. మేలుగూర్చు కార్యమే ధర్మము. సర్వజనానీకపు శ్రేయస్సు ధర్మము నందుండు. ధర్మము వివేకవంత నీతిమంతుల వలన వినదగ్గది. ధర్మనిర్ణయము చేయు టంత సులభము కాదు. దండన ధర్మంబనియే వేదము చెప్పెను. దండధరుడు ధర్మజ్ఞుడు. స్వార్థము ధర్మమునకు న్యాయమునకు ముప్పుగూర్చు. మనువు చెప్పినది ధర్మము. నిస్వార్థపరులయోచన ధర్మముగా నెరుగ నగును. తప్పని దెలిసి చేయుట ధర్మము కాదు. తెలియక జేసిన పని తప్పొట యు తప్పుకాదు. అవివేకి అజ్ఞాని పసిబాలురు మతిలేనివారు చేయు కార్యముల మంచి చెడ్డ లెంచుట ధర్మము కాదు. పరోపకారము పరమ ధర్మము. ప్రాణరక్షణ ఆపద్ధర్మము. మాన రక్షణ మానవాతీత ధర్మము.ధర్మము కాలమాన పరిస్థితులపై ఆధారపడి యుండును. మార్పు కాల ధర్మము.ధర్మము మన ఆచారవ్యవహారములలో తేటతెల్లము అగుచునుండు.సదాచారమేధర్మము. ధర్మ రక్షణము తనను తాను రక్షించుకొనుటయే. ఎగ్గగునది ధర్మము కాదు. కానేరదు. మంచిని కోరుటే ధర్మము. మాతా పితరుల గో పూజనము మానవ ధర్మము. తిండి తిని కండ పెంచుట పశుప్రాయము. ధర్మము మూడు విధములు. సామాన్య ధర్మము. విశేష ధర్మము. సూక్ష్మ ధర్మము అనునవి వేద విదుల వలన యెరుగ దగ్గ విషయములివి అని పల్కుటయును.

భీష్ముడు సాధు సజ్జన నిరూపణమును దెల్పుట

వ. సాధు సజ్జనులెల్ల యెడల దైవమునే ఆరాధించుచు –

క. తమవలె జూతురు యితరుల
అమలిన మానస సదయులు అహమది లేకన్
సమయోచిత శుభవర్తన
కమనీయులు శాంతచిత్త ఘనతర బుద్ధుల్

క. అశ్లీలములకు బోవరు
సుశ్లోకులు సత్యధర్మ శోధిత బుద్ధుల్
విశ్లేషణ పూర్వజ్ఞులు
ఆశ్లేషించుచును నుండ్రు ఆదర బుద్ధిన్

వ. భూతదయ కలిగి అడిగిన వారికి లేదనక అంతో యింతో ఆదరము చూసి పంపుదురు. ఇంద్రియ నిగ్రహణము.సంతృప్తి యీవి మున్నగు మంచిగుణ స్వభావులుగా నుందురు . యెగ్గ దలపరు. స్త్రీల యెడ గౌరవము.పిల్లల యెడ ప్రేమ కల్గియుందురని పల్కి , వెండియు.

శుభాశుభమ్ములు పూర్వ కర్మ పరిపాకములని దెల్పుట

క. వండిన కాదే దినుటది
దండిగ దున్నగను పండు తరుణీ ధరణుల్
ఎండిన భూమది పండునె
మందించక పాకమగునె మంత్రాల్చదువన్

క. మనసదికాదే మూలము
మన చేతకు తగిన ఫలము మామక దినగన్
అననేటికి మన నాటిన
వనములు ఫలియించు తినగ పండో కాయో

వ. మంచి విత్తనములు నాటిన మంచిగా ఫలితము గల్గును. చింత పిక్క నాటిన దాని ఫలము యెంత పులుపో తెలియనిది కాదు. అటులనే మనము తొలి జేసిన పాపపుణ్య ఫలములు అటులనే అనుభవించక తప్పదు. చెఱుకు నాటిన బెల్లము తిందుము. మిరపనాటిన కారము పండు. ప్రకృతి మనకు అన్నింటిని ప్రసాదించినది. మన మనస్సుకొలది మనము యేది కావలయునో అదియే అందు కొందుము.

తే. పెట్టి పుట్టున వాడని అట్టె వినమె
దాన ధర్మాలు చేసిన ధనము గల్గు

అన్న దానమ్ము గావింప ఆయ్వు వృద్ధి
యజ్ఞ యాగాది కార్యాల యశము కీర్తి
తే. భక్తి గొల్చిన వారికి ముక్తిగూరు
దీప ధూపమ్ము లిడువార్కి తెగులు బాయు
తపము యోగాల దేహన తొలగు భీతి
మంచిచేయంగ యశమది మించి వెలుగు
వ. అనిపల్కి ధర్మనందనా! నీవును మంచి చేయుము అని పల్కి.

భీష్ముడు ధర్మరాజును ఊరడించి కలిపురంబునకు పంపుట

క. ఐన దంతయు ఐనది అగునదేదొ
ముందు చూపున నెగడుమా మోదమలర
ఉన్నవారల నాదర తుద్ధరింపు
పెద్దలందున భక్తిమై పేరు పొందు
క. నిన్నాశ్రయించి కొని సుఖజీవనులుగా నీ ప్రజలు యుండునట్లు రాజ ప్రభు భక్తి పరాయణులుగా యుండునట్లు. ఐకమత్య సంప్రీతిగా మెలగునట్లు.
సీ. ధర్మము దప్పక ధరణి బాలింపుమా
పాండవాగ్రజ ధర్మ పాండుపుత్ర
భరతవర్షమ్ము ప్రభవెల్గు లీనంగ
ప్రజల పాలించిన ప్రభుడ వనగ
భరతాది నృపముఖ్య పారమార్థత వెల్గ
విశ్వ విఖ్యాతియై విభవ మేర్చి
జనరంజకమ్ముగా జనుల లాలింపవే
నీదు వంశపు కీర్తి నింగి కెగయ
తే. ధరణి సురకోటి దీపింప తపసి జనులు
బంధు జనములు సంప్రీతి బరగునట్లు
తల్లి దమ్ముల తోడన ధర్మరాజ
సర్వ సౌభాగ్య దీప్తన సార్వభౌమ
వ. నావలన సమస్త ధర్మశాస్త్ర విషయములు గ్రహించినవాడవు. శాంతిపొందిన మానసుండవు. నీతి ధర్మ తత్పరుండవు. నియతుండవై యుండుమని పల్క , వినయ వినిమిత మనస్కుండగుచు

తాతకు ప్రణామము లొనర్చి అనుమతిగొని, పురాణ మునులకు పాదాభి వందనము లాచరించి పాండురారాజ ప్రథమ నందనుండు ధర్మరాజు.

తే. వేదమంత్రాలు వల్లింప విప్రవరులు
కృష్ణ బావయు తమ్ములున్ పుష్టి గొల్వ
సకల కరి పుర జనముతో సాగివచ్చె
మంగళారతి పళ్లాలు మగువ బట్ట

వ. పుర ప్రవేశముగావించి మందిరమునుజొచ్చి అమందానందసందోహ దోదూహ్యా మానసుం డగుచు ముందుగా–

తే. తల్లి పాదాల చెంతను తలను వంచి
కౌరవేశ్వరు గాంధారి ఘనత నెంచి
ద్రుపద రాసుత ద్రౌపదిం దరికి దీసి
కౌరవాఖ్యుల కుల స్త్రీల గారవించి

తే. తమ్ములును దాను బావతో ద్రుపద సుతయు
రాజ్య పట్టాభిషేకనా రమణి వోలె
రాగ రమ్యత చెలువొంది రమ్యశోభ
మోద మానంద పరతెంతొ మోసులెత్త

వ. ముచ్చట దేలియాడ, నయ్యజాత శత్రుండు వారల నందర యేతదుచిత ప్రకారసమాదరణ ప్రకారమ్ముల నియోగించి బావ శ్రీకృష్ణ పరమాత్మ కడ సెలవొంది అభ్యంతర మందిరమున కరిగి, సకల జనామోదపరుండయి సామ్రాజ్య విభవుండునై యుండు నెడ, దినకరుడు ఉత్తరా యణ గతుండగుటయును.

ధర్మ రాజాదులు కృష్ణ సహితులునై భీష్ముని యొద్ద కరుగుట

వ. తాత పల్కిన విధముగా తరలి వేగ అంపశయ్యాగతుండైన అధిపు కడకుపాండు పుత్రులు గుంతియుం భవ్య గుణులు కౌరవేంద్రుడు గాంధారి కృపుడు ధౌమ్యు విదుర యుయుత్సు సంజ య విజయ కృష్ణ చూడనేగిరి గాంగేయుచూచు కొరకు. భీష్ముని వీరశయన స్థానమున కనతి దూరమ్మున రథములుడిగ్గిపాదచారులై పారాశర్య నారద దేవలులాది సంయమివరులతో దైవిక గోష్ఠి నున్నవారికందరికిని అభివందనము లాచరించి వారలచే అభినందితుండగుచు ధర్మరాజు–

తే. తాత భీష్ముని పాదాలు పట్టి తలను
తన్ను తా నెరిగించ్కు ధర్మరాజు

వందనములివే గొనుమయ్య వసువుతేజ
సర్వ సన్నద్ధునై వస్తి సమయమెరిగి
తే. అగ్ని మొదలగు అన్నియు అర్ఘ్యపక్కి
వచ్చిరందరు నీకైన భరతులంత
దేవదేవుడు శ్రీకృష్ణ భవ్యగుణులు
విప్రవర్యులు నృపవీర వీర శయన
వ. బంధు జనములు పురజనుల్ పరమప్రీతి చూడుమందర కడసారి చూపులివియ.
తే. అనగ మ్రొక్కెడి వారల నాదరంబ
దైవ యోగమ్ము నాదైన తెన్ను గనగ
తేరి జూచెను భీష్ముండు తీర్థ జనుల
మ్రొక్కె కృష్ణుడు కడసారి మోదమలర
తే. అనుమతించుము పరమాత్మ అనుచువేడి
మాఘ శుద్ధమ్ము యేకాశి మంచిరోజు
తనువు జాలింతు ధృతరాష్ట్ర తరలు మనుచు
ఆత్మ సంయోగనుండౌచు అమితప్రీతి

భీష్ముండు తనువు చాలించుట

వ. ప్రాణాయామ పరాయణుండయి పంచభూతాత్మకంబైన తనువునుండి అంచెలంచెలుగా పంచ ప్రాణములను ఒక్కొక్కటిగా ఊర్ధ్వముఖముగా అనంత వాయువులలో పరమాత్ము సన్నిధికి చేరు టయును.

తే. దివ్య పురుషుడు దివి కేగ దిశలు వెలిగె
పుష్ప వృష్ఠియు గురిసెను పుడమి పైన
దుందుభిద్వాన తూర్యమ్ము దోహళించె
ఆడి పాడిరి అప్సరా అంగనాద్లు
వ. భీష్ముని పార్థివ దేహము ప్రాణ రహితమై శిలామయం బగుటయును, ధృతరాష్ట్ర ధర్మరాజా దులు యయుత్స విదుర కృప సంజయాదులు .

భీష్ముని దేహమునకు అగ్ని సంస్కారములు చేయుట

క. పుష్పమాలంకృతంబైన పుణ్య తనువు
చందనా దారు పరిమళాచార విధుల

పాండు పుత్రులు సర్వురుం పాడిపట్ట
అగ్ని సంస్కార విధులన్ని అట్టె జరిగె

వ. ధౌమ్యులు వేదోక్త ప్రకార శ్రౌతాగ్ని క్రియా కలాపమ్ము నెరప పితృ మేధమ్మయె గంగామాత పుత్ర శోకాక్రాంత కలితయై కృష్ణ ద్వైపాయనుల కనుంగొని దుఃఖించుటయును మరియు–

తే. నాదు కడుపున బుట్టనై నలువ వేడి
అష్ట వసువుల తేజుండు అమలకీర్తి
భీష్ముడై వెల్గె ముల్లోక భీషణుండు
నన్ను శోకార్తనుం జేసినాడు తనయ

వ. అని అనేక విధముల దుఃఖించుటయును, పరశరాత్మజుండు అనునయ మేర్పడ ఆమెతో–

తే. అమ్మ గంగమ్మ విలపింప నవదు నీకు
దివ్య సామ్రాజ్య విభవుండు భవ్య పుట్టు
త్యాగ శీలుడు జనకుడై తను సుఖమ్ము
ఆడి తప్పని వాడమ్మ ఆర్య కులుడు

వ. మృత్యువును తనదైన యిష్టపరత వశవర్తనము గావించు కోనైన శిష్ట జనుడు. తానవతరించి న పనిదీర తనదైన దివ్య తలమునకేగినాడు. ఇష్ట కామ్యార్థ సిద్ధుండు. నియత పుట్టు. అతనికి నై విలపించుట నీవంటి శుద్ధాత్మకు తగనిపని. అమరులచే కొనియాడబడిన మహనీయ పుట్టు వు. అమర కులుడు ఈ గ్రహగతులున్నంతవరకు అతడు చిరస్మరణీయుం డగుట నిర్వివాదాంశ ము. యశోవిశాలి.అనునది భీష్మ నిర్యాణముతో గూడి పరిసమాప్తమైన దగునట్టి నిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజుపౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ ప్రణీతంబైన –: శ్రీమదాంధ్ర మహాభారత అనుశాసనిక పర్వ పంచమాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

అశ్వమేధ పర్వము ప్రథమాశ్వాసము

శ్రీ కంఠ చాపఖండన
రాకేందు విశాల నేత్ర రమణీ లోలా
ఏకాంతవాస గోకుల
సాకల్యత నీవ కావ సర్వేశ కృపా!

శోకమగ్నుండగు ధర్మరాజును వ్యాస కృష్ణులు ప్రబోధించుట

వ. దేవా! వైశంపాయను జనమేజయున కిట్లను. అయ్యమర నదీ నందనున కుదక కర్మం బాచరించి ధర్మరాజు ధృతరాష్ట్ర పురస్సరంబుగా భాగీరదీ నది నుత్తరించి తత్తీర దేశమ్మున–

సీ. మన మశాంతత పొక్క మక్కువ ప్రేముడి
మనసేంద్రియమ్ముల మమత వీడ్క
పాప వివేచన పరమ ధర్మము లన్ని
ఎన్ని విన్నను గాని యదను చాల
తాత భీష్ముని యందు తనదైన గురు భక్తి
మనసు నందలి చింత మాన్ప లేక
అలసి సొలసి చాల ఆవేదనా పర
నిస్తేజనుం డౌచు నిలువ లేక
తే. దండి మగటిమి దర్మంపు గుండె గదల
పెద్ద బలసంప్ద కొరవడ్డ పేద పగిది
నింగి కెగరెడు విహగమ్ము నేలనంటు
తీరు నా ధర్మ తనయుండు దిమ్మదిరుగ

వ. నేలంబడి వాపోవుటం గని కృష్ణుండును భీమాది తమ్ములును ధైర్యము గదుర–

తే. అన్ని దెల్సియు నీవిట్లు ఆది నుండి
తగదు తగదంచు బోధింప ధర్మరాజు
యేమి జేతును నేనెట్లు యిద్ధరిత్రి
నేల నగు వాడ శ్రీకృష్ణ నీవ చెపుమ

వ. అని విలపింప జనార్ధనుండపుడు అతనిం లేవనెత్తి కూర్చుండ నియమించి సముచిత

వచనంబుల ప్రబోధింప నప్పుడు ధృతరాష్ట్ర విభుండపుడు నా తనయ–

తే. కృష్ణ విదుర తమ్ముల కాన్క చెడియె
క్షాత్ర ధర్మమ్ము పాటించు క్షతియుండ
శోక సమయము కాదిది శోభ దనర
ధరణి బాలించు అనుజుతో ధర్మరాజ

తే. మమ్ము జూడవె నీప్రజ మగల వీడి
దీన దైన్యత నందిన వారల మగువ
శోకతప్తులు శాంతింప శుభము గూర్చ
జగతి పాలించు ధర్మజా! జయతు వగుట

వ. అనిన విని యూరకున్న వానింగని శారి అక్కౌరవ పతితో బంధువులు శోకమ్ము పొందిన మృతకోటికిం పరితాపమ్ము వాటిల్లు నట్ల కాక భవదీయజ్ఞాతులు సమరంబున నిహతులై వీర స్వర్గ యూర్ధ్వ లోక వర్తులైరి. వారికై శోకింపబనియేమి. శోకించినవారలు తిరిగివత్తురా? అని వెండియు.

తే. వినవలయు వారి నెల్లర వినుతి కెక్క
జనక సమ్మతి పల్కగ జాగృతంబ
అనుజ వర్గమ్ము గూడియు అవని నేలు
వ్యాస ముని ముఖ్య మౌనీంద్ర భావ్య గరిమ

తే. అతులితైశ్వర్య సంపన్న తంది మనుము
ఇష్ట కామ్యార్థ సిద్ధువై ఇలను యేలు
ధర్మ రాజన్న పేరది ధరణి వినగ
తల్లి కుంతియు నృప పాండు తలప జనము

వ. భరత కులావతంశులైన నీదు పూర్వ రాజన్యులకు వోలె అధ్వరాధ్వరుండవై గౌరవము లినుమడింప దేవతా పితృ నివహమ్ములం భక్తి యుల్లసిల్ల నెలకొల్పి యుత్సవ అర్చనములు వెలయింపుమయ్య. ప్రజా రక్షకుడవై ప్రజల బాలింపవయ్య అని ప్రబోధింప సాత్యవతేయు మొగంబు గైకొని పాదమ్ములంబడి ప్రణమిల్లి భవదీయ దయాపరత నాపై నెప్పుడునుండెడు. నన్నునేక పర్యాయములు రక్షించిన వారలిప్పుడును వనంబులకరుగ అనుగ్రః రక్షణముచేయు దని ప్రార్థింప కరంబులబట్టి లేవనెత్తియు నాతని వదనంబాలోకించి యిప్పుడేమిటి కింత వగవ నగుదువన నాదు పితామహ తమ్ములం జంపుకున్న నాకు వగపు గాక యింక శాంతి

యెక్కడిది. ఆమ్మహా పాపమెట్లు బాపుకొనం గలవాడ. నాకేది దిక్కన నాకు తగిన ధర్మదండన విధింపుమన నాతనికి పరాశరాత్మజుం డిట్లను.

తే. కర్త భోక్తయు నీతిజ్ఞ కాదె భవుడు
శాంతి గూరెడు వాక్యాల శాంతనవుడు
తాత దెల్పిన ధర్మంబు తలపు మదిని
ధృఢ మతివి కావయ్యరో ధర్మ తనయ

తే. అశ్వ మేధమ్ము యొనరించు అధిక ప్రీతి
దాన ధర్మాలు గావించు దాన తొలగు
పాప మెల్లను ధర్మరాజ పరమ గతులు
బడయ నౌదురు భవదీయ భ్రాతృ జనము

తే. అనగ వినియును ధర్మజుం డధిక ప్రీతి
అంత ధనమెట్లు యొనగూడ నగునె యిపుడు
దాన ధర్మముల్జేయ ధనము వలయు
దుర్లభము గాదె సమకూర్ప దొరతనాన

వ. దుర్యోధనాదుల యాశునం జరిగిన యా భారతమహా రణరంగమునకు గాను కుబేర ధనాగారం బననగు కురుకుల రాజన్యసామ్రాజ్య విత్తంబులన్నియు క్రయంబునై సర్వంబును ధనాగారమ్ము లన్నియుం పూజ్యమ్ములై నామ మాత్రముగా మిగిలి యుండె. సర్వంబును దెలిసిన మహా ద్రష్టలు మంత్రులరై యిక్కార్యమునకు యొండుపాయమ్ము లేమైన తెలియం దెల్పగలరన–

వ్యాసుండు మరు చరిత్రమును ధర్మజునికి దెల్పుట

వ. కృతయుగ కాలమ్మున దండనీతిజ్ఞ దురంధరుండయిన మనువునకు ప్రజ్ఞాని ఉదయించె. క్షితుం డతనికి ఇక్ష్వాకుండు అతనికి నూర్వురు సుతులుదయించి రందు వింశుడు అతనికి వివింశుం డాతనికి అర్ధనూరు కొడుకులుబుట్టిరి. వారలలో జేష్టుండును బల వీర్య శౌర్యదర్పుండు ఖనీ నేత్రుండనెడువాడు తమ్ములతో బడక అనేకులం జెరచిసామ్రాజ్యం బేలువాడు.

తే. మంత్రి సామంత విద్వేషి మత్సరుండు–
దేశ జనముల బాధించి తెచ్చు ధనము
స్త్రీల భోగాల దేల్యాడు లీల లెన్నొ
వంశ గౌరవ మెన్నని వదరుబోతు

వ. పౌర జనానీకము లెల్లరుం ఛీ కొట్ట మంత్రి సామంతు లెల్లరు మది దలిర్ప అతని తన

యుం రాజుజేయ గౌరవ పేర్మిన్–

తే. సత్య సంధత పాటించి సమత గూర్ప
దాన ధర్మాభిరతుడునై ధనము లన్ని
బీద సాదల బోషించి పెద్దగాను
విప్రవరు కిచ్చి దారిద్ర్య వికలు డగుట

తే. శాస్త్ర నృప వర్గ మెల్లరు సమయ మెరిగి
బలయుదోద్ధతి యేకమై బలిమి నొంచి
రాజ్య మెల్లను గైకొన రణము నందు
అడవి పాలాయె నాతండు అబలు డగుచు

వ. సత్య ధర్మము మది నెంచి అత్యంత తపోవృత్తి నాచరించి తాపసోత్తము లెల్లరు తనను జూచి అగ్ని కార్యమ్ము చేయింప అందు నుండి–

తే. బహుళ రధ గజ తురగాది భట చయమ్ము
కనక మణిమయ ధనరాశి కరుణ గూర
సర్వ సైన్యాభి శోభిత సమర మందు
శాస్త్ర నృపవర్గు లెల్లరం సమయ జేసి

వ. మరల తమ రాజ్య సర్వస్వమును స్వాధీన పరచుకొని కరంధమనుండనునామమ్మున యశ స్సంపన్నుం డగుటయును, అతని మనుమడే మరుత్తు అతుల యశుడు–

తే. అశ్వమేధమ్ము లొనరించె నమల కీర్తి
కలిమి యెంతన యిడె భూరి కనక రాశ్ల
భూమి సురులెల్ల దనియంగ పూత చరిత
మరుతు చరితమ్ము చరితార్ధ మగుట వినుము

వ. అతని ఆతని అభిజాత్యంబొ మరి యేమొ కాని అంత విత్తం బాతనికి దొరికిన చందము వినుమని కరంధముడను మనువంశ సంజాతు డీతని తాత పేర్చిన నిజప్రభావంబునను మహా నుభావుండగు అంగిరసుడు తన యాగంబుల కుపద్రష్టగా అనేక అశ్వమేధము లొనర్చి పూర్వ సామ్రాజ్య వైభోగములనుభవించి తన తలచిన యప్పుడా తనువు తోడన ఊర్ధ్వ లోకంబులకుం జనియె. ఈతని తనయు డవిక్షి న్నామధేయుడు జనకుని బోలి మహా విభవత ప్రజల బాలింప అతని సుతుడు మరుత్తుడాపతి–

క. ఆర్యుడు కృపా విశాలుడు
వీర్యోచిత ధీరసక్త వేదోద్ధరుడున్
కార్యాకార్య ధురీణుడు
తూర్యాసక్తుడు అతిశయ దొరలకు దొరయై

క. భూజన భారక విభవత
యాజనములు పెక్కు జేసి యభిమత సిద్ధిన్
యోజన చేయడు వాసవు
భూజనములు తన్ను గొల్వ పురుషార్థములన్

వ. అట్టి యెడ వానియెడ యీశునం వాసవుండు సురగురు బృహస్పతి కడకుం జని మరుత్తు నీకడకు రాగలడు. తన అధ్వరణార్థ ముపద్రష్టగా నిన్ను వరియించు. దేవతా గురువువై మనుజ మాత్రుండు ఒనరించు అధ్వర ద్రష్ట వగుట నీవంటి వాని కుచితంబుగాదు. నా యాప్తతకు విఘాతము రానీయకు మనుటయు దేవతాగురుండట్లేయని వాగ్దానము గావించుటయును

క. వాసవు డాడిన మాటగ
వాసవ కుల గురువు కడకు వచ్చి మరుత్తుం
డాసక్తత వచ్చితి యిటకు
నా చేయుడు వాజపేయ నాయకు వగుమా!

వ. అని ప్రార్థించుటయును వాసవగురుండు కాదనుటయుం లజ్జితుండై మరుత్తు నారద వచనంబుగా బృహస్పతి జ్ఞాతి సంవర్తనుమడను వానిం ఉపద్రష్టగా దెచ్చుకొమ్మన, మరుత్తు కాశికా పట్టణమున కేగి అతనిం గాంచి ప్రార్థించుటయును–

సంవర్తుడు మరుత్యాగమున ఉపద్రష్టగా వచ్చుట కంగీకరించుట

క. ఒప్పియు సంవర్తు డనియె
ముప్పది కాకుండ జూడు ముజ్జగ పతియున్
ఒప్పక యుండెను నీ దెస
తప్పేమియు లేకనుండ ధన్యత గూర్తున్

వ. అనుటయు మరియు నిన్ను మహేంద్రుని కంటె గొప్పగా జేతు నదెట్లంటేని–

క. హిమవంతమ్మున కనకము
మమయన కోటానుకోట్ల మణుగులు కలదా

హిమవంతమ్మున నుండెడు
కమనీయుడు ఈశ్వరుండు కరుణా మయుడున్
తే. భక్తి గొలువంగ నీయడే శక్తి దనర
త్రవ్వి చేకొను నంతగు ధనము లెన్నొ
వాహకుల దెమ్ము మోయంగ వలయు వారి
భక్త చితుల గాచేటి భవుడు శివుడు

వ. ఇట్లు మహా ధనవంతుడై సువర్ణ మయంబుగా యజ్ఞవాటికలను భాండాది వస్తు చయమ్ము లుం గలిగి ఆ ఫాలలోచను కరుణా కటాక్షమున అతి మానుషంబగు విభవమ్ము దీపింప యాజ నంబున కుపక్రమించుటయును. అంతయు నెరింగిన మహేంద్రుండు బృహస్పతి కడకుం బోవ యాతం డొకింత ఖిన్న వదనుండై కనుపట్ట కారణంబేమి. యెవ్వరి వలన నీవిట్లుంటివి. వారల దండింతునన మరేమియును లేదు. మరుత్తుని యాగమునకు నా జ్ఞాతియైన సంవర్తుడు యజ్ఞో పద్రష్టగా ఉండుట వింటి నంతియే యనుటయు. ఆగ్రహించిన దేవపతి అగ్నిని బిల్చి–

పాకశాసనుడు అగ్ని దేవుని మరుత్తు కడకు బంపుట

క. తెల్పుము మరుత్కిటులని
అలదియె మద్గురుండు అవనీసురకున్
చలమెంచవె నాదు గురుని
తెలివొందుము కరుణ గల్గి దివ్యుడ వౌదో

వ. అనిన యా అనలునితో మరుత్తిట్లను

క. అనఘా వేడిన వాడను
మును ధీరత సురగురుండు మోదము లేకన్
తనుగా పొమ్మని పల్కెను
విన నవదే ఇంద్ర గురుల విన్నప మనుచున్

వ. ఈ విప్రోత్తము వేడుకొంటి. నాయజనము దీర్ప మంచు ఈప్సిత మొదువన్ అనుటయు నా అగ్నిదేవుడు యీబాపడా నీయజ్ఞవర్తనుడు. అనుటయునంత సంవర్తనుండు ఆగ్రహోదగ్రుండై తీక్ష్ణ ధృక్కుల చూచుచు దేవా! పావక–

క. నోటికి వచ్చిన యట్టుల
మాటాడుట పాడి గాదు మానుము లేదా

కాటిన మండింతు వినుము
మాటాడక పొమ్ము వినవె బాపల శక్తిన్

క. అనుటయు వినుటయు తోడన్
మనమున చింతించి యగ్ని మరలియు దివికిన్
తన మాటయు మునిమాటయు
వినిపించెను దేవ పతికి విశదము గాకన్

వ. మరియు మరుత్తు తనతో పలికిన విన్నప ప్రార్ధనను యిట్లని విన్నవించె.

క. సురలోకాధిప వినుమా
నరులరు భూలోక వాస్లు నాదగు జనముల్
సరి సములా దేవతలకు
విరి పూవుల పూజ చేత్రు వినతులు నీకున్

వ. అనుటయు మరియును తనయాజక బ్రహ్మసంవర్తునితో అనినమాటలు వినుమని మహాత్మా!

క. నాకై వేడుము ఇంద్రుని
సాకల్యము శుభము గూర్ప సమ్మతి గొనగాన్
యీ కార్యము తుద ముట్టగ
చేకూర్పను దివ్య శక్తి చేకొను విధమున్

వ. అని ప్రార్ధించుటయుం దెల్ప సంతసించి–

మరుత్తుని యజ్ఞమునకు ఇంద్రాదులు హవిర్భాగములం గొన వచ్చుట

క. ఇంద్రుడు రా దిక్పాలక
బృందారక లోకమెల్ల పరుగున రావన్
సందడి గొనె భూలోకము
యెందును మరి లేదనిట్టి యజ్ఞము అనగాన్

వ. యెల్లరును వేనోళ్ళ పొగడ మరుత్తారేంద్రుడు ఆ ఇంద్రుని దిక్పాలకా గణములను వినుతించి సంవర్తునిం జూచి నమస్కరించి యీతాపసి బృహస్పతిస్వరూపుడు కావున యాజకబ్రహ్మగా అంగీకరించితి ననిసంతసంబు గదుర పలుకుటయును అనిమిషనాధుండీ సంవర్తుడు మా సుర గురు ననుజుండును అంతటి వాడనన్ సందియము లేదనుటయును సంతసించిన అమ్మునివరుండా దివిజ పతికిట్లనియె.

ఆ. అఖిల లోక పాల అమరేంద్ర నీవిట్లు
అరుగు దేరి వచ్చుటదియ చాలు
సావధానువౌచు సహకరించుటదియ
నాదు మంత్ర శక్తి నయము గదుర

వ. మరుత్రాజు కీర్తి గౌరవములు జగద్విదితము లగుటయును మరుత్ప్రభుం డొనరించిన కనక మయ వస్తుదానముల దక్షిణ ద్రవ్యంబుల సమస్త భూ భూసురోత్తము లెల్లరు ధనసంచయము ల కోట్లకు పడగలెత్త సోమమింద్రాదులు స్వయముగా వచ్చి ద్రాగుటయును సంతుష్టులై మరు త్యాజక ప్రవరు డామంత్రణము జేయ దివిజు లింద్రాదులు తమ తమ నెలవుల కేగుటయును మహా విభవుండై మరుత్మహీమండల ధర్మపాలనా విధి గురుతరుం డగుటయును భూసురోత్త ములు తా –

తే. దాచ బెట్టిన కనకమ్ము ధరణి సురులు
క్షేమ నిక్షేప మొనరించి క్షితి తలాన
కాంచనైనట్టి వారిదీ కనక మంచు
పల్కి పోయిరి సుగతులై పరము పథము

వ. దానిం దెచ్చుకొని అశ్వమేధ మొనరింపనగు ననుటయును కమల నాభుండిట్లను.

శ్రీకృష్ణుడు ధర్మజునకు మనస్తాపోపశమనముగా పల్కుట

క. వగచుట తగదని జనులకు
వగపున జాడ్యంబు పెరుగు వాసవు కైనన్
వగ పగ్ని దహించు మనము
తగ నిర్మూలింప వలయు ధరణీపతులర్

వ. అదెట్లంటేని వినుము. అంతః శత్రువుల జయించిన గాని వగపు తుదముట్ట జాలదు. ధర్మ చింతనాపరుడైన రాజు మనమున కుశంకలు విడనాడి కార్య సాధకుడు కావలయు. సర్వజన సంక్షేమముతో జననాయకుడు తను మన క్షేమమును కాంక్షించనగు. వగపు చెందినచో మనః శరీరములు రెండును క్రమగతి సత్వ రజః తమోగుణమ్ముల చేతను వాత పిత్త శ్లేష్మముల వలన ను జాడ్యపడు. ఈ మూడును సమతుల్యంబైన సమతగూరు. లేకున్న చెడు. ఇయ్యది సూక్ష్మ కర్మానుగతి సమత యిహపర సుఖశాంతి కావున మనమున కుశంకలు రానీయక ప్రజాక్షేమము నకై అశ్వమేధ మొనర్ప లెమ్మనుటయును మరియు –

క. మమయను మృత్యువు సమమన
అమరత్వ బ్రహ్మ యములు అను యీ రెండున్
కమనీయము సృష్ఠి పరత
సమయజ్ఞుడు జీవుడగుట సమ్మత మొదవిన్

క. వనముల తపముల నున్నను
తన యజ్ఞము బ్రహ్మ కైన తాత్విక పరతన్
మనమున కోరిక వీడని
మనుజుడు సమవర్తి ముఖుడు మనుజాధీశా!

వ. కావున మనసున నందేవిధమైన కోరికయునులేక ధర్మార్థ ధర్మవర్తనుడవై యాగకర్తవు కమ్ము. యముని మెప్పింతువో ధర్మతనయ అని బోధించుటయు అట్లు పరాశర నారద మునిముఖ్యుల వచనముల ప్రబోధితుండై తమ్ముల వలనను ద్రౌపదీదేవి వలనను శాస్త్ర విదులైన వేదాధ్యయన బ్రాహ్మణ వచనముల వలనను శోకము డిగ్గవిడిచి ధర్మరాజు ధరణీరాజ్యపాలనాధ్వర కరణీయం బుల కీయ కొని తను మనస్సుచికినై గంగా తీరమున కొన్ని దినంబులుండి ముని సత్వముల బోధనా సందర్శన భాగ్యుండై వారి ఆశీర్వాదములు స్వీకరించి–

క. శోకము బాసితి మనమున
విన్కొంటిని అశ్వమేధ విషయామతి సు
శ్లోకులు చేయింపుడు మీ
యేకజ్ఞత దేవ హితము యీప్సిత మేర్చిన్

వ. అనుచును అట్లనేయని సమ్మత మదులై వ్యాస నారదాది మునులు యీ కార్యము సత్వర ము నీచే యీడేర నగునది యని మాట వినిచి తమతమ స్వస్థానముల కేగి వత్తుమని వీడ్కొని వెడలుటయును, ధర్మరాజు ధృతరాష్ట్ర సహితుడై భీష్మునకు విధి విధానముగా పరలోక క్రియ లాచరించి తమ్ములుం దానును కర్ణ ప్రభృతి కురువీర కుమారుల కెల్లరకును ఊర్ధ్వలోక సౌఖ్య క్రియాకలాపముగా సమస్త దానవిధుల నొనర్చి ధృతరాష్ట్ర గాంధారీ కుంతీసహితుండునై కౌరవ స్త్రీ జనంబుల నెల్లర సగౌరవముగా కరి నగరమునకు రా పుత్తెంచినవారల హస్తినాపుర జనం బులు అభినందించుచు నగర ద్వారంబున ఆహ్వానము పల్కువారగుటయు ధర్మరాజు కరిపుర సామ్రాజ్య పాలనా దురంధరుండయ్యెనని వినిపించి వెండియు, జనమేజయుండు వైశంపాయ నున కిట్లను.

ఇంద్ర ప్రస్థమున కృష్ణార్జునుల శుభ గోష్టులు

సీ. కరి నగరంబున గారవ మెంతనా
కురుపతి గూడియు కొల్వ జనులు
సుస్థిర పాలనా శుభ కీర్తి ధర్మజా
అభిమాన ధనులైన అవని జనులు
భయభీతి రోగార్తి పరతంత్రముల్లేక
సుఖ సంపదల తోడ శోభు లగుట
పాడి పంటలు వెల్గ పరమార్ధ చింతనం
భాసుర తేజులై భద్ర గతుల

తే. మంచి పెంచుకు పరమార్ధ మెంచి మదిని
యీతి బాధలు లేకుండ యెలమి తోడ
ఉండు టెంతయు ఆనంద మొందు గలదె
ధర్మ పాలన యిదెయనా ధరణి జనులు

తే. పిల్ల పాపల తోడ సంప్రీతు లగుచు
యెట్టి చింతయు లేకుండ యదల యందు
సర్వ సంతృప్తులై యెంతొ సదయ హృదులు
నంద నందన లీల ఆనంద మయులు

వ. ఇంద్ర ప్రస్థ పురంబున కృష్ణార్జును లిర్వురుం సరస సంభాషణా చతుర మతులు పూర్వ వైభవ గతమెల్ల పూసగ్రుచ్చు మనసు అర్ద్రతచెందనా మగువతెరగు. మయసభా వైభవస్ఫూర్తి మనసు దలచి. దుర్యోధను దురభిమాన దురిత మెంచి. భారత రణరంగ ధర్మమ్ము దలచి యెంతో ముచ్చటించ్చు మోదమలర.

తే. విజయ విజయమ్ము భారతా వీరమంచు
కృష్ణు డాడెను సంతృప్తి ఘనుడవంచు
అప్పుడాడెను అర్జునుం అభవు తోడ
నీవు తోడౌట విజయమ్ము నిజము పల్క

వ. అనుటయు నప్పుడు దేవకీనందనుం డిట్లను. యుద్ధ జయమొక్కరి వలన గాదు. వినుము. పరుల పాపమ్ము భీము సౌర్యమ్ము, కవల కరుణ గాండీవ ఘనశక్తి, ధర్మ చింతనపరుడు ఆ ధర్మ జు ధర్మమ్ము, మూలములని పల్కుచు–

తే. పోయి రావలె ద్వారకా పురము వెడలి
చాల తడవాయె మిత్రమా! సమద లీల
ఐన వారల నందర అన్న యువిద
గోప గోపికా గణముల కోర్కె మీర

వ. కరిపురమున కేగి అత్త కుంతియ ద్రౌపది అజాతశత్రు తోడ పోయి వత్తును రమ్మన్న పుణ్యు లనుమతించి మగుడి వత్తును అశ్వమేధ సమయమ్ము రమ్మన్న వార్త విన్నయంతన అనుడు అ మ్మహాత్మునితో అర్జునుండు. బావా!

తే. మనసు కలగి యుద్ధావనిం మరలనైన
తత్వ బోధనోద్ధారణా ధర్మ వినుత
సంశయాత్మన విననైతి సరిగ యపుడు
మరల వినిపింపు సద్ధర్మ మాననీయ

కృష్ణుడు అర్జునునకు తత్వ బోధ చేయుట

వ. అర్జునా వినుము. ధర్మ సంస్థాపనోద్ధరణమా నాటిమాట మరచినాడ. యిపుడు మరల బల్క మన బల్కుట నాతరమ యగునె. ఐన బల్కెద ధర్మార్థ విషయ సంగతులు సావధానుడ వగుము వినగ. ధర్మ సాధన మీ తనువు తద్ధర్మ పరిజ్ఞానము కల్గించునదికాన దానిశుద్ధత కాపాడనగును జనుడు యేమర కుండన్. తనువు తిండికి నిద్రకు యింద్రియ సుఖలోలతకునై చెడు, మనమున విమూఢత దోషత్రయ సత్వ రజః తమో జాడ్యములంబడు. మరియు ప్రాకృతికముగా తనువు వాత పిత్త శ్లేష్మ సంగతుల జాడ్య పడి పైత్య వికారములకు లోనై కాలమాన జీవగతి ప్రమాణ ముల క్రుంగదీయు. జీవుండడియాశకు లోనౌ. తిన్నది లోనికి బోవదు. శ్వాస గతుల కడ్డము గూరున్. జీవుండాయాస పడు. కర్మేంద్రియ వ్యాపారము లుడుగ నోపు. వాయువంగములు దోష ప్రయుక్తములగు. తెవులు వృద్ధి యగు. కొవ్వు పెరుగు. నాడీవ్యాపార ముడుగు. తనువు బిగిసి కొనుచు జీవుని వెలార్చు. జీవుడు తన గత కృత కర్మల ఫలము లనుభవించక తప్పదు పాపము పుణ్యంబైనన్. అని పల్కి గర్భావాప్తి ప్రకారం బెరుంగుమని యిట్లను.

తే. స్త్రీ పురుష శుక్ల శోణముల్ రెండు కలసి
వోపి స్త్రీ గర్భమున పిండ ముద్భవిల్లు
ఆ పురుష జీవ బీజము ఆత్మ తెలియు
అమ్మ గర్భాన పిండమ్ము ఆకృతొందు

తే. కాయ రూపమ్ము శిరసునుం కాలు సేతు
లవయవాదులు చేతన మగును నాల్గు
నెలల కాలమ్ము తడవున నెలత యందు
నెలలు తొమ్మిది గడవగా నేల బుట్టు

క. అనుభవ యోగ్యము జననము
అనుభవ మొందుచును జీవ్డు ఆత్మోన్నతికై
కనునంతకు పరమపధము
పని గొనుచును పుట్టు జచ్చు పరిపరి అవనిన్

క. కోరిక మూలము జన్మకు
కోరిక నశియించు దనుక కూడదు మోక్షమ్
నారాయణ సంకీర్తన
దారింజను ముక్తిగూరు తధ్యము వినుమా!

క. మరియును ధర్మాచరణము
పరమార్ధము గోరు తీరు పరహిత బుద్ధిన్
అరిదగు బ్రహ్మాచరణము
కరణీయము యోగ విద్య కామిత మొప్పన్

వ. మరియును బుధజన సంసేవనమ్ము దూరపు జూపుం గలవారల మాట వినవలయును ధర్మ సూక్ష్మ దారుల పధముల్.

తత్వ జ్ఞాన విశేష ప్రదర్శనము

వ. పంచ భూతాత్మకమైన సృష్టి క్షరము. దానియందలి బ్రహ్మతత్వ మక్షరము అని ఆర్య వచనము. మరియు వేదవిదము. జగ్జరామరణ జనన భూయిష్టమైన ప్రాకృతిక క్లేశ సంవిధ సుఖదుఃఖములకు విసివిన విజ్ఞానమయులు శాశ్వత సుస్థిర బ్రహ్మపధము కొరకు వెదకుదురు. కర్మ రాహిత్యులు కామ క్రోదాదు దుర్గుణముల జయించి విడచిన వారలు శమదమ శాంతి స్వభావులు. భక్త్యాత్ములు యేకాత్మ సంయమన సంయోగులు. ముక్తి నొందెద రనియున్.

క. భయ మెరుగడు ఆత్మ మయుడు
నయవిధి నా బ్రహ్మ గనుచు నాశము లేకన్
నయనానందన జీవన
రయ సంతుష్టాంత రంగ రతమతి యుతుడౌ

వ. ముక్తుండు జరామరణ చక్రమును వీడి తదనురక్తా సక్తులగు భక్తులకు ముక్తిపథము చేర జూపనగు శక్తుండగు బ్రహ్మము తానై తన మనమెరుగగ తత్వజ్ఞుడు ఆత్మమయుడు అంతర్లీ నుండగుచుం కుదురున కదలక పంచేద్రియ కర్మలుడిగి ఆనంద జ్యోతి మయుడు బాహ్యం బెరుగక నుండున్.

క. ఆ పరతత్వం బనునది
రూపితమౌ వేలవేల రూప అవయవా
వ్యాపారిత కాళ్ళ కనుల
యేపుమయిం గొచరించు ఉజ్వల మనఘా!

క. అదియే గోచరమైనది
మది నూహకు దెమ్ము నన్ను మానుము భయముల్
వదనమ్ములు కాళ్ళు కనులు
ముదితమ్మౌ అగ్ని సెగలు ఊహా తీతన్

వ. అర్జునా! పరతత్వ రూప వ్యాపారము లన్నియు సర్వము నీకుం దెలిపినాడ. సుఖివి గమ్ము. పొమ్ము. లెమ్ము అని ఆమంత్రణము గావించుటయును.

క. అది విని తత్వం బెరిగియు
మది నూహల కాక తత్వ మనుగడ నెగయన్
గుది కూరుచు నల జన్మలు
ముద మొందుదు నాత్మ మయులు ముక్తులు అగుచున్

వ. అనునిది

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోధ్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయు ప్రణీతంబైన -: శ్రీమదాంధ్ర మహాభారత అశ్వమేధ పర్వ ప్రధమాశ్వాసము :-

శ్రీమదాంధ్ర మహాభారతము
అశ్వమేధ పర్వము ద్వితీయాశ్వాసము

శ్రీ ధరుమాధరు లిర్వురు
సాధకులై జగము లేల సాయుద్యులునై
వేదాధ్యయన సారము
సాధించుట కేమి కొదువ సద్భవ జనముల్

బ్రాహ్మణ గీతలు

సీ. బ్రహ్మ వేదాధ్యాయి బ్రాహ్మణి తన భర్తృ
గీతార్ధ జ్ఞానమ్ము గీటు గొల్పు
మనుచు ప్రార్ధింప మహిమోన్నతుండైన
మహనీయ బ్రహ్మమ్ము మగువ తోడ
ఇహపర దేవతా ఇహ జన్మలకు గాని
తెలియ రానిది కాదు తేట పడగ
వేద వాఙ్మయ మది వేరు పల్కుటదేమి
అధాత్మ తత్వమ్ము అఖిల మనుచు
తే. వేదవేద్యుడు పల్కిన విజ్ఞ తదియ
ఆత్మ పరమాత్మ యొక్కటౌ అనుభవమ్ము
సర్వ సృష్టికి మూలమ్ము నిర్వికల్ప
సమది కానంద మయమైన సద్గురుండు
తే. లీల లానంద మాలోక్న లోనతొంద
మనము నూహల దేల్యాడ మాయసృష్టి
ఉదక సంభవ పద్మమ్ము ఉద్భవింప
నలువ బ్రహ్మమ్ము బుట్టెనా నాభియందు
తే. అతడు కల్పింప యీ సృష్టి అవ్యయాత్మ
తనదు దినదినాభి వృద్ధి తగుల మగుచు
పురుష స్త్రీ సంగమంబౌచు పుట్ట జీవి
కార్య కారణ విధి యాజ్ఞ కాలగతుల
వ. అవ్యయుండు అంటి అంటక తనదైన ఆత్మ భావజ్ఞ భూత తన్మాత్రలై వెలుంగు.
తే. అవయవమ్ములు గుణాత్మకా లయిదు

కామ్య కర్మల దేల్యాడి కనుచు వినుచు
శుద్ధ బుధ్యాత్మ నా శోభ్న చోద్య మలర
రాగ రసమయ సంక్రీడ రమ్య లీల

తే. భోగ సంభోగ రసభావ భూత మయులు
ఇదియె బ్రహ్మమ్ము జ్ఞానమ్ము యిదియె పరము
వేరు లేదంచు అజ్ఞాన్త వింత పలుక
చావ బుట్టను గతులరై జాడ్య బుద్ధి

వ. జ్ఞాన విజ్ఞాన యోగ విద్యా పరతంత్ర యోగి జనులు. వ్యానోదాన సమానత్వంబు ఘటి యించి ప్రాణాపానంబుల నొకట జేసి పరమాత్మ తత్వజ్ఞుండగు.

అంతర్యాగ ప్రకారము

వ. యాగము యోగము అనునది ఆత్మ పరాత్పర బ్రహ్మ పదార్ధము పొందుట.జీవాత్మకుడు తన యందగ్నిరూపమున వెలుగొందువైశ్వానరునకు మనఃబుద్ధేంద్రియ పంచభూతయుతమ్ముగా అర్ప ణమగుట. అనగా బ్రహ్మముగా సర్వభూతహితముగా ఆభూతిమయుండై అంతఃశత్రువులైనకామ క్రోధాది విషయ వాసనలను వేదోక్త మంత్ర యుతముగా దగ్ధము గావించుకొనుట మరియును పంచేంద్రియ జ్ఞానములను అంతర్గతముగామరల్చి యేకీకృతము గావించి పరమాత్మ సంయోగా నందము నొందగల్గుట అనవిని వాక్కు ప్రణవనాద స్వరరూపయుతసత్య స్వరూపమగుటయును మనస్సును ప్రేరేపించుటయును మనస్సు అనురాగరంజిత మగుటయును. అమ్మానిని ఆ బ్రాహ్మ ణోత్తమునితో యిట్లనియె. మనోవాక్కాయములందు ప్రాధాన్యంబెయ్యది అనవుడు మనము నను సరించి వాక్పరిధిని కాయ కర్మములు నడచుగాన మనసే ప్రధానమనుటయు మరియు మనస్సు సుస్థిరమగుటయును ప్రాణాపానములురెండును సంయోగమునొందుట ముక్తికారకములనియు.

మనస్సు – ఇంద్రియ పరస్పర సంవాదము

తే. మహిత పల్కుట ఇంద్రియా ల్మనసు తోడ
అంద రందర మొక్కటే అనుట నంత
అటుల గాదంచు పల్కంగ అగునె, మీరు
నన్ను నొందక మిధ్య యౌద్రంచు పలికి

తే. తేజులౌదురు నాకత్న తెలివి గల్గి
మనసు లేకున్న మీరెట్లు మసల నగుదు
రుండి లేకున్న అట్లగు నూహ గొనుడు
నిరుపయోగమ్ము దెల్పలే నిక్క మరయ

తే. అనిన మాట కవయవా లన్ని ఒకట
మాదు ముఖమున గాదయో మహిమ నీదు
గొప్ప దాటంగ దేటమౌ నొప్పిదముగ
విషయ వైభవ స్ఫూర్తిమై వెలయ నౌత

వ. అనుచు యిత్తెరంగుల వాదప్రతివాద వాగ్విభవ మొల్క బల్కి మనసేంద్రియములు రెండును పద్మభవు నొద్దకేగి వాగ్విభవ ప్రభో!

తే. యెవ్వ డెక్కుడు మాలోన యెరుగ జెపుమ
అనుచు వేడిన యా బ్రహ్మ అనియె వాన్కి
సర్వ సములరు మీకార్య సమత బోవ
ఆత్మ భవ జీవి సుఖతమై అలరు గాదె

తే. కర్త లెల్లరు తమతమ కార్య గతుల
అధికు లగుదురు సమిష్ఠు లగుట వలన
హెచ్చు తగ్గులు భావించ్క యిష్ట గతుల
సర్వ సుఖ శాంతి మయ జీవ్న సదయులార

తే. ఇత్తెరంగుల భద్రులై ఇహము నొంది
పరము గాంచగ వలవదో భవ్య గుణత
తనువు భద్రమ్ము అశాశ్వతమ్ము దెలియ
ఆత్మ మొక్కటె పరమాత్ము నంట గలదు

వ. అని వినిపించి పంపుటయును, మరియు వాయు విషయ జ్ఞానమ్ము దెల్పు మని ఆ దేవి ఆ బ్రహ్మమయుని అడుగుటయును. పంచవాయు సమ్మిశ్రమ సమ్మిళితమగు యీ దేహము నందు స్త్రీ పురుష వ్యాపన సమానములు. పురుష శుక్ల ప్రాణములు స్త్రీ శోణిత పానములు రెండును ఊర్ధ్వధోముఖముల సంకలితము లగుటయును స్త్రీచూలొందువిధివిధాన చెయ్దమ నగ. అగ్నిమయ ఉదాన వ్యాన సమానములు తదనుసారికములు. సమర్థత వెలుగుచుండు. పావకుడు సర్వదేహాత్మకుండు. అదియె జఠరాగ్ని యంద్రు. వాయు తత్వంబు లేగతి వర్తన క్రియ వర్తనులగు యోగులు పరతత్వ విదులు వినుమ.

జీవాత్మ స్వరూప నిరూపణము

వ. కర్మ కారణ సంకలిత జన్ముడవు జీవాత్మ మనో బుధ్యహంకార కలిత ఇంద్రియానుభూతుల సత్వ రజః తమోగుణ విభాగనుం డగుచు విషయ లోలుండు గాక ఇహ భోక్తవ్యము నందనా శక్తుండై విజితేంద్రియ సుజ్ఞాన ఆనంద ఆత్మ స్వరూపమున బుద్ధి నిల్పుటది మోక్ష ప్రకారము. అట్లుకాక అజ్ఞాన తిమిరమున అంధకార బంధుల భవబంధమ్ముల కొట్టుమిట్టాడుట అనునది భవబంధ మోక్షపకార మెన్నటికోయని నిర్దేశించిపల్కి దేవతలును మునులును పరమేష్ఠి వద్ద

కేగి మ్రొక్కి ఆత్మహిత ఉపదేశింపు మని వేడుకొనుటయును. అంత నా విధాత అక్షరోపాసన సర్వ హితకారిణి కాగలదు. దాని నుపాసించుడని ఆనతీయనంత అవ్యక్త అక్షరోపాసకులునై ఇడుమలకు లెక్కింపక అడవులందునకేగి యచట శాంతిదాంతి ఉపాసనా సమాహితాత్ములై మునుల సంగతులం దవిలి యుండుటయును, అవ్విపినంబున గల వృక్షములకుం అతిథి సత్కార దీక్షాది సుగుణ సంగతులు వెలయు చల్లనినీడ గూర్చుండనిచ్చు. ఫల పుష్ప రుచిర సౌరభ్య మాధుర్యములనిచ్చు. నదులు నీరు ద్రావనిచ్చు. ప్రాణముల బ్రోచు. నిశ్చింత వొడమ సమత గూర్చు. అద్దానం జూడ వినవిన మూర్కొన స్ఫృసింప సంకల్పమ్ము పొడము. ఇష్టఅని ష్టార్థముగ గోరుట జీవాత్మ స్వభావమ్ము. దాన వినుము. పయోజ పత్ర గత జల బిందువుల బోలి దాల్తునని యెరింగించుటయును.

యాజ్ఞిక – యతి సంవాదము

వ. ఒకచో యాజ్ఞికుడు బలిపశువుం ప్రోక్షించుచుండ యతిగాంచి ఇది హింస గాదే అన విని బలిపశువీ ఛాగము(మేకపోతు)నాకలోక సుఖమ్ము నొందుగాన అహింసయని శృతులవాక్యము వినబడుటయ సూకృతము చూవె. అనుటయు యతి పశువది జీవియ కాదే. దానికి మన వలె భూతాదింద్రియ(భావ)గుణములు లేవా? బలిగొన నీకేటి ఫలము? ఛాగము సూకృతి నొందెడు. అనవిని యాజ్ఞికు డప్పుడు ఆగమముల పలుకు బొంకా?అన, హింసపాపమని ఆగమవాక్యము కాదో అను యతినిం కనుగొని నీవు సమాధిన చేయు ప్రాణ నిరోధము హింసయ అని పలుక నవదె. మనోలయము సుకృతముగా దలంతువె. హింస కాదందువె జెపుమా?
అనిన నయ్యధ్వర్యునితో నయ్యతి యిట్లను.

క. తపమున అహింస బుద్ధియ
  ది పరీణత నొంది చిత్త దీక్ష్ణత జెందున్
  అపురూపాక్షర రూపుడు
  జప నియతం గూర్చు ముక్తి సత్వర యుక్తిన్

వ. మరియును పశుయజ్ఞము కంటె తపోయజ్ఞము మేలుదలచుడు మదిలోన్ అనుటయు నధ్వ రుండొడ బడుటయు వినిచి నా బ్రహ్మణ్యుండు తనదు అలివేణియతో యియ్యర్థ సముద్ధరణం బనుట కొక పూర్వ వృత్తాంతం బెరింగించు మని జామదగ్నీ కార్తవీర్యార్జునుల గాధను దెల్పుచు పరశురామునితో నీవు బ్రహ్మణ్యుండవయ్యు నింత రక్తధారా మయంబైన మారణ హెూమము జేయందగునే అనిఅడుగుటయు. అందులకాతండు మీరన్నది నిజమే. కాని మీరు "ఇదంక్షాత్రం. ఇదం బ్రాహ్మ్యం" అను వేదోక్తి వినియుందురు. క్షాత్ర యంశజుండ నేను అని పల్కుటయును. మరియు యజ్ఞములలో తపోయజ్ఞము ముత్తమ మనుటయును. అంతః శత్రువులజయించనగు తపోయజ్ఞము వలన కలుగు జయమే నిజ విజయమ్మని పల్కుటయును.

అంబరీష గీత

వ. అంబరీషుండను రాజు బాహ్యంబైన ధరణీ నృపోత్తముల నెల్ల జయించి విజయుండైతి నని కాని శాంతి ఒడమ కున్నదని తన మంత్రి పురోహితులతో పల్కుటయును. వారలప్పుడు రాజా! అంతఃశత్రువుల జయించినవాడవుకావు. కావున శాంతి లేదనుటయునంత యేమొనర్చిన శాంతి చేకూరునని వినయంబున ప్రార్థించుటయును, ఈ తపో యజ్ఞమును వారు ప్రతిపాదించుట యును. అట్లు జేసి అంబరీషుండు తపోయజ్ఞమే ఉత్తమ యజ్ఞమ్మని పరమాత్మ నిధానమని పల్కుటయును–

జనక – విప్రరూపధర యమ సంవాదము

క. జనకుడు యెంతటివాడో
   అని మనమున యోజ చేసి అంతకు డొకటన్
   అనురూప విప్ర వేషణ
   మనువుగ తా దాల్చి రావ మనుజాధిపుడున్

వ. సగౌరవ అతిథి మార్యదలైన పిదప వచ్చినపని వినిపింపు మన ఆబ్రాహ్మణుండు యేమేమో కొరగాని వాదనములు పలుక ఆ భూవల్లభుడు విని విని నావిషయమున నుండక పొమ్మని పలికిన ఆతం డజ్జనకునితో నీవిషయం బెంతటిదో తెల్పుము విని పరమ విషయమున కేగెద ననుటయు నా భూకాంతుడు మూర్ఛపడి కొంతవడికి తెప్పిరిల్ల ఆతనితో ఆపారుడు యేమట్లు మూర్ఛపోతివి రాజా! అనునంతట జనకుండు ఆతనితో–

క. నాదను దేదియు లేదని
   వేదోద్ధతియు వినియు గూడ వేదాధ్యయనన్
   నాదని పల్కిన విషయా
   వేదనతో మూర్ఛబోతి వినుమా యనుచున్

తే. తాత తండ్రుల వరుసన ధరణి పతిగ
   మిధిల నుంటిని అంతయుం మిధ్య గాదె
   పాంచ భౌతిక యీ సృష్టి పరమ వశము
   నీవు నేనను గూడను నిజము తెలియ

వ. నాది యనునది సర్వము వీడిన వాడను గావున భూమ్యాది సర్వ భూతములును నాయం దంతః చేతన శక్తిచే నిర్జితమ్ములై సుస్థిర గతి వెలుగుచున్నవి అని పల్క విని ఆ బ్రాహ్మణుండు నవ్వుచు సస్వరూప దర్శనుండై–

తే. వచ్చినాడను ధర్ముండ వసుధ పాల
   నిన్ను వినియును నీదైన నిజము దెలియ

సంతసంబాయె మోదాత్మ సర్వ సముడ
వేద విధ విజ్ఞ సుజ్ఞాన వేది వెల్ల

వ. నీ యందు ధర్మంబును శాంతియు నిండి యుండునదిగా వరం బిచ్చితినని అంతర్హితుం డగుటయు–

గురుశిష్య సంవాదమును, కృష్ణుడు అర్జునున కెరింగించుట

వ. అర్జునుండు బావా! బ్రహ్మమ్ము నెరింగింపమా అని అడుగుటయును అచ్యుతుం డప్పుడు అర్జునా! నీవడిగినట్లుగానే ఒక శిష్యుండు తన గురువునడుగుటయును. ఆతండు ఆశిష్యునితో సహా వశిష్ఠాది మునిగణ సముదాయముగా పరమేష్ఠి కడకు చనుదెంచుటయును. అ మ్మహా మునులతో అప్పుడు పరమేష్ఠి యివ్విధముగా పల్కెననచు. సత్యమునందు సమస్త భూతములు నయిమిడి యున్నవనియును, సృష్ఠి స్థితి లయములు అందే జరుగుచుండు ననియును యిది గుణ త్రయాత్మక సత్యచరిత్ర మనియును సత్వరజఃతమో గుణములు తపము శౌచము శాంతి మున్నగునవి సత్య సమన్వితము లనియును పౌరుషము ధైర్యము వీర్యవంతము మొదలగునవి రజోగుణ సమన్వితము లనియును కామ క్రోధ లోభాదులు తమోగుణ సమన్వితము లనియు ఇందు సత్యము ఉత్తమ గుణంబనియును తెల్పుచు అధ్యాత్మన తత్వము సర్వ జనాశ్రయ సమానమనియును జీవాత్మ పరమాత్మ సమ్మేళన మనియును మనో బుధ్యహంకార ప్రకృతులు పర తత్వము నందే యిమిడి యున్నవనియును వ్యక్త మనిర్వచనీయమనియును అవ్యక్తము సుస్థిర సత్య మనియును, జితేంద్రియులౌ సర్వ సమానులకును సత్వ సమబుద్ధులకును అహంకార వర్జితులకును యేక మనస్కులకును పరమపధము సాధ్యమనియును, తామస రాజస సాత్విక గుణత్రయ భావ జీవనులు వారివారి గుణాశ్రయ బుధ్యహంకారములకు తగినట్లు అనురాగ కర్మాను కర్తలై తగు ఫలముల నొందెదరు. ప్రాణాపానోదన వ్యాన సమానములను పంచ వాయు సమిశ్రమము గుణత్రయ భావబుద్ధి అహంకారముల జీవుడు చరించు పురాకృత సంచితము గూడ యిందిమిడి యుండు. వీని నన్నిటిని మించి మహత్తత్త్వమున చరించుటయే పరమపదమనియు వేదము లందివి యెల్లను తెల్లము గాబడుచున్నవనియు యెరింగి సుఖింపు డనియు వివరించిన విధము ఇదియని ఆ గురువు శిష్యునకు దెల్పుటయును.

మనోబుధ్యహంకార తత్త్వ ప్రకారము

వ. అవ్యక్త మహత్తత్త్వమున జనించు భూత పంచకము దాన ప్రకృతి జనించు జీవాత్మకంబైన భౌతిక దేహమున ప్రభవించు. అహంకార ప్రాగల్భ్యముయీ తనూరధమును ముందునకునడిపించు రధ్యములు. మనోవైకల్యగుఱ్ఱములు, బుద్ధి కళ్లెపు కట్టుత్రాళ్ళు, నడుచుదారి సత్వ రజః

తమోగుణ త్రయాధారితమైనది. యీ జీవ రథము మంచిమార్గమున బోయిన సుఖముసౌఖ్యము శాంతము కల్గును. రజో రంజనకు మార్గమున బోయిన రంజితమగు. తమోతత్త్వ చీకటిదారిన నడచుట వలన ఆలస్యముగా కాలాగుణ యీతి బాధల దేలుచు కడకు గమ్యమును చేరగలరు. ప్రాణాది పంచకమును వాక్మనోబుద్ధులును యీ తనూ జీవన క్రియాకలాపమునకుఉపాధానేయ కారకములు. ఇయ్యవి అహంకారము దెసబోవక మనంబును అరికట్టగల్గినచో పరతత్త్వముదెస బ్రాకును. ఇక అధ్యాత్మక తత్త్వముబుద్ధి జ్ఞాన వైరాగ్యముల నంటినడచు. పంచ భూతాత్మక సం జనకములైన శబ్ద స్పర్శ రూప రస గంధ విజ్ఞానముజీవాత్మను అధ్యాత్మనమువైపు నడిపించును. ఇది పరతత్త్వ విద్య వేదవిదము.

తే. ఆత్మ నెరుగును మనుజుండు ఆహము వీడ
కామ్య భావమ్ము విడనాడి కర్మ డగుట
పరము నెంచుచు యెల్లెడ భ్రమలు పోక
జీవి మోక్షమ్ము నొందును జ్ఞాన కలన

వ. మరియును విరించి యిట్లను. ధర్మ మహింసాయుత లక్షణ మనియును, అహింసకు శాంత ము సత్యము శౌచము మూలము లనియును జీవుడు అధర్మపరతనకు లోనైనంతకాలముఅహం కారము గర్వము కామక్రోధాదులు ఉత్పన్నములగుచు నుండుననియును. పరమపద లక్ష్యము దూరమగుచుండు ననియును జనన మరణ కర్మబంధచక్రమున పరిభ్రమింపక తప్పదనియును, సన్యాసము సాధుసజ్జన సాంగత్యము వేదవిజ్ఞానము యోగము పరతత్త్వ సిద్ధిదములనియును తత్త్వ ప్రకారము వివరించుటయును.

అవ్యక్త తత్త్వ నిరూపణము

తే. ఆత్మ తానుగా ప్రభవిల్లు అఖిల జగతి
సర్వ జీవుల పాలించు సత్వ యుక్తి
అంటి యంటక ద్యోతించు ఆత్మ శక్తి
అవ్యయానంద మయుడైన అభవ విభవ

వ. పరబ్రహ్మమ్ము అవ్యక్త నామకమ్ము. లింగ రూపుడు పురుషుండు అలింగుడనంగ నొప్పు. క్షేత్ర మెరుంగుట క్షేత్రజ్ఞు డనగబరగు. అదియ ప్రకృతిప్రభావ మాత్మతత్త్వమ్ము. ప్రభువు ఈశ్వరుడక్ష యుండవ్యయాత్మ నా అంతరాత్మ. నిర్గుణాత్మనమాయాతీత ఆనందనాటకుండు. నారాయణుండు విష్ణు వనగబరగు. ద్యోతమ్ములందు రవి భూతములందు అగ్ని మంత్రంబులందు ప్రణవమువిద్య లందున వేదము దేవతలలో ప్రజాపతి ఛందముల గాయత్రి, క్షీరదముల ధేనువు పాదపముల కల్పము ఓషధులఅన్నము మనుజన్ముల బ్రాహ్మణుండు ప్రసిద్ధములని వివరించి పల్కి–

తే. వ్యక్తుడింద్రియ జ్ఞానైక సక్తు డగుట
వ్యక్తు డజ్ఞాన మూఢత్వ భావ పరత

ముక్తి మార్గణ యేకైక మోక్షకారి
నిర్మలాత్మన విశుద్ధ మర్మ యోగి

వ. ఇక ఆశ్రమవాస ప్రకారము దెల్పెద వినుండని యిట్లను.

సీ. గురు శిష్య హిత బుద్ధి గురుతర వేదమ్ము
అధ్యైన మొనరించు అడవు లింట
ఇహపర సాధనా ఐహిక భోగాల
సాధు సజ్జన కోట్కి సమత గూర్చు
వయసు మీరిన తోడ వనవాస తిర బుద్ధి
మునిజన సాంగత్య మోది యగుచు
సర్వమ్ము విడనాడి సన్యాసి తానౌచు
ఆత్మ విద్యా యోగ నవధరించి

తే. గురుని బోధల తత్త్వంబు గుట్టు లెరిగి
సృష్టి కార్యాన తనదైన పుష్టి గూర్చ్కు
నిత్య సత్యమ్ము దైవమ్ము నిజము యెరిగి
ఆత్మ వెలుగొందు పరామత్మ్మ అశయాల

తే. భవము నందాశ దొరకుండ పరము నంద
సంగవర్జిత సద్భావ సముడు నగుచు
శాంతిమయ కామ్య బుద్ధి నా సత్య దృష్టి
యోగ సంయోగనుండగు యోగ్య జనుడు

తే. సర్వ భూతాత్మకుండగు శర్వు గొల్తు
సమత సద్భావ యుక్తుడౌ శమము తోడ
ఉన్నదానిన సంతుష్టి గొన్న నాడు
పరము నొందుట తథ్యమ్ము భవ్య గుణుడు

తే. పుట్టు గిట్టువులన్న నవి పుడమియందు
కామ్య కారణ కార్యజ్ఞ కలన గలుగు
కోర్కె యన్నది లేకుండు కోటి కొకడు
ముక్తి పొందెడు భవబంధ మోక్ష కలన

వ.అని పల్కి వెండియు–

సత్వం బవస్యానుష్టేయమని వివరించుట

వ. సర్వ ధర్మముల లోను సర్వ భూత హితమగు అహింస పరమోత్కృష్ఠంబనియు దాని వలన

ఉత్తమ జ్ఞానము అలవడు ననియును దాన జీవుని ఆవరించియున్న అరిషడ్వర్గ చయమ్ము వైదొ లంగు ననియును కోరిక నశించు ననియును ఆశాపాశముల నుండి జీవాత్మ విడువడి పరమ పదమున పయనించు ననియును మాయామోహము పటాపంచల మగుననియునుఅద్వైతము సిద్ధించు ననియును అదియే సత్వ తత్త్వ సమోద్ధరణ కారక మనియును జగజ్జనన జీవనము మిథ్యా హేయ మనియు పరము స్థిరమనియును శాశ్వతమనుం సత్యము నెరింగి సత్వదృష్టి గల్గి కర్మానుష్ఠేయము ఉత్కృష్ఠ గతి యనియును కర్త భోక్త భోజ్యమును సర్వమును అనబంధ కలా పము లనియును జీవి కర్మానుబందీయనియును సత్వ కర్మానుష్ఠానము తప్పదనియును అకల్మష బుద్ధిన తామరాకుపై నీటిబొట్టు వలె అంటీ అంటక యుండు. మనమ్మున జగతిజీవుడు మసలు ట వలన మోక్ష ప్రాప్తియు ముక్తియు అను పరామాత్మలో యేకీకృత మగుననియును యిదియ సత్వ కర్మానుష్ఠేయ ముక్తిమార్గ మనియును వివరించిన ఆ పరమేష్ఠికి ఆ మునివర తండము లనేక కైమోడ్పు లొనర్చి సంతుష్ఠాంతరంగులై నిజగృహముల కరిగి రనియును కృష్ణుండు అర్జు నునికి తెల్పుటయును.

పరమపురుష సంయోగ ప్రాప్తి

వ. వ్యక్త అవ్యక్త విషయకములన్నింట పరమ పురుషుడు నిండియుండు. జడజంగమ మీ ప్రకృతి అస్థిర తత్వం బహంకార మది అడంగిన సత్వము ప్రాప్తించు,. సత్యము గోచరించు. భవబంధ కలిత సంసారసాగరము దరియంగ పురుష కారతయు అవయవబుుగ్మతా నిర్మూలన ఆత్మ నిష్ఠ యు నిష్కామ్యకత సజ్జన సాంగత్యము గురుబోధయు తపము అవసరము. కర్మానుష్ఠేయము తప్పదు జీవికి. నిర్మలుడౌ సత్వ గుణుడు నీతి వినీతిం సత్వమును యెరుగుచును బోవు సత్వర గతుడై మోక్షము నొందుదురు. అవినీతులు దుర్మద దుఃఖితులు నగుచు దుర్దశలొందుచు దూర తీరపు గతులం యెప్పటికో చేరగలరు. ఇంగిత పరతం అను యీ గురు శిష్య సంవాద పరమ పురుష సంయోగ విధానమును దెల్పుచు కృష్ణుండు.

క. వినుమిదె నా గురు బోధన
అనితర సాధ్యమ్ము కాదు అర్జున నీకే
పనిగొన పల్కితి విజ్ఞుడ
మనమది యేకమ్ము జేస్కు మనుమనె భువిలోన్

తే. సమర మప్పుడు తొల్దొల్త సమత గూర
నీదు బేలత్వముం జూప నేర్పరిస్తి
ఆత్మ సంయమన సంయోగ మమల చరిత
అపుడు యిప్పుడు నీకౌచు అర్జునాఖ్య

అనునిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ ప్రణీతంబైన

–: శ్రీమదాంధ్ర మహాభారత అశ్వమేధ పర్వ ద్వితీయాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

అశ్వమేధ పర్వము తృతీయాశ్వాసము

శ్రీ యః కాంతా కలిమయ
సాయుధ రాజ్యాంగ విభవ సామ్రాజ్య విభో
నాయను వారల చేకొని
సాయుజ్యము నొసగు దేవ సత్కృప కావా!

వ. దేవా! వైశంపాయనుడు జనమేజయున కనినట్లు ఆ పరంధామ కృష్ణపరమాత్మ అర్జునను అనేకములగు గుహ్యా వేదాంత తత్త్వ విషయిక విజ్ఞానునిగా నొనర్చి–

ద్వారకకు బోదునని కృష్ణుడు అర్జునునితో పల్కుట

క. వినుమా! అర్జున నా మది
తన వారల జూడ నేగ ద్వారక కరుగన్
అనవరతము కోరుటదియ
అనుమతి గొని నేగ నౌదు అభిమత మనుటన్

క. అటులే బోదువు గాకని
ఎటు నంపుదు అన్నగారి కెరుకది లేకన్
ఇట నుండి హస్తి్న కేగియు
అటు నుండల బోవ నగుట అభిమత మనుటన్

క. అనవిని అటులే ననుచును
తన దేఋను దెమ్మనంచు దారకు వినుపన్
తన పరివారము నడువను
తను గూడను అర్జునుండు ధర్మజు కడకున్

వ. సపరివార బంధు జనముల తోడ ఇంద్రప్రస్థము నుండి కరిపురంబునకు–

క. బోవుచు దారిన తేఋన
బావా నీ దయ వలనను బలిమిం చెలిమిం
భావించుచు నున్నామది
యీ వేళను యిట్టు లుంట్మి యింతయు పెంపున్

క. చేకూరెను రాజ్యమ్మది
యీ కల్మది నీదు మహిమ యిహ పర దేవా
ఆ కౌరవు దుర్యోధను
సాకల్యము నేల గూల్చ సమ్మద మొదవన్

క. సర్వము జగదోద్ధారా!
నిర్వర్తిలు నీదు కతన నిశ్చల చిత్తా
ఉర్వీ జగతుల కావం
నిర్వీర్యము చేయు టదియ నీచేతగుగాన్

వ. కాకున్న గురు భీష్మ కర్ణ శల్య ముఖ్యుల నిర్జించిన వాడనౌదె. సర్వ రక్షణ దక్షుండవై నన్ను నడిపించి విజయ నామమునకు నన్ను సార్ధకునిగా జేసినఉదాత్తుండవు. లేకున్న నా వశమగునే ఆ కౌరవులజయించుట అని సభక్తిపూర్వక సంభాషణము చేసిన వసుదేవ నందనుండును తగు వాక్యముల వాని సంభావించి అభినందించుటయును. తమ రాక కనుగొన్న సామద పురంబు సమదలంకృతమై యెదురుచూచుచుండ తేఱులు కరిపుర ప్రవేశము గావించుటయును తొలుత ధృతరాష్ట్ర మందిరమున కరిగి గాంధారీ ధృతరాష్ట్రుల కభివాదములు ఘటించి వారలం ప్రీతులం జేసి కుంతీ సమారాధనం బాచరించి విదుర ధౌమ్యాది పెద్దలనందర సముచితప్రకారముల నుత్సహించి కౌరవేయాగ్రజుం గాంచి అత్యంత భక్తి పూర్వకముగాఆదరంబు వడసి ఆలింగనా ఆదరణ పురస్సరులైన పిదప పద్మనాభుండుసవ్యసాచి సదనమున కరిగి అతనిచే పూజితుండై సంతసించి సుఖంబుండి మరునాడు నిండు పేరోలగమున నున్న ధర్మ నందనుని ఆస్థానమున కరిగి ఇంద్ర నందనుండు తోడురా దేవకీ నందనుండు శుభ గోష్ఠి నున్న సమయంబున అన్నగారితో అర్జునుండు–

కృష్ణార్జునులు కరి నగరమునకు వచ్చుట

తే. నంద గోప గోపాలకా నందనుండు
తలి దండ్రుల తనవార్ల దర్శనీయ
వాంఛ నున్నాడు పోవంగ వచ్చె పలుక
అనుమతించుట మనదైన ఆత్మ మురియ

తే. మంచి వారల నెచ్చెలి మనకు తోడు
సర్వ సంభవ శుభకారి సర్వ శక్తి

మీది కార్యాలు చింతించి మేలు పలుక
ఆన తిత్తురు వేవేగ అశ్వమేధ

తే. యజన కార్యంబు ఘటియింప యాజ్ఞ గొనుచు
తనదు వారల తోడ్కొని తరలి రావ
గారవంబున బుత్తెంచ కల్గు టదియ
భావ్య మగు గాదె అగ్రజా బావ మనల

వ. బదులుగ అక్కడ నున్న బలదేవులకును పెద్దలకును దేవకీ వసుదేవులకుననమస్కృతు లంద జేయునదిగా కుశలము పల్కునదిగా అన్ని విధముల పూజించి సత్కరించి పల్కుటయును సంతోషించి కృష్ణుందు–

క. వినతుండై కుంతియతో
తన చెల్లి సుభద్ర గొనుచు తనతో గూడన్
అనుమతి యిండని ద్రుపదా
తనయకు ఉత్సాహ మెసగ తద్దయు వేడ్కన్

వ. తగు విధముల ఉగ్గాడిన కుంతి సంతసమున అనుమతించుటయును, అర్జును ననుమతి గొనియుం ద్వారకకు –

క. అందర వీడ్కొని రథమున
సందడి గొన పాండవేయులు సాగిడ రాగా
మందిరము వీడి కరిపుర
సుందర తర వీధులంట సోదరి గొనియున్

క. రథచయ వారము తోడుత
పథికులు అల్లంత దౌల పదపడి రాగా
అధికము రావలదు వినుడు
రథ తురగము బాట పట్టె రయమున వేగన్

వ. కనుజూపుమేర యేగునంతకు సుభద్రా వాసుదేవులు వెనుదిరిగి జూచుచు అర్జునిపై జూడ్కు లు మరలింప లేకుండుటయును వారల ఆత్మాభిమానములకు సంతసించుచు ఇంద్రుడు పూల వాన గురియ నాజ్ఞాపించుటయును, వారి పయనమునకు పవనుండు చల్లగా అనుకూలించుట యును శుభ సూచకముగాన్.

శ్రీకృష్ణుడు ఉదంకాశ్రమమునకు బోవుట

క. అట జని ద్వారక దారిన
వటవృక్షపు ఛాయ రథము వడిగా బోవ్చో
అటుగా జూడ యుదంకుని
విటప కుటీరము కనులకు విందొనరింపన్

వ. అరదము డిగ్గి అయ్యుదంకాశ్రమముం జని వినయంబొప్ప అమ్మునిం గని ఆతనిచే ఆతిధ్య సత్కారము లంది ఆశీనుండై కుశలం బడుగ, ఆతండా పుండరీకాక్షునితో యిట్లనియె.

క. చేకూర్చరె రాజ్యమ్మది
ఆ కుంతీ పుత్రుల కని ఆత్మీయుడవై
సాక్షీ భుతాత్మ జగతి
సత్కృప కౌరవుల నెల్ల సమయింప నవన్

వ. అని యేమెరుగని యట్ల నిందా గర్భముగా పలికిన తానును యేమియు యెరుగని వాని చందమున మాధవుండును–

క. విని నే గురు భీష్మ జనకు
అని దూకియు సర్వ నాశ్న మగుటకె పూనెన్
వినడాయెను గర్వోన్నతి
అనికూడదు గూడదంచు అని నే పలుకన్

క. అతి ధీరుడు అంగ పతియ
సుత సోదర పుత్రుల తోడ సుదతీధవుతో
మతి బోయియు తొడలు విరిగి
అతి దీనత జావనాయె అందరు గూడన్

వ. అనవిని రోష కషాయతాక్షుం డగుచు నయ్యుదంకుండు–

క. సరి సముడవు సర్వ జగతి
కురుకులమును జావ జేయ కుహనాచారా
ఉరు శక్తుడ పరమాత్మా
అరి భీకర సమర ముడుప అవదే నీకున్

వ. నీవు తలచు కొన్నచో యెంతటి పనినైనను ఆపగలవు. అట్లు కాకుండ చేసితివి. పదునెనిమి దౌక్షోణీ జనంబు నిహతంబాయె. శాపం బిచ్చెద చూడుమన–

క. తేకువ విను. నా మాటలు
చేకూర్తువొ? మానుకొందొ? చెడనొ బుద్ధిన్
కాకూడదు కోపమ్ము మది
నీకుం ఓ ముని వరిష్ఠ నియముడ శాంతిన్

క. శాపమ్మిడ కోల్పోదువు
నీ పొడమిన సర్వ శక్తి నిముసము లోనన్
ఆపై నీకే తెలియును
వాపోదువు చెడితి ననుచు వసుధాసురుడా!

క. అనవిని యుదంకు డాత్మం
వనజాక్షుని సర్వ శక్తు వసుదేవ సుతున్
తను దానుగ నెఱిగి నటుల
మనమున ప్రార్థించె హరిని మానియు కినుకన్

క. ఎరిగితి నిం విశ్వేశ్వర
ఎరిగితి నీ జగము లెల్ల ఏలెడువాడా
సురగురులు దివ్య మౌనులు
తిరముగ నీ కరుణ గాదె ధీదితు లగుటన్

క. మీ మాటయ వేద చయము
మీ మాటయె పాలనము నియమం బింకన్
మీమాటే ధర్మ మగును
మీ మాటయె నాదు బాట నిశ్చయ బుద్ధిన్

క. దివ రాత్రము దశ దిశలును
సవనాశ్రమ ధర్మ విదులు సద్గురు కృపయే
భవదీయము కాల గతులు
అవనియు యీ భూత చయము అన్నియు నీవే

క. త్రిగుణాభర సర్వాత్మక
సగుణంబును నిర్గుణంబు సర్వము నీవే
అగుచుందువు కాలగతుల
తగు విధమగు రూపు గొంచు ధర్మము కావన్

క. నమ్మము నా మాట నిజము
సమ్మతి మది జూడు నన్ను సత్కృప కావన్
నమ్మిన వాడవు ఐతే
ఇమ్ముగ నీ దర్శనమ్ము యేర్పడ జూప్వే

కృష్ణుడు ఉదంకునకు తన విశ్వరూపమును చూపుట

క. కరుణాంతరంగు డప్పుడు
అరమోడ్చిన కన్నుగవతొ అద్భుత సరళిన్
కర ఆయుధ ముగ్ర గతుల
అరుదగు తన దివ్య రూపు అగుపడ జేయన్

క. భయ భీత విస్మయమ్ముల
నయ వినయత అంజలించి నారాయణ నీ
భయ రూపముడుప తగదో
భయ భీతుడ కావు కరుణ భవభయ హరణా!

వ. అని వినమ్రుడై దోసిలించ నీకేది కావలయునో కోరుకొమ్మన నీరూపము జూడనైతి. వేరే మది కోర్కె అడుగ లేను. అదియేచాలు. కాదేనియు యీయనగుదన యీతావుల నీరుకరువు. ఇమ్మము దేవా! అని ప్రార్థించుటయును, శ్రీకృష్ణ పరమాత్ముం డప్పుడు–

క. నీ కోరిన నీరు గురియు
సంకోచము లేదు పొమ్ము సద్భవ తేజా!
నీ కామ్యము నేనెరుగుదు
ఏకాత్మడ భవ్య గుణుడ ఏకంబగుటన్

వ. అని పల్కి అంతర్ధానుం డగుటయు విని జనమేజయుం డప్పుడు వైశంపాయనునికి అంజలించి మహాత్మా! ఉదంకుండంతటి మహానీయుడా? కృష్ణ పరమాత్మునే శపింతునన్నాడు. అయినను ఆతడు కోరగనే తన విశ్వరూపమును అనుగ్రహించినాడు. వద్దన్నను కోరుకొమ్మనికోరినయప్పుడు నీరు గురియు సంకోచములేదు అని పల్కుటయును అన వినుమని–

వైశంపాయనుడు ఉదంకుని చరిత్రను దెల్పుట

క. ఘనుడా యుదంకుడు మిగుల
వినయుండును గురుల భక్తి విఖ్యాత్పరుడున్

మనుజాధిప కోటి కొకడు
ముని గణముల వాని సాటి ముదమల రారన్

వ. అటుల పెద్ద కాలంబు గడువ తన గురుడు గౌతమ మహర్షికి సపర్యలు చేయుచు ఆదరభి మాన ప్రేమ పూర్వకముగా మెలగుచుండి యుండుటయును గౌతముడు తన శిష్యులందరం బిలిచి వివిధములగు వరములిచ్చి పంపుటయును ఉదంకుని వంక జూడక మాటాడ కుండుట యును. అడవికి బోయి ఆకులు కట్టెలు దర్భలు ఫల భక్ష్యములతో బాటు ఎండబడి వచ్చి వసి వాడిన మొగమ్ముతో చిన్నబుచ్చుకొని యున్నవానిం కనుంగొని గౌతముడు వానిం చేరబిల్చి వాసి దక్కి యున్నావు. కారణం బేమని అడుగుటయును.

తే. శిష్యు లందరి లోనను శ్రేష్ఠ యంచు
ఒంటి జేసితి కృపసేయ వేమి కతన
సమత గూర్చనె యెగ్గేమి సల్పినాడ
అధమ గణ్యుండ నైతినే నంద రెదుట

తే. అనుచు కన్నీరు గార్చంగ అవని కదల
శిష్యు కూర్చుండ రావించి యార్ఘ్య బోకు
కూతు తోడుత ప్రాయమ్ము కూర్మి నిత్తు
గొనుము శిష్యోత్త్మ నాదైన కానుకిదియ

వ. నీ తేజమ్ము తపో విశిష్ఠ ధనమ్ము ధరియింపందగు. నీ యెలనాగ నాదు పట్టి.

క. గురుసుత చెల్లెలి వావని
పరజనితా ఊహ జేయ వలవదు నీకున్
మరుజన్మము పొంది నటుల
గురుతరమౌ బ్రహ్మ శక్తి గూర్చెద గాకన్

వ. అధర్మము గాకుండు నట్లుగా వరం బనుగ్రహించు వాడనని గౌతముడు తన తనయను–

క. తనులత యొండుగ జేసియు
అనుమానము దీర మదిని అప్పుడుదంకుం
అనునయ పరుడై సుదతిని
తనదానిగ చేయి గొనియె తద్దయు వేడ్కన్

వ. పత్నీయుత గురు గౌతములకు ప్రణమిల్లి–

తే. గురుల బూజింప నాదైన కూర్మి దెలియ
వస్తు వేదైన అమరేంద్రు వద్దనున్న

ఆనతీయుడు మీదైన ఆప్తి గదుర
తెచ్చి యీయనె మీదైన దివ్య కరుణ

వ. అని విన్నపమ్ము జేసిన సంతసించితి చాలన్న సద్గుణుండు, మునిపత్ని కడకేగి–

తే. ఆనతీయుడు మీరైన అనుచు బల్క
వాయు వేగాన చరియింతు వహ్ని సముడ
విద్యు దుత్పాలనంబైన విద్య నేర్చి
తెమ్ము సౌదామ్ని దేవి యా తమ్మి నగలు

వ. అని ఆనతీయుటయును. అట్లగాక పోయి వత్తునని ఉదంకుండు గురుని గౌతముని దలచు కొంచు మదిని. ఇంద్ర వరణాగ్ని వాయుదేవుల ప్రార్థించివాయు గమన గతుల బోవ గౌతముం డుదంకుండెట బోయెనని తన భార్యనడుగ ఉదంకుండేగినపని వైనముగా వినిపింప దయాళుం డైన గౌతముడు ఆమెతో యిట్లను.

తే. ఎరుగ డాతడు సౌదామ్యసురు డగుట
శాప వశమున మృగమాంస చయము దినగ
అనగా నా యింతి రక్షింప నవదె మీకు
తపము దార్పోసి యైనను తప్ప దనగ

క. వెరువకు శుభగతి జూచెద
ఇరువాగుల నాదు బుద్ధి యిహపర సుఖముల్
తిరముగ గూర్చెద గాకని
పరమాత్మా కృష్ణ నీవ భక్తుల గావన్

తే. అల్ల నరిగి యుదంకుండు అడవి నున్న
రక్త సిక్తాంగు ఖరదంష్ట్ర రాక్షస రూపు
జూచి సౌదామిగా నెంచి చూడ్కి నిల్ప
ఆవురనుచుండె దినగనా కనగ నతడు

క. పనిగొని వచ్చితి నీకై
మునివరు గౌతముని శిష్య ముఖ్యుడ ననగా
దినములు మూన్నాళ్ళ వరుస
తినేమియు లేదు యిపుడ తిందును నిన్నున్

క. అటులే తిందువు గాకని
ఇటు విను గురు కార్యమేర్చి యిపుడే వత్తున్

అటులా యేమిట నాకై
దిటవుడ రా కార్య మేమి దీర్తును తినగన్

వ. అనగా నయ్యుదంకుడా సౌదామి నృపునితో యిట్లను.

తే. అర్థి జనులను బ్రోచేటి అధిప వీవు
నీదు అర్ధాంగి కుండనాల్ నిజము తేవ
కోరి వస్తిని గురు పత్ని కోర్కె మీర
ఈయ బల్కుమ నీరాణ్కి యిద్ధ చరిత

వ. అనగ నప్పుడా నృప వరుండా యుదంకునితో–

తే. ఒరుల సొమ్ములు యిమ్మన్న నొప్పదనగ
నీదు రాజ్యమ్ము రాణియుం నీది కాదె
గురుల కార్యమ్ము వేదోక్తి గురుతరంబు
నీకు దెలియని ధర్మమా నియత పాల

వ. అనుడు నా సౌదామి నగరికింబోయి నా మాటగా పల్కి గొనుమని పల్కుటయును ఆమె ఆనవా లడుగుటయును తిరిగి వచ్చి అభిజ్ఞాన మడుగుచున్నారు యిమ్మన, నీవు మున్న నా కడ పల్కినట్లు–

తే. గురుల వాక్యమ్ము వేదోక్తి గురుతరంబు
అనుచు బల్కుమ నాయంచు నాజ్ఞ వినగ
యిచ్చి పంపును కుండలాల్ యిద్ధ చరిత
సర్వ శుభదమ్ము కానగు శర్వు కృపను

తే. వచ్చి పల్కగ నా మాట యిచ్చగించి
కర్ణ కుండలా ల్దీసిచ్చి గారవంబ
గురుల కృపనొందు సుఖదమ్ము గూర్చువాడ
అనుచు ప్రార్థించె నా యింతి అభిమతార్ధ

వ. అనియు మరియు నాయనా! యీ కుండలముల కొరకు గరుడ గంధర్వ యక్ష నాగ సురవరు లెల్లరుం గ్రహింప కాచుకొని యుందు రెల్ల యెడల.కావున అప్రమత్తుండవై వీడక పోయి గురు పత్ని కిచ్చి వారల అనుగ్రహమును పొందు మనుటయును. దీనింధరియింప ఆకలి దప్పియు విషాగ్ని బాధలు దరికి రావనియును, భూత భేతాళ బాధలు తొలగు ననియును పల్క, యుదంకుండు నామె నాశీర్వదించి కుండలమ్ములం భద్ర పరచుకొని సౌదామి కడకేగి విషయ మెరింగించి గురుకార్యము నిర్వహించి నీ ఆర్తిదీర్ప మగుడి రాగలవాడనని అనుజ్ఞ ఇండని వేదు

కొని రాజా! నాదొక్క మాట. నా కానవాలుగా నా మాటనే మరల పల్క మంటివి. నా కది అత్యంత నిగూఢమై యెట్టులో తెలియరాకున్నది. తెల్పనైన విన వేడుకగును అనగా నాసౌదామి వానితో బ్రాహ్మణోత్తమా!

తే. సర్వ సమ్మర్థ భూసురు లుర్వి మీద
పూజనీయులు అన్నింట భూమి పతికి
వారి శాపాన యీ గతి వేరు గాదు
గురుల వాక్యమ్ము వేదోక్తి గురుతరంబు

తే. అనుడు వాక్యమ్ము తెలియనౌ ఆపె అగుట
అటుల పల్కితి నంతియే అనిన వినియు
ఆత్మ చింతించి అయ్యుద్దండ కార్యు డనియె
కాల గతులను తప్పింప కాదు రాజ

తే. గురుల చిత్తమ్ము లమృతాల్ కూర్మి పలుక
నాదు శక్తిన ప్రార్థింతు నయము గూర్ప
పోయి వచ్చెద గురుకృప పూజనీయ
నమ్ము నామాట సత్యమ్ము వమ్ము గాదు

వ. అనియు పోబోవు నా ముని తోడ భూవరుండు చంపి తినువాడ ననిదెల్పి చావ నగుచువత్తునను మాట సత్యమ్ము చేయనౌ మాన్య బుద్ధి. నీదువాక్యమ్ము సత్యమ్ము నిక్క మగుడు. గురుని ప్రార్థించి నం కృతార్థు జేయు. నీ కీడు బాయనవగ అని పల్కుటయును ఉదంకుండపుడు పశ్చాత్తాపము కంటె వేరు ప్రాయశ్చిత్తముండదు.

తే. తప్పు నెరిగియు తనదైన దారి తెలిసి
ఆత్మ పరిపక్వ మందనా అపుడె బాయు
సర్వ పాపాలు నీదైన సత్వ గుణము
సత్య వచనుడ మహనీయ చాలునింక

వ. గురుభక్తి పూర్వకముగా గురుని దలచి మదిని ఆ సౌదామిని నంటి–

క. నిజ కరముల తలపై నిడి
సుజనావని జనులు గొల్వ సుత సతి యుతుడై
అజరుడవై సుఖియింపుమ
భజియించుచు పద్మనాభు భవభయ హరునిన్

తే. అనుచు పలుకంగ సౌదామి అద్భుతొంద
 వికృతి అంతయు ఒడబాసి వెల్గులీన
 రమ్య రూపాన దీపింప రహి వెలుంగ
 ముని మహత్మ్య మిది యంచు మోదమలర

వ. అయ్యుదంకునకు ప్రణామములు ఘటియింప ఆశీర్వదించి నీ వలన గాదెధన్యుండ నైతి నని కుండలమ్ముల తోడ నేగుటయు–

తే. స్నాన సంధ్యార్చి విధులేర్చ సమయ మగుడు
 ఆగి వటవృక్ష బదరికా ఆకులందు
 కర్ణ కుండలాల్ ధరిణియ కానకుండ
 దాచి పెట్టియు నది కేగ స్నానమాడ

తే. అనుసరించెడు సురరాజ ఆప్త గణము
 దొంగి లించుకు ఆగక దూరమేగ
 చూచి వెన్నంటి ఆ నాగు జొరిన బాట
 నాగ లోకాధిపుల కెల్ల నయము బల్కి

వ. కుండలంబులం గొని నాగ లోకాధిపుల మన్ననలం బొంది గురుపత్ని కా కుండలములు సమర్పించుటయును గౌతముడును సంతసించి శిష్యు గొనియాడుటయును సౌదామినికి వికల్ప ము బాపుటయును నీ తపో మహిమమునకు గురుభక్తికి మెచ్చితి. నీవింత వాడగుట నాకును గర్వ కారణమనిన జనమేజయుండు వైశంపాయనునితో–

క. అటు లేగిన యదు నందన
 వటపత్ర శయన గురుడును పరమార్థమునున్
 పటుతరులా యాదవులతొ
 యెటు బోయియు యేమి చేసె యెరుగం జెపుమా!

వ. అనిన యాతనికి వైశంపాయనుండు–

క. దేవకి నందను డట్టుల
 రైవత యాత్రా పరుడయి రా దీపింపన్
 దేవకు వసుదేవాదులు
 ఆ వేళట కృష్ణు గాంచి అమితోద్ధతులై

వ. యాదవకులం బెల్లరు బలభద్రదేవు పనుపున మహావైభవముగా యెదురేగి బలభద్రానుజుని తోడ్కొని వచ్చుటయును. కృష్ణుడు తల్లిదండ్రులకును తక్కిన పెద్దలందరకు నమస్కరించి కుశలం

బడిగి పాండునందనుల కుశలముపలికి వారల ముఖముగా పెద్దలకు నమస్కారములను ప్రీతి పూర్వకముగా మిగిలిన వారలందరి తోడను తదుచిత రీతుల సంభావించి పల్కి సమస్ధమును వినిచి వారిచ్చిన అభిమాన పూర్వక బహుమానముల నందజేసి సాత్యకీ సుభద్రలం గానుపింప జూపి అర్వాసీనుండై కూర్చున్న తరి వసుదేవుడు భారత రణ ప్రకారము ప్రస్ఫుటముగా వినిపింపు మన–

క. బహు దొడ్డది భారత కథ
అహములు పదు నెనిమిదైన అక్షౌణి జగన్
మహనీయులు భీష్మ గురులు
సహచరుడా కర్ణ శకుని సకలము మడియన్

వ. క్లుప్తముగా పల్కెదనని కౌరవుల తట్టు పదునొకండు అక్షౌణి సేనాధిపతులుగా–

క. పది దినములు భీష్ముండును
మది నొప్పగ నైదు నాళ్ళు మాన్యులు ద్రోణుల్
తుది మూట రెంట కర్ణుడు
కదిసియు బోరాడ్రి శల్య కౌరవ యోధుల్

వ. పదియవ దిన రణాంతమున భీష్ముడు శరతల్ప గతుండై ఉత్తరాయణము వచ్చుదనుక ఉండుటయును, దుర్యోధనుడు తొడలు విరుగ గొట్టబడి మడియుటయును అందరును జావగా అశ్వద్ధామయు కృపుడును కృతవర్మయు మిగిలి యున్నారనియును పాండవుల ప్రక్క భీమసేన దృష్టద్యుమ్నుల నేత్రుత్వమున బోరాడిన ఏడక్షౌణీ సేనలు పోరాడగా మేమార్వురము సాత్యకియుం దక్క మిగిలిన సర్వ సేనయు వీర సర్గ గతులైరనియు, యుయుత్సుడు పాండవులతట్టు కలియుటచే బ్రతికి పోయెననియు ఇదియ భారత రణరంగ ప్రకార మనియు పల్క సుభద్ర అన్నా! నీ అల్లు డభిమన్యుడు పద్మ వ్యూహమున కౌరవయోధ సైన్యముల నెల్ల చెల్లాచెదరు చేసి యెగసిన విధము చెప్పవైతివని గద్గదయై నేలబడి విలపించుటయును వసుదేవాది యాదవులు మనోవ్యాకులు రగుటయు అప్పుడు కృష్ణుడు వారలతో రణరంగమున నిహతులై వీరసర్గ మలంకరించిన వారికై విలపించుట తగదని యాదవ ప్రముఖుల నందర నూరార్చి శాంతి గొల్పుటయుం దెల్పి వైశంపాయనుండు–

కరిపురమున వ్యాసుడు పాండవులను అశ్వ మేధోన్ముఖులను జేయుట

సీ. రణపాప పరిహార రాజ్యాభి వృద్ధ్యర్ధ
వసుమతి పాలనా భరము దాల్ప

వేదాంగ వేద్యా వేదాంతకుని బోధ
వసుధ ధనము దేవ వసుధ త్రవ్వి
అశ్వ మేధము జేయ ఆధిపత్యము పెంప
భూసుర జనముల పూజలొలుప
ఉత్తర గర్భాన ఉదయించు బిడ్డపై
వంశవర్ధన మేర్చి వరల నౌగ
హిమనగ పాలప ఉర్వీతలంబున
ఖండ ఖండనగముల్ కనక మయము
మరుతుని దానాది మహిమముం దాచిన
బ్రాహ్మణ భృగువుల భవ్య ధనము

తే. త్రవ్వి తేవంగ వేవేగ తరలిరంత
ఉర్వి దవియు పాతాళ మూలమంట
రయము వేనవేల్ హయ గజ రథములందు
మోయలేనంత చెప్పంగ మోదమలర

వ. "వ్యాసో నారాయణో హరిః" యన్న వచనము నాధారముగా పాండు తనయులు హిమ నగమున నుండ వ్యాసుండు ఆత్మ యందు నెరిగి అచటి కరుగుదెంచి వారలచే పూజితుండై సర్వ మంగళ కరముగా భూదేవి కుబేర మణి భద్ర ప్రభృతి సత్పరిసర ప్రమదాధిప గణములకును భూత యక్ష నిక్షిప్త జనములకు భక్తిగొల్చి ధౌమ్యాది భూసురాశీర్వాదములుగొని రక్షాబంధనులై పరాశరాత్మజు పురస్సరముగా హస్తినకు–

తే. దివిజ సన్నిభు లందరు దీప్తు లవుగ
బంధు జనములు నృపకోటి భక్తి బార
యేరు బారిన విధముగా యేక బిగిని
అశ్వ మేదార్థ కార్యజ్ఞు లవని పతులు

వ. పాండవులు వచ్చి ముందుగా పెదతండ్రి ధృతరాష్ట్రునకు గాంధారికిని, తల్లి కుంతికిని పాదాభివందనములు గావించుటయును అక్కడ కృష్ణుండు–

ద్వారకా బంధు జనమ్ములతోడ కరినగరంబునకు వచ్చుట

క. యాగోత్సవ వార్త వినుచు
యేగం గోపాలకుండు యేతరుడగుటన్

తా గూడియు సర్వాత్మక
యాగాధ్వర కార్య కలన యాదవ ముఖ్యుల్

వ. కుతూహలురై రా కృష్ణుడు దేవకీ వసుదేవ పురస్సర అనుజ్ఞాతుండై బలభద్ర సాత్యకీ కృతవర్మాది సకల యాదవ బంధు జనమ్ముల తోడను రధాధిరోహణుండై ప్రద్యుమ్న చారుధేష్ణలతో సుభద్రం దోడ్కొని కతిపయ దినయానంద గోష్ఠుల కరిపుర ప్రాంతములకు చేరుచున్న వార్తలు విని ధృతరాష్ట్రుండును గాంధారియుం కుంతియుంబనుప యుత్సుకుండై యుయుత్సుండు విదురుం బురస్కరించుకొని ఆ యాదవతిలకు నెదుర్కొని భక్తి పూర్వకముగా దోడ్కొనిరా–

తే. కృష్ణ పరమాత్మ ధృతరాష్ట్ర కంజలించి
కుంతి గాంధారి పెద్దలం కూర్మి గొంచు
మధుర మధురాతి వాక్యాల మమత దెలియ
పల్కరించియు పాండవు పత్ని మురియ

వ. పెద్దల ఆశీస్సులం గొనియు నంత ఒంటి తోడుత దేవకీ వసుదేవులును బలభద్రుండును కురుకుల పెద్దలు ధృతరాష్ట్ర గాంధారుల జూడ నేగుటయును ద్రుపదరాజ తనయ కుంతియు సుభద్రను ప్రియంబున గారవించి అభ్యంతర మందిరమునకు పరివార వనితా జనంబులతో నేగుటయును యుయుత్సుడు విదురుడును ఆ యదు పుంగవ బలరామ దేవులకు ప్రణమిల్లి ఉచిత రీతిని విడిది సత్కారములు ఒనరించుటయును అత్తరి అంతః పుర వార్తావహులు పరుగుపరుగున వచ్చి అందరు విన–

క. బాలుం గనె ఉత్తర యన
ఆలోకన సర్వ జనులు ఆత్మోన్నతిమై
సాలోచన పరులగుటయు
బాలుడు మృతబాలుడనియు బావురు మనగా

వ. అందరును విషాద వేదనా చిత్తు లగుటయును రక్షాదక్షుండైన కృష్ణుండు సాత్యకీ ప్రభృతులతో పురిటింటి వైపు అనుగమనము సేయ అతనిం గని కుంతీ ద్రౌపదీ సుభద్రలు ఆర్తనాదము లెగపి చింతింపగాంచి శోకసమాకలిత మానసుం దగుటయును అప్పాండవ పత్ని డగ్గుత్తిక స్వరమున శోకతప్త యగుచు చేతులెత్తి నమస్కరించుచు పురుషోత్తమా! పరాత్పరా! దయామయా!

కుంతీ ద్రౌపదీ సుభద్రలు కృష్ణుని ప్రార్థించుట

క. సర్వము నీవే కావా
సర్వేశ్వర సర్వ మంగళ సర్వ శరణ్యా

నిర్వేదన చేయ నవదె
ఉర్వీభర సర్వ జీవ ఉద్ధరణుండా!

క. ఎంతటి పాపిని అగు నీ
కుంతియ నీ వూరకున్న గోవింద హరీ
సుంతయు యెరుగదు పాపము
కాంతామణి మాత్స్య తనయ కావుము బిడ్డన్

క. నారాయణ పరమేశ్వర
యీ రాయిడి దొలగ జేయ యెంతగు నీకున్
కారుణ్యుడ కావ జనుల
భూరమణీ సర్వ లోక పూజిత రమణా!

క. చూపుము నీ వాత్సల్యము
చూపుము నీ సర్వ శక్తి చూపుము కరుణన్
ఆపీ బ్రాహ్మణ అస్త్రము
దీపింపగ పాండ్వ కులము దీన శరణ్యా!

క. అల్లుని వంశము నిల్పుము
కల్లది కాకూడదన్న కావుము నన్నున్
అల్లుని బిడ్డను చల్లగ
తల్లీ బిడ్డలను పాండు తనయుల నిలలోన్

వ. అన్నా! ఇప్పుడు నీ వూరకున్న నరుడేమగు. నరునితోపాటు నేనేమైపోదు నెరుంగుదు వంత యు. కుంతి యేమగు. ధర్మజ భీములును మాద్రీ తనయులును యేమైపోదురు. ఇంత వరకు నీ చేసిన చేతలన్నియు వృధాయగు. ధర్మాధర్మము లన్నియు నీవ యెరుంగుదు. భరతావని ధర్మ పాలనారాహిత్య మగును కాదే? అధర్మ భారమును భూదేవి భరించనగునే? దయామయుండవు ధర్మ రక్షకుండవు. సర్వాత్మా సర్వమయా అమాయకురాలీఉత్తర. దాని మొగంబు చూచియైనను నా యీ బిడ్డ బిడ్డను సంజీవితుని జేయుము. చచ్చి పుట్టిన బిడ్డను ఉత్తరను అతని పాదముల పై బడవైచి యేడ్వ, ఆమెం లేవనెత్తుచు ఉత్తరా తనయునిపై చేయినిడి–

కృష్ణుడు మృతజాతుండైన పరీక్షితుని లబ్ధ జీవను జేయుట

క. ఇదె నా ధర్మంబగుచో
వదలిన ఆ ప్రాణ చయము వచ్చియు చేరిన్

కదలాడుట నిశువు మరల
పదిమందియు జూచుచుండ పదిలము గాగన్

క. విశ్వోద్ధారక సత్యము
ఈశ్వరమే నేన యగుచొ యింతటి తోడన్
అశ్వద్ధామాస్త్ర బలము
పార్శ్వంబై మృతపు బిడ్డ పదిలము నొందున్

క. ఇదె వైష్ణవ మాయ యనుడు
ఇదె నాదగు దివ్య లీల ఏమన వచ్చున్
ఇదె పరమాత్ముని చేతన
ఇదె దైవాన్నమ్మినట్టి ఇహపర గతియున్

వ. అని పల్కుటయును కృష్ణ పాదసన్నిధిని ఉత్తర చేతులలోని ఆ నిశువు దేహమున కదలిక పొడజూపుటయును అందరి ముఖముల ఆనంద రేఖ లుదయించుటయును, ఆ సమయమున–

క. అంబరము మెరసె దివిజులు
సంబరులై ఆడి పాడ్రి సుమములు గురిపిన్
అంబోరుహ పద్మాక్షుతొ
లంబోదరు పూజ జేస్రి లలనా జనముల్

వ. ఉత్తర బిడ్డ నొడిన బెట్టుకు సర్వాత్మమయుండైన శ్రీకృష్ణ పాదపద్మములకు నమస్కరించిన దగుటయు, కుంతీ సుభద్రా ద్రౌపదులు ఆనందాత్మన కన్నీటిధార లొలుక నాయనా! అనుజా! అన్నా! అనుచు ఆలింగనము గావించిన వారలగుటయును పాండవ కులవంశోద్ధారకు నాశీర్వ దింప మనుటయును–

క. పాండవ అనుజులు కృష్ణుని
నిండారెడు మనసు పొంగ నీ దయ మాపై
పండిన చేనై రాలగ
దండి గడించుటది మాదు ధర్మంబెపుడున్

వ. అంతయు నీ కరుణా కటాక్షము గాక మరేమనవచ్చు. పుండరీకాక్షా! పరమపురుషా! పరం ధామా! అనుచు అక్కున జేర్చుకొనుటయును అప్పుడు నంద యశోదానందనుండు గోవర్ధనోద్ధా రుండు కృష్ణుడు వారల నందర ఆదరపూర్వక సంభాషణముల లేవనెత్తుచు వినుండని–

తే. నాకు పరీక్షితుండన నయము వెల్గ
పాండవాన్వయ పరిరక్ష భాసురుండు

బాల కులర్ధ్న భూపాల్ను బహుమతింతు
వినుత బహు నూత్న వస్త్రాది విలువ నగలు

వ. ఆశీర్వదించి సమర్పించుటయును, ఆ బాలకుండె నీదు జనకుం డనుచు వైశంపాయనుండు జనమేజయునితో నిట్లను.

తే. సంతసంబెసగ కరిపుర సర్వ జనులు
దీప్తి గొల్పెడు దీపాల దివ్య శోభ
ఆడి పాడిరి వైభవ ఆఢ్యు లగుచు
అందలమ్మున ఉత్తరానంద్ను నునుచ

క. కులవర్ధన పరిరక్షితు
నెల దినముల బిడ్డ డగుట నియతోద్ధతులై
చలమెంచన ధర్మ తనయ
వలనొప్పగు అనుజు తోడ పలికెను యిటులన్

క. యాగోన్ముఖ కార్యమ్ముల
బాగుగ మన బావతోడ బంధుల తోడన్
యేగతి చేయంగ నవునొ
రాగంబొలుకంగ వలదె రక్షా విధులన్

క. ముందుగ కృష్ణా యనుచును
అందరు ధర్మజ అనుజులు ఆదర మొప్పన్
వందన మిడి ఆ బావకు
సుందరతర ఘోటకమ్ము చూపుట తోడన్

క. మొదలిడి వైభవ మెసగగ
సదయులు కూర్చుండ నౌగ చప్పర లాడ్గా
యెద దోచెడు వారాంగన
మధిరాక్షుల నియత పరచి మార్యాద్లెగయన్

క. అయ్యై వారల కనుగుణ
మయ్యై తెరగులను గూర్చి మహిమోద్ధతులై
సమ్యై కృత గూర్చి మిగుల
దేవ్యైకృత అశ్వమేధ దీప్తిత మౌగాన్

ద్వి. కస్తూరికా గంధ కలయంపు జల్లిరి – ముత్యాల తోరణాల్ ముదము గూర్చి
అన్న వస్త్రాది యెన్నెన్నొ దానాలు – తిన్ననౌ జనములు మిన్నంది పొగడ
చలివేంద్రముల్పెట్టి మల్లె పందిళ్ళు వేసి – పటిక బెల్లముల తోడ పసి పాపలకు పాలు
ఊరేసినుసిరికల్ ఉండ్రాళ్ల బంచి – కర్పూర పుల్లలు ఘనముగా పంచిరి
పాలు బెల్లము తోడ పంచభక్ష్యాన్నములు – చలువ పందిళ్ళలో సమకూర్చి యెంతొ
కూర్చుండ నెలకొల్పి కుర్చీల పీటలు – పండ్లు ఫలహారాలు పంచి యీయ
తృప్తులై జనములు ఆప్తితో చెలగ – అశ్వమేధా క్రతువు ఆద్యంత మగుడు దనుక
ధర్మరాజుని కీర్తి దశదిశల్ మ్రోవ – పరమాప్త శ్రీకృష్ణ వరదుడై యుండ

వ్యాసుడు శ్రీకృష్ణ సహితులై ఉన్న పాండవుల వద్దకువచ్చుట

ఉ. వచ్చె పరాశరాత్మజుడు ఘోటక యాగము నిర్వహింపనై
అచ్చెరువంద లోక జనమద్భుత మందను ఈప్సితార్థులై
సచ్చరితాత్ము డా పరమ శాంతుడు ధర్మజు నాదరంబునన్
ఇచ్చలు పోవ పాండవుల ఇక్కటు లన్నియు దీరిపోవగాన్

క. ఎదురేగియు అనుజులతో
సదయుడు ఆ ధర్మరాజు సంతస మెసగన్
యదు నందుని నందనుతో
పదిమందియు వెంట రాగ పదిలము దేవన్

వ. సముచిత సత్కారముల ప్రీతుడై సుఖాశీనుండై శుభగోష్ఠి నున్న సమయంబున నున్న సమ యంబున పాండవాగ్రజు డిట్లనియె.

చ. మునివర మీ ప్రసాదమున మోద మెలర్పగ హేమకూటమున్
కనుగొని చూడ గల్గితిమి కాంచన రాశులు కామితార్థమున్
తనియగ జేయనా తురగ ధార్మిక యాగము దీప్తి గొల్పగా
అనుపమ కీర్తి సంపదలు ఆమని గూర్చుచు రాజ్య మేలగన్

చ. అనవిని ప్రీతి నొంది యెచటచ్యుతు జూచుచు ధర్మ నందనా
తనియగ నెల్లవారలును ధన్యత గూర్పను కృష్ణుడుండగా
మనకిక అడ్డు లేదు విను మాన్యుడ లెమ్మిదె అశ్వ మేధమున్
జనవరు లెల్ల మెచ్చగను చయ్యన దీర్పుమ మెచ్చ దేవతల్

వ. అంత అంబుజ నాభుం డతనికి యిట్లనియె.

ఉ. వేదము శాస్త్రముం దెలియ వేద మునీంద్రుల ఆజ్ఞ మేరకున్
పోదము సర్వ సమ్మతము పూర్తగు యాగముం అశ్వ మేధమన్
ఆదరమెంచనా గురుత అశ్వము వెంబడి పోవు రక్షకుల్
సాదర సన్నధుల్ యెవరు సత్వర జూడుమ యాగ సత్క్రియల్

వ. అనగ నప్పుడు సత్యవతీ తనయుండు కల్పించుకొని మాధవా! ఆజ్ఞ యింకవేర యేమున్నది. ముందుగా అనుకున్నదే కదా! అయినను ఆచారక్రమము దప్పక కూరిమి నడుప గురువులు ధౌమ్యుల వారు ఉన్నారు. వారి వలన యెరుంగుము. మరియును వేదవిదులు మాన్యులు పైల యాజ్ఞ వల్క్య లును మరియు ఎందరో పెద్దలు గలరు. యగ కార్యములు వారి బుద్ధిన నడుపు మని పల్కుటయును. యాగశాలయందు వాడనగు సర్వమును స్రుక్సువాది క్రతుసాధనములును వంట పాత్రలు చదరలు పీటలు కలశములు మున్నగు వన్నియుం నూత్న సువర్ణ మయముగా చేయింప వలయు. ధూపదీప పళ్ళెరములు మున్నగు వన్నియును కనకమయము గావలె. భూరి దక్షిణలకు గాను స్వర్ణ సంచులు యేర్పడ జేయుము. ఇంద్ర కుబేరాది దేవతలుముగ్ధులై ఆశీర్వ దింప వలయు. వేద ప్రవచనము సామము నింగి కేగవలయు. సమస్త భూసురోత్తములను రా బిలిపింపుము. మంగళ వాద్యములు దిగంతములకు మార్మ్రోగవలయు. కాదు లేదను మాట విననవకూడదు.

క. ఘృతము తేనియ పూవులు
అతిగా సమకూర్చుటదియ అర్చన పాత్రల్
సతి పతులరు లక్ష వరకు
జతజతగా కూడి రావ జన్నపు వేళన్

క. కొబ్బరి బోండాల్బెల్లము
అబ్బో ఆ చెఱకు గడలు అబ్బుర పరుపన్
ప్రబ్బిన ఆ కర్పూర గడలు
అబ్బురమా గంధ వాస్న లాహా యనగాన్

తే. సామ సంగీత వాద్యాలు చాల చెలగ
వేదవిద ఘోష దిశలెల్ల వినుతి కెక్క
ఆటపాటల నృత్యాలు హాయి గొల్ప
పిండి వంటల భోజనంబు దండి కుడువ

వ. సమస్త యేర్పాట్లను గావింపు మనుటయును–

క. వేదోక్త విధి విధానము
ఆదరమున విడువ బడిన అశ్వము దిరుగన్
యే దిక్కుల బో నైనను
సాధించుకు రావలయును సమ్మద లీలన్

వ. ఇక్కడ క్రతువిధానము సాంతము అనుకూలముగా మేము చూచుకొందుము. బద్ధ కంకణు డవై గుఱ్ఱము చుట్టి వచ్చువరకును నీవుండ వలయును. వచ్చు యీ చైత్ర పున్నమి మంచిది. అశ్వమును విడుచుట కనుటయును సంసిద్ధుడై ధర్మజుండు పాండవపత్ని సమేతుండై మంచి ముహూర్తమున యజ్ఞ దీక్షితుం డగుటయును.

క. తురగాశ్వము రా జూసియు
తిరుగాడియు రాగలదిది దిక్కుల దిరిగిన్
తిరముగ గట్టిరి నుదుటను
వరవీరులు పట్టి దీని బంధించినచో

క. కరుణేమియు లేక నరుడు
తిరముగ శిక్షించి తీరు దీనిని గొనగాన్
పరకార్యము మేలుకొనుడు
శరణన్నను విడువబోడు శర్వుని నైనన్

వ. అని రాసినరాత బాగున్నదనియును భీమసేనుడును నకులుండును రాజ రక్షకులుగా నుం దురనియును సహదేవుడు అంతఃపుర సమాచారములు చూచుకొను వాడనియును వ్యాసుడు పల్కుటయు–

తురగము వెంట రక్షకుడుగా అర్జునుని నియోగించుట

క. ఘనుడవు అర్జున నీవే
జనులెందరు అడ్డుకొన్న చాతురి మెరయన్
అని జీల్చియు రానేర్తువు
మన రాజ్యము పెంపు గూర్ప మహిమోన్నతుడా!

క. తురగము వెనుకనె బోవుము
వరకార్యము దీర్చువాడ వాసవు నైనన్
తిరముగ సరిజేయ గలవు
తురగముతో దిరిగి రమ్ము దుర్దమ శిక్షా!

వ. అని పల్కి ధర్మరాజు అశ్వమేధ దీక్షా కంకణ బద్ధుం డగుటయు. అనునిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజుపౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ ప్రణీతంబైన –: శ్రీమదాంధ్ర మహాభారత అశ్వమేధ పర్వ తృతీయాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

అశ్వమేధ పర్వము చతుర్థాశ్వాసము

శ్రీ కూర్చుత సర్వ జయము
నీ కల్మగు చెలిమి బలిమి నీరజ నయనా
ఏకత్వము సిద్ధించగ
చేకూర్చును అశ్వమేధ చింతన యెంతన్

ధర్మరాజు అశ్వమేధ యాగాశ్వమును వదలుట

వ. దేవా! వైశంపాయను డప్పుడు జనమేజయ మహారాజుతో మీ తాతలు పాండవులు అశ్వమేధ ము చేయువారలై వ్యాసమునీంద్రుల అధ్వర్యమున దేవకీ నందను నాదరంబున కురురాజన్యుల ప్రజానీక ప్రార్ధనమున సర్వజనానంద ప్రమోదమ్ముగా ఆత్మీయుల అన్నదమ్ముల అభిమతార్థమున ధర్మ పరుండైన ధర్మరాజు ధౌమ్యాది ఋత్వికుల ఆశీర్వాదములు గొని వ్యాసుడు దెల్పిన శుభము హూర్త ఘడియలలో యోగాద్వీక్షుండై పాండవ పత్నీ సమేతముగా మంగళాశాసనకర అభ్యంగన స్నానము లాచరించి వేదోక్త ప్రకారవిధి విధాన సంకల్ప వినాయక పూజాదు లొనర్చి అశ్వమేధ యాగబద్ధ కంకణములు మణికట్టుల ధరియించి దీక్షా సంకలితుండై ద్రౌపదీ సహితుండై యాగ శాల యందు రక్షాధ్వర పూజ లొనర్పం జేయించి అశ్వము నలంకరించి రక్ష పూజన మొనర్చి–

క. యాగార్ధ విషయ పట్టిక
బాగుగ వ్రాయించి నుదుట బాగుగ గట్టిన్
సాగిడ జేసిరి అశ్వము
జేగీయత జుట్టి రావ జేజేలెగయన్

వ. వెంట యాగ రక్షణా దక్షుడుగా పాండవ మధ్యముం దర్జునుండు సభట సందోహ సము చిత పరివార గణంబులు గొల్వ నేగుటయును, ప్రజలు సంబరము లెగయ స్త్రీ బాల వృద్ధ సహి తము ఉచ్ఛగతి–

క. జయము జయంబగు జగతికి
హయమేధా ధర్మ జనులు అభయం బనుచున్
హయమది పరుగులు తీయగ
నయ మేర్పడ ఉత్ర దిశగ నాయని వెడలిన్

వ. అది త్రిగర్త దేశము చేరువగా బోవ నేగుటయును జయశబ్దము ప్రతిధ్వనింప–

అర్జునుడు త్రిగర్తులతో యుద్ధము చేయుట

క. బలగర్వులా త్రిగర్తులు
చలమెంతన బోరనైన చాతన పరులున్
అలవారల నెదిరిం చన
వలనొప్పరు యెంతలైన వాసవ సములన్

వ. తండ్రి తాతల ముందు నుండియు స్వాతంత్ర్య ప్రియులు. క్షత్రియ ధర్మ పారీణులు.

క. అలనా పాండవు నశ్వము
తల వాకిలి కరుగు దెంచ తమక మ్మెరయన్
బలదులు పట్టంగ నైన
చలమెంతన అర్జునుండు చెప్పియు చాలా

వ. ఇది భారత కురుకుల సంభూత పాండవ వంశ ధర్మపరుండైన–

క. యాగాశ్వము ధర్మ సుతుని
సాగింపుదు అంద రొకట సమ్మతి మతులై
వీగుదు రడ్డము పోయిన
బాగుగ యోజించు కొనుడు భండన ముడుపన్

క. అనవిని యా సూర్య కులుడు
వినుడీ యీ చంద్ర కులుని వీరత పల్కుల్
మన పెద్దల మడియించిన
మనుజాధిప వదరు బోతు మననేలావన్

వ. అనుచు నందరు కూడిరా త్రిగర్తాధీశుని పౌత్రుడు సూర్య వర్మ నేతృత్వంబున యెల్లరుం గూడి అర్జును నెదిరించి నిల్చినవారల–

క. నిశితపు శరా పరంపర
యశః కరుండా విజయుడు యార్జవ యుక్తిన్
నిశచర రాక్షస బలదుల
వశవర్తుల గాగ జేసె వసుధకు రాలన్

వ. అట్టి యెడ ఆతని తమ్ముడు కేతువర్మ అనుశూరుడు సర్వసైన్య సన్నద్ధుండై గాండీవిపై కెగసి నిశిత శత ధారా శరపరంపరలు గురిపి అలమట బెట్టం అర్జునుండు–

క. వారల నందర నొక్కట
ధీరత నెదిరించి మించి తిమ్మిరి వాయన్
మారణ హెూమాగ్ను లెగయ
తోరణ పక్తిం శరముల తొలగగ జేయన్

వ. సూర్యవర్మ అనుజన్ముడు ధృఢవర్మ అను నాతడు చతురంగ సమర సేనా సన్నద్ధుండై–

క. నరుపై దలపడి నొక్కట
శరజాలమ్ములు విరియుచు సాహస ఫణితిన్
తరమెంచన యుక్కు మిగిలి
పరిపరిగా నిల్వరింప పార్థుం డంతన్

వ. అర్జునా! అశ్వ వెంట వెళ్ళుచున్నావు. జాగ్రత్త సుమా! మహా భారత రణరంగమున–

క. చచ్చిరి యోధాగ్రణులరు
నిచ్చలురై వీర నారి నిల్చిరి బిడ్డల్
సచ్చరితులు నృప బాలలు
విచ్చలవిడి జంపబోకు వీరత జూపిన్

వ. అని అన్నగారు హెచ్చరించి పల్కిన మాటలు మది దలంచి ప్రాగ్జోతిష పురాధీశు భగదత్త నాయనిపై–

క. కరమున బట్టియు ధనువున
శరజాలము గుప్ప వాడు సాహస ఫణితిన్
భరమౌచును యెదురొడ్డియు
నరు శరముల నడ్డలేక నయవిదు లగుటన్

వ. కరుణించి లాలించి ప్రీతిపూర్వకముగా–

క. ఆదరమున ఆహ్వానిృదె
మేదురుడా ధర్మ తనయు మేధావనికిన్
సోదరులతొ రారమ్మని
తా దరలెను అశ్వగతుల ధన్యత వెలయన్

అర్జునుడు సింధు దేశాధిపతులతో యుద్ధము చేయుట

వ. యాగాశ్వము సింధు దేశ భూభాగముల కేగుటయును సైంధవు పుత్రపౌత్రులు భారత రణ

రంగ పూర్వ వైరము నెంచుచు ఆ పాండవ సైంధవమును–

తే. గుట్టు చప్పుడు కాకుండ పట్ట నగుట
వెంట నేగిన పార్థుండు అంటి వేగ
అన్న ధర్మజు మాటగా అంప గురిపి
అడుగు ముందుకు రాకుండ నడ్డ వారు

తే. వారువమ్మును దాచియు వలయ మేర్చి
యేడ బోదువు అర్జునా! యీడకొచ్చి
గెల్చుకొందువ రణధీర నిల్చి మాతొ
అస్త్ర మహిమను చాటుకో హయము గొనగ

వ. అనుచు వారెల్లరును ఒక్క మొగిని సైంధవ వాహినులతో–

తే. చుట్టు ముట్టిరి వారెంతొ దిట్టలగుట
అంప వానలు గురియుచు అర్జు్న పైన
అడ్డి నిల్చిరి రధమును అశ్వ తతుల
అడుగు ముందుకు రాకుండ అఖిల సేన్ల

వ. వార్ల పౌరుషమునకును క్షాత్ర గుణ సంపన్న చావుకు వెరువని రణోత్సాహమును ధైర్య సాహసములను మదియం దెంచుచు మెచ్చుచు అన్నగారి మాటలను తలదాల్చి స్త్రీ బాల వృద్ధుల చంపరాదను బుద్ధిన–

తే. చెప్పి జూచెను పార్థుండు చెన్నుమీర
బుజ్జగించుచు యెంతేని పూని ధనువు
నారి సారించి నినదించె నభము విరుగ
మారు మ్రోయంగ నల్దిశల్ మరల మరల

వ. అప్పడా భీకర ధనుష్టంకార శబ్దజాలమునకు సింధు దేశాపరివేష్ఠ నానాదేశ ప్రజానీకము లెల్లరు దిగ్భ్రాంతు లగుటయును విజ్ఞులైన పెద్ద లెల్లరు ఇది వాసవేంద్రుని సుతుడైన పాండవ మధ్యముని ధనుష్టంకారముగా నిశ్చయించుకొని కొనియాడుటయును హత శేషంబైన సింధు రాజ కుమార సైన్యంబు లెల్లను దైన్యంబునొంది భీత మనస్కులగుచు రణోత్సాహ ముడిగి తిరో న్ముఖు లగుటను రాజకుమారులు మగుడ యుద్ధమ్మునకు బూనుటయును అ ప్పురంధర నంద నుండు రణభూమినిలిచి రధిక ముఖ్యులతోడం ధర్మరాజుని వాక్యతాత్పర్యములు వినిచియాగాశ్వ రక్షకుడుగా–

తే. ఇంద్ర సూనుడు అర్జునుం డెత్తి వచ్చె
గెలువ గలవారె మీకెల్ల కీడు మూడె
యజ్ఞ అశ్వమ్ము వీడుచో అసువు లుండు
ఆశ లేకున్న ఆయుధాల్ అంటుడంచు

తే. పల్కుచుండంగ దుస్సల పరుగు లిడుచు
అన్న అర్జున కావవే అల్లు్ని తనయు
నాదు మనుమని నీ వాడు ననుచు పలుక
నేల మోపియు ధన్వట నిలువరించి

వ. దుస్సల కన్నీటిం దుడుచుచు అదరంబున మూర్ధమ్ము నంటి లేవనెత్త అల్లునికినై ఆత్మీయతం అశ్రుల నిల్చుదాని నక్కున జేర్చుకొన దుస్సల, అన్నా!

తే. ఐనదానికి వగవగు ఆత్మ నెంచి
ముందుకురుకుము అర్జునా మోదమలర
అశ్వమేధమ్ము గావింప నౌగ దలతు
తురగ మిదె గొమ్ము కరుణించి దుస్స్ల గావ

వ. మనుమని సేనల పార్థుని పాదాక్రాంతులుగా జేయ–

తే. సంతసించిన వాడల్ల సైంధ్వ మంటి
సర్వ సైన్యాలతోడుత సాగ నగుచు
మణిపురా దేశ ప్రాంతాల మసల నౌత
బభ్రువాహను దేతెంచి ప్రభ వెలుంగ

తే. తనదు జనకుండు రానౌత ధర్మ మేర్చి
జయ నినాదమ్ము నినదింప సాగి మ్రొక్కి
వీర తనయుడ నీదైన వీరతెంతొ
తేజరింపవె యుద్ధాన్ని తెగువ జూప్ట

తే. అశ్వరాజము యెవరిదో అపుడు దెలియు
తండ్రి మించిన బభ్రుడీ తనయు డనగ
ధర్మ రాజును భీముండు తల్లడిల్ల
అమ్మ గూడను మదిలోన ఆర్తి బోవ

తే. అనుచు ధన్వెత్తి మదిలోన అమ్మ దలచి

నాగ విద్విషాగ్ను లెగయు నారసముల
మించిమించెను పార్థయుం యెంచి మిగుల
విద్విషాగ్నులు శాంతింప వెన్ను దలచి
తే. అమ్మృతోత్సవ సాయక మస్త్ర తతుల
నాగరాజులు భీతిల్ల నయము గదుర
గరుడ రక్షణ వెలయించి గర్వ మణచ
ఉల్చి మా నాగ తనయుపై ఉరవటించ
వ. బభృవాహనుడు అపరిమిత క్రోధనుండై –
క. నరు శరజాలము నెల్లను
తిరముగ నాకాసమందె తెగచుచు తృటిలో
కరితురగాధిప సేనల
కరుణేమియు లేక ద్రుంప ఘనుడా నరుడున్
క. తనయుని మెచ్చుచు యెంతో
తన వచ్చిన కార్య గతుల తలచుచు మదిలో
అని జేయుచు అస్త్ర కలన
తనయుని శస్త్రా స్త్ర శక్తి తననే కదుపన్
క. తప్పదు అనుచుం సుతుపై
గుప్పించెను పార్థు దస్త్ర కోటులు వరుసన్
తప్పించు కిలావంతుడు
నిప్పులు గురిపించ నరుడు నేలకు ఒరుగన్
వ. అప్పుడు పాండవు సేనానాయకు లెల్లరు హాహ కారంబులు వెట్ట ఉలూచి పరుగు పరుగున యేడ్చుచుం వచ్చి పతి సుతులం జూచుచు–
క. ఎంతటి వారణ వీరులు
ఎంతటి పాపిష్ఠి నైతి యీ గతి పట్టెన్
సంతోషము గూర్తు నంచు
ఎంతో ఆశించి యుంటి నేమన వచ్చున్
క. తండ్రీ తనయుల పోరది
గండ్ర తనంబనియు దెల్సి కాదనకుంటిన్

ఉండ్రా యని పలుక నైతి
తండ్రిని ఒరగంగ జేయ తగునే నీకున్

వ. అనునంతటి లోన చిత్రాంగద అరుగుదెంచి నేలం బడియున్న పతిని జూచుచు కన్నీరు మున్నీరుగా యేడ్చుచు ఉలూచిం తిలకించి అక్కా!

క. సతి పతులకు సమము సుతులు
పతి యెక్కుడు సుతుని కంటె పడతికి యెపుడున్
పతి నెంచుట సౌభాగ్యము
సుతుడెంతయు మిన్న యైన సుదతీ జనికిన్

వ. కావున పతి ప్రాణముల కాపాడుకొనుట మన కర్తవ్యంబన తెలివొంది ఉలూచి తండ్రి కడ కేగి ప్రార్థింప–

ఉ. నాగ కులావనీ పతులు నల్వురు వేగమ వచ్చి మెచ్చుచుం
బాగుగ నున్న వాడితడు బాధల కోర్వమి మూర్ఛనొందుటే
వేగగ నేల మీర లిటు వేగమె తెండని సంజనీ మణిన్
యాగము పూర్తి గావగను అందర మొక్కట పెంపు గూర్పగాన్

వ. అనుచు సంజీవనీ మణిందెచ్చి యులూచి పతిని సంజీవితుం జేయునంత పండుకొని లేచిన వానివలె పార్థుండు లేచి చూచుడు నాగ కులోద్భవు డిలావంతునితో యులూచియు సంతోషం బున చిత్రాంగదను జూపుచు, నాథా! మా తప్పు మన్నింపుడు. మీరలు సుఖంబుండు టదియ మహా ప్రసాదము అనుచు హయమును దెచ్చి చూపుచు ఆనంద సాగరమున దేలియాడుటయు ను మరియు అందరము యాగ రక్షణార్థము మీ వెంట నుందు మనుటయును పార్థుండు సం తసించి సతులం తనూజు నక్కున జేర్చుకొని ముద్దాడుకొనుటయును. ఇది అంతయు ఆ నారా యణుండీ నరునిచే ఆడించిన మాయా నాటకమని తలంచుటయును.

ఉలూచి అర్జునునితో వసువుల కోప ప్రసాదముల నెరింగించుట

క. అప్పుడు పెనిమిటి తోడన
చెప్పెద వినుడని ఉలూచి చెప్పితి సుతుతో
ఒప్పని వారలు వసువులు
తప్పదని శిఖండి గూడి దయలేకేమిన్

క. భీష్ముని ద్రుంచితి రది ఆ

యుష్మంతము గాదని యుద్ధతి పలుకన్
భీష్మించియు శరణడిగితి
కూష్మాండము కూలునట్లు కొమరుని చేతన్

వ. నేలం గూలుట కతమున దోషము పరివృతవ ుగునని గంగా స్నాన మాడవచ్చిన వారలు ఆ గంగామాతతో పల్కుటయును. సుతు చేతిన ఓటమి విజయమ్మే జనకుని కైనను విజయునికై నన్ అని పల్క యీ విధముగ ఇప్పుడు మీపై తన తనయుని బురిగొల్పినట్టి పాపిని అనుటయు ను. అంత విజయుండు అంతయు మనమంచికే ఆ ఆది నారాయణుని లీల లన్నియును పాప ము గాదనుటయును చిత్రాంగదతోపాటు ఉలూచీ తనయులు సంతుష్టాంతరంగులగుటయును.

క. సుతు గూడ్కు మీరలిర్వురు
అతి వైభవ హస్తిపురికి అందరు గూడిన్
పతి మెచ్చగ వచ్చుటదియ
ధృతిమంతుల లక్షణమ్ము దూరం బనకన్

వ. అని చైత్రమాస పౌర్ణమి నాటికి వచ్చునదిగా వారల నెచ్చెలించి–

క. యాగాశ్వము వెంబడి తా
సాగెను ఆ అర్జునుండు సత్వర గతుడై
ఆగక అశ్వ మ్మేగుచు
జేగీయత మగధ భూమి జేజేలగుటన్

వ. అ ప్పుర రాజ గృహాధిప మేఘసందియను నూనూగు మీసాల నూత్న యవ్వనుండు జరా సంధు పౌత్రుండు దానింగని సంబరపడుచు–

క. ఎక్కడిదీ యశ్వంబని
చక్కని ఆ ఠీవి చూపు చలమౌ పట్టన్
నిక్కము నృప కోటి కగును
నిక్కియు చూచుచు నుండె నెటకో పోవన్

వ. అనియు దగ్గర కేగి ముఖ పట్టికను చూచుచు ఇది పాండవేయుల యాగాశ్వము గా దోపు. దీనిం బట్టి ఎంతటి బలదర్ప గర్వితులైన వారలతో బోరిన కదా మేటి యనందగు. మా వంశ పూర్వ గౌరవములు వెల్లి విరియు ననుచు పట్టి బంధింపం జేయ –

జరాసంధు పౌత్రునితో యుద్ధము చేయుట

క. కని వాసవి యా బుడుతని
చని నూత్నవ యౌవనాంగు చాలగ దలచిన్
పసదన్నిన బాలువంచు
మనసందున అన్నగారి మాటలు కదలన్

ఉ. ఎవ్వరి వాడ వీవనుచు ఏమిట బట్టితి యాగ అశ్వమున్
అవ్వరొ నీకిదిం దగదు అధ్వర కార్యము అడ్డగించుటల్
కవ్వడితోడ బోరనయి కార్ముక మంటిన యెంతురె మదిన్
నవ్వరె యెవరేనియును నాయని బోరను చిన్న వానితో

వ. కావున నేను నీతో యుద్ధమునకు ముందుగానేగను. నీవును అటుల రావలదు. పిన్నవాడవు.

క. యాగాశ్వము జేగీయము
ఆగదు యెవరడ్డమైన అంతర మెరిగిన్
మ్రోగింతును జయభేరులు
యాగము పరిపూర్తి యౌత ఆగమ విధులన్

వ. అనవిని ఆ మేఘసంధి పాండవ మధ్యమునితో –

క. పట్టిన పట్టది విడువను
దిట్ట తనము గాదు మగధ దేశీయులకున్
కట్టిన ఘోటము విడుపను
పట్టుడు విల్లంబ్లు వేగ పటుతర యుక్తుల్

వ. అనుచు యెంత చెప్పినను వినక పోవుటచే ద్వితీయ క్రమ యుద్ధోపాయమ్మున–

క. మెచ్చితి నీదగు ధైర్యము
సచ్చరితులు మాగధులని సంబర పడులా
నచ్చిన తురగము లిత్తుము
హెచ్చుగు వీరుడవు గూడ యెలమిని గూర్చిన్

వ. అనేక విధములుగా సహకరించ నగునట్లు–

క. భేదము తగదని మనలో
ఆదరమును జూపనౌదు అందరు మెచ్చున్
సాదర మార్గము సఖ్యత
కాదుర యుద్ధాన్కి పూని కార్ముక మంటిన్

వ. అనునంతన ఆ మాగధుండు అవనిని పట్టిన్-

క. ధనువెత్తియు లాఘవమున
కనుమిదె నా లావదెంతొ ఘనతర యశుడా
వెనుదిరుగుము వచ్చినటుల
అనుచు యిన్నూరు శరము లాదట గుప్పన్

వ. ఆ బాలుని శర లాఘవమున కబ్బురపడుచు మనమున ధనంజయుండు-

క. అన్నిటి నట్టే ద్రుంచెను
కన్నుల కనబడగ నీక కార్ముక మంటిన్
యెన్నెన్నో తుంట లగుచు
మిన్నున కెగయుచును దూర మేగగ నెంతోన్

వ. మరియు నంతే కాకుండ అతనికి తగులకుండ అతని రథ టెక్కెము పైనను ఛత్రము పైనను చక్రముల పైనను తూణీరము తూలిపడు నట్టును కార్ముకము విరుగు నట్లుగను మరిన్నూరు శర ముల నొక్కపరి గుప్పించి అతని కిరీటము నేలం గూల్చిన రథిక సాథు లిర్వురును విస్మయము చెంది నేల కురుకుటయును పౌరుష పరాక్రముడైన ఆ జరాసంధ పౌత్రుడు శిలా సన్నిభమైన తన గదా దండమును ధరియించి గాండీవిపై కెగయుటయును, పాండవ మధ్యముండు మేరు సన్నిభ తనదు గదతో దానిని తత్తునియలు అగునట్లు దూలనేయుటయును దానింగని చతురం గ మగధ సేనావాహినులు హాహాకారములు పెట్టుచు పాదాక్రాంతు లగుటయును.

తే. మేఘసంధియు మాఘదుల్ మేదిం బడ
చాలు చాలంచు పార్థుండు బాలు నెత్తి
సాహసింపగ చాలించు సమర మింక
అనుదు వారెల్ల సంతుష్ఠ లగుట దెలసి

వ. అందరు వినుచుండ ఆదరమున జరాసంధ పౌత్రుని దగ్గరకు తీసికొని-

తే. వైరమూనుట తగదింక వైభవుండ
చెలిమి గూర్చుకు రమ్మిక చైత్రమాస
పౌర్ణమీ తిథి నాటికి పౌరవులతొ
యెల్ల జనముల తోడ యెలమి చెలగ

తే. ధర్మ పాలన మీదేర్ప ధర్మ సుతుని

అశ్వ మేధమ్ము జయమౌగ అవనియందు
సహకరించుట నీదైన సద్గుణంబ
పూజనీయుడ యెంతేని పుణ్య చరిత

వ. అని ఆహ్వానించి అశ్వమును విడిపించుకొని దాని వెంట అంగ వంగ కళింగ చేది పౌంద్ర జనపద ప్రాంతమ్ములు నిరపేక్షణియముగా జయభేరులు వెలయించుచుం దాటుకొని దక్షిణా పదాంధ్ర ద్రవిడ కర్ణాట కేరళ దేశాధి పతుల నెల్లరుం ప్రీతిపాత్రముగ ధర్మానుజు వాసవ సుతు నకుం సహకరించుటయును. వారెల్లర నభినందించుచు ధర్మజుని ధర్మపుత్రుని అశ్వమేధమునకు ఆహ్వానించుచు అర్జునుండు తురగము వెంట పశ్చిమాబ్ధి తీర దేశమ్ముల జయవిధిం దాటుకొని ఘూర్జర పుర జనానీకములచే పూజ లందుకొని పంచనదము ప్రవేశించుటయును.

తే. పంచనద గంగ గాంధార పాలకుండు
శకుని వంశజ బాలుండు శౌర్యశాలి
ధీరతనయుండు తావచ్చె తేజరించి
అర్జునాఖ్యుని యెదిరించి అశ్వమంటి

తే. వైరమెంచుచు మదిలోన ధైర్యమూని
సర్వ సైన్యాలు వెంటరా సమర మేర్చి
ధిక్కరించుచు తనదైన ఉక్కు మిగుల
శతశరమ్ములు నిగుడించె శస్త్ర మంటి

తే. అవియు తుత్తు నియలవనా అస్త్ర శస్త్ర
అర్జునాఖ్యుని శరధాటి లంటి విరుగ
మరల గుదిగుప్పె మున్నూరు మహిత శరము
వానినన్నింటి దునుమాడె వాస్వ సుతుడు

వ. మరియు గాంధార సేనలు యెన్నెన్ని విధముల శర పరంపరాయుధములు గుప్పించినను అర్జునుండు బాలుర వధింప వలదని అన్నగారు పల్కిన మాట నెంచుచు ఆయుధ విధ్వంసము చెయుచుండెనే కాని అవని పతుల నొక్కనిం శరాఘాతమ్మున నొంపదయ్యె. దానిం అలుసుగా గొని గాంధార సేనావాహిని గాండీవధన్వునిపై వాడి వేడి శరపరంపరలు గుప్పించుటయును చూచిచూచి పాండవమధ్యముండు తనదైన సమ్మోహనాస్త్రము వదలుటయును దాన గాంధార సైన్యము లెల్లను స్తంభీ భూతు లగుటయును దానిం దెలిసి–

తే. మంత్రి వర్యులు గాంధార మహిళ జనము

రక్ష రక్షంచు అర్జునా రక్ష యంచు
వేగ చనుదెంచి ప్రార్థింప విశద శరుడు
తురగ మిచ్చిన రక్షించి తొలగనౌదు

వ. అనిన ఆ మంత్రి మహనీయ మహిళలంత తురగ మిచ్చియు శరణన్న తొలగి అతడు–

తే. ఆదరమ్మున రండని అందరొకట
ధర్మరాజుని యాగాన్కి ధర్మబుద్ధి
అతిథి మర్యాద లొందుడీ అవని పతులు
సంతసింపంగ మదిలోన సఖ్యతెంచి

వ. అని పల్క నా అశ్వ మపుడు తనదైన దారి నెరిగినదిగా –

క. కరిపుర దిశగా నడువను
వరదాభయ కృష్ణ యంచు వాసవ సుతుడున్
హరి సంకీర్తన బాడుచు
తురగముతో తనదు రాక దూతల వలనన్

వ. వినిపించిన వాడగుటయు సమస్త రాజన్యులమధ్య నిండుకొలువుండిన అయ్యజాతశత్రుండు.

క. తమ్ముల రా కబురంపియు
యిమ్మహి విజయమ్ము చేసి యిటురా హయమున్
సమ్మతితో తెండు విజయు
అమ్మకు యీ వార్త దెల్పుడంచును పల్కిన్

వ. అనిల నందను ఆననం బాలోకించి–

తే. మాఘ పున్నమి యీనాడు మనకు తడవు
రెండు నెలలుండె యీనాట్కి రేపనుండి
శీఘ్ర గతులము గావలె సిద్ధ బరుప
వలయు నన్నియు లెండని పల్కుటయును

వ. మరియు మేధశాలయు వంటశాలలు విడిది పందిళ్ళు మున్నుగా వేయవలయు. ముందుగా ముని జనమ్ములకు పురాధిపులకు మందిరములు మణిమయ సుందరముగా పచ్చ తోరణముల తో యేర్పరుపవలయు యేర్పాట్లుచూడ నగుననుటయును, తమ్ముల పురస్కరించుకొని ఆ కుంతీ మధ్యముడు ముందుగా–

క. ముని జనముల గొనిరా బ్రా

హ్మణులచె కబురంపి యాగ క్రియకున్
జననాయక నాయకులకు
అనువగు దూతలను బంపె ఆదరమొప్పన్
క. పురమెల్ల మంగళప్రద
విరివెల్గుల కాంతులీన వీధులు నగళుల్
హరినామ కీర్తనలతొ
సిరి పచ్చల తోరణాల్తొ సింగారింపన్
క. అందియు ఆహ్వానమ్ములు
సందడిలగ సాగి వచ్చి సద్బుధ జనముల్

వంది జనమ్ములు పాడను
అందరికటు ఆదరంబ అభిమత సిద్ధిన్
క. వచ్చిరి నానాదేశపు
సచ్చరితులు రాజులంత సంబర పడుచున్
తెచ్చిరి కాన్కలెన్నో
యాగ యోగ్య లెంతయు తగుగాన్
క. మునివర ధరణీసురులును
అనయము ధర్మార్థు లగుచు ఆనందింపన్
కననౌచని పరమాత్ముని
దలచుచును యాగ మహనీయతయున్
క. పిలుచుకురా రాజాజ్ఞగ
వలనొప్పగు యాగ కరణ వారక విధులన్
తలకొక యూతగు చేతల
అలవచ్చిరి అంద రొకట అతివలగూడిన్
క. సర్వము బంగరు మయముగ
నిర్వర్తింపగను యాగ నిర్ణయ మనియున్
గర్వోన్నతి దేవ మునులు
ఉర్వీ జనులెల్ల బొగడ ఉద్యోగింపన్

వ. సాక్షాత్ పరాత్పరు డేతత్పరుడై సర్వము సమకట్టింప వ్యాస మహా మునీంద్రుల అధ్వర్యము న ధర్మరాజుని అశ్వ మేధ యాగమునకు నారదాది దేవ మునిపుంగవులతో పాటు సమస్త భూ సుర గణంబులును తరలిరావ దేవేంద్ర వైభవముగా తేజరింప–

సీ. లక్షకో ఘంటిక లక్షింప మ్రోయనై
నిత్యాన్న సత్రాలు నెరప నెంతొ
అధ్వరంబది వెల్గె ఆహరహ పూజ్యమై
అవని దేవత లెల్ల ఆత్మ పొంగ
వేద మంత్రాగ్ని విశదంపు గోషణ
దివిజ సన్నిభు లెల్ల దీప్తి గొనగ
గురుతర భూసుర గోదాన భూదాన
దశదాన విధులెల్ల ధర్మజుండు

తే. ఎన్నడెరుగని విధముగా మిన్న గూర్ప
చూడ వచ్చిన వారెల్ల చోద్యమనుచు
సత్య ధర్మమ్ము గాపాడ సద్గుణుండు
ధర్మ రాజుడె రాజంచు ధరణి బొగడ

తే. సరస సంగీత సాహిత్య సాల గరిమ
నందనోద్యానమై యొప్పె నగర మెల్ల
పాట బాడుచు జనులెల్ల పాండవేయు
నంద నందను లౌగ ఆనంద కేళి

వ. అట్టి యెడ యాగ కర్త యగు ధర్మరాజుని ఆదేశమున పాండవ మధ్యమునిమరియు కవలల అనుగ్రహ దాతృత్వ శీల పాటవమున సమస్త జనంబులును అధిక ఆనంద సంతృప్తు లగునట్ల వెలలేని కాన్కల తోడను వస్తు వాహన పరికరముల తోడను బహుమాన పుస్కరులం జేయనట్ల గుటయును పిల్లలందరకును ఆట వస్తు తినుబండారములు విరివిగా నొసంగుటయును స్త్రీజనం బులు కుచిత వస్త్రాలంకార భూషణ శోభితు లగుటయును వృద్ధ జనమ్ముల ఆశ్రయోపాదులు కల్పించుటయును మృష్టాన్న సంతృప్తులం జేయందగు నాజ్ఞ లిడుటయును

తే. ద్వారవతి నుండి కరిపుర ద్వార గతుల
యాదవాన్వయ సంస్థుత యాదవుండు

కృష్ణ పరమాత్మ యేతెంచి కృప దలిర్ప
పాండవాగ్రజు కడకేగి పార్థు రాక

వ. వినిపించి కాలోచిత కలాపమ్ములకు గడంగు మనుటయు ధర్మరాజు వసుదేవ నందనునితో బావా!

క. ఇది యంతయు నీది యదియ
మది దలతువు మాదు పెంపు మామక యనుచున్
పదిలముగా పార్థు జయము
గుదిగూర్చిన వాడవీవు కృష్ణా! కావా!

కృష్ణుడు ధర్మరాజునితో యాగాశ్వముతో విజయుని సందేశము నెరిగించుట

వ. అనుడు అవ్వారిజనాభుండు విజయుని సందేశముగా తనతో పల్కిన మాట లివియన ధర్మజుని కెరింగించుట.

సీ. అశ్వంబు వెనువెంట అవని రాజ్యము లెల్ల
జయవిధి యాగమ్ము జరుగనౌగ
ధర్మజు నాజ్ఞగా ధరణి రా సుత పౌత్రు
అవలీల లోగొంచు అస్త్ర విద్య
పౌరుష వంతులౌ పురుష సంతతి నెల్ల
ప్రాణాలతో గావ పరము నెంచి
జయజయ ధ్వానమ్ము జగమెల్ల విన్పింప
ఆత్మజు చేతిలో అవను నోడి

తే. ప్రాణ నష్టము లేకుండ ప్రభ వెలుంగ
తండ్రి మించిన యోధుడీ తనయు డనగ
బభ్రువాహను చేతనే భంగ పోతి
మది కలంగకు సౌహార్ధ మననీయ

వ. నా జయించిన సమస్త ధరావలయ రాజన్య మాననీయ రాకుమారుల నెల్లర అశ్వమేధ యాగము నాటికి రా నాజ్ఞాపించి వచ్చినాడ. నా విన్నపమ్మున మున్ను వారలెట్టి వారలైనను యిపుడు సౌహార్ధ గరిమ నెంచి పూజింపం దగువారలు. ఇదియ నా విన్నపమని పల్కె నను టయును మరియు మణిపురాధీశుండైన నాగజాత ఉలూపీ తనయుండు నాతనయుండు

బభ్రువాహనుడు ఉలూపి చిత్రాంగదతో వచ్చువాడు. మదీయ గుణ గరిష్ఠుండు మాననీయుడు. ఆదరణీయ పాత్రుండు మీకు మనకు. అని పల్కుటయును విని ధర్మజ భీమ నకుల సహదేవుల సహితము సంతసమ్మెసగ బావా! మా అర్జును మాటయు నీ మాటయు మాకందరకును యొక్క టి కదా! వేర దలంపనేల. ఇది అంతయు నీ వలన గాదె? అనునంతన దూత యొకడు వచ్చి నమస్కరించి నగరికి పాండవ మధ్యముని రాకను యెరింగించుటయును అందరును కిరీటి గుణ గణంబుల నుగ్గడించు కొనుచుండుటయును పాండవ మధ్యముని అంతిపుర దౌవారికుండొకడు వచ్చి ప్రభువులకు నమస్కరించి విజయులు నగరీపుర ప్రవేశము గావించిరనియు–

తే. అవని రాజ్యమ్ము జయియించి అభిమతార్ధ
అన్న పాదాల కడ నుంచుదు ఆత్మ సాక్షి
అశ్వమేధమ్ము తుద ముట్టనౌగ వేగ
సమత సమకట్ట నౌ విధి సలుపుడంచు

వ. రేపకడ శ్రీవారి పాద పద్మములకు ప్రణమిల్ల రాగలవారలని మ్రొక్కధర్మజుండు సంతసమ్మున సెలవిచ్చి సదయు జూచి–

తే. అలసి వచ్చియు నున్నాడు అర్జునుండు.
స్వాగతింతము సౌహార్ధ సమత యెల్లి
ఆలసింపక లే లెండు అందరొకట
ఆలు బిడ్డల తోడుత ఆదరంబ

వ. అనుచు పల్క నందరును ఆనంద సాగరమున దేలియాడి నిద్రింప నేగుటయును.

అర్జునుండు అన్నగారి సముఖమునకు హయముతో వచ్చుట

సీ. ఉదయాద్రి భానుండు ఉధృతిం వెలుగొందె
దేదీప్య మానమై దిశలు వెలుగ
యాగాశ్వ రధ యాత్ర ఆనంద భరితమై
అఖిలార్ధ విజయుడై అర్జునుండు
హస్తి పురాధీశు హయమేధ అధ్వర్యు
లందరి మధ్యనున్న అన్న భీము
పాదపద్మము లంటి ప్రజలెల్ల వినుతింప
అంజలించను చాల అధిక భక్తి

తే. తమ్ము లిద్దర జూచుచు తాత్మ్య గరిమ
ఆదరమ్మున ధర్మజుండు అతని నెత్తి
కౌగలించను ఆర్ద్రమౌ కనులతోడ
హర్షధ్వానమ్ము మిన్నంటె అవని బొంగ

వ. అట్టి యెడ సాత్యకీ ప్రభృతుల తోడ కృష్ణుండును బలదేవుండును ధృతరాష్ట్రుం బురస్కరించు కొని రా యాదవు లందరు అప్పార్థున కనేక తెరంగుల కొనియాడుటయును వంది యొక్కడు అరుదెంచి వసుదేవ నందను వాసుదేవుని వంక జూచుచు చేయెత్తి నమస్కరించి–

ద్వి. ఇతడె కా అగ్ని హోత్రుని మించి – అక్షయ తూణీర మందినాడు
ఇతడె కా పశుపతిని మెప్పించి – పాశుపతమును గొన్న ప్రాభవుండు
ఇతడె కా మత్స్య యంత్రము గొట్టి – మహనీయ ద్రుపజాత మదినిదోచె
ఇతడె కా బాణాగ్ను లెగయించి – వర్షధారలు గురిపె వహ్వా యనగ

తే. అనుచు కీర్తింప నెల్లరు అభినుతింప
పండు వాయెను ఉల్లూపి బభృమదుల

వెంట వచ్చిన వారెల్ల వేడ్క దనర
చిన్న నవ్వొలయించెను చిత్రఅంగ్ద

వ. తొలుత వారలు ధృతరాష్ట్రుని వద్ద కేగి తోడవచ్చిన వారు తమ్మెరింగింప నమస్కరించి గాంధారీ కుంతీ రాజమాతలకు పాదాభివందనము లాచరించి ఆశీర్వాదములు గొనుటయును తరువాత ద్రౌపదీ సుభద్రా దేవుల వద్ద కేగి అభివాదములు ఘటింప వారలు ఉలూపి చిత్రాంగదా బభృవాహనుల నాదరంబున దగ్గర కూర్చుండ నియమించు కొనుటయును. అప్పు దర్జునుడు వచ్చి వారలను ధర్మజ భీమ కవలలు కలిసి ఉన్న మందిరమునకు దోడ్కొనిపోవ వారలు అచట నున్న బలరామ కృష్ణులతోపాటు ధర్మజునకును భీమ కవలలకును నమస్కరించి ఆశీర్వాదములు పొందుటయును మరియు పెక్కు చీనీ చీనాంబర భూషణాదుల నంది సంతోషించుటయును. అందరును యాగ వృత్తాంత భాషణంబుల మునిగి దేలుటయును.

క. శుభ దినమది యెల్లి యనుచు
సభ కల యేతెంచె వ్యాస సదయుడు వేగన్
సభ యంతయు లేచి నిలచి
రభయంబన అశ్వమేధ యాగ క్రియకున్

క. అందర జూచుచు పలికెను
సందడి గొన సకల జనులు సత్వర గతులై
ముందుగ శ్రీ కృష్ణు కెరగి
అందరు ఆ ధర్మ సుతుని అభినందింపన్

వ. యాగాధ్వరుల నెల్లర సమాయత్తము గావించి ద్రౌపది ధర్మరాజుల అధ్వరాభ్యుదయ మంగళాస్నాన అలంకార స్నాతక వ్రతములు యైన పిదపయాగ మంటప మధ్యస్థముగా యేర్పరచిన మణిమయ నవరత్న చారు స్వర్ణపీఠమ్మున కూర్చుండ నియమించి వ్యాస ధౌమ్యాది సకలముని జన భూసురాశీర్వాదముల మధ్య–

క. అభిమత సిద్ధుడ వనుచుం
సభికులు జేజేలు పలుక సన్ములు లెల్లర్
విభవము యాగంబనగను
అభిమంత్రోచ్చారణులై రాగమ వేత్తల్

ధర్మరాజు సుప్రయోజనమ్ముగా యాగమును నిర్వర్తించుట

క. వేదము చదివెడి వారలు
ఆదరమున మంత్ర శాస్త్ర ఆగమ విధులన్
వాదది లేకుండ నెరపి
బీదల కాధార భూత పెద్దగు బుద్ధిన్

వ. రాజ్యమునందలి అఖిల దేవళముల ధర్మార్థ కామ మోక్ష ప్రదముగా ధర్మపాలనావిధి పూజా పురస్కార నైవేద్యముల కాటంకము లేకుండు నటులఅగ్రహారము లిచ్చియు కళావేత్తలకు కళ్యాణ ప్రదముగా కళాప్రాంగణముల నేర్పరింప ప్రోత్సహించి ధనమొసంగియు వణిక్వ్యాపార అంగళులనభివృద్ధి పరుప నాజ్ఞ నిడియు పాడిపంటలు సమృద్ధ మగునట్లుగ చెరువులు నదుల కానకట్టలు కట్టింప నేర్పాట్లు గావించియు మరియు ననేక ప్రకారముల సర్వజన సంప్రీతి పాత్రముగా విద్యా వైద్యశాలల నేర్పరించి శాంతి సౌభ్రాత్రములు నెలకొన ధర్మ చావళులయందు ధార్మికనీతి పాఠక ప్రవచనములు దెల్పు పండితప్రకాండుల నాదరించుటయును నిరాధార బీదలకుముప్పూటల ఉచితాన్న సత్రములు నెలకొల్పియు తలదాచు కొనుటకు కుటీరములనిర్మించి యిచ్చియు

వృత్తి పనివారల కాశ్రయముల నేర్పరించియు రహదారుల నేర్పాటు గావించి నీడకై యిరుగడల చెట్లు నాటించియు మంచి నీటి వసతులు కల్పించుటయు యీతి బాధల నుండి రక్షింప ప్రజా రక్షక దళముల పెంచి పోషించియు రాజ్య రక్షణకు గాను సైనిక నికరంబుల పెంపుగూర్చియు ప్రజా హితముగా పాలనా క్రమవిధి పన్నుల విధించియు రాజ్యాంగ తంత్రము వహింప మంత్రాంగవేత్తల నుత్తముల దగ్గర నునిచికొనియు పురజనహితముగా ప్రతిగ్రామమున పురోహితుల కాశ్రయములు గల్పించియు ధర్మరాజను పేరు సార్థకత కెక్కునట్లుగ దండనీతిని ధర్మ బద్ధముగా అమలు గావింప నేర్పరించియు వారసంతల వ్యాపారులకు ధన సహాయము గావించుటయును ప్రజాప్రీతి పాత్రుండుగా ధర్మరాజు తమ్ములు నల్వుర అండదండలతో హిత పురోహితామాత్య దండధర సైనిక నికరమ్ముల బలిమి చెలిమి లతో-

తే. దాన ధర్మార్థ కాములై ధరణి జనులు
పారమార్థిక చింతనం బరగుటయును
నీతి నైతిక బుద్ధిమై నియతులౌచు
పాపభీతిని మెలగనై పరము నెంచి

క. హెూమాధిక కార్యంబులు
కామనులై పూతమంత్ర కార్యోద్ధతిమై
సామాజిక ఋక్కు లెగయ
ఆమనిగా ధర్మజుండు ఆజ్యము లిడుచున్

వ. సర్వదేవతా ప్రీత్యర్థముగా భాసుర గురు మునిగణ భూసుర పూజ లొనర్చియు ఇహకృత పాప పరిహారార్థము "సర్వేజనః సుఖినో భవంతు" అనునానుడి పురస్కరించుకొని వ్యాస నారాయణుల ఆదేశానుసారము కనకమయ చీనీచీనాంబర వస్తు దానాధికములు నెల్లను మంగళ ప్రదముగా నొసంగుటయును-

క. రాగము పుట్టం జగతి
సాగిరి మృష్టాన్నదాన సంగతి వెలయన్
యాగాదిగ గంట నినద
మాగక మ్రోగంగ నాయె ఆ పది దినముల్

వ. మరునా డేకాదశ దివసంబున మహారుద్ర యాగమును నిర్వహించి పెద్దలమునిముఖ్యుల ఆశీర్వచనముల మంగళాశాసనములతో ధర్మజుండు యాగక్రియ పరిపూర్ణమైనట్లుగా భగవత్ప్రీత్యర్థముగా"వ్యాసోనారాయణో హరిః" అని మనంబున నిశ్చయించుకొని వంశ పెద్దల మరియు

సమస్త జనానీక అన్నదమ్ముల అనుమతమ్మున గురు యజ్ఞ దక్షిణగా పరమ భాగవతోత్తముడైన వ్యాస భగవానునకు తా ధరించిన సమస్త భూవలయమును పాండవపత్ని పాదోదకము లిడ పాదములు కడిగి పూజించి ధారబోయుటయును.నిండు పేరోలగమ్మున యాగమండప మధ్య సముచిత ఆసనమున కూర్చుండ నియమిమచి శ్రీకృష్ణ బలరామాది యాదవ నృప జనానీకము ల మధ్య–

ద్వి.అతివ బాడిరి ఆనంద నీరాజనము – కన్నులుండియు కానని వారు లేరు
కన్నవారలు మరియు విన్నవారు – శాశ్వతమ్మౌత ధర్మజుని సత్కీర్తిజగతి
అనుచు బాడిరి జేజేలు అవని జనులు– అమర లోకాల నున్నట్టి అయ్యె వినగ

వ. అట్టి యెడ ఆ యజ్ఞ వాడ కాదిది ఆకలితో అలమటించిన వాడును పట్టుబట్టలు చేపట్టక వెళ్ళు వారలను కోరిన వస్తువును పొందక యేగువారును–

క. లేడొక్కడు నాకీడని
యేడం పలుకేర్పడింప నేరము పలికిన్
ఆడాయీడా వెదకిన
వాడల కోటానుకోట్ల వసుధా జనిలోన్

క. బంగరు యిటుకల దారులు
ముంగిళ్ళా స్వర్ణ రత్న మోహన ముగ్గుల్
రంగగు పసిండి చాపలు
పొంగారెడు కనక మయము భోజన పాత్రల్

క. కనకపు రాశులు బోసిరి
తనమన యనకుండ బంచ ధర్మార్థులకున్
మునివర శిష్యుల కెల్లరు
తనియంగా బంచ ధర్మతనయుం డెంతోన్

క. పరమాత్ముడు కృష్ణ మహిమ
పరమాన్నపు భోజనము పరిపరి దినగా
తిరముగ వినుచుం బోయెడు
నరనారీ వృద్ధ జనులు నాయను పిల్లల్

వ. అందరి మనముల కన్నులం ఆనంద తరంగములు వెల్లి విరియ ధర్మజుం డిచ్చిన ధరణీ వల యంబంతయు యాగ దక్షిణగా గొనిన పరాశరాత్మజుండు పాండునందన ద్రౌపదీ సహిత ధర్మ

నందనుని అనేక విధముల వినుతించి ఆశీర్వదించి ధృతరాష్ట్ర గాంధారీ కుంతీమతల్లుల సమక్ష మున బలరామకృష్ణ యదు నృప ఆబాల వృద్ధ నరనారీ జనంబులు విన యిట్లను.

తే. తాపసుల కేల రాజ్యమ్ము ధర్మ తనయ
 రాజు యేలంగ వలవదే రహి వెలుంగ
 ధర్మమూర్తివి సద్ధర్మ ధరణి నెల్ల
 యేలువాడవు నీవయే యేల వలయు

వ. ఇది ఆ ఆదినారాయణుని మాటయనుచు శ్రీకృష్ణ పరమాత్మకు అంజలించ, సభయందెల్లెడ యేక నినదమ్ముగా హర్షధ్వానమ్ములు మిన్నుముట్టగా ప్రతిధ్వనింప దశదిశలు వెల్గులీన సమీరుం డు చల్లనైవీచుటయును. ఆకశమున విద్యుత్కాంతులు ప్రజ్వలించుటయును అమరవిభులు ఆనం దపారవశ్యులై ఆశీర్వాద సూచకముగా పూలవాన గురిపించుటయును అప్సర లాడుటయును దివ్య వాద్యములు సుఘోష లీనుటయును. అప్పుడు పాండవాగ్రజుండు వానితో మహాత్మా !

తే. ఇచ్చి పుచ్కొను పాపాన ఇహము చెడదొ
 అనిన మాటకా మునివరుం డనియె నిట్లు
 నేను నాకుగ ఇచ్చుచో నీకదేల
 పాప మంటదు తెలియుమా భయము వీడు

వ. నీవంటి ధర్మపాలనా ప్రాభవునకిచ్చి సమస్త జనానీకములకును హితవు గూర్చుటకంటె నాకు కావలసినది యేమున్నది. ఇది నాసర్వసమ్మతము. దేవతలును మెత్తురు. కాకున్న జగతిజనముల అన్యాయమై బాధపడుదురు కావున అన్య మనస్కుడవుకాక నాయాజ్ఞగా సర్వం సహాధిపత్యమ్ము వహించు వాడవనుటయును ప్రజాహితుడవు కమ్మని దీవించి అంతర్ధానుండగుటయు.

ధర్మరాజు యాగమునకు వచ్చిన నృప కుమారుల సత్కరించుట

తే. అటుల తనదైన రాజ్యమ్ము అవని పతిగ
 ధర్మ రాజాఖ్య దానేల ధరణి యెల్ల
 తమ్ము లందరు తన వెంట తరలి రావ
 యెల్ల జనముల బాలించె యెలమి గూర్ప

వ. యాగార్ధము ఆహ్వానితులై వచ్చిన వివిధ రాజన్య కుమారుల కెల్లను గౌరవపురస్సరముగా ధర్మరాజు ధణ కనక వస్తు వాహన గో గజాశ్వ సంచయములు బహూకరించి పంపుటయును. వణిక్ వ్యాపార ప్రముఖ వైశ్య తండములకు పెక్కుధనము లొసంగియు యితరేతర సమస్త జను

లకును జాతివివక్ష లేక హిరణ్య దానము లొసంగియు వనితాశిరోమణులకు బంగారు ఆభరణ ములతో పాటు చెంగావి పట్టు దుకూలము లొసంగుటయు.

తే. బభ్రువాహ నులూపికిం బహువిధాల
రాజ రాజేంద్ర వైభవ రాణ గూర్చి
నాగ మకుటమ్ము శిరమునం నయత నునిచి
ఉచిత రీతుల చిత్రాంగి నుత్సహించి

వ. ధర్మజ భీమ నకుల సహదేవులును ద్రౌపది కుంతి సుభద్రలును గాంధారీధృతరాష్ట్రులును తమ కుటుంబీకులుగా గారవించి కనక మణిమయ వస్తువాహన చీనీ చీనాంబరములు బహూ కరించి రాజ లాంఛనములతో తమ దేశమున కేగ బంపుటయును.

తే. మున్న చనుదెంచి యున్న యా ముద్దు చెల్లి
దుస్సలాంగన పౌత్రునిం దోహదించి
సింధు పతి గాగ నభిషేక బద్ధు జేసి
పాండవేయులు దీవించి పంపుటయును

తే. వివిధ దేశాల రాజుల వేరవేర
తమదు భూపాలపతులుగా దలచి పల్క
మిత్ర సాంగత్య సద్భక్తి పాత్ర తెంచి
సమత సామంత పాలు గా సత్కరించి

వ. ఎల్లర సంతృప్తులం గావించి వీడు కొల్పి బలరామ కృష్ణుల కత్యుత్తమ పసిండి వస్తు వాహన దివ్యోత్తమ దేవోత్తమ సత్కారము లాచరించి పూజించి కృతార్థత్వము నొంది సాత్యకీ సదయ యాదవ ప్రభృతి గణమ్ములకనేక మణిమయాభరణముల నొసంగి సంతృప్తులం గావించుటయు ను కృష్ణు నానతి గొని వారెల్లరు ద్వారక కేగుటయును. ఇట్లు మహా వైభవముగా ధర్మజుని అశ్వ మేధము పరిసమాప్తము గావింప బడుటయుం దెల్ప, విని జనమేజయుం డెంతయుం ఆనంద మగ్నుడౌటయు అయ్యాగమున యేదేని విశేషమ్ము దెల్పందగు నట్టిది కలిగిన దెల్పుండని ప్రార్థిం చుటయును. వినుమని మీ తాతల యాగాన సత్కరింప బడిన బాపలు–

వైశంపాయనుడు నకులము బ్రాహ్మణునకు దెల్పిన సక్తు రస్థ చరితము దెల్పుట

తే. కనక తాంబూల దక్షిణల్ కరము నుంచ్కు
హెచ్చు వేడుక బో బాష్ప నిచ్చగింప్క

నకుల మొక్కడు బొరి నుండి నిక్కి జూసి
సక్తు రస్థుని దానంబె సంస్థుతంబు

వ. అని ప్రస్థుతించి పల్కుటయును. స్వర్ణ మయార్థంబైన దానిం జూపుచు ఆశ్చర్య చకితు లగుచు వారలు యిదియేమి నీవిట్లుంటి వనుచు ధర్మరాజుని యాగమునకు వచ్చి చూచినది లేదు కాబోలు. ఇట్లుంటివి. కారణంబేమి యని పల్కుటయును. అప్పుడా నకులంబు వారితో–

తే. ఎన్ని వేలేండ్లు ఇట్లుండొ యెవ్వ డెరుగు
తొల్లి గలడొక భూసుర తోయజాక్ష
భార్య బిడ్డనిం బోషించు భవ్య గుణుడు
ఉంఛ వృత్తిన జీవించు యుజ్వలుండు

తే. అతిధి అభ్యాగతుల నెల్ల నాదరించు
తాను దిన్నను లేకున్న ధర్మ మేర్చి
ఉన్న దానితొ సంతృప్తి నొందువాడు
కాలగతి తీక్ష్ణమై కరువు బెట్ట

తే. బిచ్చ మేయను లేదేర్కి నిశ్చలుండు
పరిగ యేరుకు దెచ్చుకో భావ్య మనుచు
ప్రొద్దు పోవను యేర్దెచ్చి పూట పూట
పిండి దంచుకు దిననౌగ కండి కండి

యముడు వృద్ధ రూపమున వచ్చుట

వ. ఇట్లుండ ఒకనాటి ప్రొద్దు పోవను నూరేండ్ల వృద్ధు డొకడు అభ్యాగతుండనంచు రా అర్ఘ్య పాద్యాదు లిచ్చి అతిధి దేవోభవ అంచు ఆదరించి ఆసనం బిడి పూజించి నందరొకట. మనసు దేటపడ మాట వరుస మహాత్మా!

తే. "పిండి" వంటాయె యీ పూట దండి కుడువ
ఆరగింపుడు కడుపార ఆకలగుట
అనుచు వడ్డింప పేల్పిండి అంత దినియు
తృప్తి వోవక అటునిటు ఆప్తి జూడ

తే. భార్య కొడుకును కోడలుం భవ్యు లగుట
తమదు భాగాల పేల్పిండి తక్షణంబ

తృప్తి దీరగ దినుడంచు ఆప్తి గుడుప
మెచ్చి భుజియించి తృప్తుడై సచ్చరిత్ర
తే. ఏను ధర్ముండ మిమ్మెంచ ఏమనంచు
వినియు మీదగు ధర్మమ్ము వీను లలర
భక్తి రక్తియు ధర్మార్థ ముక్తి పరత
ఆప్త జన రక్ష ఆక లెర్గన్నమిడిన

వ. పుణ్య ఫలమునకు కాల కామ్య గతుల మున్నూరు యాగములు చేసినదియునుం సరిగావు. అని నిజరూపధరుండై ధర్ముండు తత్ఫలముగా బ్రహ్మపధ మొందెదరు. మీరిడిన అన్నదాన ఫల మిదే చూడుమని దారగా పోయునపుడు ఆ ధర్మోదక దార తునకలు ఆ దాపుల ఆకలితో సం చరించుచున్న నాపై ఒక ప్రక్కగా త్రుళ్ళి పడుటయుం దాన నాటి నుండి ఆ పార్శ్వ మర్ధస్వర్ణ దేహముగా మారి ధర్మరాజుని యాగ పుణ్యతీర్ధముల క్రుంగియు పరిపూర్ణ స్వర్ణ మయ దేహము ను పొందనేరక యిట్లుంటినని పల్కుటయును. అంతట ఆకాశ మార్గము నండి బ్రహ్మ రథము రాగా ఆ బ్రాహ్మణ కుటుంబము దాని నధిరోహించి బ్రహ్మపధమున కేగుటయును. ధర్ముండును అంతర్హితుం డగుటయును. కావున ఇట్లంటినని నకులమ్ము పల్కి యేడబోవనగునోయని దలంచి యేగుటయును విని జనమేజయుండు అత్యాశ్చర్యమును జెందుటయును వైశంపాయనుం డప్పు డు ధర్మార్జనాన్నదాన ఫలమ్మంత విశేషమైన ఫలమనియును భూపాలురు మునులుచేసిన జన్నం బుల ఫలంబులును మహనీయ గరిష్ఠము లన్నియును హింసాత్మక పశుయజ్ఞము కంటె అహిం సా సామహితంబైన దాన ఫలం బెక్కుడని. వెండియు–

అగస్త్య మహాముని చేసిన ద్వాదశ వార్షిక యజ్ఞమును వివరించుట

వ. అగస్త్యుడు ద్వాదశ వార్షిక యాగమును సకల భూదేవ మునివర సమక్షమ్మున సంప్రీతిగా నొనర్చి సువృష్టి గురియింప ధరాతలంబును ధర్మౌషధీ సశ్యశ్యామలము గావించి మహనీయత్వ ము నొంది సుప్రసిద్ధుడగుటయుం దెల్పి మహాముని తపః ఫలమ్ముల నుగ్గడించుటయును.

పితృదేవతల శాపంబున జమదగ్ని మహాముని నకులంబై పుట్టుట

వ. పూర్వ మొకప్పుడు మహానిష్ఠుడు తపోధనుండు జమదగ్ని పితృదేవతాసంతర్పణము చేయు నెడ వెడగైన కోపింపక శాంతుడై ఒకలా కార్యం బొడ గూర్చుటయును దాన పితృదేవతలు ఆగ్ర హించి అతనిని నకులమ్ముగా ప్రభవించ మనుటయును అతడు శాపమోక్షము ప్రసాదింపుడని వారల వేడుటయును అప్పుడు వారలు నీవు యెప్పుడు సద్ధర్మముగా పల్కుదువో అప్పుడు శాప

మోక్షము కల్గునని పల్కుటయును. అటుల నానకులమ్ము ధర్మరాజుని ఈవియు ఆహింసాయుత సక్తు రస్థు సద్ధర్మమునకు సాటి రాదని సత్యసంభాషణము గావించి శాపమోక్షము నొంది తపో వనమ్ముల స్వధర్మాచరణుం డగుటయు అనునిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాద లబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణా తనయు ప్రణీతంబైన
–: శ్రీమదాంధ్ర మహాభారత అశ్వమేధ పర్వ చతుర్థాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

ఆశ్రమవాస పర్వము ప్రథమాశ్వాసము

శ్రీ విలసిల్లగ జగతులు
ధీవైభవు లవగ జూచు దీన శరణ్యా!
యే వారల నెల్లప్పుడు
కావంగను ఆశ్రమ వాస ఘనబుధ్యాత్మా!

పాండు కుమారులు అశ్వమేధానంతర విషయముల గురించి ధృతరాష్ట్రునకుదెల్పుట

వ. దేవా! ధర్మరాజుని అశ్వమేధయాగ విధి విధాన వైభవమును మనోల్లాసముగా వినిపించిన మహనీయా! తదుపరి వృత్తాంతములుగూడ వినిపింప గలవాడవని జనమేజయుడు ప్రార్థించిన వైశంపాయనుడు సావధానుండవై వినుమని యిట్లను.

క. అతి భక్తి కుంతి తనయులు
ధృతి నెగడుచును ధృతరాష్ట్ర ధర్మము నెంచిన్
అతి మర్యాదగ కనుచును
సతి పతులరు కుందకుండ సద్విధ బుద్ధిన్

క. ఏ పనియుం పెదతండ్రికి
గోప్యమ్మది లేక వినిచి గోపాలునికిన్
భూపాలన విషయంబులు
ఓపికతో ముచ్చటింత్రు యోద్ధతి కెక్కన్

క. కుంతియు ద్రుపదుని తనయయు
యెంతో గౌరవమును జూప్ప రేర్పడ మదిలో
సంతోషము గాంధారికి
ఇంతింతనగను పలుకగ నెయ్యె యెడలన్

క. వీరల జూచియు యెల్లరు
గారవమున పెంపు గూర్తు కౌరవ పతికిన్
యేరాయిడి లేకుండను వీరులు
భీమార్జు నకుల వెనుకటి వారున్

క. పిల్లలు చచ్చిన దిగులుతొ
తల్లడి గొనకుండ ధర్మ తనయుడు తమ్ముల్
యెల్లెడ పెదతండ్రి గొలిచి
చల్లగ చూచుచును వ్రచి సమ్మతి తోడన్

క. ఐనను అనిలా తనయుడు
మనమున దలచుచును శకుని మామను దుర్యో
ధన దుశ్శాసనుల పనిగ
వినయమ్మది చూపకుండు విముఖత తోడన్

వ. ధృతరాష్ట్ర గాంధారులు యేకాంతత నున్నప్పుడు ధర్మజుని ధర్మ బుద్ధిని భీమార్జునుల శౌర్య పరాక్రమ విక్రమమున యింత మూడిన దనియునుదుర్యోధనుడె ఎంత చెప్పినను యుద్ధమునే వాక్షించుచుటయును కౌరవ వ్రాతము తుదముట్టి యిట్టి గతి ప్రాప్తించిన దనియును సౌబల దుశ్శాసన కర్ణుల తోడ్పాటును అంతయును మన బుద్ధియు దైవగతికి తోడై యిట్లయ్యెననియు విధివిధానము తప్పింప నేరి తరమనియును వాపోవుచుండుటయును కాలము ఆగకుండ పరు గిడుచుండుటయును యేమరు పాటునవిధి విధానములు మరుగున పడుచుండు ననుటయును. ఐనను–

క. ధర్మము తప్పని ధర్మజ
నిర్మల చిత్తంబు తోడ నీ నా సుతకున్
కర్మలు విధి విహితముగా
మర్మం బిసుమంత లేక మానగ నడుపన్

వ. ఎంతో సంతోషింప దగిన విషయముగా యెంచి పల్కుచుండుటయును యేండ్లు గడచు చుండుటయును–

క. ధర్మజు పాలన కాలము
నిర్మలురై జనము లెల్ల నీతియు పెంపున్
దుర్మార్గము యెరుగక మది
మార్మోగగ సత్య ధర్మ మార్గణ కీర్తుల్

క. నెల నాల్గు వాన గురిసె
ఇల పాడియు పంట లెగయ ఇహ పర సుఖదుల్
అలవడి దానము ధర్మము
పలు విధముల భక్తి భావ పారగు లగుటన్

వ. ధర్మరాజు రాజ్య పాలనా విషయము లెల్లను తమ్ముల కొప్పగించి మంత్రాంగా మాత్యుల సహాయమున నడుపు నట్లుగ నిర్దేశించి సేనాధి పత్యమును ప్రత్యేకముగా కుంతీమధ్యమున కొప్పగించియు గజాశ్వ రథాధిపత్యము నకులున కిచ్చియు సహదేవుని సహాయముతోగోగణ పాలన తను స్వయముగా చూచుకొను చుండుటయును అతిథిఅభ్యాగత పూజనీయ వ్యవహార ములు కుంతీ ద్రుపద రాజతనయ పరముగాను యింకను యెవరెవరికి యేయే విషయములం దు పరిజ్ఞానముగలదో వారివారి కయ్యెయ్యెడ బాధ్యతలను పెత్తనమును అప్పగించియు ప్రజలెల్ల రు సుఖసంతోషములతో ఆరోగ్యప్రదముగా అన్యోన్యులై మనగల్గునట్లు చూచుటయును.కాలము సంతోష దాయకముగా గడవ నగుటయును ధర్మజుని పాలనమున గాంధారీ ధృతరాష్ట్రులు–

క. పదు నైదేడులు గడుపను
ముదిమియు తమ్మంటె నంచు ముచ్చట వరుసన్
మదినంతయు తలపోసిరి
ముదమున వనవాస మేగ మోదితు లగుచున్

ధృతరాష్ట్రుడు వానప్రస్థ సంకల్పమును యుధిష్ఠిరునితో పల్కుట

క. శర మంటిన నృపవీరుల
చరమాంకము యుద్ధ భూమి సమయుట లేదా!
పరమార్థము యెంచి తపమొ
నెరవేర్చిన వారలగుట నియమం బగుటన్

క. మన వంశజు లెల్లరు మును
మనముల చింతించి చాల మక్కువ తోడన్
జనవాసము వీడి అడవి
గొని తాపస వృత్తి దవిలి గొనరే ముక్తిన్

క. రాజాజ్ఞయ బడయ నగుట
యేరాజ్యపు జనులకైన యెవ్వరికైనన్
పారంపర్యము అగుటది
కారుణ్యము తోడ మమ్ము కానల కేగన్

వ. అనుమ తిమ్మనుటయును. ధర్మరాజు పెదతండ్రి పాదములకు నమస్కరించి–

క. మిమ్మెటు పంపుదు అడవికి
సమ్మతి నాకెట్టు లగును చత్తును గానీ

అమ్మెటు లోర్చును వనముల
గమ్ముగ మాటాడకుండ గడుపుదు మాతో

వ. మన రాజ్య ప్రజానీకము లెల్లరు నను నిందింపరే. నాకు ధర్మంబగునే అని అనేక విధముల పల్కుటయును కాదు తప్పదన్న మీతోగూడ నేనును రాగల వాడ ననుటయును ఆంబికేయుండు విదుర కృప సంజయుల రావించి మీరలీ యుధిష్ఠిరుని యొప్పింప వలయు ననుటయును పాడ వాగ్రజుండు వారలతో –

క. యేనెట్లు సమ్మతింతును
కానన వాసంబు యెంతొ కఠినము కాదో
వానర మృగయానిలము
దానవ బాధాకరమది తలపం దగునే

ధర్మరాజు ధృతరాష్ట్రుని వానప్రస్థ సంకల్పమును కాదనుట

వ. అనిన వానికి గాంధారి నాయనా! మీ పెదతండ్రి మాట కాదనకు. వారి మనోవాంఛకు అడ్డు రావలదు అనుటయును భోజన సమయం బాసన్నం బగుదు ధర్మజుదు తరువాత ఆలో చింతము అనుటయును నీవనుమతించిన గాని నే కుడువనని వృద్ధ భూపతి మాటాడకుండుట యును –

ఆకాశ మార్గమున వ్యాస మౌని అరుదెంచుట. ధర్మజు డొప్పుకొనుట

క. అందర జూచుచు పలికెను
కొందల మందకుడు మీరు కురు వృద్ధాత్ముల్
పొందిక నేగిరి తపముల
సందడి రాజ్యాల విడిచి సద్గతి గొనగాన్

క. అనుమతి యిత్తువు గాకని
వినయుడ పెదతండ్రి కోర్కె వెడలగ నిమ్మా!
విను నా మాటయు అనగా
మనమున చింతించి యెంతొ మన్నన కాగన్

క. అందరి సమ్మతి యౌటను
యెందుకు కాదందు మిమ్ము యేగుండనుచున్
పొందిక మిము జూడ విదురు
లందరు మీతోడ నుంద్రు అభయంబనుటన్

వ. సాత్యవతేయుండు తన ఆత్మ తపోవనంబులకేగ అంతర్ధానుం దగుటయును,ఆంబికేయుండు సంతసించి కుడువ నేగు దెంచుటయును ఆయన వెంట కృప సంజయ విదురాదు లందరు దిన దివస కృత్యంబులం గడంగుటయును విచిత్ర వీర్య అంబికా నందనుండు పాండవాగ్రజుని యేకాంత మందిరమునకుం గొనిపోయి రాజ్యపాలనా తంత్రంబు కడు దుస్తరమ్ము కావున నా యెరింగిన రాజ్యాంగ సప్తకము యెరింగింతు వినుము అని యిట్లను.

ధృతరాష్ట్రుడు ధర్మరాజునకు రాజ్యాంగ సప్తకము నెరింగించుట

క. పురోహిత మంత్రివరుల
మరువకు మీ పెద్దచేయ మహనీయ గుణా
అరి భీకర చతురంగము
తరుగని కోశాధికము ధనదున కెనయై

క. దండిగ వస్తు చయమ్ములు
తిండికి కొదవేమి లేక తిరమై యుండన్
నిండియు నుండగ వలయును
దండిగ కోటానుకోట్లు ధనచయ బలిమిన్

క. శాస్త్రవ కోటుల తోడన
పాత్రాపాత్రతలు యెంచి పరిపంధించిన్
తంత్రత నడుపంగ వలయు
మంత్రాంగపు రాజనీతి మహనీయముగాన్

క. నమ్మిన వారల భృత్యుల
సమ్మతి నీ మంచి కోరు సదయుల వీడ్కన్
సొమ్ముల తృప్తుల జేయుచు
నిమ్ముల పోషింప దగును నియతుల భక్తిన్

క. ఎదురాడెడు నలుసైనను
అదియిది కాదనకు నూరు ఆమడ దౌలన్
పదిలముగా నుంచనౌను
మదినొప్పని వారి నెల్ల మగువల నైనన్

క. వేడుక పండుగ జేయుచు
ఆడుచు పాడుచును జనము ఆహ్లాదింపన్

వాడల వాడల నెపుడున్
కూడుండగ చెలిమి బలిమి కోరిక లెగయన్

ఆ. అనువు దెలియ మనసు ఆదరంబది జూపి
లోభ పెట్టి పగర లోగొనంగు
బలము నెరుగు యెదిరి బలదర్పముల్దెల్సి
సంధి జేయ మేలు సమర తతుల

ఆ. సామదాన భేద చతురుండ వగుచును
మిత్ర భేద లాభ మేర్చి నడువు
రాజసంబు గదుర రాజ్యమ్ము నేలుదో
ధర్మ తనయు వనగ ధరణి యెల్ల

క. నది సుత పరాశరాత్మజ
మది నెరుగను నీతి ధర్మ మార్గము నెరుగన్
గుది గుప్పిరి వినుము
పదిమందికి మేలు గూర్చు పరమార్థమదే

ఆ. జగతి జనుల గూర్పు జనుదు నేనడవుల
అనుమతించ వారు అభిమతార్థ
మంచి మాట వినిచి మర్యాద విడనాడ్క
బ్రోవ నన్ను గూడ పూర్ణ భక్తి

వ. అనుటయు ధర్మరాజు తమ్ము లందరి తోడన పెదతండ్రి మాట వినిచి–
సభ నేర్పాటు గావింపు డనుటయును

తే. భీమసేనుడు కాదని తమ్ము తోడ
అన్నమాటను కాదన అల్ల వారు
కరిపురాజన ప్రముఖుల కాజ్ఞ లిడగ
అలరి విచ్చేసి రందరు అపుడు వేగ

వ. ధృతరాష్ట్రుడు వారల నుద్దేశించి–

తే. పురువు భరతాది పెద్ద మా పూర్వులెల్ల
వంశ వంశానుగత ప్రాప్తి వరలినట్టి
శంతన శాంతనవ విచిత్రసరిగ పాండు
భూమి పాలురు మిమ్మెల్ల ప్రోదినారు

తే. ఆదినుండియు మీరెల్ల అలరి యెంతొ
కలసి కట్టుగ నున్నారు కౌరవాన్వయ
పాలనమ్మున సంప్రీతి బరగి ముదము
అనుచు వినుతింప యెల్లరుం అభినుతింప

తే. నాదు తనయుల మూలాన వాదు గూరి
సర్వనాశన మైనారు ఉర్వి నృపులు
యెంచనౌగాదె నాదైన కుంచితమ్ము
అడవి తపముల కరుగనా కనుమతింప్షు

వ. అని ప్రార్థించి పాండవాగ్రజు ధర్మరాజునిం జూపి–

తే. ఎల్ల భంగుల మీదైన యుల్ల మలర
ప్రీతి పాలన మొనరించు లేతి యనక
కొల్వు డీతని తమ్ములం కోర్కె లెగయ
ఇహపరమ్ముల గూర్చు మీ యిచ్చ దనర

తే. అనుడు ధృతరాష్ట్ర నాలించి అంజలించి
కనుల నొత్తుకు యేడ్చుచుం గారవంబ
యెన్నడైనను మీమాట కెదురు పల్కు
లాడవచ్చిన వారమా అవనిపాల

వ. అనుచు వినుడు మాదగు విన్నపంబు అనుచు వేడి విపుల విజ్ఞాన పరుడైన విప్రు నొకని నియోగింప నాతండు అమ్మహీపాల వృద్ధ దంపతులకు ప్రజలందరి తరపున నమస్కరించి–

తే. మమ్ము నీ ప్రజ మహనీయ యిమ్మహేంద్ర
కన్న బిడ్డల వలె గాచు కరుణ మూర్తి వై
ఆదరమున మము బ్రోస్తి రాప్తి లేక
యెట్టు లోర్తుము మాకిట్టు లెడముగూర్ప

తే. వెంట వత్తుము మిము గూడి అంటి యుంటి–
మెల్ల వేళల మీ కృప చల్ల నౌగ
మిమ్ము కొల్చుటె మాదైన సమ్మతమ్ము
చెడ్డ చేస్తిమ శిక్షింపుడు బిడ్డ గామ

వ. అని పల్కుటయును. ఆనంద భాష్పములు కనులనూర గాంధారియు ధృతరాష్ట్రుడును మిమ్మె వ్వరందురు చెడ్డని మీదు బాగది కోరుటే మాకుతృప్తి. మమ్ము కాదనకుండుటే మాకు వలయు.

మాదు మాటయే ఆజ్ఞగా మసలు టదియ. నిలువుం దనుటయును మాదు వంశ క్రమాగత మర్యాద మీరెరుంగనిది కాదు. కాలగతుల వానప్రస్థమున అడవుల కేగుటయును ముముక్ష జీవనమున ముక్తులగుటయు పెద్దలప్రకారము ఆచరించుట విధి విధాయకము అని పల్కుట యును.

ధర్మరాజు ధృతరాష్ట్రుని ఆశయానుసారము కౌరవాదులకు గంగాతీరమున శ్రాద్ధ క్రియలు గావించుట

తే. మారు పల్కక ప్రజలెల్ల మరలు టదియ
వృద్ధ రాజనె తన బిడ్డ వృద్ధు కెల్ల
ఆత్మ తృప్తిగ శ్రాద్ధమ్ము లల్ల నెరుప
నుత్సహించిన వాడగా నొక్కిపలుక

తే. అట్టె గాకని యేర్పాట్లు యిట్టె జరుప
ఆజ్ఞ లిడగను ధర్మజుం దనిల తనయ
కోపగించను అతనితో కూడియున్న
అర్జునుండాడె కాదంద్వా అన్న మాట

వ. అని సమయస్ఫూర్తిగా మాటాడి హెచ్చరించి శాంతిల్లు నట్ల–

తే. వాదమిక నేల అన్నతో వలదు తగదు
పితృలోకాల నున్నట్టి పెద్ద కెల్ల
శార్ధ మిడుటయె తగును ఆ వృద్ధరాజు
మనసు మెచ్చగ ఔనన మనకు గూడ

వ. అనిన ఆతని మాటకు సంతసించిన వారలు భీము తోడను మాద్రీ నందనులును కుంతీ ద్రౌపదులు సుభద్రాదు లెల్లరును భీమసేనుని అధ్వరమునఅతి వైభవముగా ధృతరాష్ట్ర మహా రాజు గంగా తీరముల భీష్మ బాహ్లిక భూరిశ్రవ సోమదత్త ద్రోణ శల్య సౌబలాది మహా నృప వీరులకును కురుకులావతంశులకు సుత శతంబునకును పేరు పేర వరసన అర్ఘ్య తిలోదక ములతోపాటు సువర్ణ అగ్రహార భూదాన గోదాన సంతర్పణము గావించుటయును కృష్ణ నాదేశమున ధర్మనందనుడు గూడగంగలో మునిగి పాండు భూపాలునితో పాటు అంగభూపాల అభిమన్యు ఉపపాండవ ఘటోత్కచ గురు ద్రోణ ద్రుపద విరాట్ పుత్ర దృష్టద్యుమ్న శిఖండికిని యుద్ధములో తమకై ప్రాణత్యాగములు చేసిన వారల కెల్లరకును తిలోదక తర్పణములతో పాటు అర్ఘ్య దానములు సమర్పించుటయును కుంతి ఆనందాశ్రువులు రాల్చుచు ధర్మజునియెత్తిముద్దాడి ఆశీర్వదించుటయును ధృతరాష్ట్రుండుగాంధారితో కృతకృత్యుండై మరునాటి సూర్యోదయ ప్రాతః

కాల శుభ ముహూర్తమున బంధు మిత్ర పురజన బ్రాహ్మణ ఆశీర్వాదములు గొనినారవస్త్రములు ధరియించి వానప్రస్థాశ్రమములకు నడకసాగించుటయును–

క. వారల తోడుగ కుంతియ
కోరిక మది యేగనౌట కూడియు నడువన్
నారలు ధరియించినదయి
దూరము యోచించి భక్తి తోడుత గొలువన్

వ. తనయు లెంత వేడినను కాదని సహదేవుని తన పెద్ద కొడుకు యుధిష్టిరున కొప్పగించి అందర దీవించి కుంతి–

తే. తనదు మాటయు చేతయుం ధర్మమనుచు
అక్క మామయు తనదైన ఆప్తులగుట
ధర్మరాజుని తల్లిగా ధర్మ మేర్చి
వృద్ధరాజును గాంధారి శ్రద్ధ జూడ

తే. వరుస నడువను మెల్లన వారి వెంట
జనులు యేడ్చుచు ముందుకు జనుచు రావ
వలదు రావను ముందుకు వలదు మాతొ
అనుచు వీడ్కొల్పి జనముల అవల నడచి

తే. ప్రొద్దు పోకకు ముందుగా శుద్ధ గంగ
యొడ్డు చేరిరి తమదైన గడ్డ దాటి
గడ్డి చాపల పవళించ్రి కౌరవేంద్రు
తోడ నందరు ధరణిపై గాధ మతులు

వ. మరునాటి వరువాత లేచి వారెల్లరు కాలోచిత కృత్యము లాచరించి భాగీరది యుత్తరించి ఉత్తర కురు వనముల దారింబడి యేగుటయును.పరివార జనమ్ములు ఆశ్రమవాస యోగ్యమ్మగు నొక వటవృక్ష ఛాయను ఒక కుటీరమును నిర్మించి యందు గాంధారీ ధృతరాష్ట్రులతో పాటు కుంతియు వశియించు నటుల వసతి కల్పించి తామెల్లరు తత్పార్శ్వ ంబుల వేల వేల పర్ణశాలల నేర్పరుచుకొని యుండుటవిని అచటికి అనతిదూరమున నుండిన శతయూపనాముండైన కేకయ వంశరాజ కులుండు పెక్కు దినంబులుగా వానప్రస్థాశ్రమమును కల్పించుకొని యున్నవాడు తగు వారలతో విచ్చేసి తన యాశ్రమమున వశియింప రావలయునదిగా ఆ కౌరవపతి నాహ్వానించు టయును.

అనునిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయు ప్రణీతంబైన –: శ్రీమదాంధ్ర మహాభారత ఆశ్రమవాస పర్వ ప్రథమాశ్వాసము:–

శ్రీమదాంధ్ర మహాభారతము
ఆశ్రమవాస పర్వ ద్వితీయాశ్వాసము

శ్రీ యాశ్రిత వరదోభవ
సాయుజ్యము బడసి నట్టి సాధనపరులై
ఆయువు దీరిన వారలు
ఏ యుగముల నున్నవారు యేతరు లగుచున్

అశ్రమవాస విషయములు

వ. దేవా! వైశంపాయనముని జనమేజయ మహారాజుతో వనవాస ఆశ్రమవాసులైన ధృతరాష్ట్రా దుల కాలగతు లిట్టివని వినదెల్పుట. శతయూప రాజర్షిచే ఆహ్వానింపబడిన ధృతరాష్ట్రాదు లెల్ల రు నియమితోత్కట ఆశ్రమవాస వానప్రస్థ జీవనముల కలవాటుపడి క్రమానుగతిని ప్రాణాయా మాది యోగక్రియాభ్యాస విధుల కందమూలాది ఫల భక్ష్య భోజన భాజనులై యేకభుక్త మితా హారులై వేదాధ్యయనాది భాగవత పురాణాది మహాభాగవతుల పుణ్య కథలను భగవ ద్లీలలను పూర్వఋషుల వలన వినుచు ఆనంద పారవశ్యులగుచు అప్పుడప్పుడు దేవఋషి నారదాదుల వలన వేదాంతోపన్యాస శ్రవణమ్ముల అస్థిర దేహములయందు ఆశనశింప శాశ్వత కైవల్య ప్రాప్తి కి సమాయత్త చిత్తులగుటయును. వారు శారీరకముగా బలము లుడిగియు ఆత్మానంద దాయక పెంపు గూరి జీవితేశ్ఛయం దనాశక్తులై పరమేశ్వర సన్నిధాన తత్పరమతులై కాలము వెళ్ళబుచ్చు చుండుటయును.

నారదుడు మునులతో వచ్చి ఆ తపోవన మహత్మ్యమును ఉగ్గడించుట

క. విదురుం ధృతరాష్ట్రాదుల
సదయత జూడంగ వచ్చి సంయమి గణముల్
యెదగల మార్దవ మెసగన్
ఉదయాచల మార్గ గతులు ఓహోయనగాన్

వ. వారల నెల్లర తగుగా నాహ్వానించిరి ధృతరాష్ట్రాదుల సచివులు అర్ఘ్య పాద్యాదుల పూజించి ఉచిత దర్భాసనాశీనుల గావించుటయును. ఉపచారము లొనరింపజేసి నమస్కరించిన వాడగు టయు ఆంబికేయుండువారల ఆశీశ్శులం గొనియు ప్రసంగవర్తనులైనవారలు కుంతిని గాంధారీ సహిత ధృతరాష్ట్రునితో మహనీయులు పరాశరాత్మజుని పలుకు మేరకు విచ్చేసినవారలీ ఆశ్రమ మునకు యెంతయు సంతసమగుడున్. వినుడీ తపోవన మహత్వంబనుచువారల కిట్టులనుడు.

క. మహనీయంబీ ఆశ్రమ
మహనీయులు రాజ ఋషులు మరుతుం భరతుల్
సహపాఠులు పౌరవ కుల
బహు యోగ్యత ముక్తి ధామ పొరగు లిచటన్

వ. తమతమ పూర్వ నృపానీకుల ఆశ్రమ ఆచారవిధి విధానముగా ప్రశాంతిమయ జీవితములు వెళ్ళబుచ్చిరి. అందు ఇంద్ర లోకావాసులైన వారలు కొందరు. ధనాధిపు యక్షలోక వాసులైన వారు కొందరు. దేవలోక ప్రగతులు మరికొందరు. మీరును వారల వలెనే యోగవిద్యా గరిమ సంపన్నులై పరమపద స్వీకారములు పొందగల రనుటయును. అంత నచటికి వియన్మార్గమున నారదు డేగుదెంచి వారలచే పూజితుండై అర్ఘ్య పాద్యాదులు స్వీకరించి ఆశీనుండై ధృతరాష్ట్రా దుల వందనమును సీక్కరించి నాశీర్వదించి అందరు వినుచుండ వారల కిట్టు లనియె.

క. అనుకూలము బహు యోగ్యము
వనవాసము వృద్ధ జనికి వాసవు కైనన్
మనమున ఆ పరమాత్మను
దినమంతను కొల్వ నగును తిరమగు బుద్ధిన్

వ. జనావాసములు పారమార్థికతకు విఘాతములు. మనసుల చలింప జేయనగును. కావుననే మౌని పుంగవులు జనావాసమునుండక వనవాస వానప్రస్థులుగా సుఖజీవనులై యోగ క్రియల నిట అలవరించి పరమపదము నొంద నుత్సహింతురు అని ధృతరాష్ట్రునుద్దేశించి మాహనీయా! మహారాజా!

క. జననాయక వినుడనుచును
మును తా నా ఇంద్ర సభకు మోదంబరుగన్
తనియంగా పాండు నృపుని
కనుగొంటిని ఇంద్రుసాల ఘనునా గద్దెన్

వ. వారల మాటల ప్రకారము వినుడని మహేంద్రునితో నీ తమ్ముడు–

క. శతయూపాశ్రమ వనముల
అతివతొ మాయన్న కుంతి అతివయు నాదౌ
శతధా యోగక్రియలం
ధృతిమంతులు పొంద్రె పరము తొలగియు తనువుల్

వ. అని అడుగుటయును అప్పుడా సురపతి పాండుభూపాలునితో–

క. శతయూపమ్మున తపమది
అతిదుర్లభ యోగ మదియ అందరి కగునే
మతిమంతులు యే జనులకొ
ధృతి గూర్చును పరమ పదము దురితము వాయన్

ధృతరాష్ట్రాదులు సుగతులగుదురని నారదుడు పలుకుట

వ. మున్నచట తపమాచరించి అభిమతార్థులైన వారి వలెనే మహనీయులు ఆంబికేయుండును గాంధారియు వారిని శతధా కొలువ వచ్చిన మీ ధర్మపత్ని కుంతియు పరమపద ప్రాప్తు లగుదు రనుటయును విదురుండు ధర్ముని అంశగావున ఆతని తనువున లీనమగుననియును సంజయా దులు సుగతుల నొందెదరనియును విన బల్కుటయును.

క. సంతోషము పెల్లుబకగ
యెంతో సంభ్రమము మదిని యేర్పడ వారల్
కుంతిని జేర్చుకు దగ్గర
బంతులవలె యెగసి యెగసి పరవశులగుటన్

వ. మనోవ్యథ లెల్లయుం బాసి ఆనందమగ్నముగా ఫలసాధనా సంకల్ప చేతనులై కాలగతులను మరచి నిద్రాహారముల యంనపేక్షులై యొడలు మరచి యుండనట్లు మూడు వత్సరముల కాలము అవిరామముగా దొర్లుటయును.

క. కరిపుర కాంతా జనములు
సరిగా మూడేండ్లు గడిచె సద్గతి పరతన్
కురుకుల వృద్ధులు కుంతియు
దురితోత్కట వనములందు దుస్సహు లగుచున్

క. ఎటులుండిరొ యేమైరో
దిటవులు సతమత మగుచును తీరని వెతలన్
కటువని దలపక మదిలో
యెటు లోర్చుకు నుండి రకట యేతరు లగుచున్

క. ఎండయు వానయు యెరుగని
పండం బారిన తనువులు భరమై యుండన్
తిండికి కరవౌ పొగులుచు
ఎండియు ముదతలను బోయి యెటులుండిరికో

వ. అనుకొనుచు ద్రౌపది సుభద్రాది అంతఃపురాంగనులును కౌరవకుల స్త్రీ జనంబులును విల విల లాడుచు మనముల ప్రతిఘడియయు యుగమట్టుల తినియుం తిననట్టుగ తమతమ వారల తోడుత ఎపుడెపుడా చూడబోవ కెటులుండుట యిట అనుచున్.

క. ఎవరేనియు రానైనను
పవనాత్మజ ధర్మ నానుజ పరుగున నేగిన్
భువనాధీశుని నుంచని
అవమానాస్పద ముఖముల అడుగుచు రావన్

క. కాలము కటువై దోచను
ఆలంబనులగుచు పాండ్వ అనుజులు పాండుల్
వాలాయనములు చుట్టుకు
మేలని తమ వార్ల జూడ మీరిన భక్తిన్

పాండవులు శతయూపాశ్రమ వనముల నున్న ధృతరాష్ట్రాదుల జూడ నేగుట

వ. రాజ్యభారము ధౌమ్య కృప యుయుత్సులకప్పగించి ధర్మరాజు తమ్ములందర బిలుచు కొంచు తండ్రీ తల్లుల జూడ నేగుదము. చాలా కాలమైనది. మేలగు వస్తుచయములతో పోవం దగు యేర్పాట్లు గావింపు డనియును ధృతరాష్ట్రుంగన రానగువారలందరును రావలయునదిగా చాట బంపి భీముండు తమతమ రథముల సమాయత్త పరుపుండని చారులకుం దెల్ప బంపి ప్రజానీకంబెల్లరు భార్యా పుత్రులతో గూడ తమతో రావచ్చుననియును తగుయేర్పాట్లగు బండ్లను తిను బండారములను గుడారములకు వలయు సమస్త సదుపాయములు ముందుగా యేర్పరించుటయును మరునాటి ప్రయాణమునకు కురురాజేంద్ర ధర్మరాజునకు ప్రత్యేక రథమును సమాయత్త పరచుటయును ధృతరాష్ట్రుం చూచు వేడ్క అనేక పుర జనంబులు వెంటరా ఆబాల గోపాలము బయలుదేరి–

తే. తల్లి దండ్రుల వంటి ధరణి పాలు
కౌరవాధిపు గాంధారి కుంతి గాంచ
ద్రౌపది సుభద్ర కురుకాంత ధౌత వస్త్ర
చీని చీనాంబ్ర సుందరా చెలియ గూడి

వ. బారాబరుల తూర్యంబులు చెలగ భద్ర రథముల సంతోష సంభ్ర మానంద సందోహ వాదనులరై వైభవోపేతముగా తరలిరా ముందుగా యెరింగి–

క. శతయూపు డాశ్రమంబున
అతివకు ధర్మానుజవరు లందరి కెదురై
అతి వినాయాసక్తుడు తగ
మతిమంతత విశ్రమింప మర్యాద్లెగయన్
వ. శక్తి వంచన లేకుండ శిష్య వర్గము నేర్పరించి ఆదర పూర్వకముగా ఆహ్వానించుటయును.
క. అరదము డిగ్గియు వారలు
దరి జేరుచు రాగ తండ్రి తల్లుల కెరగిన్
అరవిందాక్షుల నేడ్చిరి
సరి కౌగిట జేర్చుకొంచు చాలగ నెంతోన్
వ. ద్రౌపదీ సుభద్రలతో వచ్చిన కౌరవ స్త్రీ జనంబులు కుంతీ గాంధారీ ధృతరాష్ట్రులకు అభివం దనములు పేరపేర ఘటియుంచి పల్కుటయును. ధర్మరాజానుజులు వారి యోగక్షేమముల నడి గి తండ్రి యొడ లంతయుం దడిమి కృశంబగుటను చాల చింతించిన వారలగుటయును విదు రుని సంగతి గొని అతడన్నాహారములు ముట్టక వాయు భక్షకుడై వివస్త్రుండై కుత్తుక బంటి నీట దీర్ఘ తపంబున నున్నవానిం గన నొంటిమై యేగుటయును. ధర్మరాజుని మాటలు విని విదురుం డు నీరముల నుండి బయటకు వచ్చి అతనిం బిగియార కౌగలించుకొని యోగమార్గమ్మున తన పార్థివ దేహమ్మును వీడి ధర్ముని యందు ఒకటిగా ఆత్మవిలీనుం డగుటయును.
క. వినుతింపుచు వినిపింపను
మనుజాధిపు లందరతని మహిమోన్నతమున్
కొనియాడగ దిశలు వెలుగ
తనియంగా యోగధనులు తాత్మీయు లగుటన్
వ. ధృతరాష్ట్రుండును గాంధారియు కుంతియుం ఆతని యెడల ప్రసన్నాత్మక చింతనులైరి. అందరును ధర్మరాజుం జూచుచు నీయందాతని ధర్మ దీప్తి ద్విగుణీకృతమ్ముగా ద్యోతమానంబగు ట విశిష్ఠం బనుటయును. అతనిం దడుముచు ఆంబికేయుండు మైమరచిన ఆనంద స్పర్శనము న గాంచుచు అందరును సంతసింప ధర్మరాజుతో యిట్లను
క. నారదముని వినిపించెను
పౌరవకుల దీప్తి వెలుగ వాసవుడెంతో
చేరువ కూర్చుండ నగుచు
ఆరగ నీ తండ్రి పాండు నరశితి ననుచున్

క. సుగతుల మందెద మనుచును
నగుమోముతొ నొక్కి పల్కె నాతో ననుచున్
మగనాలియ కుంతి వినగ
వగపేటికి మీకు యింక వాసవు మాటన్

క. సురపతి మాట యసత్యమ
ధరబుట్టిన ధర్మతేజ తలపుము మదిలో
కరిపుర పాలా ధర్మజ
వరజనితుడ పాండుపుత్ర వాసవు మాటన్

వ. మీరలింక మాకై వగవ బనిలేదు. మేమిక్కడ సుఖులమై యున్నాము.

క. ధర్మము తప్పక యేలుము
నిర్మల మహిమాన్వితుండ నిస్తుల పరతన్
ధర్మోద్ధారక కుశలుడ
కర్మోపేతాను జనుల కావడె కృపతోన్

వ. అని పల్కి తన్ను జూడవచ్చిన పురజనులెల్లరం జూచుచు వారి క్షేమంబు లరసి సుఖంబుండు డని సంకల్పించి శ్రద్ధాభక్తులరై ధర్మనందనుని ఆదరంబున ఆశ్వాదింపుడనుచు రాగద్వేషముల యందు తగుల్కొనక అనురాగ ఆప్యాయతలతో మెలగుండనియు మీమీ బాధలన్నియు తనవిగా ధర్మనందనుడు ఆలించి పాలించు ననియును–

తే. ప్రజల బిడ్డల వలె జూచు ప్రభుడె ప్రభుడు
మంచి చెడ్డల నరయుచు మాట వినుచు
ఇహ పరమ్ముల సాధింప యింత యెంతొ
సాయ పడువాడె సద్ధర్మ సార్వభౌమ

తే. తల్లిదండ్రియు గురుడును తమకు రాజె
ననుచు జనములు గొనియాడ నవగతన్ను
ఇచ్చు దనరగ వారల నేల వలయు
అనుచు పల్కెను వా ర్తన్ను అభినుతింప

వ. మాకిక్కడిక యే కొరంతయును లేదనియును శతయూపు నాశ్రమ వాసులమై తాపసోత్తము ల కరుణ తపస్సంపన్నులము కాగలుగు చున్నామనియు మోక్ష గామనులుగా ముముక్ష జీవన మున కేకొరంతయు ధర్మరాజు పాలనమున నుండదనియును ప్రజలే రాజుకు బిడ్డ లనియును ప్రభు భక్తి పరాయణులుగా మెలగుచు సుఖంబుండు డనియు భగవద్భక్తి పాపభీతితో మెలగ

గలవారలనియును ఆనతిచ్చి ప్రజానీకముల కెల్ల తమ తమ పురంబుల కేగుండని వీడ్కొన ఆన తిచ్చుటయును వారలు తమతమ నిజ నివాసముల కరుగుటయును

తే. తనివి తీరక పాండులు తండ్రి కడను
తల్లి కుంతియ తోడన ఉల్ల మలర
యెల్లి యెల్లంచు పోవనై వెళ్ళ లేక
నాల్గు వారాల కాలమ్ము నవగ నంత

వ్యాసుడు పాండవులతో కూడుకున్న ధృతరాష్ట్ర నొద్దకు వచ్చుట

క. కురుపతి కుంతీ సహితులు
కరమరుదగు యోగవిద్య ఘనతర మనుచున్
చరమాంకపు ధీ రమణుల
వరమౌనుల కార్య సాధ్న వారల కగుటన్

వ. అని అధ్యాత్మన చింతనా విశిష్ఠ గోష్ఠుల నుండగా–

క. అతి సాధ్యుడు యోగ పరత
మతిమంతుడు వ్యాసమౌని మహిమోన్నతుడున్
సతిపతి కుంతీ తనయుల
అతి ఆప్తత జూడవచ్చె ఆకశ వీధిన్

వ. వచ్చిన ఆ మహనీయ వేదవ్యాస మౌనీంద్రుని కెల్లరుం పాదాభివందనము లాచరించి అర్ఘ్య పాద్యాది విధుల విచిత్రవీర్యు తనయు నాదేశంబున "వ్యాసో నారాయణో హరిః" నంచు వేదోక్త విధి విధానముగా పూజ లొనర్చి సుఖోపవిష్ఠుం గావించుటయును సముచిత రీతుల నందర పలుకరించి –

క. అలనా అంబిక సూన్గని
అలవడెనే ఆశ్మ్ర వాస అభిరుచి యనుచున్
తలపేమియు లేక మదిని
వలనొప్పిద మౌగ యోగ పరమౌ దృష్టిన్

క. ఆపేక్షత లడుగంటెనె
వాపోవుట సమత లేని భావము లెల్లన్
పాపోప శమన తపముల
నీ పుణ్యము పండి పెరిగె నిశ్చల తొందన్

వ. అని అందరెరుంగు నటుల ఆప్యాయతతో యిట్లను

ద్వి. ధర్మ చింతన దార్మికత్వము – నిర్మలంబగు నీతి వర్తన
సత్య సంధత సాధు సంగమ – మంచి వారల మాట వినుటది
అంచితంబగు సంచితార్ధము – దురితభావన లేకయుండుట
మర్మమెరుగని మాననీయత – దుష్టబుద్ధుల వీడనౌటది
నీకె మంచగు నిజము దెలియుమ – ఆత్మ శౌచము అన్ని విధముల
మేటి గుణమది మేలు గూర్చెడి – అన్నదమ్ముల ఐకమత్యము

వ. మరియు పాండునందను లందరిం బరికించి చూచుచు మీకెల్లరకును.

తే. తండ్రి కంటెను పెద్ద యీ పెద్దతండ్రి
విద్య బుద్ధులు చెప్పించె వెల్లి విరియ
అతని కెప్పుడు మీరలే ఆప్తు లగుట
గౌరవమ్ముగ దల్పుడీ కౌర్వ భూపు

వ. అని కుంతి గాంధారులం జూచుచు–

తే. అతని గొల్చుటె మీదైన యీప్సితమ్ము
ఆయువున్నంత దనుక మీ ఆత్మ సాక్షి
తనువు శాశ్వతమ్మని మీరు తలచ వలదు
ముక్తి పధమున నడువుడీ శక్తి దనర

వ. అని పల్కుటయును సత్యవతీ నందనునితో అంబికా తనయుండు యిట్టు లనియె.

తే. ఏమనందును నాగతి యిట్టు లరయ
దురిత దుర్యోధనాద్గతి దోపనైన
సంతసమ్మది గూర్పవే సదయ హృదయ
ఆత్మ శాంతింప పల్కవే అభిమతార్ధ

క. అననా కౌరవ కాంతలు
వినిపింపవె దివ్య బోధ వీనుల వినగాన్
మనసది యువ్విళ్ళూరెదు
కనుపడ జేయుమ కనులకు కారుణ్య నిధీ

వ. అని ప్రాధేయ పూర్వకముగా చేతులెత్తి నమస్కరించుటయును కుంతీ సుభద్రా ద్రౌపదీ గాంధారులకుం మనోగత భావమ్ము లతిశయింప సర్వము యెరింగిన వాడు గావున–

క. రణవిధి ద్రెళ్ళిన తనయుల
గణణీయంబగు గతులవి కనవిన నౌగా
రణవీధుల తేజసములు
గణుతింపగ జూపనెంచి కరుణామయుడా

వ. వ్యాస మునీంద్రుడు మనమున నెంచిన వాడై కుంతివైపు కనుంగొని అడుగు మేదైన నీదైన అభిమతమ్ము. అనుటయును అప్పుడామె ఆ మునీంద్రునితో కుంతి–

కర్ణుడు తన కడుపున బుట్టిన వాడని యెరింగించుట

వ. సర్వాంతరంగా! దయామయా! అభయప్రదుడా! ఆదినారాయణా! వేదాంత వేద్యా! వ్యాస మునీంద్రా! అని ఆతని పాదములకు ప్రణమిల్లి–

క. ఇంచుక కుంచిత మొగముతొ
మంచికొ చెడ్డకొ తెలియను మంచిని కానో
ఇంచుక పల్కితి భానుతొ
యెంచందగు తనయు నిడగ యేమో యనుచున్

వ. నా చిన్నతనమున మాఇంటికి వచ్చిన ఒక మహనీయ తపోధనులకు అతిధి సత్కారములు చేయ మాతండ్రి నన్నునుప ప్రీతి పాత్రముగా ఆతని మెప్పించ ఆతడు తన దారిన తా బోవువా ని యేదేని మంత్ర ముపదేశించుడని అడుగుటయును సద్యోఫల ఉపాసనా మంత్రమును ఉప దేశించి దీనిని పఠించి యేదికోరిన అదినీకు ఫలించునని ఆశీర్వదించి వెడలుటయునుఆ మరు నా డుదయముననే మేల్కాంచి తూర్పు మొగంబై చూచుడు సూర్య భగవానుడు కనుపట్టుటయు ను చిన్నతనపు చిలిపి చేష్టగా ముని చెప్పినమంత్రము పఠించి పుత్రుండు కావలెనని సూర్యభగ వానుని తలంప ఆతడు ప్రత్యక్షంబై తనయుని ప్రసాదించుటయును భయభ్రాంతనై ఆ బాలుని ఒక మందసమున నునిచి నదిలో విడచిన దాన నగుటయు ఆ బాలుడే రాధా తనయుండుగా పెరిగి పెద్దవాడగుటయు రణధీరుండై మహాభారత రణరంగ ధీరుడుగా శాశ్వత కీర్తిమంతుండగు టయును తెల్పి నా మనోవ్యధ ఆతడేగతి యేమై యుండునో అనుటయును.

తే. నీవు దెల్పిన దంతయు నిజము వినుము
పాప మిసుమంత లేదు నీ వలన యంచు
దేవ కార్యము లెపు డెట్టొ తెలియ లేము
ధర్మ సమ్మతమై బర్గు నిర్మ లాత్మ

వ. భారత రణరంగ మంతయు మహనీయ దేవకార్యము. బ్రహ్మ నిర్మిత దేవ దానవ పరమార్ధ

ధర్మయుద్ధము. కౌరవ పాండవ సంకుల సంగ్రామముగా తెలియనగు భారతము ధర్మార్థ కామ మోహ లోభ మోక్ష ప్రతిపాదితంబగు వేదవిద పురుషార్థ పరమ పావనమైనది. కావుననే యి య్యది పంచమ వేదమై విరాజిల్ల గలదు. ఈ భారత యుద్ధమందలి పాత్రములన్నియుదేవ దాన వ సన్నిభ తేజోమయ పూర్ణములు. అందరును కారణ జన్ములు.అసురాసుర యక్ష రాక్షస గరుడ గంధర్వ సంజనితులు.

సీ. అష్ట వసువుల అంశ నిష్టుడీ భీష్ముండు
 అమరేంద్ర తనయ యీ అర్జునుండు
 గంధర్వ రాజు యీ గాంధారి విభుడెన్న
 కలి సుయోధనుడయ్యె కాల గతుల
 కురురాజ తండమ్ము కౄర రాక్షసు లౌట
 పావన యక్షుడీ పాండు భూప
 వాయువే భీముడై వరలె నీ భువిలోన
 ధర్మ దేవత బిడ్డ ధర్మరాజు

తే. ధరణి బుట్టిన యక్షులీ ధరణి పతులు
 అశ్వనీ దేవులీ అవని కవలు
 కలికాల గరుడు లీ కడమ నృపులు
 శని సన్నిభుండైన శకుని మామ

తే. అగును అనిమిష గురుతేజు అస్త్ర గురుడు
 అనల అభినవ రుద్రుడీ అశ్వధామ
 దురిత దుష్టాగ్ని మండించు దృష్టద్యుమ్న
 పూర్వ కర్మానుసారులై పృధ్వి బుట్టి

తే. కాలగతులకు లోనౌచు నేలగూలి
 వీర స్వర్గము నందిరి ధీరతత్వ
 కీర్తికాములు దుర్వార ఘోర వృత్తి
 యెన్నగా దగు ప్రీతిమై నున్నవారు

తే. చూడనౌదురు మీరెల్ల చోద్యమగుడు
 పుత్ర పౌత్రాది వర్గాల మిత్రజనుల
 సత్స్వరూపుల భూభవ సామ్యు లనగ
 సందడింపుడు సద్భావ బంధ మలర

వ. అనుడు వారెల్ల ఆత్ర కౌతుక సంప్రీతు లగుచు వేడ్క. నిముసమొక యుగ ముగా నిల్వలేక యెపుడు యెపుడంచు అడుగనా మౌని యెల్లి అనుడు. ఆ దివారాత్ర మెట్లో కునుకలేక. మరు నాటి సూర్యోదయమునకు ముందుగానే లేచి అందరును –

తే. వేగరింపను వ్యాసుండు ఆగకుండ
దివ్య గంగానదీ తీర తీర్ధ గతుల
మునిగి చూచుడు ఆడుడు మోదమలర
యెల్లవారలు తమతమ ఉల్ల మంటి

తే. అనుడు వారెల్ల ఆనంద మగుడు మదిని
మునిగి వ్యాసుని తోడుత మోదమలర
కల్లకాదిది నిజమంచు యెల్ల జనులు
అంటి తమ వార్ల వాక్రువ్వ కంట గనుచు

తే. తనివి తీరని మదులౌచు తమక మేర్చి
బంధు వాత్సల్య భావాల భద్ర గతుల
పురుష పుంగవు తోడనా పుత్ర పౌత్రు
వీర సర్గుల భవబంధ ధీరతముల

తే. ప్రేమ మీరంగ నెంతయో ప్రియముతోడ
యెంతొ కాలమ్ము యెరుగరీ వింత అటుల
కనుల జూపించె ధృతరాష్ట్ర కామ్య కలన
తాపసేంద్రుండు వ్యాసుండు తపసు కలిమి

తే. ఆప్త సంతృప్తి నొందెనా అవిటి గుడ్డి
తనదు తనయులు తండ్రియుం ధరణి నృపులు
అభిమతార్థులు కలిసుండ అందరొకట
దివ్య భూషణ భాషణ దీప్తు లవుచు

తే. అమర లోకమ్ము లొందియు ఆత్మ రూప
దివ్య మంగళ దీప్తులై తేజరిల్లి
కర్ణ శల్యాది గురు ద్రోణ కౌరవాద్లు
సౌబలుండును ద్రుపదాది సమర యోధ్లు

వ. కర్ణునిం జూచి కుంతియు అభిమన్యు కుమారునింజూచి ఉత్తరాసుభద్రలునుపాండురాజుం జూచి ద్రౌపదియుం తన నూర్గురుకొడుకులంజూచి ధృతరాష్ట్ర మహారాజును అదివిని కనుంగవ

గంత లూడ బెరుకుకొని గాంధారియు సమస్త భారత రణోర్విం సమసిన పదునెనిమిది అక్షౌణీ ప్రాణి కోట్లంజూచిన వారగుటయును ధర్మరాజాదులును వారలతో వచ్చిన కరి నగరి ప్రజానీక ములును వ్యాస మునీంద్రుని తపో మహిమాభిరామమ్మును పొగడిన వారలగుటయును.

క. అవయవ కీర్తులు వెలయగ
అవనీశుల తోడ విధవ లరుగందగు వా
రెవరైనను గంగ మునిగి
భవదీయుల తోడ సుంత పావను లగుటన్

వ. తెలియ పల్కిన వాడగుటయు మరునాడు ధృతరాష్ట్ర మహారాజు కోడండ్రెళ్ళరును అత్తమామ ల యనుమతులం బడసి గంగ మునిగి మానవరూపములు విడచి దేవ సన్నిభ రూపితులయి తమ వారలం గూడి స్వర్గగాము లగుటయును. వినిపించియు వైశంపాయనుడు జయమేజయ మహారాజా! మీ వలెనే–

క. నీ యీ వినినది సర్వము
ఏ యుగముల నెవ్వ రైన హితులై విన్నన్
బాయుచు పాపము లెల్లను
సాయుజ్యము నొంద గలరు సజ్జన కోటుల్

వ. అని యిమ్మహా భారత కథా రమణ మహత్మ్యమును పారాశరుని తపోమహిమాన్విత శక్తి సంపన్నతను దివ్యత్వమును విన్నవాడై జనమేజయుడు మరల మహాత్మా! అటుల మా ముత్తాత ధృతరాష్ట్ర మహారాజు వ్యాస భగవానుని వలన చూపు గల్గి తాత్కాలికముగా తన వారలం జూచుకు సంతసించిన వాడగుటయును పాండవులు తదుపరి యెట్లువర్తించి రనునదియు యెరుంగం జెప్పవే యని ప్రార్థించుటయును.

ధృతరాష్ట్రుడు భాగీరదీ తీరము నుండి నిజాశ్రమ వాసము న కరుగుట

క. కని యా దివ్యుల రాకడ
పని వినుచుకు వేయి నోళ్ళ పరిపరి దెలుపన్
ముదమున యువ్విళ్ళూరుచు
వనముల పురములను యెల్ల వాకొన జనముల్

క. ఆ వన ఆశ్రమ జనములు
భావించుచు వ్యాసు తపము భాసుర మనుచున్

కావంగను నీవ యనుచు
పో విడనాడకను వెంట పూనిక నడువన్

వ. వారలకు తగు విధములగు మాటల శిష్టాచార తపముల గురించియుయోగవిద్యా ప్రగతి గురించియు ప్రాణాయామ ప్రత్యాహార పరమహంస వ్యాపార క్రియల గురించియు అభ్యసన ఉత్తీర్ణతల విలువలు యెరుంగు నట్లుగా సాధనా విధోపన్యాసములు నేర్పి పంపుటయును ఆంబి కేయునితో యిట్లను.

క. చుచితె కన్నుల సుతులను
నీచత కాకుండ దివిజ నేతల కంటెన్
యేచెవి విన్నను ఓహో
రాచరికము కన్న మిన్న రమ్యంబగుటన్

క. నీకంటెను భోగులగుచు
ఏకోద్ధతి రక్తు లగుచు యెలమిని జెలిమిన్
నాకంబుల నున్నారలు
చేకూర్చుకు సౌకుమార జేజే పరులై

క. నెవ్వగ మానుము వారికి
నివ్వటిలుమ నీదు యోగ నియతోధ్యుతువై
మువ్వుర తోడుగ సంజయు
డెవ్వగ లేకుండ జూడ యిట మీ కుండన్

క. తమ్ముల తనయుల నంపుచు
సమ్మతిలగ మాట పలికి సముచిత రీతిన్
అమ్మల మిమ్ముల కొల్చుచు
గమ్మగ నెలలాయె రెండు కౌరవ ముఖ్యా

వ. అని పల్కుటయును ధృతరాష్ట్రుండటులనే యనుటయును దీవించి వ్యాసుండు ఆకాశగమను డై యేగుటయును. పాండు కుమారుల రావించి ఆంబికేయుడు–

క. ధర్మము తప్పని వాడవు
నిర్మోహుడ వగుచు నీతి నియతోద్ధతువై
కర్మాచరణుడ వగుమనె
మార్మో గగ దిశల కీర్తి మహనీయ గుణా

క. మిమ్ముల విడువం ఒప్పదు
నెమ్మనమున వగవ నవదు నేగుడు పురికిన్
సమ్మతి జూడుము పాలన
యిమ్మహి రారాజు వనగ యిష్టుడ వగుచున్

వ. అని యెంతయుం నచ్చ చెప్పి రాజ్యపాలనా ధర్మము నీవిధి. యిట మాకై యెన్నాళ్ళున్నను తనివి తీరుట కల్ల. తల్లులకు నాకును గూడ మిమ్ముల విడనాడ బుద్ధి యుండదు. కావున రాజకార్యములయందు నిమగ్నుండ వగుమని తెల్పుట నా విధి యని భీమార్జున నకుల సహ దేవులతోడం బలికి మీరైనను తెలుపుండనుటయును. వారలును ద్రౌపదియుం గూడ మిమ్ముల యీ అడవుల విడిచి యేగలేమనుటయును గాంధారి కల్పించుకొని వారలతో యిట్లను.

క. అలవడినా మీతపసుల
కలిసుండుట మౌనివరుతొ కామిత మొప్పన్
సలుపుచు జపతప నియమము
పరమాత్ము మదిని తలచి తాలిమి తోడన్

క. బంధము లొలుపగ వలదో
సంధింపుచు విముఖ శరము సద్గతులొందన్
అంధులమై కలకాలము
సందిగ్ధుల మగుట తగదు సద్గురు కృపకున్

వ. కావున మీ పెద తండ్రిగారి యిష్టానుసారము రాజ్య పాలనా పరతంత్ర విధులరై పురమున కేగుడు. మీర లిటు వచ్చి రెండు నెలలు పైబడినది. మీరాకకై యెల్లరును చూచుచుందురు. మా గతులకు మమ్ము విడువుడు. దైవగతుల కడ్డము పడుటయు తగదు. మేమిందు మీ అమ్మ కుంతీ మరియు సంజయుల సేవా పోషణములలో సుఖంబుంటిమి. అని ధర్మ సాధనాయుతముగా ప ల్కుట విని సంతుష్టాంతరంగులై పాండునందను లెల్లరు సుభద్రా ద్రౌపదుల తోడను తమతో కూడియున్న సముచిత కొలది పరివారము తోడను కరిపుర దోవల పయనమగుటయును.

క. వారలు వెళ్ళిన తదుపరి
ధీరులు ధృతరాష్ట్ర విభుడు దేవితొ కుంత్యున్
నీరును గాలియు దినుచును
వేరొక చోటులకు నేగిరి విపులాటవులన్

క. కాలము నడచుచు నుండెను
వీలుగ ధర్మజుని ఆజ్ఞ వినయులు తమ్ముల్

ఆలన పాలన పరులై
మేలొన గూర్చుచును రావ మేదిని శుభులై

క. మనమున సంతస మెసగగ
అనునాయక గణము తోడ ఆదరు డగుచున్
అనుజన్ముల తోడ గలసి
మనుజాధిప ధర్మరాజు మమయని యుండన్

క. నారాయణ నామ జపము
పారాయణ పరుడు యెపుడు పరమ మునీంద్రుల్
నారదు డల యేగుదెంచ
చేరం జనె ధర్మరాజు చేతులు మోడ్చిన్

వ. అర్ఘ్య పాద్యాదు లొనరించి పూజించి సుఖశీనులం గావించ క్షేమం బరసిమహానుభావా!

క. ఎటనుండెటు బోవుచు జన
రిట మా బాగ్యమ్ము గాదె యెరుగం జెపవే
అటనట గలయా యూసులు
నిటలాక్షుని సముడ గావ నీదగు కరుణన్

క. ఇటునుంటిమి భాగ్య పరత
పటుతర రాజ్యాధిపత్య పారగుల మమున్
ఎటు జూతువొ చెలిమి కలిమి
కటువాడక మమ్ము గావ కరుణామయుడా

వ. అని ప్రార్థించుటయును.

నారదుడు ధృతరాష్ట్రాదుల నిర్యాణముం దెలుపుట

క. ఆశావహ నారాయణ
దేశాటన పరుడ పుణ్య తీర్థాటవులన్
ఆశలు వీడియు తపముల
నాశించెడు పుణ్య జనుల నాయని కనగాన్

క. ఉత్తము లగువారల నా
సత్తువ కొలదిగను యేర్చి సద్గతి నొందన్

మెత్తని యోగ్యత గూర్చను
యెత్తరి నున్నా వెదకుచు నేగెద నటకున్

వ. అనగా విని ధర్మజుండు తమరా శతయూప ఆశ్రమవాసులైన మా పెదతండ్రుల తల్లీ మాయమ్మ కుంతీ సంజయులను చూచినారా? అని అడుగుటయును నారదమహర్షి–

క. విను ధర్మజ వివరము నే
వినియుంటిని మీ తండ్రి వివరము లెల్లన్
తనియుచు వారేగి రెటకొ
మనముల చింతించి యోగ మార్గణ గములై

క. ఆకలి దప్పుల దలపక
చేకొనగా పరమ పదము చేరువ కాగా
యేకో ధృత యోగ పరత
యేకానన మారు మూల్కొ యేగియు రనుచున్

వ. ఉత్తర దిక్కుగ నేగియు ఉన్నత గిరి హిమవన్నగ ఉరుతర గంగావన తీర ప్రాంత ఘనమగు అడవిన్ సుస్థిర వాసము గూర్చుకు నిద్రాహారములు విసర్జించి శుష్కించిన శరీరులై యోగవిద్యా ప్రాభవులై మీతల్లి సంసేవనముల పరాత్పర ధ్యానముద్రా కలితులై అన్యమెరుగక యున్న యెడ–

క. భీకర వాతోధృతము
చేకూరం అగ్ని రగిలి చేరువ కాగా
వాకొనుచుం రండనుచును
ఆ కుంతియు గూడ అగ్ని కాహుతి యగుటన్

క. చూచిన వాడల సంజయ
తా జని పలుకంగ మునులు ధన్యులు అనుచున్
ఆచమ్యా కేశ వనుచు
తా చేతుల తిలల ఉదక దారల బోసిన్

క. అగ్నియె ఆహుతి జేసెను
మగ్నులరై యోగముద్ర మహనీయం బు
ద్విగ్నుల నెన్నం దరమే
అగ్నియె కొడుకొచు జేసె ననుజులు పొగడన్

వ. సంజయుండు ఇక తా జీవించి యుండట తగదని మనమున యెంచినవాడై హిమనగ సానువుల నధిరోహించుచు గంగా జలముల ద్రావను ఒక జలపాతపు ధారాపాతమ్మునం

కాలుజారి ఆపాత జలమ్ములం బడి విగత జీవుండగుటయును ఆ గంగా మాతయే అతని నౌక నొడ్డునకుం జేర్చుటయు అట జూచిన మౌనులు ఆతని దేహమునకు దహన సంస్కారములు నిర్వర్తించుట తాను జూచితి ననియుం దెల్ప–

ధర్మరాజాదులు దుఃఖించి ధృతరాష్ట్రులకు కుంతీ గాంధార సంజయులకుతిలోదకము లిచ్చుట

క. కరిపుర జనముల సహితము
మరిమరి యేడ్వంగ కుంతి మాతకు నెల్లర్
హరహర మహదేవ యనుచు
శిరసొంచియు మ్రొక్కిరంత శేముషి బొగడన్

క. విని వారికి దుఃఖించియు
ముని దెల్పిన మాట కెంతొ ముచ్చట పడుచున్
అనిలాత్మజ ధర్మా జ్ఞనుజ
మరి మరి మది యేడ్చిరెంతొ మనుజాధీశా

వ. అని అక్కథకుండు జనమేజయ మహారాజుతో పల్కుటయును మరియు పాండునందను లెల్లరుం సతీ సహితమ్ముగా–

క. ఏతరులై మది నెంచుచు
అత్తరి నా గంగ దరిని ఆ నల్వురకున్
ఏతత్తిలోద్క పూజలు
చేతో మోదమ్ము దనర చేసిరి యెంతోన్

వ. మరియును వారల ఉన్నతికి దగినట్లుగా ధర్మరాజు బ్రాహ్మణులకు అగ్రహార దానములతో బాటు గుడి గోపుర అలంకార పూజ లొనర్చుటయును, గోదాన సువర్ణ దాన వస్త్రాన్నదానాది సమస్త దానము లిచ్చియు వాడవాడల సత్రములు నెలకొల్పియు విద్యాదాన శాలలను నిర్మించు టయును, చేయించె ననియును–

క. నారద ముని కొనియాడగ
పారణవిధి యొనగ జేసి పరమోత్కృష్టన్
చీరలు పంచిరి బీదకు
వారలు వీరల నన్క వరదోత్కటతన్

వ. మరియును సమస్త మునిజన సమ్యక్ వరులకు యే కొరంతయు లేకుండునటుల కావలసిన సమస్త సదుపాయములు చేకూర్చుటయును.

అనునిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబాతనయు ప్రణీతంబైన

–: శ్రీమదాంధ్ర మహాభారత ఆశ్రమవాస పర్వ ద్వితీయాశ్వాసము:–

శ్రీమదాంధ్ర మహాభారతము

మౌసల పర్వము ఏకాశ్వాసము

శ్రీ మౌసల పర్వంబన
కామ్యత బలరామ కృష్ణ కడతేర్ కథనం
బేమన వచ్చును యాదవ
సామాన్యులు కీర్తివంత సద్గురు లవనిన్

వ. దేవా! వైశంపాయనుడా తరువాత కథను జనమేజయునకు తెల్పె నిట్లు.

ధర్మరాజు రాజ్యమున ఉత్పాతములు దోచుట

క. ధృతరాష్ట్రుని నిర్యాణా
నంతర ధర్మజుని పాల్న అభిమత సిద్ధిన్
అతి వైభవ సంతోషిత
ధృతి ముప్పది ఐదు యేండ్లు తోషిత పరతన్

క. జనులెల్లరు వినుతింపను
అనుదినము అన్నదాన మతివైభవమై
వినుకలి చెందెను జగముల
మనుజాధిపు లెల్ల బొగడ మహనీయంబై

క. కాలగతులు తలక్రిందై
లీలలుగా దోప జనము లేనోట్విన్నన్
ఏలా జీవింప ననుచు
ఆలోచన పరులు గాగ యావద్జనముల్

క. సుడిగాలులు మెండాయెను
వడగాల్పులు రేగి జనము వడగొని జావన్
కడు భీతిల పిడుగు గురియ
కుడువను రాదాయె పంట కూకటి మాడన్

క. చుక్కలు రాలగ నేలకు
ఒక్కుమ్మడి వార్ధు లెగసె ఉక్కిరి బోవన్

నొక్కిన పేలకు మల్లే
స్రుక్కియు సోలుచు నుండ్రి చోద్యంబగుటన్

క. జలజల పారెడు నదముల
జలమది లేకుండ పోయె చలములు యింకేన్
జలచరములు కరవాయెను
ఇలవేడిమి పెచ్చు పెరిగె ఇనుగతి మారన్

క. కని యీ ఉత్పాతమ్ములు
అనగూడదు యెట్టి ఆర్తి అనుభవ మగునో?
వినగూడని వారమనుచు
మనమున చింతించి చాల మాధవ యనుచున్

వ. భయాందోళనా హృదయుండై చారుల రావించి పలుక వారు దేవరా! నిన్న విన్నామని.

క. మనమున సందిగ్ధలగుచు
వినిచిరి బలరామకృష్ణ విభులురు దక్కన్
మన యాదవ జనులెల్లరు
అని గొట్టుకు చచ్చిరనుచు ఆర్తితొ పలుకన్

వ. అప్పటి కప్పుడు తమ్ముల నెల్లర రావించి ధర్మరాజు చారులవలన విన్నవివరము లెరింగించి–

క. ఏమో అనుచుం దలచితి
ఏమీ యుత్పాతము లని యెరుగం వశమే
దామోదరు జూడ వలయు
సామీప్యము గూడ గాదు సరగున యేగన్

క. యాదవ కులమున కీ గతి
యేదో కార్ణాన జరిగె యెరుగగ వలదో?
పోదగు మెవ్వర మొకరము
కాదనుటది మేలుగాదు కారణ మెరుగన్

వ. అని ధర్మరాజు తమ్ములతో అనినయట్లు యాదవుల కథా కుతూహలుండైనజనమేజయుండు ను అడుగ కథా కథనాను కథకుండైన వైశంపాయనుడిట్లను.

ముని శాపంబున యాదవ కుల ముసలము పుట్టుట

క. గురు సన్నిభ నారద విశ్వా
సుర లేగిరి ద్వారక కల చూడగ ననుచున్
పరమాత్ముని బలరాముల
పురవీధుల వచ్చుచుండ పోతరి కుర్రల్

క. చూతము మునివరు చోద్యము
కూతల తీరది తెలయను కొంటె తనానన్
ఆతరి గల రాయి జొనిపి
నాతిగ కడు బొజ్జ పెంచి నాయనలారా!

క. పుట్టునె పిల్లడు దీనికి
దిట్టలు యేమెరుగ జెపుడు దివ్యుల రగుటన్
యెట్టుల వచ్చిన వారలు
అట్టిట్టని పలుక కుండ ఆదర బుద్ధిన్

వ. అని అడుగుటయును. వారలతి కోపించి విశ్వామిత్ర మునీంద్రుడు ఆత్మగతమున విచారిం చుచు నారదుని వంక చూచుచు అర్ధ నిమీలిత నేత్రుడై–

క. యాదవ ముసలము బుట్టును
కాదని మా మాట వినరొ కారణపరతన్
యాదవ కుల మడుగంటును
మా దారిన మేము బోద్మ మరువకు డనుటన్

వ. అంతట ఆ పుర ప్రముఖుల వలన మునుల రాకయు, కొంటె పిల్లలఆగడములు వినినవాడై వసుదేవ యాదవరాజు విచారించుచు బ్రాహ్మణ వాక్యము బ్రహ్మ వాక్కని తెల్సిన వాడు కావున యెందుకైనను మంచిదని మరునాడా బాలుని కడుపున పుట్టిన భయంకర రూప ముసలమును పిండి పిండిగా రంగరించి నీట గలుప ఆజ్ఞాపించుటయును వారు దానని నుగ్గుగా రంగరించి రంగరించి విసుగెత్తి గోళీకాయంత మిగిలిన దానిని నీట పడవేసి పోవుటయును.

క. అది విన్న వాసుదేవుడు
మది నెంచుచు మునుల మాట మాటే యనుచున్

విదితము చేయక యేమియు
పదిలముగా దెమ్ము పార్థు బావను యిటకున్

క. సతి యా ధృతరాష్ట్రు నువిద
అతి కోపన ఆడినట్టి ఆయమ పలుకుల్
సుతు జంపిన వాడవనుచు
అతిగా శపియించ నగుట అన్నియు గూడన్

క. పిలిపించుట తగుదంచును
కలి రాకడ దగ్గరౌట కాగల దెల్లన్
కలిసొచ్చుట పొడగట్టను
కుల కాంతల మాట దలచి కృష్ణుం డేడ్చెన్

వ. కరి నగరమునకు దారకుని పంపుట.

ద్వారకలో మహోత్పాతములు చెలరేగుట

క. నీరజ నయనుని పురమున
నీరములం అగ్నిపుట్ట నేరరు జనముల్
తీరము వెంబడి మంటలు
ఆర్పంగా జాలవయ్యె అద్భుత రీతిన్

క. సంద్రము పొంగుచు ముందుకు
ఏంద్రా నీ లావు అనుచు ఏర్పడ పలుకన్
మంద్రగిరి యెత్తు యెగసె
సాంద్రాటవు లెల్ల మునుగ సామజ తతితోన్

క. తారక లన్నియు ద్రుళ్ళుచు
భూరమణికి భారమాయె భోరన దిక్కుల్
పారావారము లన్నియు
పోరాడిన ఘోష లెగసె పుడమియు క్రుంగన్

క. విరిసిన విద్యుత్కాంతులు
సరి దిక్కులు పిక్కటిలగ సతమతమౌగా

కరి కంకాళుడు కమ్మికు
కురియగ చీకట్ల వాన కొసరుచు యెంతోన్

క. రాక్షస మాయగ దోపను
రూక్ష్ణ నేత్రాగ్ని తోడ రూపడి జముడున్
వీక్షించను మూడవ కను
సాక్షీ భూతాత్మ గాగ సమయం జేయన్

వ. మరియును ఇంకెన్నెన్నో వింతల వింతలు విడ్డూరములుగా పిల్లులుఎలుకల నీనగ మొదవుల పొదుగుల రుధిరమ్ము గురియ పేడికి మీసాలుమొలువ కోతికి తోకది లేకను పులికడుపున మేక పుట్ట కనులుండియు అంధత్వము మంటలు చలిగా నుండుట మగ కడుపుల బిడ్డలుండ మొద లుగా ఎన్నో ఉత్పాతంబులు పొడజూపుటయును.

క. దురితోపద్రవ మారసి
కరుణామయ వాసు దేవ్డు ఘనమగు గతులన్
పుర జనులతోడ నేగను
సరి బుట్టిన బిడ్డ తోడ సాగర మేగన్

యాదవులు సాగర పూజలకై సముద్ర తీరమున కేగుట

వ. సాగర కన్యా వరుణేంద్రులకుం పూజ లిడగ యాదవ కుల వృష్ణి భోజ అంధక వర్గు లెల్ల పత్ర పుష్ప ఫలాక్షత రూప దీప నైవేద్యన సకల వస్తుసంబార పరిమళ ద్రవ్య కస్తూరీ పసుపు కుంకుమాది అగరు నూనె నేతులవత్తుల తోడన్ జంబు మారేడ్ తులసీదళ దూర్వాయుగ్మముల తోడను హెూమానికి ద్రవ్యంబులు చేకూర్చుకు నందరొకట చేతో మోదం బలరం–

క. బంగారాభరణములతొ
చెంగావి పట్టు వస్త్ర చీరల సొబగుల్
పొంగారుచు నింగి కెగయ
అంగాంగానంద రుచుల యాదవు లెల్లర్

వ. గురుతర ఘన నృత్య వాద్య నానావిధ మేళతాళ నవరస రుచిరమ్య అతిరస పాయస ఆహార పిండివంటల తోడన్ రథ గజ తురగాది ఎడ్ల బండ్ల నడకల తోడన్ ఏగియువారలు.

క. పూజా విధులెల్ల నెఱపి
భోజన పంక్తులను గూర్చి పూర్వోక్త విధిన్

లందరు సుర పానీయము
సాజముగా గ్రోల నైరి సంబర గతులన్

క. సంతోసము పెల్లగిలుచు
ఇంతింతయు అనుచు త్రాగిరెంతో యెంతోన్
ఇంతులు పిల్లలు పెద్దలు
వింతగ కైపెక్కి వారు వెఱ్ఱులు కాగన్

యాదవానీకులు రెండుగా చీలి తగవు లాడుకొని మడియుట

వ. సాత్యకి ప్రద్యుమ్నానిరుద్ధ వృష్ణి కులావతంశుల తోడం భోజాంధక కృతవర్మాది యాదవ నికరము లెల్లరును నీవెంతన నీవెంతన నీల్గుచు తమలో ఎదురెదురై ఒకరి కొకరు.

క. మాటకు మాటగ మీరుచు
ఆటవిక ఘనాస్త్ర శస్త్ర ఆయుధమంటిన్
వేటుకు వేటుకు నల్గురు
దీటుగ పోరాడి చచ్చి తీరది లేకన్

క. బలరామ కృష్ణ లిర్వురు
అలవారికి చెప్ప లేక అడ్డను లేకన్
విలవిల లాడుచు మదిలో
అల నా ముని శాపమాప మాకౌ వశమే?

క. సరిసరి యని తలప నవక
ఇరు తెరగౌ ఆ యదువులు ఇష్టత కొలదిన్
పరిపరి మాటల వైరత
పరిఘా గొడ్డంద్ర తోడ బాదుకు చావన్

క. కలి యాదవ ముసల మిదియ
కాలము దరిరా మనకును కాకే మనుచున్
పిల్వం బంపను పార్థుని
తలపోయుచు విధి విధాన తరుణుల గతికిన్

బలరాముడు అనంతునిలో గలియుట

క. అల్లన నేగియు భద్రుడు
మెల్లన వసుదేవు తోడ మేలవదిచటన్
వెళ్ళుడు యాదవ వనితల
తల్లడి కాపాడనౌగ తాళకు డనియున్

వ. గంగా జలంబులం గ్రుంగి శుచుడై తన అనంత స్వస్వరూపమున విలీనుండగుటయును. ఇది యెరుంగనియా శ్రీకృష్ణుడు దేవకీ వసుదేవుల వద్దకేగి పాదాభివందనము లాచరించి కౌరవ కులక్షయము జ్ఞా౹ని. నేడీ యాదవకుల నాశనము నయనాల్జుడన్.

క. ఎల్లియొ నేడో వచ్చును
మెల్లగ ఆ పార్థుం డనియు మేలౌన గూర్పన్
తల్లడి వలదని అర్జున
అల్లునితో అనుడు ఆద్యోమనుడీ

వ. నా మాటగా పల్కుడని అన్న రాముడెటనున్నాడో అటకేగెద తాననుచును విపినమున వెదుక నవదె అనుచుం దానును ఆడవిలోనికింజని యోగనిద్రా కలితుండై ప్రాణాయామ ప్రత్యాహార ముల బంధించి అనంత తేజోమయ ప్రాణవాయువుల ఆకాశవాయు వీచికల దేలించుచు–

శ్రీకృష్ణుడు పరమ పదమును స్వీకరించుట

క. నిన్నటి మొన్నా దనుకను
చిన్నా పెద్దా యనుచును చెలగిన వారా
అన్నా దమ్ములు తమలో
యెన్నడు తామొక్కటగుట యేర్పడ మదిలోన్

క. రాముని వెదకుచు కృష్ణుడు
సామజ గుర్ఘురుల భల్ల శార్దూల తతుల్
పాములు లేళ్ళుం గలయా
చీమలు జొరరాని అడవి చేరుచు నొకటన్

క. వటవృక్ష కొమ్మ లందున
అటకొక్కటి యేర్పరించ్కు అలసట దీర్పన్

అల వన వేటల బోయెడు
అటు జూచియు ఆకులందు ఆతని బొటనన్

క. పిట్టని కొట్టెను గుఱిగా
అట్టిట్టన తగుల నతడు అసువులు కడమై
చుట్టును జూచుచు నుండగ
యెట్టని విలపించి బోయ యేర్పడ మదిలో

క. తెలియగ వలదో యీతని
వెలిజూచుడు దూరమందు వినికిడి కాగా
అలనేగగ నా దిశగా
విలపించుచు నున్న యొకడు వినగా పలికెన్

క. నాకంటెను దుష్టాత్ముడు
యే కానల నుండ బోడు యేమిటు నాచే
చేకూరిన పాపమ్మిది
పోకార్చుము యేమి సేతు పూర్వాపరతన్

క. కడమై ప్రాణాలెల్లను
విడువగ యీ తనువు వీడి వినునా మాటల్
పడియెం ముసలము మిగిలిన్
కడు చిన్నది ఉండ యనుచు కడలిన వేయన్

వ. అది యొక ఝషము ప్రింగ, దానినిగోసి మీయమ్మ నీ ఉండవేట కనువుగ నీకీయంనాకై.

క. అసువులు దీయం మిగిలెను
ముసలము నా బొటన దాకి మోదంబొందన్
కసవాతుంగల మయమై
పస జూపె నమోఘ శక్తి పామర వినుమా

క. నీ పాపము కాదిది యని
వాపోవకు కాల గతుల వీడుము భ్రమలన్
ఆ పరమ పురుష ఆతని
తాపం బనునయించి తరలెం దివికిన్

క. పరమాత్మను గని దివిజు ల
పరిమిత ఆనందు లగుచు పారము ముట్టన్
మురిపపు మాటల శోభల
విరి వెన్నెల ఆటపాట్ల విరిసిరి యెంతోన్

దారుకుడు పార్థుని గొనిరా పాండవుల వద్ద కేగుట

క. దారుకుడతి వేగమ్మున
పార్థుని గొని దేర్జనియెను పాండుల కడకున్
సారథి యొక్కండును రా
నారాయణు దలచె మదిని నరుడనుమాన్తన్

క. రాడే కృష్ణుం డనుచును
ఏడ్చుచు దారుకుని పట్టి ఏమాయె ననిన్
లేడా సఖులతొ సుఖతన్
ఆడుము నా కృష్ణ మాట అనుచుం అడుగన్

వ. దారుకుని వలన పార్థుని గొనిపో కృష్ణుడు పంపగా వచ్చితి ననియును యాదవు లెల్లరు తమలో తాము తన్నుకొని మడిసి రనియును విని ధర్మరాజానుమతుండై నరుడు నారాయణుం జూడబోవ విచారంబున మిగిలిన పాండు నందను లెల్లరును అయోమయులై యుండ నల జనిన వాడర్జునుండు–

క. ద్వారక కేగం సరగున
కారణ మేమియును లేక కడలిలొ మునుగన్
ఆరసి వసుదేవ సుదతి
నీరజ నయనానుగముల నెరుగం బోవన్

వ. ఆ ముదితాత్ముని భవనాశను వరదోభవ పరమాత్ముని వాసుదేవు దలచిముదితల్ చింతిం చుచు భీష్మకుని తనయ–

క. కృష్ణా! యదుకుల భూష్ణా!
నిష్ణాతుడ ధర్మ రక్ష నిఖిలాండ స శీ
తోష్ణ సమాహిత పోషా
ఊష్ణీ భావమ్ము గదుర ఉద్ధరణాత్మా!

వ. అనగా జాంబవతి–

క. అతిబల భీమా! జాంబ్వ
ద్యుతిమంతు గెల్చి నన్ను ఉద్వహ మాడ్తో
గత జన్మన మాట వశత
మతిమంతుడ మాననీయ మహనీయ గుణా!

వ. అని మురియను సత్రాజితి–

క. సత్యము చాటగ నిలలో
అత్యంతము పాటు పడుచు ఆద్యంతముగా
నిత్యానందుడ కావా
సత్యాత్మా! సావధాన సకలోద్ధారా!

వ. అనవిని మిత్రాతివింద–

క. మిత్రా మిత్రత బేధన
మిత్ర సమాహిత మనసున మీ తగు బుద్ధిన్
పాత్రా పాత్రత నెంచుచు
ఆత్రంబున యేలువాడ అవనీ జనులన్

క. భవభయ హర భద్రాత్మా
శివ మచ్యుత శ్రీనివాస శేషాద్రి విభో
తవ భక్తుల బ్రోవనైన
భువి వెలసిన దివ్య రూప పూర్ణానందా!

వ. విని విన నెంతయు మనసున.

క. కాళీయుని పడగలపై
కాళ్ళూనియు నాట్య గతుల ఘనతర వేణూ
నాళీకపు స రి గ మ ప ద
నీలాస్యపు సునిశ గతులు నెమిలికి నేర్పన్

వ. పుట్టి నాడని కాళిందియు–

క. సమ్మోహను డమ్మాయిల
ఇమ్మహి లేదిట్టి మాయ ఎంతయు వింతన్

కమ్మని గాథల వరుడై
అమ్మో యీ మాధవుండు అమృతమయుడే

వ. అని సునందయును–

క. వోరోచిత కార్య కలన
భరత రణ భాగ్య భార భారగుడగు ఆ
నారాయణుడే ఇహ పర
పారీణుడు సత్య ధర్మ పరిపాలకుడే

వ. అని లక్షణయు–

తే. మరువ నెట్లగు ననుచు నా మహిళలంత
వేదనా భర భరితులై వేగుచుండ
వచ్చె పార్థుండు అల్లన వార్ల గనుచు
పరమ పావన పరమాత్ము పాపహరణ

తే. ఏడ నున్నాడొ నే చూడ నేగువాడ
ననుచు బల్కియు దెలియనై అడవులందు
వారు వెళ్లిన మార్గాలు బట్టి పోవ
మనసులందున గుందనా మగువలంత

వ. వారల నట్టె విడిచి అర్జునుండు దేవకీ వసుదేవులున్న కడకు పరుగుపరుగునం బోవ–

క. అతనిం గని దేవకి సతి
అతి పొక్కియు కౌగలించ్కు అర్జున యనుచున్
మతిలేని వారియట్టుల
ధృతి లేకను పొక్కి పొక్కి దుఃఖితు లగుచున్

వ. వసుదేవుడు సర్వ యాదవులు తమలో తాము కలహించుకొని నాశనమైరని వగచుచు–

క. ముని శాపము గాంధారియు
అనినట్టుగ కృష్ణ తోడ అయినది అంతా
అని గూలిరి యాదవ తతి
మనమేమిట యింక ననుచు మరిమరి పొక్కన్

వ. అర్జునా! నీవు వత్తు వనియును మరిమరిం జెప్పి కృష్ణుడును అన్న బలరామునికై బోవుచు న్నానని వెళ్ళె ననియును ముదుసలుల మిట్లున్నారమని పల్కుటయును మరియు దేవకీ వసుదేవు

లిర్వురును ఐశ్ఛికముగా జలమ్ములం ములిగి ప్రాయోపవిష్ఠ లగుటయును.

అర్జునుడు బలరామ కృష్ణులను వెదుక బోవుట

క. కదువడి అటునిటు జూస్తూ
తడబడు మాటల వరుసన దారిన పొడవున్
అడగుల గుర్తుల జూపుచు
పడుతూ లేస్తూ సడియవ బావా అనుచున్

క. గట్టుల పుట్టల చాటున
దట్టంబౌ చెట్ల గూండ్ల దరువుల యేండ్లన్
ఇట్టన యెట్టన యెల్లెడ
గుట్టల పొదలం వెదకుచు కారడవులలోన్

వ. తిరిగి తిరిగి అలసి సొలసి అల నొక నీటి పట్టున నీరు ద్రావ నెండ వేడిమికి తాళలేక దప్పి గొన అట కేతెంచిన బోయ నొకనిం గాంచి అతని వద్దనున్న నెమిలి పింఛ తురాయిని గాంచి యిదెక్కడిదని అడిగిదాని ఆధారముగా గొని ఆత్రమున ఆరాలుదీసి ఆడుగుటయును అప్పుడు–

క. పిట్టనుకొని నే నీతని
కొట్టియు ప్రాణాల్దీస్తి కౄరుడ ననుచున్
ఎట్టుల తెలియగ నౌదని
గుట్టుగ నునిచియును వస్తి గురుతుగ దీనిన్

వ. పట్టుకు తిరుగుచును వస్తి తెలుపక తెలియన్ నీకు తెసిన వచ్చి చూడరమ్మనుటయును.

క. దడదడ లాడెయు గుండియ
వడవడ వణకంగ కాళ్లు వానితొ యేగన్
అడుగిడ లేకను ముందుకు
చిడిముడి లాడంగ మనసు చీకటి కావన్

క. కన్నులు కనబడకుండెను
మిన్నది తన మీది కురికి మ్రింగిన యట్లై
తిన్నగ జూస్తినొ లేదో
నన్నాదియు పట్టినాడు నక్కున జేర్చు కన్

వ. ఏవేవో ఉపచారంబులు జేసి నా కతడు తెలివి తెప్పించి కూర్చుండ బెట్ట–

క. వలవల నేడ్చితి నెంతో
తెలియను నా కెరుక రావ తేరిచి నన్నున్
కలకాదిది నిజము నిజము
తెలియుము భగవానుని లీల తీరునె యెడ్వన్

క. చచ్చిన వాడది వచ్చునె
సచ్చరితుల గాధ లెల్ల చదివినా వాడా
చచ్చియు బతికిన వాడదె
మచ్చున కొకడైన గాని మనలో గలడే

వ. అని యాతడు నీవాడు కావలయు పనుల దీర్చుట లెస్స. వివేకవంతుడవై లే లెమ్మని ముందుగా యాతని తనువున అగ్ని పేర్చి బుగ్గి చేయుదువు గాకని సమస్తమును పంచ భూతముల సాక్షిగా దగ్గరుండి అన్నదమ్ముని వలె ఆబోయ పరాత్పర స్వరూప దేహమునకు సకలోపచార విధివిధానముగా అర్జుననిచే నిర్వర్తింప జేయుటయును పల్క జనమేజయుండు వినివెండియు–

క. తదుపరి కథ అది దెల్పుమ
మది వినగను కౌతుకమవ మహనీయముగాన్
విదితము యీ జగ మెరుగను
సదయుడ యీ భారతమది సత్యంబగుటన్

వ. అన విను ఆవలయనుచున్ వైశంపాయనుడనె. అట నా పార్ధ సారధితనువున కగ్ని సంస్కారంబులు గావించి పార్థుండు వచ్చుచుండ యాదవాంగనల నదల్చి బోయలు వారి సొమ్ము లపహరించుటయును వారింబరిమార్చ నెంచి అర్జునుండు అశక్తుండయ్యుటయును యేడ్చుచుంవచ్చి బలరామ కృష్ణుల నిర్యాణమును యెరింగించుటయును కృష్ణుని భార్యలతోపాటు యాదవాంగన లెల్లరు –

తే. మరువలే మమ్మరో యంచు మదిని కృష్ణ
పతి ననుసరించి యేగుటే సతియ కనుచు
పతి సహగమ్య కార్యమ్ము పార్ధ వినుమ
ప్రాణ పరిత్యాగ అగ్నులం పరము గొనగ

అర్జునుడు వ్యాసుని కడకేగుట

తే. మగువ కావగ లేకను మానధనుడు
చిన్న బుచ్చుకు సిగ్గునం విన్నవింప
వచ్చె మునివ్యాసు కడకు నా వాస్వసుతుడు
యాద్వ శ్రీకృష్ణ నిర్యాణ మాది వెతల

వ. తాను విన్నది కన్నదియుం గూడ పూస గ్రుచ్చిన యటుల పల్కుచు అదియేమి చిత్రమో కాని నా శక్తి యుక్తు లన్నియును పనికి రాకుండ పోయినవనుచు వాపోవుటయును అపుడర్జునునితో పరాత్పరసన్నిభుడైన పరాశరాత్మజుండు నిర్వేదనుండగుచు నాసర్వేశ్వరుని మనమ్మున ధ్యానించు చుయిట్టు లనియె.

తే. విధి విలాసపు లీలలు వింత లగుట
యెరుగ దరమౌనె అర్జునా! యేరికైన
యెంతలెంతలు తెలియరు సుంతనైన
యెంతవారము మనమంచు యెరుగ తగదొ!

వ్యాసుడు అర్జునుని ఊరడించుట

తే. పరమ పావను పరమాత్మ పాప హరణు
నెంచి కొలువను మదిలోన యేర్పరించ్కు
జీవితార్ధము పురుషార్ధ జీవనమ్మె
సత్య ధర్మాలు కాపాడు నిత్యు నాత్మ

క. సర్వము లెరిగిన వాడా
నిర్వహణుండు పరమాత్మ నేరవె కృష్ణున్
గర్వుల కౌరవ నేతల
నిర్వీర్యుల జేయనౌట నీచే నంద్వా!

క. కారణ జన్మం డాతడు
కార్యము లన్నియును దీర గారవమొప్పన్
జేరెను స్వస్థానంబున
కారుణ్యాలుండు కృష్ణ కావగ జగతిన్

ఇది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ ప్రణీతంబైన –: శ్రీమదాంధ్ర మహాభారత మౌసల పర్వ ఏకాశ్వాసము:–

శ్రీమదాంధ్ర మహాభారతము
మహాప్రస్థాన పర్వము ఏకాశ్వాసము

శ్రీ నిలయము ప్రస్థానము
మానితమౌ దివ్యధామ మార్గము దెలియన్
కానంబడు మృత జీవికి
పోనగు తన పాప పుణ్య పోకడ లివిగాన్

ధర్మరాజు బలరామ కృష్ణుల నిర్యాణమును వినుట

క. ప్రాశస్త్యము ప్రస్థానము
పాశవికత గుందకుండ పరమును పొందన్
ధీశాలుర బుద్ధి వికస
నాశావహ కార్య మగుట అవనీ జనికిన్

వ. దేవా! తదుపరి కథ యేమనిఅడుగ జనమేజయునితో వైశంపాయనముని అనినట్లు వ్యాసుని వలన ఊరట చెందిన అర్జునుని వలన బలరామయాదవ శ్రీకృష్ణ నిర్యాణ కాలగతి ప్రభావము లెల్లయు వినిన ధర్మరాజు తమ్ముల నందర నుద్దేశించి–

క. ప్రస్థాన పరత నెంచియు
ఆస్థానుల బిలువ నంప అర్జున భీముల్
ప్రస్తుత కార్యం బేమని
పస్థాయించక సరగున వచ్చిన వారిన్

తే. ముచ్చట పడకుండనుచును
అచ్చురు విది దలప వలదె ఆఖరు ఘడియల్
ఎచ్చట యేలా పుట్టిమొ
యెచ్చట కేగంగ నవుదొ యెరుగం వశమే

క. కాలము విపరీత గతుల
లీలగ దోచుటయలేదె? లేరైరె జనుల్
ఏలగ చాలదొ మనమిక
పాలన జేయంగ నింక పార్థుని మనుమన్

క. రాజుం జేతము కురుకుల
రాజాన్వయును గుణశీలు రమణీయ గుణున్
రాజ్ఞిగను సుభద్ర రక్షా!
భాద్యత వహియించ గలదు భాసురమతియై

క. యాదవ వజ్రుడు సామం
తింద్రప్రస్థమును యేలు యేతత్పరుడై
సాధన మాహిత బుద్ధిన
కాదో? నా మాట సరియ కార్యపు గతులన్

వ. అని నిశ్చయించితి ననియుం బల్క, ధర్మ మార్గానుజన్ములగు నా ధర్మరాజానుజు లెల్లరు ఔదల లూపి యిది యెంతయుం దర్మ సమ్మతముగా నున్న దనుటయును.

క. పిలువం బంచి యుయుత్సుని
కుల గురువుల ధౌమ్య కృపుతొ కోరిక పలికిన్
అల వారల సమ్మతి గొని
కుల కాంతా ద్రౌపదాంగ్న కోరిక వినియున్

వ. సుప్రసిద్ధ వసుదేవ యాదవ కుల ప్రశస్థ బలరామ కృష్ణ అనుజ రాజనీతి విద్వత్ ప్రబుద్ధ సుభద్రను నూత్న యౌవనప్రాయు సుకుమారు పరీక్షితిపాలుతో రాజ్యాంగ వ్యవహార అభ్యంతర మందిరమునకు రావించి, సర్వ రాజ్యాంగ నీతినియమమ్ములతో పాటు కురుప్రసిద్ధుల ధర్మాచరణ పరిరక్షణ దక్షునిగా యొనర్చి యికపై భారము మీదియని నియమించి సుభద్రకు పౌత్రుని అప్పగించి–

తే. నీతి నియతుని గావించి నియత బుద్ధి
పౌర జనముల భారమ్ము భారమనక
ధర్మ పాలన గావించు ధర్మ మేర్చి
సర్వ మునులరు దేవతల్ సమ్మతింప

వ. మరునాడు మంచి శుభముహూర్తము నందు సభనేర్పరించి సకల మంత్రిసామంత అష్టాంగ యోగవిద్యా విశారద భూసుర పౌరాణిక జనపద సంకులమ్ముల మధ్య, రమణీయ వీణావాదన సుస్వర సంగీత సౌరభ నాదమ్ములు సెలంగ వందిమాగద కైవారమ్ములు వెల్లివిరియ, సకలజనానుమోదమ్ముగా, వినిచి వైశంపాయనుండు జనమేజయునితో–

క. మీ జనకు పరీక్షితునిం
భూజన తండోపతండ పూజిత చరణున్

లాజాక్షు మంత్ర సహిత
వాజ్పేయుల వేదయుక్త పావన సభలోన్

క. సురుచిర కురు రాజ్య రమణి
భరమంతయు నీదే యనుచు పౌరులు వినగా
శిరసున కిరీట ముంచియు
తరతరముల కీర్తి పెంచి ధన్యుడ వగుమా!

వ. అనునంత సభయంతయు "పరీక్షిత్ మహారాజులకూ జై" అను నాదము కరతాడనములు మిన్ను ముట్టుటయును, సభాసదులందరి ఆశీర్వచనముల మధ్య మీతండ్రి పరీక్షిత్ మహారాజు రాజ్య సింహాస నాశీనుం డగుటయును, సర్వ జనములు పాదాభివందనము లాచరించుటయు ను ఆనంద మగ్న మానసుండయిన అభిమన్య తనయుండు తొలుత తన తల్లిఉత్తర వద్దకేగి నమస్కరించి తాతలకును నాయనమ్మలు సుభద్రా ద్రౌపదులవద్దను ఆశీర్వాదములు పొందిన వాడై ధర్మరాజుని ఆతని తమ్ములు పాండునందనుల యెల్లర అనుమతమ్మున సమస్థ ప్రజానీ కముల కెల్లరకును సంతోషము కల్గునట్లుగా అనేకానేక వస్తు వస్త్ర స్వర్ణ ధన ధాన్య సమృద్ధ అన్నదానములతో పాటు భూదాన గోదాన హిరణ్యదానాదులు జేయుటయును. తినక యొట్టి చేతులతో యేగినవారు లేరన. ఆబాల వృద్ధ స్త్రీజనంబులెల్లరుం ఆనందపరవశు లగుటయును. అప్పుడు సభాస్తారుల నుద్దేశించి ధర్మజుండు–

క. మునువలె మీరలు అందరు
మనుడీ మా పౌత్రు నితని మా సమ గొల్చిన్
కనిపెట్టుకు శుభకరులై
మనుజాధిపు లెల్ల బొగడ మసలుండనియున్

క. మము దయగొనుడీ పోవగ
విమలోద్ధతి యోగ మార్గ విజయుల మగుచున్
కమనీయ పుణ్య గతులను
సమయత సద్ధర్మ పథము సాధింపంగాన్

క. అనుటయు గద్గదులగుచుం
మనుజాధిప మమ్ము వీడి మసలగ నేలా?
వనముల నేగుట మరలం
జనవాసములందు యోగ సద్గతి అవదే?

వ. అని కన్నీరు మున్నీరుగా విలపింప, వారల నెల్లర సముచిత రీతుల నూరార్చి, పురమ్మున

నుండ బల్కి తమ యొంటిని గల మణిమయ రజిత సర్వ స్వర్ణాభరణములను నూడ దిగిచి, అ య్యై వనితా జనములకు ధారవోసి, మనసోల్సాస ప్రస్థాన మార్గగాములై పూజనీయ పాదచా రులై నారచీరలు ధరియించి, తమ్ములతోడను ద్రౌపది తోడను ఉత్తరాభిముఖముగా ఊర్ధ్వలోక పారంగతులై పోవబోవం జూచుచు ఇంద్రసుతు అనుమతి వడసి యులూపి తన జనకు భుజం గాధిపురమున కేగుటయును, చిత్రాంగద తన సుతుడు బచ్చుని కడ కేగుటయును, పుర జను లెల్లరు అడనెడ ఆగినవారలగుచు వెనుకకు నేగం–

గాండీవమును అర్జునుడు గంగాజలమ్ములం దించుట

వ. అర్జునుండు గాండీవమును చేతింధరించి వచ్చుచుండ బ్రాహ్మణ రూపధారియై వచ్చు అగ్ని భట్టారకుండు, ఇది యేమి అర్జునా! మీ అన్నలు తమ్ములుం సర్వాలంకారములను విసర్జించి పుణ్యగతుల నాకంబున కేగుచుండ నీవింకను ఆశాపాశంబుల నడుమ యా గాండీవ ధన్వునువి డనాడకుండుట భావ్యంబే నీకునన, తెలివొంది వైరాగ్యమెరింగి, పార్థుడు తనకరముల నున్నగాం డీవ ధనువునకు నమస్కరించి మోకరిల్లి దానిని హిమనగ గంగాబువులలో దిగవిడుచుటయును.

క. వెను దిరుగని వారలగుచు
జనపధము నెల్ల విడిచి జనుచుం జనిరా
వనచయ హిమ నగ ఝురులన్
జనవాసము లేని కొండ చరియలు దాట్కున్

క. ఆకలి దప్పులు దలపక
ఏకత్వము మది దలంచి యెంతయు బుద్ధిన్
ఆకసమంటం ద్రౌపది
నాకం బిదియే యనుచును నవనికి గూలన్

క. అన్నా! యనుచుం దమ్ములు
యిన్నాతియ యిట్టు లగుట యేమన వకటా!
కన్నుల జూడవు దిరిగియు
నిన్నేమనుటకును మేము నేరము యిపుడున్

వ. అనగ విని ధర్మజుండు తమ్ములతో యిట్లను. వినుండు.

క. తను భావము వీడనిదియ
అనువగునే సత్య మెరగ అధ్యాత్మన వలన్

తన నెరిగి ఆత్మ విదులు
తను ధర్మము విడి ఆవల ధన్యులరగుటన్

వ. అని దీక్షాపరుండయి ముందుకు నడువ నేగుచుండ. మరికొంత దవ్వేగు నప్పట–

క. నకులుడు సహదేవుండును
ఎకసక్కెము లాడు కొనుచు యిద్దరి కిద్దర్
అకలంకాత్ములె పరమది
నికరము తా జేరగలరు నీకుం నాకున్

క. అనుకొనుచుండగ జారి పడిరి
తనువులు అసువులను వీడి ధరణికి యొరిగిన్
దానిం గనుచును మనమును
అనుకొనుచుండంగ మదిని అర్జున భీముల్

క. ఒరిగిరి నేలకు వరుసన
తరి యగుటయు తమకు గూడ ధర్మజు వీడ్కన్
సరిగా సునకం బొక్కటి
ఒరుగక సరి యేగ నాయె నోహో యనగాన్

తే. శ్వాన మొక్కటె తన తోడ సాగిరావ
ఆత్మ లో దల్చె ధర్మజుం అమల భక్తి
యెంత పుణ్యాత్మయో యిది యెరుగ దరమె
సన్నుతింపంగ నా దైన సత్య మగుట

వ. అని యెంతయుం మదిలో మురియుచుండ–

ఇంద్రుడు రథముతో ధర్మరాజు నొద్దకు వచ్చుట

క. అతివైభవ సురపతియా
మతిమంతుడు లోకపాల మహనీయుండున్
సతి, తమ్ములు తను వీడిన
ధృతి దప్పని దీక్ష పరుని ధర్మజు గనుచున్

క. ఎదురేగియు గొనిరావను
పది మందియు తోడ గూడి పావన పురుషున్

మది నెంచుచు మహనీయత
అదియేమో తెలయనౌగ అనువగు రీతిన్

తే. ముందుకేగగ నున్నావు మోదమలర
ధర్మ తత్పర పరుడవో ధర్మరాజ
తమ్ములందరు సతియు నిం దలపనవక
ఆత్మ శుద్ధుడ యేకైక ఆత్మ పరత

తే. రమ్ము నా తోడ తేరెక్కు రమ్య శోభ
నడువ నవదింక పైపైకి నభము దోవ
అనగ నప్పుడు ధర్మజుం డాడె నిట్లు
ఒంటి రావను మావార్ల నట్టె వీడి

తే. కరుణ జూపవె మహనీయ కాననవగ
నిన్నదాకను నాతోడ నున్న వార్ల
అనుచు వెనుకాడ రథమెక్క నటుల జూచుడు
ఎక్కు తేరంచు ఇంద్రుండు ఏర్చి పలుక

తే. ఒక్క మాటని శ్వానముం యెక్కు మనగ
జంతు తతి కేల మనతోడ చనగ నెట్లు
అనగ నపుడు ధర్మజుం డాడె నిట్లు
ఎంత పుణ్యాత్మయో యిది యెరుగ దరమె

కుక్క విషయమై ఇంద్ర ధర్మజుల మధ్య జరిగిన సంభాషణ

తే. తమ్ములందరు సతియునుం ధరణి గూలి
ఇదియు ఒక్కండు మాత్రమే ఇంత దనుక
రావనుం గలిగె నాతోడ రాజసాన
ధర్మమేర్చుమ మహనీయ దయను గొనుమ

వ. దీనిం విడచి నేనొక్కండ రథ మధిరోహింప ననుటయును మరియును యిట్లను. ఈ సారమేయుము యెంతో విశ్వాసముతో వచ్చుచున్నయది. దీని విశ్వాసమును యెంచి యైనను నాకొఱకుగా మన్నింప మనుటయును విశ్వసనీయులను భక్తి యుక్తుల గొల్చెడి వారిని ధర్మ పరాయణులను తన్నమ్మిన వారలను వెన్నంటి వచ్చు వారిని విడచుట రాజ ధర్మము కాదు. నీవెరుంగని ధర్మము లున్నవా? అనుటయును..

తే. ఎంత పల్కిన వినవాయె యేమి వింతొ
పంతగించుట మేల్గాదు భరత కులుడ
దేవ పతినైన నాతో డిదేటి మాట
కుక్క నాకును నీకును ఒక్కటగునె

తే. శంక వీడియు రమ్మింక సునక మనక
ఎందు కొచ్చిన పని యంచు యెంచలేవొ
స్వర్గధామమ్ము జేరుటే దుర్లభమ్ము
నిర్గమించుట పాడ్గాదు నీకు వినుమ

వ. అనుడు అప్పుడు ధర్మరాజు సురేంద్ర ప్రభువుతో యిట్లను.

తే. మూడు లోకాల ప్రభుడవు ముచ్చటింప
సర్వ స్వాతంత్ర సముడవు సద్గుణేంద్ర
ఆర్య జనుడవు మహనీయ ఆప్త మిత్ర
నన్ను మన్నించు నాకొచు సన్నుతాంగ

తే. ఎల్ల లోకాల జనులను యేలువాడ
నిన్నె మది నెంచు యెల్లప్డు యెన్ననౌచు
నీదు మాటలు కాదన నేనదెంత
విన్నవింతును నా మట వినుము సరిగ

తే. ఇంద్ర రాజేంద్ర ముల్లోక ఇద్ధ చరిత
నీవు మది నెంచి చేయంగ నేర మగునె
కావ రావయ్య నీయంత కరుణ తోడ
జంతు జాతని యెంచక సంతసంబ

వ. నేను నా ధర్మమును దప్పలేని వాడనగుట. నిన్నిట్లు ప్రార్థించు చున్నాను. కావున నా యందైనను దయతోడ యీ సునకమునకు దైవత్వమును అనుగ్రహింపు మని చేయెత్తి మ్రొక్కి ప్రార్థించుటయును. కాదందువా నేనిచటనే ప్రాయోపవిష్టుండ నగుదు గాని రథ మధిరోహించి రాజాల ననుటయును. అప్పుడు సునక రూపుడు ధర్ముండు

శునక రూపమున నున్న ధర్ముండు ధర్మజునకు ప్రత్యక్ష మగుట

తే. ధర్మ దండమ్ము పాశముం దాల్చి భుజము
బుంగ మీసాల మిడి గుడ్ల భూషణుండు

నల్ల ఎనుబోతు నెక్కియుం మెల్ల నగుచు
నేత్రపర్వమ్ము గా యముడు నిల్వ నెదుర

తే. ఆత్మ సందీప్తి కైమోడ్చి అమిత భక్తి
వినుతి చేయంగ ధర్మమ్ము వీడనవని
నిన్ను వినుతింపగావలె నెన్న మదిని
తరచి చూడగ సద్ధర్మతనయ వగుట

తే. అన్ని దెలిసియు వాసవు డెన్న నిన్ను
వచ్చి యున్నాడు వీక్షింప సచ్చరిత్ర
తనువు తోడను కైవల్య దారి జొరగ
వరము యిచ్చితి. బోవుమా భద్రగతుల

వ. అనుటయు వారల కిరువురకును భక్తి పురస్సరముగా నమస్కరించి–

తే. తమ్ముల సతియుం జూపరే సమ్మతింప
యెట్టు లోగతి నున్నారొ యేర్పరింప
అనుచు వేడిన వానికా యముడు రమ్ము
చుడనౌదువు నీ వార్ల చూడ నెల్ల

తే. అనుచు ముదమొంద బల్కనా అవని విభుకు
స్వర్గ ద్వారము లన్నియుం చాచి దెరల
వినుతి జేయను అప్సరా వైణికులను
పూలవానలు గురిపెంతొ పోహళింప

వ. దేవతా విమానము నెక్కి వచ్చు వారలం జూచుచు

క. సుర ముని దిక్పాల గణము
వర జన్ముడు ధర్మ తనయ వాసవు తోడన్
సరసకు రా ముదమందిరి
అరమర లేకుండ కూడి ఆడియు పాడన్

ఇది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవి జనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ ప్రణీతంబైన

–: శ్రీమదాంధ్ర మహాభారత మహాప్రస్థానిక పర్వ ఏకాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

స్వర్గారోహణ పర్వము ఏకాశ్వాసము

శ్రీ కైవల్య పథమ్మిది
చేకూరుట భోగభాగ్య చిద్విలసనమౌ
ఆకాంక్షిత యోగ గరిమ
చేకూరును యెల్ల వార్కి సిద్ధము సుమ్మా!

ధర్మరాజు కైవల్య పదమ్మునం జొనుట

క. స్వర్గారోహణ మనునది
నిర్గుణ బ్రహ్మైక్య పథము నీలాంటి స
న్మార్గుల మనసోల్లాసము
దుర్గమ మెల్లరకు కా, ద దూహింపంగన్

క. ధర్మోద్ధారులు యోగ్యులు
ధర్మజు ననుజులరు పాండు తనయులు అగుచున్
ధర్మా ధర్మ వివేచన
ధర్మజు వెన్నంటి నడుచు తత్పరులై

క. అది యిది కాదనక నడచి
నుదుటను వ్రాయంగ బడ్డ నోములు కొలదిన్
విదితులు కర్మాను గతులు
పదిమందియు ఔననంగ పావన పురుషుల్

వ. అవనీ జన జీవిత కష్ట సుఖము లన్నియును అనుభవ యోగ్యముగా అనుభవించి తుదకు అన్నను వెన్నంటి నడచి నడచి ఆలియుం అవనికి గూలం ధర్మజు డొక్కండును తన ధర్మమును తప్పనివాడుగా సశరీరుండుగా స్వర్గగాము డగుట.

క. తన మాటగ తన వారల
అను జన్ముల జూపు మనగ ఆవల అనుచున్
మును ముందుగ దుర్యోధను
కనువిందుగ జూడనౌగ కనుగవ సుగతిన్

క. సంతోషము దిగవారగ
ఎంతెంతలు తన వారి దలచి ఏతత్పరతన్

వింతగ జూచుచు కౌరవు
సంతసమని నామ మాత్ర సమ్మతి పరుడై

తే. చూచి చూడని యట్టుల చూపు దిగిచి
దోష మతులకు దివి సీమ దూగనౌట
దైవయోగమ్ముగా నెంచ దలప నవదె
అనుచు నెంతయు మది నెంచె నహహ యంచు

తే. అనికి బూనెను అక్షౌణ్లు అవని గూల
లక్క ఇంటిని గాల్పింప పిక్కటిల్ల
అతివ చెరబట్ట పురిగొల్పె ననుజ నితడు
విషము అన్నము దినబట్టె వీడు భీమ్కు

తే. చూడ నౌదునె వీర్నిట్లు చూడ నవదు
నాదు ద్రౌపది భీమార్జు నాదు కవల
వెడల నడువుడు నా వార్ల వేగ జూప
నవగ అతనితో నారదుండనియె వినగ

క. అవనియె కాదిది దివియయ
అవనిని జను కార్య గతుల ఆదిన్, తుదగా
భవదీ యవగుణ సద్గుణ
భవసంచిత పాప పుణ్య ఫలములు వరుసన్

క. అనుభవ పూర్వకమగులే
తను భావము వీడ నవదె తన మన అనకన్
జననాయక భూలోకన
తనువుతొ రానౌట మమత తప్పదు యేర్కిన్

క. అనవిని యా ధర్మ సుతుడు
తన వారల జూడ వలయు తప్పదు నాకున్
మనమది కొట్టుకు లాడెడు
అననా సుర నాయకుండు అటులే అనుచున్

ధర్మరాజు తన వారలున్న చోటుకుం బోయి వారల నెఱుంగుట

క. అన్నని దెలియక జంపితి
మున్నా రాధేయు జంప యోద్ధతి దమ్మున్
అన్నని తెల్సితి నిప్పుడు
మన్నింపగ వేడుకొందు మహనీయ జనున్

క. ఇట నా యుద్ధతి కెంతయు
పటుతరులై పాటు పట్టి భారత రణ రం
గ్భట వర్గము జూడ వలయు
యెట నున్నార్నాదు తమ్ము లేర్పడ జూడన్

క. ఆలిం, బంధు జనమ్ముల
ఆలోకింపంగ నవదె అనిలో జచ్చిన్
సాకల్యంబు జేరం జను
ఆలోచన పరత నాదు అభిమత బుద్ధిన్

వ. వారల నెల్ల రేకడ యేగతియు నున్న వారలో వారిం జూపుడని వేడు కొనుటయును–

క. అటులే జూతువు గాకని
ఘటికుండా ఇంద్రు మాట కాదన వశమే
ఝటిలంబైనను తప్పదు
భటు నొక్కని తోడు బంప పాండవు వెంటన్

తే. వెడల నడచిరి ధర్మజుండ్వెంట రావ
వడిగ ముందుకు సాగిరి వాసవేంద్రు
అమర సందీప్త ఆహ్లాద అమల పధము
దాటి మహనీయ వైతరిణి దారి బట్టి

తే. నరక దుర్గంధ కూపాల నాస్కి మూస్కు
చీము నెత్తురు సెలయేళ్ళ చెప్పరాని
పుఱ్ఱె అస్తిక చర్మాల పోగు గముల
కాలదన్నుకు పడుచునుం కాలగతుల

తే. కాకి ఘూకపు గ్రద్ద లాక్రంద్న వినగ
అశ్రు ధారలు బారనా అభవు దిట్ట
తనకు కాదని చూడంగ తనదు వార్ల
తిరిగి బోదము రమ్మనం తిరిగి జూడ్క

వ. అనియు కనులుమూసుకొని జూడలేనట్టి పాపాలు అనుభవించు జనుల ఇంకెంత దవ్వుండు మన మేగనౌదె ముందుకు యీతావులు దేవాతాధీనంబై యుండునే యని అడిగిన యప్పురుషుడు ధర్మరాజుతో యిట్లను.

తే. మనము బోనగు తావులు మంచి వింక
చేరబోయెడు చోట్లవి చేరువయ్యె
తిరిగి బోవను కాదంచు తేల్చి పలుక
చిత్త మలరంగ నెంతయుం సేద దీర

తే. మంచిగా వుండు తావని యెంచి ఒకట
కూర్చునుండగ వినవాయె కూర్మితోడ
మమ్ము జూడంగ వస్తివా మాననీయ
అనెడు మాటలు వినవాయె అనుగు దమ్ము

తే. తిరిగి పోబోవ కుండుమా తిరము మాతొ
నీదు నీడయ మాకెంతొ సేద గూర్చు
సర్వ సుఖములు నీవయే నిర్విచార
ధర్మరాజువు మమ్ము గావు ధర్మ తనయ

వ. అన వినవౌ నాయెలుంగులు వినివిని సంతుష్టాంతరంగుడై ధర్మతనయుడు యెవరు మీరని, యెరుగ దెల్పుడు నాకన్న, విను దన్నరో మాయన్న, నే కర్ణుండ, నే భీముండ, నే అర్జునుండ. ఇదియే ఇక్కడ మముజూడు మాద్రితనయులం అనుడు, నే ద్రౌపది. ద్రౌపదేయులు వీరైదురంచు పలుక అభిమన్యు నేనంచు అందరటుల.

తే. తమ్ము తా మెరిగించుకోన్తనదు వారు
అందరందర జూచుచుం అధిక బాధ
చెంది యేంతయూ మనమున చేరనేగ
చూచి రాగదె మహనీయ చేర నవదు

తే. ఇంద్ర రాజేంద్రు మాటయే ఇట్టి దగుట
చూచి రావలె కనులార చూచు వరకె
అడిగి యుంటివి యిప్పు డిట్టు లాడుదేమి
ధర్మ సంస్థుత్య దెలుపుమా ధర్మరాజ!

వ. అనుటయు ఆతనిం కోపించిన వాడై అయ్యుధిష్టిరుండు మనమున–

తే. ఇంత పాపులె నావారె లిట్టి నరక
యాతనల్గూలనౌట అనర్థ మదియ
దుష్ట దుర్యోధనాదులు శిష్ఠు లగుట
విధియ వైపరీత్యము కాదొ విన్న కన్న

తే. అనియె జూచుచు నా భటు నాడి కోప్త
వీరి నావార్ల నందర వీడి యెటుల
వత్తు చెపుమా సద్ధర్మ వాసవేంద్రు
తోడ నా మాట కోపింప్క దూత వగుట

వ. అనుటయు నా దేవ భటుడు సురేంద్ర ప్రభునితో ధర్మజుని మాట విన్న వించుటయును.

ఇంద్రుడు నరకమున నున్న ధర్మరాజు నొద్దకు వచ్చి సంభావించుట

తే. వచ్చినారదె ఇంద్రుండు వరుణ యముల
తోడ మునివర దేవతా దూత గూడి
సంతసంబొంద ధర్మజుం సమత దేర్ప
గంధ పరిమళ వస్తు సుగంధి వీత

క. ఎప్పటి యట్టుల శుచిగా
నిప్పటిలం దిశలు నాల్గు నెనరుగ వెలిగెన్
ముప్పిరి గొన ధర్మ సుతుడు
కుప్ప కురిసె కుసుమ వృష్టి కోమలి ఆడన్

వ. ఆ పాండు నందను కొనియాడ దేవతా గణము లెల్లరుం ఆనందాతి రేక సంగతుల–

క. సత్యము ధర్మము తప్పని
అత్యంతానంద మయులు అనుజుల తోడన్

అ త్యనురాగుట వగుటం
సత్యం బెఱుగుదువు నీవ, సత్యుడ వగుటన్

క. నృపులకు యోద్ధకు నరకము
అపురూపంబగుట జూడ ఆహవ యశుకున్
విపుల యశో విశారుడ
ఇపుడీ విధముగను చూడ యేర్పడె ననగాన్

క. పాపము పుణ్యము రెండును
దాపట వెలుపట అనుభవ తధ్యము అగుటన్
మాపటి పగటీగతిగా
దాపగ నవదది దెలియవె ధర్మోద్ధారా!

వ. సుఖ దుఃఖములు రెండునూ జీవులు అనుభవించక తప్పదు. పుణ్యాత్ములు ముందుగా తాముజేసిన స్వల్పపాపము ననుభవించి, ఆవల అమందానంద సుఖులగుదు రనియును–

తే. అదియ అనుభవ పూర్వకమాయె నింక
సుఖము అత్యంత ఆమోద సుస్థితమ్ము
ధర్మ నందన నీదైన ధర్మ బుద్ధి
జూడ నగుదువు నీవార్ల సుఖుల నెల్ల

సీ. స్వర్గమ్ము శోభిల్ల సత్కీర్తి వెలయంగ
పాండవాన్వయ భీమ ఫల్గుణాది
నాయను తమ్ములీ నకులుండు సహదేవు
విరాగ్రగణ్యులీ విశద యశుల
సాహస రణధీర సత్కీర్తి సాంద్రులు
కర్ణాభిమన్యుల గనుల జూడు
వీరాధి వీరుడా వీర ఘటోత్కచ
విశ్వ విఖ్యాతుడౌ వీరు డెన్న
కుంభసంభవు లాది కురుపితా మహ భీష్మ
అస్త్రాభిశోభితా ఆధ్యు లరుగొ
ద్రుపద ద్రుష్టద్యుమ్న దుర్వారబలులెంతొ
యోధాను యోధులు యుద్ధ గతుల

సమయ వర్తన యోద్ధ సంగ్రామసింహులా
ఉత్తరు డాదిగా యున్నవారు
సద్ధర్మ సౌభాగ్య సహధర్మచారిణి
ద్రుపదాత్మజాతెంతొ దోహదాంగ్న
తే. కీర్తిమంతుడ మహిత సత్కీర్తి సాంద్ర
రాజసూయాశ్వ మేధ్యాగ రాజ్య విభవ
సాటి లేరిల నృపులు నీ సాటి యనగ
నల హరిశ్చంద్ర దిలీపులా నృపులు నాగ
వ. అని సదయ సౌహార్ధ సంభావ సామాన్యత బొగడ నెంతొ పరమానంద హృదయ వినయ భక్తి యుక్తుల ఇంద్రాది దేవ ముని దిక్పాలకా ప్రభృతుల కంజలింప నా ధర్మజుండు ఇంద్ర దేవు డాతనితో యిట్లను.
తే. మునిగి దేలుము సురగంగ మోదమలర
నీదు పుణ్యమ్ము ధర్మమ్ము ఇందు గలియు
స్వర్గ సుఖముల దేల్యాడ సద్యశుండు
ఊర్ధ్వ లోకాలు దిరుగ నిస్వార్ధపరుత

యముడు ధర్మరాజును ఉచిత వచనమ్ముల సంభావించుట

తే. నాదు వరమున బుట్టిన నీదు ధర్మ
మెంచి చూచితి ముమ్మారు లేర్పడంగ
ధర్మ మార్గమ్ము వీడని ధరణి పాల
సద్గుణాభర్ణ సౌశీల్య సంస్థనీయ
వ. ఎపుడంటివేని తమ్ము నొక్కని కోరుకోమన్న నాడు, అర్ధరాజ్యము కాదంచు ఐదూళ్ళు అడుగు నాడు, తోడు గూడుచు వెన్నంటివచ్చు సునకమును వీడి స్వర్గాన్కి రానన్న నాడు. ధర్మ శోభితుడ వైతి. కలత దీరి సుఖంబుండ నగుదనియు మరియు రాజునకు నరకమ్ము కనుంగొను టవశ్యక ముకావున నీవారల జూపు నెపమున నిన్నట్లు పంపనైతి మనుచు. కర్ణ భీమా దుల నరకదుఃఖా నుభవములు మా చేసిన యెడ మాయమగుట గంటివి కదా. వారు పుణ్య లోకంబుల నున్న వారిపుడు.

క. నీవీ ఆకాశ నదిం
పావన తీర్థమ్ము లాడ పాపము దొలగున్
పావనుడవునై మది సమ
భావాన్గణ్యుండ వౌదు వాసవు నాజ్ఞన్
సీ. కామ గమన లీల ఘనుడవై యెంతయుం
అప్సరాంగన గణముతో ఆడ గలవు
ఊర్థంపు లోకాల ఉత్సాహ కాంతుల
అనుగు దమ్ముల కర్ణు నట్టె జూడు
పరమ పావకుజాత ద్రౌపదీ పుణ్యాంగ్న
అగ్ని తేజస్ఫూర్తి అట్టె చూడు
తల్లి దండ్రుల పెద్ద ధర్మానుసారుల
ఆనందమగ్నులై అలర జూడు
తే. అస్త్ర గురు జూడు ద్రోణునిం అర్హ పీఠి
వసువు లందరి తోడ నావరుస భీష్మ
తనయు లెల్లర జూడుమా ధర్మ వీట
ధర్మనందనుడను మాట తథ్యమౌగ

ధర్మరాజు ఆకాశ గంగాజలంబుల స్నానమాడి దేవ భావము నొందుట

సీ. శ్రీవిష్ణు పాదాల చెంతన పుట్టువై
మహనీయతెంతన మగువ గంగ
మూడు లోకాలలో ముచ్చట బారనై
అకాశ వీధుల అలరు గంగ
భవభయ హారియై పరమేశు జడనుండి
హిమగిరి శిఖరాల వెలయు గంగ
పదునాల్గు భువనాల పంటలు పండంగ
పరమ పావని కీర్తి బరగు గంగ
తే. అనుచు వేనోళ్ళ నుతియించి అద్ది కనులు
నన్ను తరియింప జాలునౌ నాదు గంగ

సన్ను తామర తీర్థాల స్నానమాడి
దేవ భావమ్ము నొందియుం తేజరిల్ల
తే. దేవ మునిముఖ్యు లెల్లరు దీప్తు లవుట
మహిత మంగళ ప్రదుడవో మాననీయ
తనువు మనమును రెండు సంస్థవత గూర
అమర సన్నిభ రాజసం బలర నవుత
వ. జనమేజయా! వినుము మీ తాత ధర్మరాజు, సకల దేవతా మునిజన సంత సోదారుడగుచు ఇంద్ర యమ కుబేరాది దిక్పాలకా గణము లొలయ సద్భక్తియుక్తమ్ముగా ప్రణాముడై వారల వినుతించి అమందానంద సందోహనుండయి అటనట జనిరని ఒక్కెడ–
సీ. దెదీప్య మానమౌ తేజో విరాజితా
శేషావ రాజిత సింహ పీఠి
అపురూప లావణ్య మన్యోన్య తేపార
అర్ధాసనస్థలి ఆది లక్ష్మి
దీప్తిమంతత వెల్గు దివ్యావతారుడౌ
శంఖ గదా పద్మ చక్రధారి
బ్రహ్మ రుద్రాది దేవతలు సంప్రీతిమై
తన్గొల్వ ధరహాస తత్పరుండు
తే. మరులు గొల్పంగ జూడనౌ మహిత మూర్తి
కనులు మిర మిట్లు గొల్పనౌ నా కమల నేత్రు
పాద పద్మమ్ము లంటియా పాండవాఖ్య
ఆత్మ సన్నిత అనుచు నా అభవు కావ

ఇంద్రుడు దేవత్వము నొందిన ధర్మజునకు స్వజనులం జూపుట

వ. అనుచు ప్రార్థించె. పాండవానుజులు లెల్లరం సంప్రీతి యెసగ మెసగ జూడ మనుచును ఇంద్రుండు జూప యేగు దెంచెను ధర్మజుం డటకుపోయి జూచెను తన వార్ల దయామయుండు.
తే. కనియె నా దివ్య సన్నిభు కర్ణు మరియు
వాసవేంద్రుని సారూప్య వరలు నరుని

అనిల సుతు భీము ఆశ్వినుల్ అనుజ కవల
దివ్య సన్నిభ దీప్తులా దేవ సముల

తే. అష్ట భార్యలు ఆత్మాభినిష్ట గొలువ
ఆత్మమయ శోభ ఆనంద మమర వినుత
వేద విద రూప పదియారు వేల సుదతి
నరుడు నారాయణుం జేర నభిమతార్థ

తే. జూడు దేవకీ వసుదేవు తోడ నీదు
ఆప్త మిత్రుల బంధుల అమర వినుత
సాత్యకీయుల యదు వృష్ణి సర్వ జీవుల
దివ్య లోకాల శుభగులై దిరుగు వార్ల

వ. అనుచు నాఖండలుండు పాండవాగ్రజుని తోడ, అటుగా దిటు జూడుమా సభామధ్య.

తే. జూడు ధృతరాష్ట్ర తమ్ముని జూపనౌచు
కుంతి గాంధారి ద్రౌపదీ కుంతిభోజు
సిద్ధ సాధ్య గంధర్వ ప్రసిద్ధ పురుష
అంగనామణి తోడనా అలరు వార్ల

వ. చూడు చూడంచు చూప, యక్ష గరుడ నాగ కుబేర గుహ్యక గణంబుల తోడగూడి ఆనంద వినోదంబుల అలరు వార్ల, విరాట్ ద్రుపద కేకయ పాండ్య పుళింద ప్రభృతి వరుల మరియు ననేకానేక రాజకుల నృపసంతానములను వేర్వేర పేర్లెంచి అవలోకించ జూపిన, చూచినవాడునై ధర్మజుండు సంభ్రమానంద సంతోషసాగరమున దేల్యాడి యెంతొ–

తే. వినుమ దేవేంద్ర నాదొక్క విన్నపము
కార్య కారణ గతులౌచు ఖడ్గమంటి
చచ్చి వెలసిన వారలీ స్వర్గ భూమి
మరల పుట్టగ నౌదురే మహిని చెపుమా!

వ. అనిన వాన్కి దేవేంద్రు డనియె నిట్లు.

తే. దేవ గుహ్యంబు తెలుపరా దేర్కి వినగ
చచ్చి పుట్టెడు వారలీ సదయు లంత
అమర భావము నొందియుం అవల మరల
పుట్టనౌదురొ కాదొకో పూర్వ గతుల

తే. నలువ నొక్కనికే గాని నన్యు కేర్కి
తెలియ రానిది. నాకైన తేట పరుప.
ఐన దెల్పెద నాకొద్ది యైన బుద్ధి
నారదాదులు పల్కగా నవని వినిన

వ. కరుణా మయుండా నారాయణాంశుడా వ్యాస మునీంద్రుడా సనత్కుమారున కనిన విధము ప్రద్యుమ్నుండు కుబేర లోకమును పొందెననియును, గాందారీ సహితుడై ధృతరాష్ట్ర మహారాజు ఇంద్రసాన్నిధ్యము కేగె ననియును, అభిమన్యుడు అమృత కిరణుని పొందె ననియును, ఆంద్రు లిద్దరి తోడను మీతండ్రి పాండు వరుణ దేవుని సన్నిదానమున నుండిరనియు, ద్వాపరాత్మకు డయ్యె గాంధార విభుడు.

తే. కుత్సితాత్ముడు శకునియుం కొడుకు తోడ
కరి పురాధీశ దుర్యోధ్న కలిని జేరి
అల్ప సుఖముల నొందియుం అవల నరక
భాజనులై గుంద దురిత యశులు

తే. ఆతని తమ్ములు నూర్వురుం అతని గూడి
యముని పాశాల జిక్కియు యాత్న లొంది
విలవిలాసాల యెంతయు వెతల గూరి
కుందుచున్నారు నరకాన క్రూరు లకట

వ. కృష్ణ నానతి నిజయోగ సమాధి బలభద్ర దేవుండు నీట మునిగియు ఆత్మ సందీప్తుడా అనంత నామ మూర్తిని కలయుటయును, ఇంకను నాచే చెప్ప బడిన వారును చెప్ప బడక యున్న వారును సురాసుర యక్ష గుహ్యక గురుడ గంధర్వ కిన్నెర కింపురుష బృందారకాగణం బుల గలయుటయును నా యెరింగిన తెఱంగె రింగిచితి నని వెండియు నిట్లనియె.

వ. ఇదియ మహాభారత పుణ్య కథ. వ్యాస విరచితంబైన పంచమ వేదమ్ము నా బరగి ధర్మార్థ కామ మోక్ష ప్రదమ్మునై విరాజిల్లుటయును. మూడు లోకాల– దేవ, పితృ, మానవ లోకజ్ఞులచే మెప్పు గొన్నదియును, విజ్ఞాన దాయకమ్మయ్యును, వాసుదేవుని ధర్మ రక్షణమును వెలయించు నట్టిదియును, భారతీయ తత్వార్థకమ్మును పుణ్య ప్రదమ్మును పాప హరమ్మును ఐనది అని దెల్పి.

భారత కథా ప్రాశస్త్యము. ఫలశృతి

క. ధర్మార్థము తెలియంగను
నిర్మల భావజ్ఞు లగుట నియతోద్ధతిమై
కర్మల నొడగూర్చ నవుట
నిర్మిత మోక్షమ్ము గూరు నిశ్చయ బుద్ధిన్

తే. భారతార్థమ్ము మది గొన్న భరత ముఖ్య
వేద విజ్ఞాన విస్ఫూర్తి విస్తరిల్ల
ఆయురారోగ్య సౌభాగ్య మంది జనులు
పరమ పదమది చేరనౌ పరమ ప్రీతి

క. భరతావని కురు పాండవ
చరితంబగు పుణ్య గాథ చదివిన విన్నా
తరతరముల పాపముడుగు
కరివరదుని కరుణ గల్గు ఘనతర బుద్ధిన్

తే. మూడు పాతికల్ వయసునం మొదలు పెట్టి
వ్రాయ నెంచితి సంతోష వరదు నౌచు
మంచి పనియని మదిలోన యెంచి చాల
పెద్ద లెల్లరు మెచ్చునా బుద్ధి మిగుల

క. పంచమ వేదము భారత
సంచయ రచనమున కేడు వత్సరముల్
అంచిత పురుషార్థ చరిత
మెంచుచు పరమార్థ దృష్టి యేర్పడ వ్రాస్తిన్.

ఇది శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ ప్రణీతంబైన శ్రీమదాంధ్ర మహాభారత స్వర్గారోహణ పర్వ ఏకాశ్వాసముతో సర్వం సహా అష్టాదశ పర్వ విశేష మహాభారత ఇతిహాస రచన సంపూర్ణము

శ్రీ నందన నామ సంవత్సర ఆషాఢ బహుళ దశమి శుక్రవారము 13.07.2012

మంగళం మహత్ శ్రీశ్రీ

శ్రీకృష్ణ పరబ్రహ్మార్పణమస్తు



రచయిత : మండపాక చినజోగిరాజు

పుట్టిన స్థలము : వడ్డాది, విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్
పుట్టిన తేది : 01 – 10 – 1930
ఉద్యోగము : టీచర్
అభిరుచులు : గ్రంధ రచన, సత్సాంగత్యము, చిత్రలేఖనము, చదరంగము, సమస్యాపూరణ, ఆశువు
బిరుదులు : కవిరాజు, శ్రీ, మహాకవి

ఇతర రచనలు

సూర్యస్థుతి (నక్షత్రమాల)
వేంకటరమణా శతకము (శ్రీనివాస కళ్యాణము)
కళ్యాణ వెంకటేశ (గీత శతకము)
భువనవిజయము (పద్య నాటకము)
రామాయణము (కంద పద్య కావ్యము)
శ్రీ కృష్ణ లీలా తరంగిణి (మహాభాగవత పూర్వార్ధము–పద్య గ్రంధము)
ఉత్తర హరివంశము (మహాభాగవత ఉత్తరార్ధము–పద్య గ్రంధము)
భగవద్గీత (పద్య గ్రంధము)
కుమార సంభవము (పద్య కావ్యము)
రాఘవ పాండవీయము నకు (రామాయణార్ధము మరియు భారతార్ధము)
జీవబ్రహ్మైక సిద్ధి (తత్వ విచారణ)
రంగ రంగ (శ్రీ పాండు రంగ) శతకము
కాళీస్తవము (పద్యములు)
ఉపనిషద్సారము
కరోనా ప్రహసనము
ఆత్మ ప్రబోధము
దుర్గా స్థుతి
భద్రకాళీ వీరభద్ర పరిణయము
Still Alive (An Immortal)